ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, సెప్టెంబర్ 1, 2009
తొమ్మిదవ సమావేశము, సంపుటము VII, నంబరు 3
విరోధినామ సంవత్సర బాధ్రపద శు.12

**TUESDAY, THE 1ST SEPTEMBER, 2009**

**NINTH SESSION, VOLUME VII, NO.3**

**10 BHADRA, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
### మంగళవారం, సెప్టెంబర్ 1, 2009

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము ః
విషయము : ప్రోటోకాల్, సౌకర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, భాధ్యతలపై జరిగిన లఘుచర్చకు ముఖ్యమంత్రి సమాధానం గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు ః

3. లఘుచర్చ ః
విషయము : ప్రోటోకాల్, సౌకర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, భాధ్యతలపై జరిగిన చర్చకు ఉన్నత విద్యాశాఖామంత్రి, ముఖ్యమంత్రుల సమాధానం.

4. ప్రకటన ః
విషయము : 1.9.2009 వరకు కార్యక్రమ పట్టికలో చేర్చబడని నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలు, సమాధానాల గురించి.

5. సంతాప ప్రతిపాదన ః
విషయము : ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు మాజీ సభ్యులు మాధాడి రంగారెడ్డి గారి మృతి గురించి.

6. ప్రత్యేక ప్రస్తావనలు ః

7. అర్జీల సమర్పణ ః

8. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ః

9. 70వ నియమం క్రింద ప్రభుత్వ దృష్టికి తేబడిన అంశములు ః
విషయం :i) ప్రకాశం జిల్లా, జిల్లా విద్యాధికారి చేసిన వకతవకలకు సంభందించి శాసన పరిషత్తు సభ్యులు సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి మరియు విటపు బాలసుబ్రహ్మణ్యంలు ఇచ్చిన నోటీసుకు సమాధానం.
ii) కల్తీకల్లు త్రాగడం వల్ల ఆరుగురు వ్యక్తులు మరణించడానికి సంభందించి సర్వశ్రీ చేరుపల్లి సీతారాములు, పువ్వాడ నాగేశ్వరరావు మరియు దాచూరి రామిరెడ్డి ఇచ్చిన నోటీసుకు సమాధానం (అనుబంధం).

10. లఘుచర్చ ః

విషయం : అనుసూచిత ప్రదేశాలలోని గిరిజనులకు ఆరోగ్యశ్రీ, వైద్య సౌకర్యాల గురించి (కొనసాగింపు) ః

11. ప్రకటన ః

విషయం: ఆంధ్రప్రదేశ్ శాసనసభచే ఆమోదించబడిన ప్రభుత్వబిల్లుల గురించి శాసనసభ సభాపతి నుండి వచ్చిన సందేశం గురించి.

12. ప్రభుత్వ బిల్లులు ః

విషయంలు: i) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.3 బిల్లు.
(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

ii) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.4 బిల్లు.
(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

iii) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.5 బిల్లు.
(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

iv) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.6 బిల్లు.
(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

v) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.7 బిల్లు.
(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

vi) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.8 బిల్లు.
(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

vii) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.9 బిల్లు.
(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

viii) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.10 బిల్లు.
(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

13. తొమ్మిదవ సమావేశపు గణాంకవివరముల పట్టిక ః

విషయం ః 24.7.2009 నుండి 1.9.2009 వరకు.

*****

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## 2009, సెప్టంబర్ 1వ తేది, మంగళవారము

### తొమ్మిదవ సమావేశపు ఇరవైఒకటవ రోజు

( సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )

### సభా కార్యక్రమము

### ప్రోటోకాల్, సౌకర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, భాధ్యతలపై జరిగిన లఘుచర్చకు ముఖ్యమంత్రి సమాధానం గురించి.

శ్రీ డి. శ్రీధరబాబు (ఉన్నత విద్యా శాఖామంత్రి) : సర్, ముఖ్యమంత్రి గారికి 2 ప్రధానమైన అంశాల మీద -- అప్రాప్రియేషన్ బిల్లు, రివర్ వాటర్స్‌కు సంబంధించిన అంశం మీద -- అసెంబ్లీలో వుండవలసిన అవసరం వుంది కాబట్టి శాశన పరిషత్ సభ్యుల ప్రివిలేజెస్, ప్రోటోకాల్ అండ్ ప్రొసీజర్స్ మీద ఉదయం 10.30 గంటల వరకూ ముఖ్యమంత్రి గారు ఆన్సర్ ఇవ్వడానికి అనుమతిస్తే, ముఖ్యమంత్రి గారు ఆన్సర్ చేసి తిరిగి అసెంబ్లీకి వెళ్లిపోతారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి (ముఖ్యమంత్రి) : క్వశ్చన్ అవర్ తీసుకోకపోవడం మంచి సాంప్రదాయం కాదని అనుకుంటే ఫస్ట్ క్వశ్చన్ ఒక్కటీ ముందు తీసుకుంటే, ఆ తరువాత నేను రిప్లయ్ చెబుతాను .

### నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానాలు

### బెల్టు షాపుల మూసివేత

ప్రశ్న నెం. 191 (2654)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లి), డా. మసాల పద్మజ (అసెంబ్లి), శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) :

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) రాష్ట్రంలోని బెల్ట్ షాపులను మూసివేయాలని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఉత్తర్వులను ఏ మేరకు రాష్ట్రంలో అమలు పరచడమయింది ;

(ఆ) పాఠశాలలు, దేవాలయాల దగ్గర నియమావళికి విరుద్ధంగా లైసెన్సు వున్న మద్యం దుకాణాలు, బారులను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, అట్టి వాటిని గుర్తించి, అట్టి లైసెన్సులను రద్దు చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి ?

ముఖ్యమంత్రి తరపున రెవిన్యూ, సహాయ, పునరావాస మరియు యుఎల్సి శాఖా మంత్రి (శ్రీ డి. ప్రసాదరావు):

(అ) ఆబ్కారి శాఖ అనధికారంగా మద్యాన్ని విక్రయిస్తున్న దుకాణాలపై నిరంతరంగా నిఘా వుంచుతూ, మద్యాన్ని స్వాధీనం చేసుకుని, వాటిని మూసివేయడానికి చర్య తీసుకోవడమవుతున్నది.

(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దశలవారీగా మద్యనిషేధాన్ని అమలు చేస్తామని, బెల్ట్ షాపులు లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి గారు 2004 ఎన్నికలలో చెప్పారు. అయితే అందుకు విరుద్ధంగా బడి దగ్గర, గుడి దగ్గర బెల్ట్ షాపులను నిర్వహించడం జరుగుతోంది. ఈ 5 ఏళ్లలో వీధి వీధినా బెల్టుషాపులను ఏర్పాటు చేసారని అనుకోవడం జరిగింది. తెలుగుదేశం హయాంలో ఏటా రూ.4000 కోట్ల మేరకు ప్రభుత్వానికి ఆదాయం మద్యం ద్వారా సమకూరితే, ఇప్పుడు ఏటా రూ.12000 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వస్తోంది కాబట్టి మద్యం ఎక్కువైనట్లే కదా. 2004 ఎన్నికలలో అప్పటికి డిజిపిగా వున్న మహంతి గారు కట్టుదిట్టంగా, స్ట్రిక్ట్‌గా యాక్ట్ చేయడం వల్ల బెల్ట్ షాపులు మూత పడ్డాయని కూడా తెలిసింది. ఇప్పుడు మళ్లీ అవి మొదలయ్యాయని కూడా తెలుస్తోంది. ఆ విషయం గురించి మేము గట్టిగా అడుగుతున్నాము. దానిని గురించి కరెక్టుగా చెప్పమనండి.

ఉ. 10.10

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, బడి, గుడి ఈ రెండిటికి ఎంత దూరంలో ఈ షాప్స్ ఉండాలి ? అలా లేవు.

మిస్టర్ ఛైర్మన్: బడి, గుడి అంతా బయట చెప్పుకుందాము. ఐయామ్....

శ్రీ డి. ప్రసాదరావు: రీటైల్ షాప్స్‌కి లైసెన్స్ ఇచ్చిన దగ్గర బెల్ట్ షాప్‌లు పెట్టుకోవడానికి మన ప్రొసీజర్‌లో ప్రొవిషన్ లేదు. బెల్ట్ షాప్స్ ఉన్నాయని అంటున్నారు. అంగీకరిస్తున్నాను. ఎక్కడెక్కడ ఉన్నాయో చూసి దాడి చేయడం కేసులు పెట్టుకోవడం అవసరమయితే లైసెన్స్ క్యాన్సిల్ చేయడం, ఏ రీటైల్ షాప్స్ నుండి ఇస్తున్నారో వారికి పనిష్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది. బెల్ట్ షాప్స్ ప్రత్యేకంగా డిపార్ట్‌మెంట్ అనుమతించే పద్ధతి ఇప్పుడు లేదు. సభ్యురాలు అడిగినట్లు పట్టుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దశలవారీగా మధ్యాన్ని హ్యాబిట్ నుండి తొలగించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ స్టాండ్ మారదు. దశలవారీ కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంటోందని అన్నారు. ముఖ్యమైనది, ఆదాయం పెరిగిందని అంటున్నారు. ఆదాయం పెరగడం కూడా ఆలోచనచేస్తే అందరిని తాగించే ప్రక్రియలో ఒక భాగం అది. రేటు పెంచితే అందుబాటులో ఉండదు. గుడి, బడికి 100 మీటర్ల దూరంలో లేకుండా ఉండేటట్లు చేస్తున్నారు. ఏదైనా స్పెసిఫిక్‌గా కంప్లయింట్ ఇస్తే వెరిఫై చేసి పరిశీలిస్తాము. ఈమధ్యనే ఒక సభ్యులు చేసిన కంప్లయింట్‌కి వెరిఫై చేయడం జరిగింది. దానిని క్యాన్సిల్ చేయడం కూడా జరిగింది. ముందుగానే లైసెన్సులు ఇచ్చేటప్పుడు 100 మీటర్ల దూరం చూసుకునే ఇవ్వడం జరుగుతోంది.

( అంతరాయం )

రికార్డ్‌ను సరిచేయదలచాను. ధర పెరగడం అనేది సరుకు కొనుగోలుకి అందుబాటులో లేకుండా చేయడం, అది డిస్‌కరేజ్‌లో ఒక భాగమే.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం)ః మంత్రిగారు ముందు చెప్పిన సమాధానం నిజమయిందే. తరువాత ముఖ్యమంత్రిగారు కలగచేసుకుని వారికి చెబితే వారు చెప్పింది సత్యదూరమయిన సమాధానం, అది ఇప్పుడు ఇక్కడ చెబుతున్నారు.

( సభలో నవ్వులు )

మిస్టర్ ఛైర్మన్ ః సంఖ్య పెరగలేదు. ఇన్‌కమ్ పెరిగిందని అన్నారు. That is the essence. Now, reply to the Short Discussion on Privileges, Protocol, Duties and Responsibilities and facilities to the Hon'ble Members of Legislative Council.

<u>లఘుచర్చ</u>

<u>ప్రోటోకాల్, సౌకర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, భాధ్యతలపై జరిగిన చర్చకు ఉన్నత విద్యాశాఖామంత్రి, ముఖ్యమంత్రుల సమాధానం.</u>

శ్రీ డి. శ్రీధర్‌బాబు (ముఖ్యమంత్రి తరపున ఉన్నతవిద్యా శాఖామంత్రి) ః ఈ రోజు ఈ చట్ట సభలో నేను ఒక మంత్రిగా నిలబడడానికి, గౌరవ శాసనమండలి సభ్యులందరూ ఇక్కడ కూర్చోడానికి అన్నింటికి కారణం గౌరవ ముఖ్యమంత్రిగారు. ఆనాడు ఎన్నికలలో ఇచ్చిన ప్రధానమైన వాగ్దానం మేరకు, సదరు వాగ్ధానం నిలబెట్టడానికి చేసిన వారి ప్రయత్నం ఫలితంగా మీరు కూడా ప్రధాన పాత్ర వహించి శాసనమండలి పునరుద్ధరణ గురించి చేసిన కార్యక్రమాల ఫలితంగా ఈ సభ పునరుద్దరించబడింది. ఈ చర్చ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి మీకు, శాసనమండలి తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు మ్యానిఫెస్టోలో చెప్పిన మేరకు 2004-09 వరకూ నూటికి నూరు శాతం ప్రతి వాగ్ధానం నెరవేర్చే కార్యక్రమం చేస్తూ, అదే స్ఫూర్తితో ముందుకు నడుస్తున్నారు. 2009 ఎన్నికలలో చేసిన రెండు ప్రధానమైన వాగ్ధానాలతో రెండవసారి వారు ముఖ్యమంత్రి అయిన తరువాత, వారి నాయకత్వంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వారు కార్యక్రమాలు నెరవేరుస్తున్నారు. దీనిలో భాగంగా ప్రత్యేకించి చాలా మంది గౌరవ శాసనమండలి సభ్యుల రెస్పాన్సిబిలిటీస్ మీద అనుభవం ఉన్నవారు శాసనమండలికి సంబంధించిన ప్రివిలేజెస్, ప్రొటోకాల్, ఫెసిలిటీస్ మీద శాసనమండలి సభ్యుల రెస్పాన్సిబిలిటి మీద చర్చించడం జరిగింది. అనేక మంది ఈ చర్చలో పాల్గొనడం జరిగింది. దీనిలో భాగంగా అనేక ఉత్తర్వుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్దితో జి.ఓ.నెంః437 మొదలుకొని జి.ఓ. నెంః438 in regard to observance of protocol by the Government Officers ఏదయితే పార్లమెంట్ సభ్యులకు ఉన్నదో, ఎంఎల్ఏలకు ఉన్నదో, గౌరవ శాసనమండలి సభ్యులకూ ఎక్స్‌టెండ్ చేసిన ఉత్తర్వు మేరకు వివిఐపి., విషయంలో జి.ఓ.ఆర్.టి.నెంః 2977, ఇన్విటేషన్ కార్డ్స్ మీద లిస్ట్ ఆఫ్ ఇన్‌వైటీస్‌మీద, అదే విధంగా ప్లేట్స్ మీద ఏ ఆర్డర్ ఆఫ్ ప్రిఫరెన్స్ వర్తింపు ప్రొటోకాల్ అంశాల మీద ఉత్తర్వును అమెండ్‌మెంట్‌కి నాంది పలకడం జరిగింది. జిఓఎంఎస్.,నెంః384, 1988లో వారెంట్ ఆఫ్ ప్రిసిడెంట్స్ రివైజ్ చేయడం జరిగింది. టోటల్ ప్రిసిడెంట్స్ వారెంట్ ఆఫ్ ప్రిసిడెంట్స్ ఆర్టికల్ 21 క్రింద గౌరవ పార్లమెంట్ సభ్యుల తరువాత, గౌరవ శాసనమండలి సభ్యుల తరువాత శాసనసభ సభ్యుల విషయంలో ఇన్విటేషన్ మీద, ప్లేట్స్ మీద ఈ విధమైన ప్రొటోకాల్ తప్పకుండా పాటించాలని ఉత్తర్వును అమెండ్‌మెంట్ చేయడం జరిగింది. ఉత్తర్వు నెంః437, 438, 3,4,7 ప్రభుత్వ అఫీషియల్స్ ప్రొటోకాల్

అబ్జర్వ్ చేయాలని జీఏడి డిపార్ట్‌మెంట్ ఇందులో కన్‌ఫ్యూషన్ ఏర్పడకుండా ఉండే విధంగా ప్రతీ జిల్లా కలెక్టర్‌కి, డిపార్ట్‌మెంట్ హెడ్స్, కన్సర్డ్న్ సెక్రటరీస్‌కి సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా హ్యాండ్‌బుక్ ప్రింట్ చేయడం జరిగింది. అమెండ్‌మెంట్ అయిన ఉత్తర్వు ఇందులో సమకూర్చి జీఏడి ద్వారా పంపించడం జరిగింది. గతసారి గౌరవ శాసనమండలి సభ్యులు, పెద్దలు చెప్పారు. అప్పటి పంచాయితీరాజ్ మంత్రి అనేక విషయాలలో అమెండ్‌మెంట్ పంచాయితీరాజ్ క్రింద తీసుకువస్తామని అన్నారు. అమెండ్‌మెంట్ తీసుకువచ్చారు. ఆర్డర్స్ కూడా ఇవ్వడం జరిగింది. గౌరవ శాసనమండలి ఛైర్మన్‌తోబాటు శాసనమండలి సభ్యుల విషయంలో ప్రొటోకాల్ అబ్జర్వ్ చేయాలని తగు విధమైన అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. జిఓఎంఎస్.నెం॥44, తేది.28.1.08లో in regard to protocol courtesies ప్రొటోకాల్ కర్టసీస్ ప్రత్యేకంగా 'these protocol courtesies would be extended to the M.L.Cs., on par with the M.L.As. only within the Assembly Constituency, wherein the Hon'ble M.L.C., is a registered voter' అని చెప్పటం జరి గింది. ఈ విధమైన అంశాలు వచ్చినప్పుడు టీచర్ కాన్స్‌టిట్యుయన్సీ గౌరవ శాసనమండలి సభ్యులు, గ్రాడ్యుయేట్ కాన్స్‌టిట్యుయన్సీ గౌరవ శాసనమండలి సభ్యులు ఉన్నారు.

ఉ.10.20

అధ్యక్షా, అదే విధంగా స్థానిక సంస్థల ద్వారా ఎన్నికైన గౌరవ శాసన మండలి సభ్యుల పరిధి కేవలం ఒక నియోజక వర్గానికే పరిమితం చేస్తున్నారనీ, ఈ పరిధిని టీచర్స్ నియోజక వర్గం, గ్రాడ్యుయేట్స్ నియోజవర్గం ఉన్నట్లు మూడు, నాలుగు జిల్లాలకు సంబంధించినదిగా సవరణ చేయాలని గౌరవ సభ్యులు కోరుతున్న విషయంపై పంచాయత్ రాజ్ మంత్రి గారితో వివిధ మంత్రిత్వ శాఖలతో కూడా మరొకసారి చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

(శ్రీ బి. మోహన్ రెడ్డి అంతరాయం)

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) ః అధ్యక్షా, మేము కోరేది ఒకటే, టీచర్స్ నియోజక వర్గానికి సంబంధించిన అన్ని జిల్లాలలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధిత ఎంఎల్‌సీ పేరు ఇన్విటేషన్‌లో రావాలని కోరుతున్నాం. ముఖ్యమంత్రి గారు కూడా ఏకీభవించారు. ఇప్పుడు మంత్రి గారేమే జీఏడీలో జీవోలకు సవరణలు అంటున్నారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు ః అధ్యక్షా, ప్రభుత్వం తరపున చేసినటువంటి పనుల గురించి చెప్పాల్సిన ధర్మం ఉంది. నేను ఏదైనా సమాధానం చెప్పకుండా మిగిలి ఉంటే తదుపరి గౌరవ ముఖ్యమంత్రి గారు తప్పకుండా సమాధానం చెపుతారు. సభ్యుల డ్యూటీస్, రెస్పాన్సిబిలిటీస్ మీద చర్చ జరిగేటప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉండాలని సభ్యులు పట్టుదలతో ఉన్నారు కాబట్టి ముఖ్యమంత్రి గారు ఈరోజు ఇక్కడ ఉన్నారు కాబట్టి సమాధానం చెపుతారు.

(ప్రతి పక్ష సభ్యుల అంతరాయం)

కొన్ని విషయాలను నన్ను చెప్పనివ్వండి.

శ్రీ బి. చెంగల్ రాయుడు (అసెంబ్లి) ః అధ్యక్షా, శంఖువులో పోస్తేనే తీర్థమవుతుందా?

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, మోహన్ రెడ్డి గారి ఆవేదనను అర్థం చేసుకున్నాను. అన్నీ నేను చెప్పిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పేది ఏముంటుందనే ఉద్దేశంతో కొన్నింటిని నేను వదిలేస్తే వాటి మీద ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తారని మాట్లాడం లేదు. ఏవో కొన్ని అంశాలపై నేను చెప్పిన తరువాత తదుపరి మిగతా విషయాలపై గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు. అన్నీ నన్నే చెప్పమంటే చెపుతాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి మా అందరికి గౌరవం తీసుకువచ్చారు. అదే విధంగా సభ యొక్క గౌరవాన్ని పెంచవలసిందిగా కూడా మేమందరం కోరుకుంటున్నాం.

SRI D. SRIDHAR BABU: I am just referring to the points, which were made by the Hon'ble M.L.Cs. ఒక పక్షాన పాయింట్స్ రెయిజ్ చేసినా వాటన్నింటికి ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు కనుక తదుపరి సమాధానం చెపుతారు.

శ్రీ మహ్మద్ జానీ (డిప్యూటీ చైర్మెన్) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు కనుక వారు మాట్లాడితే 5 నిమిషాలలో అయిపోతుంది. ముఖ్యమంత్రి గారు సభ్యుల హక్కుల గురించి హామీ ఇచ్చారు. ఈ హక్కులు మీవి అని ముఖ్యమంత్రి గారు తన నోటితో చెప్పితే అన్ని పార్టీల సభ్యులు సంతోషిస్తారు. ప్రొటోకాల్ గురించి, హక్కుల గురించి, జీఏడికీ సంబంధించి మంత్రి గారికి సంబంధం లేదు కాబట్టి సభ్యులకు హక్కులు ఇచ్చేది ముఖ్యమంత్రి గారు కాబట్టి వారే సమాధానం ఇస్తే సరిపోతుంది.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, అలొకేషన్ ఆఫ్ సబ్జెక్ట్సులో జీఏడి సబ్జెక్ట్ నాకు కేటాయించారు కనుక నేను మాట్లాడుతున్నాను. Otherwise, I would not have spoken. Now, I am answering only on behalf of Hon'ble Chief Minister.

శ్రీ మహ్మద్ జానీ : అధ్యక్షా మంత్రి గారు డిస్ప్యూట్ తెస్తున్నారు.

Sri D. SRIDHAR BABU: No, I am not disputing it. Definitely, I will honour the suggestion made by the Hon'ble Deputy Chairman. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకించి ప్రభుత్వం అమలు చేస్తున్న విషయాల గురించి చెప్పమన్నారు కాబట్టి చెపుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సభలో ఉ.10.30 గంటల వరకే ఉంటారని తెలిసింది. ముఖ్యమంత్రి గారు ఇంకా ఎక్కువ సేపు సభలో ఉంటే మంత్రి గారు మాట్లాడటానికి మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, జవాబు చెప్పేంతవరకూ సభలోనే ఉంటానని ముఖ్యమంత్రి గారు తెలియచేయడం జరిగింది. సభ్యుల ప్రొటోకాల్‌కు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని జీవోల గురించి ప్రస్తావిస్తున్నాను. ఎందుకంటె, ఇంకా we are trying to sensitize the officers. చిత్తశుద్ధితో ఏ విధంగా అయితే ప్రత్యేకంగా జీవోలకు సవరణ చేశామో అదే చిత్తశుద్ధితో సెన్సిటైజ్ చేసే కార్యక్రమంలో ఉన్నామని తెలియచేస్తున్నాను.

లైవ్ టెలికాస్ట్ విషయానికి వస్తే, ప్రధానంగా శాసన మండలి ప్రతిపక్ష నాయకులు గౌరవ సభ్యులు దాడి వీరభద్రరావు గారు, ఇంకా పెద్దలు నాగేశ్వరరావు గారు, మోహన్‌రెడ్డి గారు ఇంకా అనేకమంది గౌరవ సభ్యులు ఈ విషయమై ప్రస్తావించారు. గౌరవ శాసనమండలి ఛైర్మన్ గారైన మీముందు కూడా ఈ ప్రస్తావన అనేకసార్లు రావడం, ఈ విషయంలో ఆలోచన చేసే క్రమంలో ప్రభుత్వం కూడా అనేకసార్లు ప్రస్తావించడం జరిగింది.

స్టాండింగ్ కమిటీల విషయానికి వస్తే, ఇంతకు పూర్వం గౌరవ ముఖ్యమంత్రిగా దివంగత చెన్నారెడ్డి గారు ఉన్నప్పుడు కన్సల్టేటివ్ కమిటీలు, స్టాండింగ్ కమిటీల విషయంలో ప్రస్తావన తీసుకురావడం జరిగింది. మాకున్న సమాచారం ప్రకారం ఈ కమిటీల ఏర్పాటు విషయంలో వచ్చిన ప్రతిపాదన మీద ఆ రోజు తీసుకున్న నిర్ణయం ప్రకారం సంబంధిత డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన అఫీషియల్స్ అందరూ, ఈ స్టాండింగ్ కమిటీలు, కన్సల్టేటివ్ కమిటీల కోసం రెండు నెలల సమయాన్ని పూర్తి స్థాయిలో వెచ్చించాల్సిన అవసరం ఉన్న తరుణంలో శాసనమండలి సమావేశాల పని దినాలను, శాసన సభ సమావేశాల పని దినాలను ఎక్కడా కూడా తక్కువ చేయకుండా చేయాల్సిన అవసరముందనే దానిని గమినించిన పిదప, దాదాపు నాలుగు నెలల పాటు పూర్తి స్థాయిలో చర్చించి గౌరవ శాసనమండలి సభ్యులు, శాసన సభ సభ్యులకు ఈ కన్సల్టేటివ్ స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేసే విషయంలో నిమగ్నమై ఉన్న సందర్భంలో పరిపాలనా పరమైన కొన్ని ఇబ్బందులున్నందున కన్సల్టేటివ్ స్టాండింగ్ కమిటీలు మనం అనుకున్న దిశలో పని చేయలేకపోతాయనే ఉద్దేశంతో ఆమోదించలేదు. మరల ఇప్పుడు ఈ స్టాండింగ్ కమిటీల ఏర్పాటు విషయంలో ప్రస్తావన తీసుకురావడం జరిగింది. ఈ అంశాన్ని తిరిగి ఆలోచన చేసే క్రమంలో ఎంతవరకు ప్రొడెక్టివ్‌గా వారి సమయాన్ని ఉపయోగించుకొని చేస్తే బాగుంటుందనే దానిని తప్పకుండా పరిశీలన చేయడం జరుగుతుందని గౌరవ శాసన మండలి సభ్యులకు తెలియచేస్తున్నాను. మరొక ప్రధానమైన అంశం, డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీలలో ఆహ్వానితులుగా శాసనమండలి సభ్యులను పిలవడం ద్వారా అక్కడున్న సమస్యలను తెలియచేయడానికి ఫోరం ఉంటుందని, అదే విధంగా, ఐటీడీఏ / డీఆర్‌డీఏ సంబంధించిన బాడీస్‌లో పార్టిసిపేషన్ లేకుండా పోతుందని గౌరవ శాసనమండలి ప్రతిపక్షనాయకులు దాడి వీరభద్రరావు గారు ప్రత్యేకమైన ప్రస్తావన తీసుకురావడం జరిగింది. ఈ విషయంతోపాటు ల్యాండ్ అసైన్‌మెంట్ కమీటీలలో, యూనివర్సిటీలలో తప్పకుండా మెంబర్‌షిప్ ఉండాలని కూడా కోరడం జరిగింది. ఇంతకుముందు కూడా, ఈ ప్రశ్న హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఉత్పన్నమైనప్పుడు శాసనమండలి సభ్యులను ఒకవేళ మెంబర్లుగా తీసుకోవాలకున్నా ప్రతి యూనివర్సిటీకి సంబంధించిన నియోజకవర్గాన్ని సవరణ చేయాల్సిఉంది. ఈ నేపథ్యంలో దీనిలో ఉన్న ఫ్లెక్సిబిలిటీ గౌరవసభ్యులందరికీ తెలుసు. Persons of Eminence క్రింద తీసుకుంటున్న నలుగురైదుగురు సభ్యులలో శాసనమండలి సభ్యులు కూడా ఉండే అవకాశమున్న తరుణంలో శాసనమండలి సభ్యులను ప్రత్యేకమైన జీవో ద్వారా పరిగణలోకి తీసుకోవాలన్న అంశాన్ని, డిమాండ్‌ను తిరిగి పునఃపరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా, పెద్దలు నాగేశ్వరరావు గారూ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన అభినందన తెలియచేయడం జరిగింది. మున్సిపాలిటీలలో, జిల్లా పరిషత్‌లలో, ఏసీడీ ఫండ్స్‌లో, అలాట్‌మెంట్ ఆఫ్ క్వార్టర్స్ మొదలైన విషయాలలో గౌరవ శాసన సభ సభ్యులకు ఏ విధమైన ప్రాధాన్యత ఉంటుందో అదే విధంగా తమకు కూడా ఉండాలని గౌరవ శాసన మండలి సభ్యులు కోరడం జరిగింది. జాయింట్ కమిటీల ఛైర్మన్ల విషయానికి వస్తే, ఇది రెండు సభలకు సంబంధించిన అంశం కనుక శాసన మండలి ఛైర్మన్ గారు, శాసన సభ స్పీకర్ గారు ఇరువురు కలిసి ఏ నిర్ణయం చేసినా దానిని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం ఆలోచన చేస్తుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

ఉ. 10.30

ప్రస్తుత సంవత్సరానికైతే ఏసిడిపి నిధుల విషయంలో ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని, కరువు ఉన్న నేపథ్యంలో ఈ అంశాన్ని తదుపరి వార్షిక ప్రణాళికలో నిర్ణయించడమవుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. కలెక్టర్లకు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లకు ఇచ్చిన సర్క్యులర్లు నామ మాత్రంగా ఉన్నాయని గౌరవ సభ్యులన్నారు. గౌరవ శాసనమండలి సభ్యులకు సంబంధించిన విషయాలలో అధికారులు lethargy గా ప్రవర్తించినా ఎక్కడైనా లాప్సెస్ కనబడినా మనకున్న ప్రివిలేజెస్‌ను ఉపయోగించి వారిపై ప్రభుత్వ పరిపాలనా శాఖవారు తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈనాడు ఈ రాష్ట్రప్రభుత్వం సెన్సిటైజేషన్ కార్యక్రమంలో భాగంగా ఇంకా అధికారులలో స్పందన కరవైతే ప్రోటోకాల్ అబ్జర్వెన్స్ ఎందుకు చూపించడం లేదని, non-compliance will be viewed very seriously. ఈ విష యంలో మెమోలు కూడా ఇవ్వడం జరుగుతున్నది.

స్టాండింగ్ కమిటీస్ విషయంలో గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ చెన్నారెడ్డి గారు ఒక ఎక్స్‌పరిమెంట్ చేసినా, పూర్తిస్థాయిలో అనుకున్న ఫలితం రాలేదు. అందుకని ఆ విషయమై మరొకసారి తిరిగి ఆలోచించవలసిన అవసరమున్నదని ఈ ప్రభుత్వం అనుకుంటున్నది. ఈ మధ్య కొన్ని విషయాలను పేపర్లో చూస్తున్నాము. రాష్ట్రానికి సంబంధించిన వివిఐపిలు వచ్చినప్పుడు GAD ద్వారా Warrant of Precedence మేరకు ప్రోటోకాల్ అరేంజ్ చెయ్యడం జరుగుతున్నది. Article 21 of State Warrant of Precedence మేరకు Hon'ble Chairman of the Legislative Council, Hon'ble Speaker, Legislative Assembly and Chief Justice అని Warrant of Precedence చేయడం జరిగింది. మేము ఈ విషయాలను తమ దృష్టికి తీసుకువస్తున్నాము. Protocol, privileges, responsibilities and duties విషయంలో గౌరవ అధ్యక్షులు, గౌరవ డెప్యూటీ ఛైర్మన్‌గారు, ఫ్లోర్ లీడర్లు, శాసన మండలి సభ్యుల యొక్క సలహాలను దృష్టిలో ఉంచుకొని వారి హక్కులకు భంగం కలగకుండా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది. అదేవిధంగా ప్రజాసమస్యలపై గౌరవ సభ్యులు చెబుతున్న అంశాలపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించడమవుతున్నది. ఒకవైపు ప్రభుత్వ జీవోలను ఇష్యూ చేసి వాటికి sanctity, legality రావాలని చెప్తూ మరొక వైపు గౌరవ సభ్యులకు అదే ప్రాధాన్యాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇస్తున్నారు. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారి స్పందన కావాలని గౌరవ సభ్యులు కోరుతున్నారు. నేనింకా ఎక్కు వ సేపు మాట్లాడితే సభ్యులు మోహనరెడ్డిగారు "మేము పదిరోజులనుండి వేచి చూస్తున్నాము, గౌరవ ముఖ్యమంత్రిగారి బదులు మీరు ఎక్కువసేపు మాట్లాడుతున్నార "ని అంటారేమో.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, బెస్ట్ పార్లమెంటేరియన్ అవార్డు లాగా చక్కటి సమాధానాలు ఇచ్చే మంత్రి బహుమతిని శ్రీధర్‌బాబుగారికి ఇవ్వాలి. ఏవిషయానికి యస్ అనరు, నో అనరు.

శ్రీ డి. శ్రీధర్ బాబు: నేను మూడవసారి శాసనసభ్యునిగా ఉన్నా మొదటిసారి గౌరవ ముఖ్యమంత్రిగారు నాకు మంత్రిగా అవకాశమిచ్చారు. I am a first time Minister. I am trying my level best to convince the Hon'ble Members. మోహన్‌రెడ్డిగారిని ఎదుర్కొనే శక్తి నాకు లేదు. అదృష్టవశాత్తు గౌరవ ముఖ్యమంత్రిగారు నాకు హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖను ఇచ్చారు, అదే స్కూల్ ఎడ్యుకేషన్ ఇచ్చినట్లయితే నాకు చాలా ఇబ్బందికరంగా ఉండేది.

(సభ్యుల నవ్వులు)

I would like to thank M.L.C. Sri B. Mohan Reddy Garu, who has 25 years experience as a union leader for the teachers. In fact, I have been allotted this subject in terms of answering few issues in the Legislative Council and Legislative Assembly. That is the reason why I am standing here.

With this I would like to reemphasize and reiterate that the Government is committed to uphold whatever is due not only to the Hon'ble Members but also in upholding the respect of this Legislative Council. Thank you.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, దాదాపు ఇరవైమూడు సంవత్సరాల తరువాత లెజిస్లేటివ్ కౌన్సిల్ యొక్క ఉనికి మళ్లీ ఈ రాష్ట్రంలో తిరిగి ఏర్పడింది. దానికి సంబంధించిన పూర్వాపరాలను కొంత మాట్లాడుకుంటే బాగుంటుంది. ఇక్కడ ఇప్పుడు శాసన పరిషత్తుకు సంబంధించి సభ యొక్క, సభ్యుల యొక్క గౌరవం ఇనుమడింప చేసేలా శాసనమండలి చేయవలసిన బాధ్యతలు, హక్కులపై ప్రత్యేకమైన చర్చ జరుగుతున్నది. ఈ సభ పట్ల ప్రభుత్వానికి పూర్తి స్థాయి గౌరవం ఉన్నదనే విషయంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సభపట్ల ప్రభుత్వానికే కాదు రాష్ట్ర ప్రజలందరికీ గౌరవం ఉంది. రాజ్యాంగబద్ధమైన ప్రతి సంస్థకు, ఎవరికి సంబంధించిన పరిధి వారికుంటుంది. ఆయా పరిధిలో వారు పని చేసినప్పుడు మొత్తం మీద ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లడానికి అవకాశం ఉంటుంది. శాసనసభ, సభ్యులకు, శాసనమండలి సభ మరియు సభ్యులకు ఎటువంటి పోటీ లేదు. They are in no way competition. ఎవరికి సంబంధించిన పనులు బాధ్యతలు వారికుంటాయి. ఎవరికి సంబంధించిన పద్ధతులు, పరిధి వాళ్లకుంటాయి. అధ్యక్షా, అసలీ సభ యొక్క ముఖ్యోద్దేశ్యం నాకు తెలిసినంతవరకూ this is rightly called Upper House. బ్రిటీష్ పార్లమెంట్‌లో హౌస్ ఆఫ్ లార్డ్స్ అనేవారు. దానికి స్టేట్ లెవల్లో వచ్చిన బాడీ ఇది. అప్పర్ హౌస్ అంటే సభ్యుల ఆలోచనా విధానంలో గానీ, భాషలోగానీ, భావ పరంపరలోగానీ, వారు మాట్లాడే చర్చల సారాంశంలోగానీ, సరళిలోగానీ ప్రతిదీ కూడా it should be definitely above the Lower House. అటువంటి ఆలోచనతో వచ్చిన హౌస్ కాబట్టి శాసనసభలో ఉన్న సభ్యులందరికంటే కూడా ఇంటెలెక్చ్యువల్ కంటెంట్ ఎక్కువ ఉండాలని అనే ఆలోచన అందరికీ ఉంది. అందుకని వివిధ రంగాలలో నిష్ణాతులైన కొందరిని గవర్నరు గారు నామినేట్ చేయడం జరుగుతుంది.

ఉ. 10.40

ఈమధ్యనే హౌస్‌లో రోశయ్యగారు మాట్లాడుతూ ఒక్కొక్క సభ్యుడు దాదాపు మూడు లక్షలమంది చేత ఎన్నికకాబడ్డారు. అటువంటి 22మంది సభ్యులు ఓట్లు వేస్తేనే కదా నేనిక్కడకు వచ్చిందని అన్నారు.

(సభ్యుల నవ్వులు)

అధ్యక్షా, డెఫినెట్‌గా శాసనసభ్యులు కొంతమందిని ఇక్కడకు పంపించామంటే మాకంటే హయ్యర్ ఇంటెలెక్చ్యువల్ లెవెల్ ఉన్నవాళ్ళనే ఇక్కడకు పంపించి ఉంటాం. ఒకవేళ ఆ విధంగా కాని వాళ్ళను ఎవరినైనా పంపిస్తే అదేదో మా లోయర్ హౌస్‌కి సంబంధించిన ఆలోచనా సరళే సరిగ్గా లేదనుకోవాలి అంతే. మా ఆలోచనలు సక్రమంగా, సవ్యంగా ఉంటే మా కంటే మంచివాళ్ళనే చూసి ఇక్కడకు పంపించి ఉంటాం. మాకంటే తక్కువ తెలివికలవారు ఇక్కడకు వచ్చారని గానీ మాకేమీ ఉండదు. అంతేకాకుండా ఇక్కడ స్పెసిఫిక్ కాన్స్టిట్యుయన్సీస్ ఉంటాయి. గ్రాడ్యుయేషన్ కాన్స్టియన్సీ, టీచర్స్ కాన్స్టిట్యుయన్సీ, లోకల్ బాడీస్‌కి సంబంధించిన కాన్స్టిట్యుయన్సీలు ఉంటాయి. పర్టిక్యులర్

కాన్స్టిట్యుయన్సీస్‌కు ప్రత్యేకమైన సమస్యలుంటాయి. ఆ సమస్యలను గురించి ప్రత్యేకంగా పట్టించుకోవలసిన అవసరం ఉంటుంది. వాటిని హైలేట్ చేయడానికి అవకాశం ఉండాలి అనే పద్ధతిలో మూడు వ్యవస్థలకు సంబంధించిన అనగా గ్రాడ్యుయేట్స్, టీచర్స్, స్థానిక సంస్థలకు సంబంధించిన సభ్యులను ఇక్కడకు పంపించడం జరిగింది. Ultimately, this is a different type of House. మొత్తంమీద ఇది ఒక విధంగా indirect election. అటువంటి ఎలెక్షన్‌లో సాధారణ సభ్యులు కాకుండా, గవర్నర్‌గారి నామినేషన్ ద్వారా కానివ్వండి, శాసన సభ్యులనుండి ఎలెక్ట్ చేసినా, లేకపోతే డిఫరెంట్ స్పెసిఫైడ్ లోకల్ కాన్స్టిట్యుయన్సీలకు సంబంధించిన లోకల్ బాడీస్, టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎవరినైనా కానీ ఒక మంచి ఇంటెలెక్ట్ ఉన్నవాళ్ళను, బాగా ఉపయోగపడేటటువంటి వాళ్ళను శాసన మండలికి పంపడం జరుగుతుంది. ఇందుకు ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే ప్రజాస్వామ్యంలో అత్యంత అవసరం అయినది ఎక్కడైనా కూడా చర్చ. చర్చించుకోవడానికి దండిగా సమయం ఉంటుంది. ఆ చర్చ కూడా ఒక హయ్యర్ ఇంటలెక్ట్యువల్ లెవెల్‌లో జరగాలి. ముఖ్యంగా లోయర్ హౌస్ ఏదైనా చట్టాన్ని చేసినపుడు, చట్టం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. ఒక చట్టాన్ని ఒక ప్రభుత్వం చేసినప్పుడు it has got so many implications and so many ramifications. చట్టాలు చేసినపుడు సాధారణ ప్రజల యొక్క జీవితాలతో ఒక్కొక్కసారి ఆడుకోవడం కూడా జరుగుతుంది. ఆ చట్టం యాక్టివ్‌గా సామాన్య ప్రజలకు మేలే చేసేదైతే వారియొక్క జీవన స్థితిగతులు మారతాయి. ఏ కొంచెమైనా అనాలోచితంగా చేస్తే దానివలన ఎక్కువ నష్టాలు కూడా రావడానికి అవకాశం ఉంటుంది. అటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని లోయర్ హౌస్‌లో చట్టాన్ని చేసినప్పుడు ఆ చట్టానికి సంబంధించిన ఏ చిన్న లోటుపాట్లు కానీ, సమస్యలు కానీ ఉంటే దానిని మరింత కూలంకషంగా ఈ అప్పర్ హౌస్ చర్చించి ఏదన్నా సమస్య నిజంగా ఉంది అనుకున్నప్పుడు మళ్ళీ రీకన్సిడరేషన్‌కి వెనక్కి పంపడానికి కూడా అవకాశం ఉంటుంది. ఆ విధంగా రీకన్సిడరేషన్ చెయ్యాలనుకుంటే, ఏమైనా మార్పులు చెయ్యాలంటే, అందుకు సంబంధించిన దానిని తప్పకుండా హౌస్ అడాప్ట్ చేసుకోవచ్చు. This is supposed to be a body of higher intellectual, which can really give proper advice to the Lower House. అటువంటి పరిస్థితి ఉన్నప్పుడు నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఎవరి పరిధిలో వారు సక్రమంగా పనులు చేస్తుంటే సమస్యలే ఉండవు. ఇందుకు సంబంధించి రోశయ్య గారితో కూడా మాట్లాడుతూ అదే చెప్పాను. 23 సంవత్సరముల క్రితం శ్రీ ఎన్.టి.రామారావుగారు ఈ హౌస్‌ను డిసాల్వ్ చేసినప్పుడు, ఆ రోజుల్లో నేను రెండు రకాలైన ఆర్గ్యుమెంట్స్ వినేవాడిని. రామారావుగారికి ప్రజాస్వామ్యం అంటే క్రొత్త, లేక ఎలెక్టెడ్ పాలిటిక్స్ మీద అలవాటు తక్కువ. ఎప్పుడైనా కూడా ప్రజాస్వామ్యంలో విమర్శ చేసినప్పుడు సహృదయంతో స్వీకరించాలి. ఆ చేసే విమర్శలలో మంచి పాయింట్లు ఉంటే తప్పకుండా ఆచరించడానికి ప్రయత్నం చెయ్యాలి. కేవలం రాజకీయం కోసమే విమర్శ చేస్తున్నప్పుడు దానిని పాలిటిక్స్ కోసమేననుకుని చెప్పి వదిలెయ్యాలి. ఆ రోజుల్లో రామారావుగారికి అంతకుముందు చట్ట సభలలో ఎక్కువ అనుభవం లేదు కాబట్టి ఈ హౌస్‌లో వచ్చిన చర్చల వల్ల, విమర్శలవల్ల ఆయన కొంత అసహనానికి గురయ్యారు. ఆ రోజులలో ఇంకొక ఆర్గ్యుమెంట్ కూడా ఉంది. ప్రజాస్వామ్యం క్రొత్తగా వచ్చినప్పుడయితే రెండు హౌస్‌ల ఉండవలసినవసరం వచ్చేది. ఇప్పుడైనా నేషనల్ లెవెల్‌లో రెండు హౌస్‌లుండవలసిన అవసరం వస్తుంది. ప్రతి స్టేట్ లెవెల్‌లో కూడా రెండు హౌస్‌లుండవలసినవసరం ఉంది. ఏదన్నా ఇంపార్టెంట్ లెజిస్లేషన్ అయితే పార్లమెంటు గానీ, గవర్నరు గానీ, లేక ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా యొక్క సంతకం లేకుండా చేయలేము కదా. ఇటువంటి పరిస్థితులలో స్టేట్ లెవెల్‌లో రెండు హౌస్‌లు ఉండవలసిన అవసరం లేదు కదా అని కొంతమంది అభిప్రాయం. ఎంఎల్ఏలకు కావలసినంత ఎడ్యుకేషన్ ఉంది. కావలసిన ంత ఎక్స్‌పీరియన్స్, అవగాహన ఉంది. కావున శాసన మండలి పెద్దగా అవసరం లేదనేటటువంటి ఆర్గ్యుమెంట్ కూడా ఉంది. రెండు ప్రక్కలా కూడా ఆర్గ్యుమెంట్లు ఉన్నారు. ఎలెక్టెడ్ గవర్నమెంట్‌కి వ్యతిరేకంగా రీజనబుల్‌గా వాళ్లు ఏదన్నా తప్పులు చేస్తుంటే ఆ తప్పులు సరిదిద్దే ప్రయత్నం చేయవచ్చు. ఒక వేళ ఆ రోజు కాంగ్రెస్ పార్టీకి

మెజారిటీ ఉంది కాబట్టి, లోయర్ హౌస్‌లో తెలుగుదేశం పార్టీ మెజారిటీ సభ్యులు ఎలెక్ట్ అయ్యారు కావున గవర్నమెంట్‌కు అవసరం ఉన్నా లేకపోయినా ఇక్కడ ఉన్న కాంగ్రెస్ సభ్యులు ఎక్కువగా విమర్శించారు అన్న మాట కూడా విన్పించింది. So there were arguments on either side of the coin. But still అధ్యక్షా, అందరం కలసి ఆలోచన చేసుకోవలసిందేమిటంటే ఒక మంచి సుహృద్భావమైన వాతావరణంలో ఆ హౌస్ ఎంతవరకు జరుగుతుందా లేదా అన్నది వదిలిపెడితే, అది ఆ హౌస్‌కి సంబంధించిన విజ్ఞతనో, లేక దానికి సంబంధించిన మంచి చెడులను వారికే వదిలేద్దాం. కానీ నా దృష్టిలో ఈ హౌస్ ఒక ఎలెక్టెడ్ గవర్నమెంట్‌ని విమర్శించాల్సి వస్తే కొన్ని లిమిటేషన్స్ ఉండాలి. ఏదన్నా చట్టం ఉన్నప్పుడు దానిని మరింత కూలంకషంగా చర్చించడం, చర్చలలో అవసరమైన మేరకు టెక్నికల్ నాలెడ్జ్ మరియు రీసెర్చ్ చేసుకునే ప్రయత్నాలు చేయడం, లాట్ ఆఫ్ ప్రిపరేషన్‌తో ఈ హౌస్‌లో మాట్లాడడం, ఇవన్నీ చేయగలిగినప్పుడే ఈ హౌస్‌కు నిజంగా సార్థకత ఉంటుందని నేను అనుకుంటున్నాను. Ultimately, it should be a good guide for the Lower House. అటువంటి వాతావరణాన్ని ఈ హౌస్‌లో క్రియేట్ చేసుకోగలిగినట్లయితే ఈ హౌస్, ఆ హౌస్ చక్కగా పని చేస్తాయి. అటువంటి ఆలోచన ఉంది కాబట్టి అధ్యక్షా కొంతమంది కొన్ని చోట్ల అడిగారు ముఖ్యమంత్రిగారు అప్పుడప్పుడు ఛాన్స్ దొరికినప్పుడల్లా అప్పర్ హౌస్ వాళ్ళను క్యాబినెట్‌లోకి తీసుకునే సమస్య లేదని మాట్లాడుతున్నారు అది అవసరమా అని కూడా కొంతమంది అన్నారు. దీనికి సంబంధించి ఒక విషయాన్ని మనవి చేయదలచుకున్నాను. నా ఉద్దేశ్యమయితే జనరల్‌గా వీలున్నంతరకూ లోయర్ హౌస్‌కి సంబంధించిన వారే క్యాబినెట్‌లో ఎక్కువగా ఉండవలసినసరం ఉంటుంది.

ఉ. 10.50

అప్పర్ హౌజ్ వాళ్లకు సంబంధించిన వాళ్లు కంటే లోయర్ హౌజ్ వాళ్లకు ప్రజలతో ఎక్కువగా సంబంధాలు ఉంటాయనే దాంట్లో ఎవరికీ అనుమానం ఉండదు. కాని అవసరం వచ్చినపుడు, ఉదాహరణకు భారతదేశంలోనే గడిచిన అయిదున్నర సంవత్సరాలుగా ప్రధాన మంత్రే అప్పర్ హౌజ్‌కు సంబంధించిన వారు. కాబట్టి కొన్ని extraordinary circumstances ల్లో అప్పర్ హౌజ్ వాళ్లు మంత్రులుగానే కాదు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు కాకూడదని ఎక్కడా లేదు. ఈ రాష్ట్రంలోనే భవనం వెంకట్రామ్‌రెడ్డి గారు అప్పర్ హౌజ్ నుండి ముఖ్యమంత్రి అయ్యారు. కాకూడదని లేదు. కాని వీలైనంత వరకు in exceptional cases ల్లో ఉండొచ్చు. అదే విధంగా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి మాయావతి కూడా అప్పర్ హౌజ్‌ను రిప్రజెంట్ చేస్తున్నారు. అయితే, లోయర్ హౌజ్ వాళ్లు ఎక్కువగా ప్రజలతో సంబంధాలు కలిగి ఉంటారు, ప్రజల మంచి చెడులు తెలుసుకుంటూ ఉంటారు కాబట్టి వారిని మంత్రులుగా తీసుకుని, అప్పర్ హౌజ్ సభ్యుల్ని intellectual discussions ల్లో, లేకపోతే specific constituency కు సంబంధించి సమస్యల్ని ప్రాపర్‌గా ప్రాజెక్టు చేయడానికి వాడుకుంటే బాగుంటుంది....

శ్రీ పి. యాదగిరి (అసెంబ్లి) : ఇద్దరు, ముగ్గురిని అయినా తీసుకుంటే బాగుంటుంది.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఇద్దరిని, ముగ్గుర్ని తీసుకుంటాము. కాని మొత్తం మా పార్టీకి సంబంధించి 40 మంది ఉన్నారు, అటువంటప్పుడు, why not 1/3rd అని కూడా వస్తుంది. కాబట్టి అటువంటి సమస్య అప్పర్ హౌజ్ నుండి రాకుండా, ఎమర్జన్సీ కేసుల్లో తప్ప, మిగతా వారికి ఛాన్స్ లేదని క్లియర్ చేసేస్తే మా వాళ్లు కూడా బాగా పనిచేస్తారు.....

( సభలో నవ్వులు)

ఇక అప్పుడు మంత్రి పదవులు గురించి ఆలోచన చేయరు. మైండ్ ఆ విధంగా ఫిక్స్ అయిపోతుంది. మన మనసులో అది కావాలనో, ఇది కావాలనో అనే ఆలోచన లేకుండా , కొంత contentment ఉంటే ప్రాణం చాలా సుఖంగా ఉంటుందని నేను కూడా భావిస్తాను. అసెంబ్లీ వాళ్లకు మేము ఇంకొక కండిషన్ కూడా పెట్టాము. ఫస్ట్ టైమ్ గెలిచిన వాళ్లను జనరల్‌గా మంత్రి పదవుల్లోకి తీసుకోకూడదని. దాంతో ఫస్ట్ టైమ్ గెలిచిన ఎమ్.ఎల్.ఏ.లు they are very happy ఈ అయిదేళ్లు మాకు మంత్రి పదవులు రావని ఊరుకుంటారు. అంటే దాని వల్ల కాంపిటీషన్ కూడా తగ్గిపోతుంది. All these are part of political process and political evaluation. కొంత సమస్య లేకుండా ఉండాలనే. There is nothing wrong in it. తప్పనిసరిగా అందరి మెదడ్లో, మస్తిష్కంలో కొంత ప్రశాంతత ఉండటానికి దోహదపడుతుంది. ఎక్కడెక్కడ వీలుంటుందో అక్కడ చేసుకుందాము.

SRI PUVVADA NAGESHWAR RAO (ASSEMBLY) : Sir, with due respect to the Hon'ble Chief Minister, I want to make small submission. Everybody knows that it is the prerogative of the Hon'ble Chief Minister to select his own cabinet colleagues. There is no dispute in it. అందులో డిస్‌ప్యూట్ లేదు. వారు తమ ఆలోచనల్ని బయట పెట్టినా, పెట్టకపోయినా కూడా it is not our business. ఒక హౌజ్ ఉంటే, లేకపోతే రెండు హౌజ్‌లుంటే, క్యాబినెట్ కాంపోజిషన్ గురించి రాజ్యాంగంలోనే పొందుపరిచారు. Ten percent of both the Houses, ఒక హౌజ్ ఉంటే 15 per cent అని కూడా పెట్టారు. అది కూడా వారి ఇష్టమే. ఇద్దరు ముగ్గుర్ని పెడతారా, అసలు పెట్టకుండా ఉంటారా, it is not our business . మాకేమి స్పెషల్ ఇంటరెస్టు లేదు. నేను సి.ఎం.గారికి ఇచ్చే సలహా, సూచన ఏమిటంటే, మీ చేతుల్లోనే ఉన్నా, ఆ extraordinary prerogative ను ఈ సభలో చెప్పడం కన్నా, ఆ సంఖ్యను మీ మనస్సులోనే ఉంచుకుని, మీ prerogative ను మీరే పెట్టుకోండి. మీ కాంగ్రెస్ పార్టీ బాగుండాలని కోరుకుంటున్నాను. ఇప్పుడు మీరు చెప్పిన దాని ప్రకారం ఇష్యూ కాంప్లికేటేడ్ అయిపోయి, వారు, వీరు కలిసి అక్కడకు వెళదామనుకుంటే ఓవర్‌లోడ్ అయిపోతుంది. My request is that have your own say and we are not disputing it because you have got every right to select your own cabinet but don't mention the number or your intention of not taking anybody into the cabinet. Why should you say? You can act according to your prerogative. It is only my submission.

DR. Y.S. RAJA SEKHAR REDDY: Thank you very much Puvvada Nageshwar Rao garu. It is a very worthy suggestion. I will definitely take it into consideration. In fact, Vasant Kumar has said "you are brutally frank". నేను ఎందుకు చెప్పానంటే, కొంత peace of mind ఉండటానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో. ఈ రోజు దీన్ని వేదికగా చేసుకునే మాట్లాడటానికి అవకాశం వచ్చింది. మా వాళ్లందరికీ చెప్పడానికి ఒక అవకాశం వచ్చింది. ఆ అవకాశాన్ని వాడుకుంటున్నాను.

అధ్యక్షా, కొన్ని విషయాలు గురించి గౌ.సభ్యులు మాట్లాడారు. ముఖ్యంగా మేము ఆప్షన్ ఇచ్చిన అసెంబ్లీ సెగ్మంట్లో జరిగే మీటింగులకు మమ్మల్ని పిలుస్తున్నారు, మాకు సంబంధించిన ప్రోటోకాల్స్ పాటిస్తున్నారు కాని, రెండు, మూడు జిల్లాలకు ప్రాతినిధ్యం వహించే టీచర్ ఎమ్.ఎల్.సి.లు, గ్రాడ్యుయేట్ ఎమ్.ఎల్.సి.ల విషయంలోనూ, అదే విధంగా జిల్లా మొత్తం ప్రాతినిధ్యం వహించే లోకల్ బాడీస్ ఎమ్.ఎల్.సి.ల విషయంలోనూ, అటువంటి వారు వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, మిగతా జిల్లాల్లో

జరిగే మీటింగులకు పిలవడం లేదని, అక్కడ ప్రోటోకాల్ పాటించడం లేదని, కాబట్టి అటువంటి ప్రాంతాల్లో తమను కనీసం special invitees గా అయినా పిలవండి, ఓటింగ్ హక్కు ఇవ్వకపోయినా పరవా లేదని చెప్పారు. దాన్ని తప్పకుండా కన్సిడర్ చేయవలసిందే. కాని అధ్యక్షా, మిగతా విషయాల్లో ప్రోటోకాల్ రేషియో పెట్టవచ్చు. ఇనాగరేషన్ కాని ఫౌండేషన్ స్టోన్ వేసే కార్యక్రమంలో కాని ఒక అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎమ్ఎల్‌సి/ఎమ్ఎల్ఏ ఇద్దరూ ఉంటారు. కాని అప్పర్ హౌజ్‌కు చెందిన M.L.C. name takes precedence. ఎమ్.ఎల్.సి. కిందనే ఎమ్.ఎల్.ఏ. ఉంటారు. పెద్ద వారికి ఇవ్వవలసిన గౌరవం ఇవ్వవలసిందే. అందులో ఎవరికీ అభ్యంతరం లేదు. కాని మొత్తం జిల్లానో, రెండు, మూడు జిల్లాల విషయంలోనో అయితే 22 మంది ఎమ్.ఎల్.ఏ.లను కింద పెట్టడం అంత బాగుండదు. అయితే అటువంటి చోట్ల ఎమ్.ఎల్.సి.లను special invitees గా పెట్టడానికి ఇబ్బందేమి లేదు. We will see to it that it is done. Within their electoral college, they will be invited as Special Invitees.

శ్రీ దాచూరి రామిరెడ్డి : జిల్లా పరిషత్‌లోనే కాకుండా, ఆ జిల్లాలో ఉండే మున్సిపాల్టీలకు సంబంధించి కూడా మీరు చెపుతున్న దాన్ని వర్తింపచేయండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : ఇప్పుడు నేను చెపుతున్నది ఎప్పుడంటే రాజ్యాంగపరమైన సమస్య లేకపోతే చేయిస్తాను. మొన్న చర్చ జరిగిన సందర్భంగా నేను విచారించినపుడు, some sort of Constitutional problem ఉందని అన్నారు. కాబట్టి రాజ్యాంగపరమైన ఇబ్బందులు లేకపోతే, he will be invited.

శ్రీ బి.మోహన్ రెడ్డి : మమ్మల్ని మున్సిపాల్టీల మీటింగులకు కూడా పిలవడం లేదు.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఏ విధమైన రాజ్యాంగపరమైన ఇబ్బంది లేకపోతే, తప్పకుండా చేయడం జరుగుతుంది. ఎక్కడయితే రాజ్యాంగపరమైన ఇబ్బందులున్నాయో, దాని గురించి Law Department opinion తీసుకుని చేస్తాము.

తర్వాత, లెజిస్లేటివ్ కమిటీలకు సంబంధించి, జాయింట్ కమిటీలున్నాయి, వాటికి ఛైర్మన్లుగా ఎమ్.ఎల్.సి.ల నుండి తీసుకుంటే బాగుంటుందని చెప్పారు. వాస్తవానికి లెజిస్లేటివ్ కమిటీల్లో ఎమ్ఎల్ఏల కంటే కూడా ఎమ్ఎల్‌సిలే బాగా పనిచేస్తారు. ఎందుకంటే వీరికి more free of time ఉంటుంది. ఊరికే టి.ఏ., డి.ఏ.లు తీసుకోవడానికి కాదు కదా లెజిస్లేటివ్ కమిటీలు ఉన్నవి. We should do some constructive work. కొంత ప్రిపరేషన్ కూడా అవసరం. ఏ విధంగా అయితే అడ్వకేట్లు కోర్టుకు వచ్చే ముందు ప్రిపేర్ అయి వస్తారో అలాగే కమిటీ మీటింగులకు సభ్యులు రావలసి ఉంటుంది. సభ్యులు కూడా సబ్జెక్టులను లోతుగా స్టడీ చేయవలసిన అవసరం ఉంటుంది. అది ఎమ్ఎల్‌సిలకు వీలవుతుంది. వారు ఎఫెక్టివ్‌గా కమిటీల్లో పనిచేయగల్గుతారు. ఎమ్ఎల్ఏలకు అయితే వారికి ప్రజలతో నేరుగా సంబంధాలుండటం, అనేక ప్రజా సమస్యల మీద దృష్టి సారించాలి కాబట్టి, అంతగా వారికి ఫ్రీ టైమ్ ఉండదు. But this will be a decision between you and the Hon'ble Speaker of Legislative Assembly.

ఉ.11 .00

మీరు మాట్లాడుకుని ఒకవేళ కొన్ని కమిటీలకు అయినా ఈ విధంగా ఇవ్వడానికి అవకాశం ఉంటే Government has no objection.

మిస్టర్ ఛైర్మన్ ః పోయినసారి సురేష్‌రెడ్డిగారు చెప్పేవారు . మీ ఎంఎల్‌సిలు ఎక్కువ సంఖ్యలో కమిటీ మీటింగ్స్‌కు వస్తున్నారు . సబ్జక్టు స్టడీ చేసుకుని వచ్చి బాగా డిస్కస్ చేస్తున్నారని ఆయన కాంప్లిమెంట్ ఇచ్చారు .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, స్పీకరుగారు, మీరు మాట్లాడుకుని పిఏసి, ఎస్టిమేట్స్, పియుసి వంటి కమిటీలలో వేస్తే బాగుండదేమో , కొన్ని లెజిస్లేచర్ కమిటీలకయినా ఇప్పించే ప్రయత్నం చేద్దాము . దీనిపైన ఆలోచన చేయండి . లైవ్ టెలికాస్ట్ గురించి అడిగారు . దీని గురించి బిన్నాభిప్రాయాలు వస్తున్నాయి . ఇక్కడ మాట్లాడడం అంటే బాగుండదు, నా అభిప్రాయాలు I will submit before the Chairman. దీనికి సంబంధించి కొన్ని ప్రయోజనాలు, ఇబ్బందులు కూడా ఉన్నాయి . ఒక లెవెల్ దాటి డిస్కషన్ బాగా చేసుకోవాలంటే లైవ్ లేకుంటేనే బాగుంటుంది . అయితే మేము మాట్లాడే మాటలు బయటకు వెళ్లే స్కోప్ ఉండాలని అంటున్నారు . దీని గురించి కూడా ఆలోచన చేయవలసి ఉంది . I will give a detailed thought to it and I will submit my impression to you Sir. But, I will assure you that గవర్నమెంట్ వరకు అన్ని రకాలుగా అప్పర్‌హౌస్‌కు సంబంధించిన సభ్యుల హక్కులను పరిరక్షించే విషయంలో వారు విధినిర్వహణ బాగా చేసే విషయంలో ప్రభుత్వం పూర్తిగా కోపరేట్ చేసేదానికి పనిచేస్తుందనే విషయం మనవిచేస్తున్నాను .

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు టైం తీసుకుని స్వయంగా వచ్చి చెప్పినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . వారు మాట్లాడుతూ, ఎన్‌టి రామారావుగారి గురించి రిఫరెన్స్ ఇచ్చారు. ఆయనంటే గౌరవం ఉందని వారు అన్నారు . భారతదేశంలో మొట్టమొదటిసారిగా తమిళనాడు ప్రభుత్వం కౌన్సిల్ రద్దు చేశారు . అప్పటి పరిస్థితులు రాజకీయ పరిస్థితులు అనుకోవడంలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 1, 1985లో రద్దయితే, తమిళనాడులో జనవరి, 20, 1986లో. First of all it was adopted in Andhra Pradesh. After that it was adopted in Tamil Nadu.

శ్రీ దాడి వీరభద్ర రావు ః వారు చాలా చక్కగా జ్ఞాపకం చేసుకున్నారు . శాసనమండలి అవసరం లేదనే అభిప్రాయంతో విధాన నిర్ణయంతో ఎన్‌టి రామారావుగారు రద్దు చేశారు . దేశం మొత్తం మీద కేవలం 6 రాష్ట్రాలలో కౌన్సిల్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు . మన రాష్ట్రంలో వైఎస్‌ఆర్‌గారు కన్విన్సయి, మళ్లీ ఇక్కడ పెడితే బాగుంటుందని చేశారు . ఇంకా ఇతర రాష్ట్రాలలో .............

మిస్టర్ ఛైర్మన్ ః పంజాబు, అస్సాం కౌన్సిల్ ఇస్యూ పెండింగ్‌లో ఉంది . Punjab resolution was passed by Mr.Haryan Singh and in Tamil Nadu it was passed by Mr.Karunanidhi and it is still pending. But, Mr.Y.S.Rajasekhara Reddy, has got it and restored it. Once again we compliment you for restoring the House and all the credit goes to you. We congratulate you for restoring the House.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, అది విధాన నిర్ణయం తీసుకున్నారు గానీ రాజకీయ నిర్ణయం కాదు . సిఎం గారు మాట్లాడుతూ, చట్టాలు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి కాబట్టి , బిల్స్‌కు

సంబంధించి చర్చలలో ఇంకా టైం స్పేర్ చేయాలని అన్నారు . ఆదరాబాదరా బిల్స్ వచ్చి, ఇక్కడ చర్చించడానికి అవకాశం ఉండడం లేదు . అక్కడ చర్చ అయిన వెంటనే ఒక్క రోజులో ఐపోవాలనే ఉద్దేశ్యంతో మూడు నాలుగు బిల్స్ ఒకేసారి పోస్టింగ్ చేయడం వలన మాకు టైం ఉండడం లేదు . అందరికీ చాలినంత టైం ఇస్తే తగిన సలహాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది . మంత్రులు , యాజ్ ఇన్ టో టో యాక్సెప్ట్ చేయకతప్పదు , లేకపోతే ముఖ్యమంత్రిగారు ఆగ్రహిస్తారు , సజెషన్స్ టేకప్ చేయడం కష్టం అనుకుంటున్నారు . కాబట్టి దీనిని క్యాబినెట్‌లో చర్చించి మంచి సలహాలు ఉంటే, అవసరమైతే అఫీషియల్ ఎమెండ్‌మెంట్ తేవడం, మధ్యలో సిఎంగారు ఢిల్లీలో ఉన్నా కూడా మాట్లాడి మంచి సలహా వచ్చింది, ఏమిచేయాలి అని అడుగుతూ, నచ్చితే అంగీకరించి, లేకపోతే లేదని ఇన్‌కార్పొరేట్ చేయడానికి అవకాశం ఉంటుంది, దానివలన ఈ హౌస్ పర్పస్ నెరవేరుతుంది అనుకుంటున్నాను . మంత్రిపదవుల గురించి చెప్పారు . ఎవరైనాగానీ శాసనమండలి సభ్యులకు రొటేషన్‌లో ఇస్తుంటారు . అఫీషియల్స్‌కు ఏ ఎంఎల్‌ఏ ఎప్పుడు మంత్రి అవుతారో తెలియదు . అందువలన వారితో మంచిగా ఉండాలని అనుకుంటారు . వాళ్లకు ఏమీలేదు అనుకుంటే ఐదు సంవత్సరాలు మనం మాట్లాడనక్కరలేదు అనే పరిస్థితి రావడం జరుగుతున్నది . ఇప్పటికే విలువ లేదని మేము అనుకుంటున్నాము, ఉన్న విలువ పోయే పరిస్థితి రాకూడదు. ఎవరికి ఇస్తారో అనేదానిని రిజర్వు చేసుకుని, మంత్రిపదవి ఇస్తారు అనే అభిప్రాయం ప్రజలలో ఉండేలా చేసి గౌరవం కాపాడాలి . నేరుగా ముఖ్యమంత్రి పదవి , ఉప ముఖ్యమంత్రి పదవి కౌన్సిల్‌నుండి చేసిన సంఘటనలు ఉన్నాయి . భవనం వెంకట్రాంగారు, సి జగన్నాథ రావుగారు ఒకేసారి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేసిన పరిస్థితి ఉంది, జనార్ధన రెడ్డిగారు, దేవానంద రావుగారు, వాసిరెడ్డిగారు కౌన్సిల్ నుండి మంత్రులుగా వెళ్లి మంచి మంత్రులుగా ఎస్టాబ్లిష్ అయ్యారు. అందువలన దానికే స్టికాన్ కాకుండా కొంతమంది ఇక్కడనుండి కూడా ప్రభుత్వ క్యాబినెట్‌లో ఉండేలా చూసి కౌన్సిల్ స్టేటస్ పెంచాలని కోరుతున్నాను . ఒకటిచ్చినా రెండిచ్చినా ఎప్పుడో ఒకసారి వస్తుంది అనుకుంటారు . ఆశ ఉండాలి . ఎవరైనా ఆశాజీవులే . అది లేకపోతే చాలా కష్టమైన పరిస్థితి ఉంటుంది. లెజిస్లేటివ్ కమిటీలలో ప్రభుత్వం అభ్యంతరం లేదని అన్నారు . నా తాలూకు అభ్యర్థన ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు స్పీకరుగారి మీద, ఛైర్మన్‌గారి మీద పెట్టుకోండనే పాలసీ విధానం గురించి అంగీకరించారు కాబట్టి మీరు కూడా కలుగజేసుకుని ఈ కమిటీలు ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందనే విషయం చెబుతూ, కనీసం నాలుగు కమిటీలకైనా ఛైర్మన్ పదవులు ఎంఎల్‌సిలకు ఇవ్వాలి . స్టాండింగ్ కమిటీలు చెన్నారెడ్డిగారు సమయంలో 1978లో ఫెయిల్ అయినాయి . ఎన్‌టిఆర్‌గారు టైంలో కన్సల్టేటివ్ కమిటీలు బాగానే పనిచేశాయి . అపుడు సిఎంగారు లీడరాఫ్ అపోజిషన్‌గా ఉన్నారు . కన్సల్టేటివ్ కమిటీలలో చాలా బాగా డిస్కషన్స్ జరిగేవి . శాసనమండలి సభ్యులు అందులో చర్చించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు కాబట్టి స్టాండింగ్‌కమిటీలను పెడితే ఎంఎల్‌సిలు వాటిలో ఎక్కువ సమయం స్పేర్ చేస్తారు . మీకు కావలసిన సలహాలు, సంప్రదింపులు ఇవ్వడానికి పనికివస్తుంది కాబట్టి సిఎంగారు వారి అభిప్రాయం చెప్పాలి . స్టాండింగ్ కమిటీలు తిరిగి ప్రవేశపెట్టడానికి ఆలోచన చేయాలని కోరుతున్నాను . కానిస్టిట్యుయెన్సీ ఫండ్ కు సంబంధించి ప్రస్తుతం కరువు ఉంది కాబట్టి ప్రస్తుతానికి శాసనసభలో నిర్ణయం చేయలేదని చెప్పడం జరిగింది . ఇక్కడ రూల్స్ కమిటీ క్రింది మేము ఇతర రాష్ట్రాలలో టూర్ చేసినపుడు తెలిసింది కొన్ని రాష్ట్రాలలో రూ . 1 కోటి ఇస్తున్నారు, కొన్ని చోట్ల రూ. 1 కోటి 25 లక్షలు ఇస్తున్నారు . బీహార్‌లో రూ. 3 కోట్లు ఇస్తున్నారు అని. అసెంబ్లీ సభ్యులకు మీరు ఎప్పుడయితే ఇవ్వదలచుకున్నారో, ఆ సమయంలో కౌన్సిల్ సభ్యులకు కూడా వారితోపాటుగా ఇచ్చేందుకు ప్రయత్నం చేయండి .

ఉ.11.10

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, పోయిన సంవత్సరం కూడా మండల్‌కి యింత అని, ఎక్కడెక్కడైతే అవసరమో అక్కడ, కొన్ని ఆ పాలసీల ప్రకారం చేశాము. కాబట్టి అసెంబ్లీ మెంబర్సుకి యింత, కౌన్సిల్ మెంబర్సుకు యింత అని యిస్తే, ప్రతి దానికీ వాళ్లకూ ప్లస్ డిస్ట్రిబ్యూషన్‌కు యిబ్బంది అవుతుంది. కాబట్టి కొన్ని రకాల పనులకే యివ్వాలని పోయిన సారి ఎజెండా చేశాము. ఆ విధంగానే చేస్తుందని నా ఎక్స్‌పీరియన్సు. ఎందుకంటే పోయిన 5 సంవత్సరాలలో ఒకసారి రెండుసార్లు అటు చేశాము. ఒకసారి రెండుసార్లు ఇటు చేయడం జరిగింది. ఈ సారి మాత్రం దేనికీ యివ్వడం లేదు. కారణం ఆర్థికంగా చాలా యిబ్బందులలో వున్నాం కాబట్టి. యాజన్ వెన్ అటువంటిది ఏదైనా ఎమ్మెల్యేలకు అని యిస్తే, మీకు కూడా యివ్వాలని మీరు అడుగుతున్నారు బాగానే వుంది.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, తర్వాత సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీలనేవి కొన్ని వున్నాయి. జాయింట్ కమిటీల కింద కొన్ని వున్నాయి. అవి అవసరం లేదు సార్. మనం కొన్ని ఇండిపెండెంట్ కమిటీస్ కింద కూడా తీసుకోవచ్చు. పేపర్స్ లేడ్ కమిటీ ఇండిపెండెంట్ కమిటీ కింద వుంది. ఆ విధంగానే, ఆ లైన్‌లోనే సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీల లాంటి వాటిని కూడా యిక్కడ కొన్నిటిని ఇండిపెండెంట్ కమిటీలుగా తీసుకోవచ్చు. ఛైర్మన్ గారిని నేను రిక్వెస్టు చేస్తున్నాను. అటువంటి వాటికి ఏమైనా సవరణ వుంటే చేయాల్సిందిగా కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, అసెంబ్లీకి వెళ్లాల్సి వుంది. వారికి వస్తానని చెప్పి వచ్చాను. ఇప్పటికే లేటు అయింది. నేను వెళ్తానండీ.

శ్రీ దాచూరి రామి రెడ్డి : ఆఫీసర్లు మేం యిచ్చే రిప్రజెంటేషన్సుకు ఎక్నాలెడ్జిమెంట్స్ కూడా యివ్వడం లేదు. మీ ఆఫీసు ఒక్కటే ప్రాంప్ట్ రిప్లై యిస్తుంది. దానికి మేం అభినందిస్తున్నాము. వేరే చోట్ల అక్నాలెడ్జిమెంట్సు కాని, రిప్లైస్ గాని రావడం లేదండీ. అందుంచేత మేము అందరం కూడా బాగా ఫీల్ అవుతున్నామండీ. కనీసం అక్నాలెడ్జిమెంట్స్ గాని, రిప్లైస్ గాని వచ్చేట్లు చూడండి సార్.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అలాగే చూస్తాము.

(గౌరముఖ్యమంత్రి సభ నుండి నిష్క్రమించారు)

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, ఇందాక మంత్రి గారు చెప్పారు. రూల్సు అయితే వున్నాయి గాని, వాటిని ఇంప్లిమెంట్ చేయడం కొరకు మళ్లీ వారు సర్క్యులర్స్ యివ్వాల్సిన అవసరం వుంది. తర్వాత సి.ఎమ్. గారు వెళ్లిపోవడం జరిగింది. లైవ్ టెలికాస్ట్ గురించి , స్పష్టంగా వారు ఆదేశాలు యిస్తే బాగుంటుంది. దాని గురించిన అభిప్రాయాలు వారు మీతోనే చెబుతామన్నారు కాబట్టి, మేం అందరి తరపునా కోరుతున్నాము, లైవ్ వున్నట్లయితే, యిక్కడ సభ జరుగుతున్న అందరి తాలూకు పర్ఫార్మన్స్ ప్రజలకు తెలిసే అవకాశం వుంటుంది కాబట్టి, లైవ్‌ను పెట్టడానికి తగినటువంటి చర్యలు తీసుకోవలస్సిందిగా హౌస్ తరఫున నేను తమకు విజ్ఞప్తి చేస్తున్నాను సార్.

సార్, తర్వాత ఛైర్మన్ గారి పేషీలో, విప్ గారి పేషీలలో పని చేస్తున్నటువంటి కొందరు ఎంప్లాయీస్‌కు కన్సాలిడేటెడ్ అమౌంట్సుతో పేమెంట్సు చేస్తున్నారు. అది పి.ఎస్.కి రూ. 10 వేలు, పి.ఎ.కి రూ. 6 వేలు, అటెండర్సుకు రూ. 3,999 చొప్పున పే చేస్తున్నారు. కాని అసెంబ్లీ స్పీకరు గారి వద్ద పని చేస్తున్న వారికి మాత్రం స్కేల్సు యిస్తున్నారు. దీని వల్ల సరైన వారు యిక్కడకు రానటువంటి పరిస్థితి వుంది. కాబట్టి అక్కడ స్పీకరు గారి వద్ద పని చేస్తున్న వారికి యిచ్చే విధంగా వేతనాలు యిక్కడ పని చేసే వారికి కూడా స్కేల్సు యివ్వవలసిందిగా మేం రిక్వెస్టు చేస్తున్నాము. దానిని ప్రభుత్వం దృష్టికి, మినిస్టరు గారి దృష్టికి మేము తీసుకువస్తున్నాము. ఛైర్మన్ గారు కూడా రాశారు. దటీజ్ పెండింగ్ విత్ ది గవర్నమెంట్ అండీ. ఛైర్మన్, డెప్యూటీ ఛైర్మన్, ఎల్‌ఓపి , చీఫ్ విప్ అండ్ విప్స్ ఈ 5 కేటగిరీస్ వద్ద పని చేస్తున్న వారికి అసెంబ్లీలో ఏ విధంగా యిస్తున్నారో, ఆ పాట్రన్‌లోనే యిక్కడ కూడా స్కేల్స్ యివ్వాల్సిన అవసరం వుందని తెలియజేస్తున్నాను.

తర్వాత ఈ లైవ్ టెలికాస్ట్ విషయం కూడా తమరు సి.ఎమ్. గారి దృష్టికి మరోసారి తీసుకు రావాలి. లైవ్ తప్పని సరిగా పెట్టాలన్నదే అందరి తాలూకు అభిప్రాయం .

శ్రీ పోచింరెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, సిఎమ్ గారు , ఆయన సి.ఎమ్ గారు కాబట్టే వారు గౌరవ సభ్యులందరికీ మనసుకు హత్తుకునేట్టుగా వారి అభిప్రాయాలను చెప్పడం జరిగింది. చాలా థాంక్సు. హౌస్ సైట్స్‌కు సంబంధించిన విషయం చెప్పలేదు సార్. దాని పొజిషన్ ఏమిటో ఏమో తెలియదు. ఈ విషయం గురించి మాకు తెలియజేయాలండీ.

రెండవది సార్, యిప్పుడే నాకు మా కలెక్టరు దగ్గర నుంచి రెండు ఇన్విటేషన్సు వచ్చాయి. అందులో ఎస్.సి, ఎస్.టి కమిషన్సుకు సంబంధించి కమిటీలు వేస్తే యిచ్చిన లిస్టులో సభ్యులు ఎక్కడా కూడా ఎమ్మెల్సీలు లేరు. ఇప్పుడే నాకు ఆ ఇన్విటేషన్ వచ్చింది. జీవో నెం . 24 , తేది 13, ఫిబ్రవరి 2009 లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ యిచ్చిన దానిని దృష్టిలో పెట్టుకుని వారు యివ్వడం జరిగింది. అలాగే విజిలెన్సు మానిటరీ కమిటీ మీటింగు కూడా ఆహ్వానం చెబుతూ, మెంబర్ ఆఫ్ లోక్ సభ, మెంబర్ ఆఫ్ రాజ్యసభ , మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ అండ్, మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అని వుంది. ఎందుకంటే ఈ రోజు చర్చ జరుగుతూ వుంది కాబట్టి ఈ రోజు వారికి యిమీడియట్‌గా డైరెక్షన్సు యివ్వవలసిన అవసరం వుంది. జీవో ప్రకారం కలెక్టరు గారు దానిని పంపించడం జరిగింది. దయచేసి వీటిని చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

జిల్లాపరిషత్ జనరల్ బాడీ విషయం చెప్పలేదు సార్. టీచర్సు మరియు గ్రాడ్యుయేట్ నియోజక వర్గాలకు చెందిన ఎమ్మెల్సీలు 3 లేక 4 జిల్లాలకు కలిపి వుండే నేపథ్యంలో జిల్లాపరిషత్తులో జరిగే జనరల్ బాడీ మీటింగ్సుకు స్పెషల్ ఇన్వైటీస్‌గా పిలిచే విషయాన్ని ఆలోచించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, ఒక చిన్న రిక్వెస్టండీ, దీనికి ఏమీ ఖర్చు లేదు. ఆర్థిక భారం లేదు. ఇప్పుడు మనం ఎగ్జిక్యూటివ్ బాడీ ఫక్షనింగ్‌ను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వాడి ఈ గవర్నమెంట్ చేస్తున్నాము. లెజిస్లేటివ్ ఫంక్షనింగ్‌లో కూడా ఈ ప్రక్రియను ప్రవేశపెట్టమని కోరుతున్నాం . దీని వల్ల ఒక ప్రాబ్లెం వుంది అధ్యక్షా, మీరు మాకు అనేక వేల పేజీల పుస్తకాలు యిస్తున్నారు. కాని ఆ పుస్తకాలు పెట్టుకోవడానికి ప్లేస్ వుండటం లేదు. నేననేది, ప్రభుత్వం మాకు యిచ్చే ప్రతి కాగితం, మేం ప్రభుత్వానికి యిచ్చేటువంటి ప్రతి కాగితం మీరు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వాడి ఈ లెజిస్లేచర్ ప్రాజెక్టును ప్రారంభించమని

కోరుతున్నాము. దీనికి ఏమీ ఖర్చు కాదు. ఆఖరికి సభ్యులు వాడింది కూడా మీరు రికార్డు చేసి వెబ్‌సైట్‌లో పెడితే బాగుంటుంది. లైవ్ టెలికాస్టు పెట్టాలని మేము కోరుతున్నాము. ఒక వేళ పెట్టని పరిస్థితి వుంటే కూడా కనీసం మా డెలిబరేషన్స్ అన్నా ప్రజలకు యాక్సెస్ వుంటుంది. దీనికి ఏమీ ఖర్చు వుండదు. అలాగే లెజిస్లేటర్సు పంపే రిప్రెజెంటేషన్సు , వాటి రిప్లైస్, అవి ఏ స్టేజ్‌లో వున్నాయో చెప్పడం, మీకు మేం పంపే అడ్జర్న్‌మెంట్ మోషన్సు గాని, ఎస్ పి క్యూలు గాని అన్నీ కూడా ఇ ఫార్మ్‌లో పంపే అవకాశం యివ్వండి. ఈ రోజు ఓపెన్ కాస్ట్ మైనింగ్ మీద చర్చ వుంది. నేను సింగరేణి పై సభా సంఘ నివేదిక కావాలంటే నాకు దొరకడం లేదు. అందువల్ల మీరు అన్ని నివేదికలనూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా గ్రంథస్థం చేయవలసిందిగా, నిక్షిప్తం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా, చిత్తూరు జిల్లాలలో జరిగే టీచర్సు డే మీటింగుకు కూడా మా ఇద్దరు ఎమ్మెల్సీలకూ ఆహ్వానం రాలేదు. వేరే దానిని వదిలేయండి. కనీసం టీచర్సు డేకు కూడా పిలవకపోతే ఎలాగండీ?

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) : అధ్యక్షా, ముందు బిల్లు కౌన్సిల్‌లో ప్రవేశ పెడితే చర్చకు నాంది పలకడానికి అవకాశం వుంటుంది. దాని మీద ఎక్కువ స్టడీ చేయడానికి కూడా అవకాశం వుంటుంది. కాబట్టి కనీసం కొన్ని బిల్సు అయినా గాని కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇక్కడ ప్రవేశ పెట్టడం జరిగింది. చేశారు.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు లోకల్ బాడీ ఎమ్మెల్సీస్‌కు కూడా స్థానిక సంస్థలకు యిస్తామని చెప్పినందుకు సంతోషం . కృతజ్ఞతలు తెలియజేస్తూ, మేం ప్రొటో కాల్ పరంగా, అంటే మేం జిల్లా మొత్తం ప్లేట్స్ మీద, శిలా ఫలకాల మీద పేర్లు రాయడానికి అడగడం లేదు. ఆ జిల్లాలో వుండే అన్ని మండల పరిషత్తులకు సంబంధించి మంత్రి గారు శ్రీధర్ బాబు గారు అబ్జర్వ్ చేయాలని కోరు తున్నాను. జిల్లాలలో వున్న అన్ని మండల పరిషత్తులలోనూ ఎమ్‌పిటిసిలూ మాకు ఓటు వేశారు కాబట్టి, ఆ మండల పరిషత్తు సమావేశాలకు స్పెషల్ ఇన్వైటీస్ గా ఆహ్వానించే విధంగా, అలాగే అక్కడున్న మునిసిపాలిటీలకూ, కార్పొరేషన్సుకూ మీటింగ్స్‌లో మమ్మల్ని స్పెషల్ ఇన్వైటీస్‌గా మా ఎమ్మెల్సీలను ఆహ్వానించే విషయాన్ని పరిశీలించవల సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, టీచర్సు గాని, గ్రాడ్యుయేట్ నియోజక వర్గాలలో ఎలక్టు అయిన వారికి రెండు మూడు జిల్లాలకు ఎమ్మెల్సీలము రిప్రెజెంట్ చేస్తున్నాము. స్టేట్ మొత్తంలో గవర్నర్‌చే నామి నేట్ అయిన వారికి, యట్‌లీస్ట్ జిల్లాకు వర్తించినప్పుడు, జిల్లాపరిషత్తు, మునిసిపాలిటీలలో జిల్లా మొత్తం ప్రియారిటీ యిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

ఉ. 11.20

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, కౌన్సిల్‌ను రీకాన్‌స్టిట్యూట్ చేసారు, చాలా మంచిది. 23 సంవత్సరాల క్రితం కౌన్సిల్ వున్నపుడు ఏ ఏ అధికారాలు ఎంఎల్‌సిలకు వుండేవో, అవి ఇస్తే సరిపోతుంది, కొత్తగా ఏమీ మాకు ఇవ్వవలసిన అవసరం లే దు. అవి వచ్చినట్లయితే మాకు అన్నీ వచ్చినట్లే. రెండో విషయం మాకు లాప్ టాప్ ఇచ్చారు, స్కానర్ ఇచ్చారు, ప్రింటర్ ఇచ్చారు. అప్పట్లో అవి లేవు. అందుకని లాప్‌టాప్‌ను ఆపరేట్ చేసేందుకు ఒక

ఆపరేటర్‌ను ఇప్పించండి, డ్రైవర్‌ను, వంట మనిషిని, అటెండర్‌ను కూడా ఇప్పించండి. ఇక మేము మంత్రి పదవిని అడగనే అడగము.

( సభలో నవ్వులు )

శ్రీ షేక్ హుస్సేన్ (నామినేటెడ్) : అధ్యక్షా, మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు చాలా విషయాలను మాకు చెప్పారు. కాని ఒక్క విషయం ఏమిటంటే, డిఆర్‌సి మీటింగ్స్‌కు కొన్ని జిల్లాలలో మెంబర్లగా ఆహ్వానిస్తున్నారు, కొన్ని చోట్ల స్పెషల్ ఇన్‌వైటీలుగా పిలుస్తున్నారు. మరి కొన్ని జిల్లాలలో అసలు రానేవద్దని అంటున్నారు. డిఆర్‌సి మీటింగ్‌కు మేము మెంబర్లమా లేక స్పెషల్ ఇన్‌వైటీలమా ? అన్ని జిల్లాలలో ఒకే చట్టాన్ని అమలయ్యేలా చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. పద్మరాజు (అసెంబ్లి) : అధ్యక్షా, నాకు గత 2 సంవత్సరాలుగా ప్రివిలేజెస్ కమిటీలో మెంబర్‌గా వుండే అవకాశం కలిగింది. అనేక ప్రాంతాలు, అనేక జిల్లాలు సందర్శించి, అక్కడ వున్న పరిస్థితులను అవగాహన చేసుకుని ఒక రిపోర్టు రూపంలో మా అభిప్రాయాలను, సలహాలను, సిఫార్సులనూ పొందుపరచడం జరిగింది. వాటిని కనుక ముఖ్యమంత్రి గారు చూసినట్లయితే, మేమిచ్చిన రికమండేషన్లు చాలా విషయాలకు సమాధానంగా వుంటాయని మనవి చేస్తున్నాను.

అదే విధంగా నా ముందు ఒక గౌరవ సభ్యులు మాట్లాడినట్లుగా, 23 సంవత్సరాలకు ముందు కౌన్సిల్ మెంబర్లకు ఏ విధమైన ప్రోటోకాల్, ప్రివిలేజెస్, నియమ నిబంధనలు వున్నాయో, వాటిని అవసరమైతే ఇక్కడ తీసుకోడానికి అభ్యంతరం లేదు. అట్లాగే స్థానికంగా వుండే కమిటీలలో ఎంఎల్‌సిలు సభ్యులుగా వుండవలసిన అవసరం వుంది. అసైన్‌మెంట్ కమిటీలో వీరు కూడా వుండవలసిన అవసరం వుంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ఇంతకు ముందు చెంగల్రాయుడు గారు మాట్లాడుతూ, వంట మనిషి, డ్రైవరు, అటెండరు కావాలని అడిగారు. వారు సాధ్యం కానివి అడిగారని నేను భావిస్తున్నాను. అవి అడిగితే సీరియస్‌గా వుండదు.

కలెక్టరు ఆఫీసులో కాని, జిల్లా పరిషత్తులో కాని ప్రోటోకాల్ విషయంలో ఎంఎల్ఎలకు పైన ఎంఎల్‌సిలు వుంటారని ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు చెప్పారు, చాలా సంతోషం . మేము 10 మంది శాసన సభ్యులు ఓట్లు వేస్తే ఇక్కడకు వచ్చిన వాళ్లం . అట్లాగే టీచర్లయితే, కొన్ని వేలు, లక్షల మంది ఓట్లు వేస్తే ఎంఎల్‌సిలుగా ఇక్కడకు వచ్చారు. కొంత మంది అయితే, 4, 5 జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఇక్కడకు వచ్చారు. ఎవరైనా ఇందిరమ్మ ఇళ్లు కావాలని కాని, లేక రోడ్లు వేయమని కాని అడిగితే కలెక్టరు ఆఫీసులో ఎవరూ మా మాట వినడం లేదు. తప్పుడు పనులు చేయడానికి కాదు, ఎవరికైనా ఏదైనా సహాయం చేయాలంటే, ఒక రేషన్ కార్డు ఇవ్వడానికి కాని, కుంటలు, చెరువులు తవ్వించడానికి కాని, పేద ప్రజానీకానికి మేము భరోసా ఇవ్వడానికి గాను మమ్మల్ని కూడా పరిగణనలోకి తీసుకుని, ఎంఎల్ఎలను ఏ విధంగా గౌరవిస్తున్నారో, మమ్మల్ని కూడా అదే విధంగా గౌరవించేలా జిఒ ఇప్పించాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, వీరభద్రరావు గారు, సుబ్బారెడ్డి గారు, నాగేశ్వర్ గారు, రామయ్య గారు, రామిరెడ్డి గారు, రాజేంద్రప్రసాద్ గారు, రాజేశ్వర రావు గారు, చెంగలరాయుడు గారు, షేక్ హుస్సేన్ గారు, పద్మరాజు గారు, నన్నపనేని రాజకుమారి గారు, వెంకటేశ్వర్లు గారు, అనేక విషయాలను రీఇటరేట్ చేసారు.

వారు చెప్పిన ప్రధానమైన అంశాలకు గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పడం జరిగింది. వీరభద్రరావు గారు అడిగిన అంశానికి సంబంధించి, చైర్మన్ గారి ఆఫీసులో కాని, డెప్యూటీ చైర్మన్ గారి ఆఫీసులో కాని, విప్స్ ఆఫీసులలో కాని, కన్సాలిడేటెడ్ శాలరీలను ఇస్తున్నారు కాని, స్కేల్స్ ఇవ్వడం లేదని, కాబట్టి స్కేల్స్ ఇవ్వాలని సూచించారు. Definitely, the Government will consider positively. ఎందుకంటే, the same level of privileges and protocols has to be observed anywhere. స్పీకరు గారి కార్యాలయ సిబ్బందికి కాని, అక్కడ వున్న విప్‌లకు సంబంధించి, కార్యాలయ సిబ్బంది, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ కార్యాలయ సిబ్బంది విషయంలో ఏ విధంగా ఈ స్కేల్స్, ఇతర విషయాలను అనుసరిస్తున్నారో, తప్పకుండా పరిశీలన చేసి, వెంటనే కార్యాచరణను తీసుకోవడం జరుగుతుంది.

ఇంతకు ముందు ఒక గౌరవ సభ్యులు హౌజ్ సైట్స్ విషయం గురించి అడిగారు. It is in the Court. కోపరేటివ్ సొసైటీలను ఫార్మ్ చేయడం జరిగింది, అయితే కోర్టులో స్టే ఇవ్వడం జరిగింది. స్టే వెకేట్ అయిన తరువాత తదుపరి అంశాలలో ఏ విధంగా ముందుకు వెళ్లాలనేది తప్పకుండా పరిశీలన చేస్తాము.

సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ, ఎస్‌సి కమిటీ విషయంలో, విజిలెన్స్ కమిటీ విషయంలో, వారి జిల్లాకు సంబంధించిన కలెక్టరు గారు ప్రోటోకాల్ పాటించలేదని చెప్పారు. నేను వెంటనే జిఎడికి సంబంధించిన ప్రిన్సిపాల్ సెక్రటరీ గారితోనూ, జిల్లా కలెక్టర్ గారితోనూ మాట్లాడి, Definitely, we will give directions. ఇంకోకసారి ఆ ప్రస్తావన రాకుండా చేసే విధంగా we will give directions to all the District Collectors.

అట్లాగే జనరల్ బాడీ మీటింగ్స్‌కు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఎక్కడైతే లీగల్ ఫ్రేమ్‌వర్క్‌లో ఇబ్బంది లేదో, జిల్లా పరిషత్తులో కాని, స్థానిక సంస్థలకు సంబంధించిన అంశాలలో కాని, లీగల్ ఒపీనియన్ తీసుకుని ముందుకు వెళతామని వారి అభిప్రాయం తెలియజేయడం జరిగింది.

అట్లాగే డా. నాగేశ్వర్ గారు ఒక మంచి సలహాను ఇవ్వడం జరిగింది I would like to bring to your kind notice that గతసారి పూర్తిస్థాయిలో లైబ్రరీకి సంబంధించిన అనేక అంశాలను we have computerized. ఇంతకు ముందు శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి గారు గౌరవ సభాపతిగా వున్నపుడు, లైబ్రరీ కమిటీ చైర్మన్, వారి నేతృత్వంలో ఈ పనిని చేపట్టడం జరిగింది. ఏ విధంగా ఇ- గవర్నెన్స్‌ను అందించే ప్రక్రియలో భాగంగా ఇది ఉపయోగపడుతుంది. It will be very useful. Definitely it will be functional. ఇ-ఫార్మ్స్ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది. లెజిస్లేటివ్ కౌన్సిల్, లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యుల సలహాలు, సూచనల మేరకు we would like to act upon the directions and suggestions of the Hon'ble Chairman and I also propose that e-governance legislative project should be taken up.

ఉ. 11.30

మా ప్రభుత్వం నుండి తప్పకుండా పూర్తి స్థాయిలో దీనికి సహకారం ఉంటుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. రామిరెడ్డిగారు, రామయ్యగారు టీచర్స్ విషయంలో చెప్పారు. ఆ సబ్జక్ట్ మా పరిధిలో రాదు.

స్కూల్ ఎడ్యుకేషన్, ప్రైమరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన సమస్య కాబట్టి ఈ ఇన్విటేషన్ విషయంలో సవరణ చేసి తిరిగి పంపించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను

శ్రీ పి. సుధాకర్‌రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : మేము వ్రాసిన లెటర్స్‌కి జవాబు రావడం లేదు. కనీసం అక్‌నాలెడ్జ్‌మెంట్ కూడా రావడం లేదు.

SRI D. SRIDHAR BABU: No, we have already given directions. When our Hon'ble Chief Minister's Office is practising it is the primary duty of all the Departments to practise the same. when the highest functionary of the State is practising it, it is the duty of every Officer and every Minister also to practise the same and give a reply. We are committed to it and we will give directions to all the Departments of the State. డిపార్ట్‌మెంట్ హెడ్స్, సెక్రటేరియట్ లెవెల్‌లో తప్పకుండా డైరెక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది. There is no ambiguity.

శ్రీ పి. సుధాకర్‌రెడ్డి: కళాశాల, పాఠశాల సెక్రటరీస్, డైరెక్టర్ గారికి ఇంతవరకూ షుమారు 100 రిప్రజెంటేషన్స్ ఇచ్చిఉంటాము. ఒక్కదానికి కూడా అక్‌నాలెడ్జ్‌మెంట్, రిప్లై రాలేదు, even though the Hon'ble Chief Minister has given the directions.

SRI S. INDRASAIN REDDY (ASSEMBLY) : All MLAs, MLCs are forgetting their protocol. Whenever MLAs, MLCs writes a letter it is the bounden duty of the concerned Officer to give reply. If there is no reply, we can move that in the Privilege Committee and we can take action against all the Officers concerned. That provision is there. I request the MLAs, MLCs to use that provision.

డా. కె. నాగేశ్వర్ : హైదరాబాద్ డిడిఆర్‌సి., సమావేశాలకు నన్ను పిలవడం లేదు. ఎందుకు పిలవలేదని కలెక్టర్‌గారిని అడిగితే, జిఏడి.,కి వ్రాసామనిచెప్పి దాదాపు సంవత్సరం అయింది. కలెక్టర్‌గారిని ఈ విషయమై అడిగితే ఇంతవరకూ నాకు రిప్లై రాలేదని అన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు: అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్, కార్పొరేషన్స్ ఉన్నాయి. మెంబర్స్‌గా ఎంఎల్ఏలే ఉన్నారు. ఆక్ట్‌లో ఎంఎల్‌సి/ఎంఎల్ఏఅని ప్రొవిషన్ ఉంటుందా? ఎంఎల్ఏ/ఎంఎల్‌సిఅని వేసుకోవచ్చు. ఆక్ట్‌లో ప్రొవిజన్ ఉండాలి. యూనివర్సిటీస్‌కి చెప్పారు. ఏమన్నారంటే, ఎక్సలెన్సీ కోటాలో తీసుకోవచ్చునని అన్నారు. ఆ విధంగా వేయడంవల్ల ఎంఎల్‌సి ప్రివిలేజ్ సర్వ్ అవ్వదు. ఎంఎల్‌సి/ఎంఎల్ఏ అని అంటే డెఫనెట్‌గా హోదా ఉంటుంది. ఆ విధంగా చట్టం చేయమనండి. అమెండ్‌మెంట్ తీసుకురమ్మనండి. నియోజకవర్గ స్థాయిలో అసైన్‌మెంట్ కమిటిలు ఉన్నాయి. ఫుడ్ అడ్వైజరీ కమిటీలు, నియోజకవర్గ కమిటీలు ఉన్నాయి. ఆ నియోజకవర్గంలో ఎంఎల్‌సి ఆప్ట్ అయ్యారో అందులో వీరు మెంబర్‌గా ఉండాలి. హాస్పిటల్ అడ్వైజరీ, పిఏసి అడ్వైజరీ కమిటిలలో ఎంఎల్‌సిలను మెంబర్లుగా వేయాలని సర్క్యులర్ ఇస్తే చాలు, ఆక్ట్ అవసరం లేదు.

శ్రీ బి. మోహన్‌రెడ్డి: అధ్యక్షా, మూడు, నాలుగు జిల్లాలలో, జిల్లాపరిషత్తు, మున్సిపాలిటీలు రెండు కలుపుతూ ఉన్నారు. ముఖ్యమంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. జిల్లాపరిషత్తులకు వారి నియోజకవర్గంతప్ప మిగతా జిల్లాలకు ఇన్విటేషన్‌లో పిలవడానికి అభ్యంతరంలేదని చెప్పారు. అది క్లియరా? మంత్రిగారు అర్థం చేసుకుంటే సరిపోతుంది. రెండూ కలిపితే ప్రాబ్లమ్. మున్సిపాలిటి విషయంలో 'లా' డిపార్ట్‌మెంట్‌ను అడిగి దానికి సెపరేట్

ఉత్తర్వులు ఇస్తామన్నారు. యూనివర్సిటీలలో చట్టం సవరణ చేయాలన్నారు. ఎన్ని చట్టాలు సవరణ చేయడం లేదు అధ్యక్షా?

( అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ : ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదు?

శ్రీ బి. మోహన్‌రెడ్డిః నేను మాట్లాడకపోతే మీరు మాట్లాడారా?

శ్రీ మహమ్మద్ జానీ : ఛైర్మన్‌గారిని అలా అనరాదు. విత్‌డ్రా చేసుకోండి.

( అంతరాయం )

MR. CHAIRAMAN: I can't teach a Teacher. I am not withdrawing it.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః మీరు పెద్దలు, క్షమించాలి. మీరు చెప్పాలి. మేము నేర్చుకుంటాము. ప్రొటోకాల్ విషయంలో ఎంఎల్ఏకి ఒక తీరు. ఎంఎల్సీకి ఒక తీరు. వివక్షత ఎందుకు? మా హక్కులను కాపాడడానికి ప్రయత్నం చేయడం ఎలా? హక్కులు కాపాడాలి. ఎంఎల్ఏల మాదిరిగా మాకు ఉండాలి. శ్రీధర్‌బాబుగారు ఏమీ చెప్పారు. ఔను, కాదని అన్నారు. ఆన్సర్ బ్రహ్మాండంగా చెబుతారు. చిక్కడూ, దొరకడు. ఇస్తే ఇస్తామనాలి, లేదంటే లేదనాలి.

శ్రీ ఎస్. జగదీశ్వర్‌రెడ్డి (అసెంబ్లి) : అధ్యక్షా, టిటిడిలో బోర్డ్ మెంబర్స్‌గా ఎంఎల్ఏలను వేసే ఆనవాయితీ ఉంది. ఎంఎల్సీలను కూడా బోర్డ్ మెంబర్స్‌గా వేసే విషయాన్ని పరిశీలించమనండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : గౌరవ సభ్యులు చెప్పినవాటికి అనేక అంశాలు మన ముఖ్యమంత్రిగారు క్లియర్‌గా జవాబు చెప్పారు. మోహన్‌రెడ్డిగారు చెప్పిన విషయాలు, జిల్లాపరిషత్, స్థానిక సంస్థల విషయంలో ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా ముందుకు నడుస్తూ, ఎక్కడయితే లీగల్ ఫ్రేమ్ వర్క్‌లో లీగల్ డిపార్ట్‌మెంట్ నుండి అభిప్రాయం తీసుకోవాలో అక్కడ తీసుకుంటాము. అలాగే ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుంది. ఎంఎల్సీల గౌరవం కాపాడతాము, రెస్పెక్ట్ ఇవ్వాలని అంటున్నాము. దాడి వీరభద్రరావు ఫుడ్ అడ్వైజరీ కమిటిలు, అసైన్‌మెంట్ కమిటిలగురించి చెప్పారు. ఎంఎల్ఏలు ఛైర్మన్‌గా ఉంటారు కాబట్టి అటువంటిచోట్ల ఎంఎల్సీలను సభ్యులుగా చేయలేము. ఛైర్మన్ ఎంఎల్సీ అయితే అప్పుడు చేయవచ్చు. ఎంఎల్సీలను సభ్యులుగా చేస్తే గౌరవం తగ్గినట్లు అవుతుందని మా అభిప్రాయం. ఎంఎల్ఏ ఛైర్మన్ ఉంటారు.

(గౌ.సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారు స్పెషల్ ఇన్‌వైటీగా వేయండని అనసాగారు )

ఆ విషయం పరిశీలిస్తాము. షేక్ హుస్సేన్‌గారుఅన్ని జిల్లాల్లో యూనిఫార్మ్‌గా స్పెషల్ ఇన్‌వైటీ క్రింద తీసుకునే ప్రక్రియ ముఖ్యమంత్రిగారుచెప్పడం జరిగింది. He was clearly emphasizing the point to write the order of the precedence of the names. ఆ విషయంలో వారు చెప్పినది పరిశీలన చేసి ముందుకు వెళతాము. ఎంఎల్ఏలకు ఇచ్చే గౌరవం, ఎంఎల్సీలకు ఇవ్వాలని చెబుతున్నారు. అదేవిధమైన గౌరవం ఇచ్చే దిశగా, ఇళ్లు, ప్లాట్స్ కావాలన్నా, గౌరవసభ్యులు చెప్పిన నియోజకవర్గ అంశాలపై, రాజకుమారిగారు చెప్పిన విషయాలు

అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. గౌరవం ఎంత ఇవ్వాలో అంత ఇవ్వడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్, జిల్లాకు సంబంధించిన అధికారులు న్యాయపరంగా అవసరం ఉన్నచోట్ల గౌరవం ఇస్తారు. గౌరవం ఇవ్వడంలో డౌట్ లేదు.

ఉ. 11.40

ఇక పోతే, ప్రత్యేకించి గౌరవ ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పిన ప్రకారం the Deputy Chairman is the Chairman of the Privileges Committee. He knows better. He is here as a senior member. He is a very powerful Chairman of the Privileges Committee. ఈ అంశంలో ఎవరైతే నియమ, నిబంధనలకు విరుద్దంగా, స్ఫూర్తికి విరుద్దంగా ప్రవర్తించే అధికారులపై చర్యలు తీసుకునే క్రమంలో ప్రివిలేజెస్ కమిటీ చైర్మన్ గారు ఇచ్చిన రికమండేషనే ఫైనల్ కాబట్టి ఆ విధంగా ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. అదే విధంగా, గౌరవ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి గారు చెప్పిన ప్రధానమైన సూచలను అమలుపరచడానికి రాష్ట్రప్రభుత్వం తప్పక పరిశీలన చేస్తుందని గౌరవ సభకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, సభ్యులు ప్రివిలేజ్ మోషన్‌కు వెళ్లేదాకా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వదా?

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, the highest functionary, the Chief Executive of the State అయిన గౌరవ ముఖ్యమంత్రి గారి కార్యాలయం నుండి ఏ విధమైన స్పందన ఉంటుందో it is implied to all the departments. జిల్లా కలెక్టర్లకు సంబంధించి గౌరవ శాసన మండలి విషయంలో స్పందన ఉండాలని it is a set precedence. ఈ విషయంలో ఎటువంటి సందేహం అక్కర లేదు. ఏదో ఒక్క అధికారి వల్ల తప్పు జరిగితే మొత్తం ఇనిస్టిట్యూషన్‌ను బ్లేమ్ చేయడం మంచిది కాదు. ఈ విషయంలో సవరణ చేసుకునే కార్యక్రమం చేసుకుందామని గౌరవ సభ్యులు సుధాకర రెడ్డి గారికి తెలియచేస్తున్నాను. సభ్యులకు స్పందన రాలేదు కనుక స్పందన వచ్చే వరకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకకు పోదని మనవి చేస్తున్నాను. ఆ వ్యక్తిని we will ask for explanation as to why the replies are not given to the Hon'ble MLCs. We are on the point. When our Chief Minister decides what has to be done and his Office functions to give respect to the Hon'ble MLCs, we will abide by it and we will go to all the Departments and to the District Collect orates and we will also go in the same frame work.

శ్రీమతి మజ్జి శారద (నామినేటెడ్) : అధ్యక్షా, గవర్నర్ నామినీ సభ్యులంటే రాష్ట్రం మొత్తానికి సంబంధించిన వారు అవుతారు కాబట్టి మా లాంటి వారికి నియోజకవర్గం ఎక్కడ ఉంటుందనేది క్లారిఫై చేయమని కోరుతున్నాను.

MR.CHAIRMAN: Don't attach little importance to the topic.

శ్రీమతి మజ్జి శారద : అధ్యక్షా, ప్రెసిడెంట్ నామినీకి, గవర్నర్ నామినీకి నియోజక వర్గ విషయంలో క్లారిఫై చేయాల్సిందిగా కోరుతున్నాను. ప్రశ్నలు అడగటానికి కూడా ప్రెసిడెంట్ నామినీలకైతే రాష్ట్రమంతా ఇంపార్టెన్స్ ఉంది. ప్రెసిడెంట్ నామినీలకు నియోజక వర్గం లేకపోయినా వాళ్లు నియోజక వర్గాన్ని అడాప్ట్ చేసుకోకలుగుతారు. కాని గవర్నర్ నామినీలకు ఏ నియోజక వర్గం లేదు. అటువంటి వారి పరిస్థితి ఏమిటని క్లారిఫై చేయాల్సిందిగా మరోసారి కోరుతున్నాను.

డా. పి.వి. రంగారావు (నామినేటెడ్) : అధ్యక్షా, మీరూ, మేము ఇంకా కొంతమంది సభ్యులు గవర్నర్ గారిచే నామినేట్ చేయబడ్డ వాళ్లం. స్థానిక సంస్థల చేత ఎన్నుకోబడిన వాళ్లకు నియోజక వర్గం ఉన్నట్లే టీచర్ల నియోజక వర్గాలు, గ్రాడ్యుయేట్స్ నియోజక వర్గాలున్నాయి. మనకే ఏ నియోజకవర్గమంటూ లేదు. సభ్యుడు ఎక్కడ ఓటరో ఆ నియోజకవర్గంలో మాత్రమే ప్రివిలేజెస్ ఉండటం న్యాయం కాదేమో? ఏ విధంగా అయితే రాజ్యసభ సభ్యులు nominated by the President of India. ఆ స్థాయిలో మనకేమైనా అవకాశం ఉంటుందా? ఆ విధంగా మనలను డిఫైన్ చేయడానికి అవకాశం ఉంటుందా అనే దానికి సెక్రటరీ జనరల్ ఆఫ్ పార్లమెంట్‌కు ఒక లెటర్ వ్రాసి రాష్ట్రపతి చేత నియమించబడుతున్న రాజ్యసభ సభ్యుడి పరిధి ఏమిటి, ఆయన నియోజక వర్గం ఏమిటనే వివరాలు తెలుసుకొని ఆ విధంగానే గవర్నర్ నామినీలకు వర్తించే విధంగా చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కసుకుల జనార్ధన్ రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, కంటోన్మెంట్ ఏరియాలో జరుగుతున్నటువంటి ప్రభుత్వ కార్యక్రమాలకు ఎంఎల్‌సీలను ఆహ్వానించమని ఎన్నోసార్లు ప్రివిలేజెస్ కమిటీ ద్వారా లెటర్లు పంపించినా కూడా ఎక్కడా ఇన్విటేషన్లలో ఎంఎల్‌సీల పేర్లు ఉండడం లేదు. ప్రభుత్వ జీవోలలో ఏమే సభ్యులకు ఓటు హక్కు ఎక్కడ ఉందో ఆ నియోజక వర్గంలో వారు ఆహ్వానితులుగా ఉంటారని ఉంది. ఇటువంటి ప్రదేశాలలో కూడా దిక్కు లేకుండా పోతుంది. గవర్నర్ నామినీలంటే ఎక్కడికి పోవాలి. దాని గురించి ఒకసారి మీరు దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN : You are getting Invitations. మీకు ఇన్విటేషన్లు వస్తున్నాయా? Then what is the problem? రావడం లేదా?

శ్రీ కసుకుల జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఎటువంటి ఇన్విటేషన్లు రావడం లేదు.

శ్రీ మహ్మద్ జానీ : అధ్యక్షా, ఇన్విటేషన్‌లో సంబంధిత ఎం.ఎల్.సీల పేర్లు ఉండాలి. అలా కాకుండా అందరితోపాటు ఇన్విటేషన్లు ఇస్తున్నారు.

SRI PEER SHABBIR AHMED: We won't get any invitation letters.

శ్రీ కసుకుల జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఇది ఒక్కటే కాకుండా గవర్నర్ చేత నామినేట్ చేయబడ్డ నామినీలకు ప్రొటోకాల్ విషయంలో గౌరవ మంత్రి గారి ద్వారా కలెక్టర్‌కు లెటర్ ఇచ్చినా వాల్యూ లేనటటువంటి పరిస్థితి ఇప్పుడున్నది. 23 సంవత్సరాల తరువాత ఈ సభ మరల ప్రారంభించబడింది కాబట్టి చాలా మంది అధికారులకు శాసన మండలి గురించి అవగాహన లేదు. ఒకప్పుడు కంటోన్మెంట్ అంటే ఏ ఊరూ అని అడిగిన విధంగానే ఇప్పుడు ఎం.ఎల్.సీల పరిస్థితి వచ్చింది. మేము అడిగి గౌరవం తెప్పించుకోవడం కాదు కావలసింది ప్రభుత్వం మాకు ఇచ్చిన బాధ్యతల ప్రకారం గౌరవం గురించి అడుగుతున్నాం. ప్రభుత్వం సభ్యులకు ఇచ్చిన హక్కుల గురించి అడుగుతున్నాం. గవర్నర్ చేత నామినేట్ చేయబడ్డ వారికి ప్రభుత్వ జీవో ప్రకారం ఎక్కడ ఓటు హక్కు ఉంటుందో అక్కడ అడగమన్నారు. ఆ ఓటు హక్కు ఉన్న చోట అడిగితే ఎం.పీ., ఎం.ఎల్.ఏ ఉన్నారు కాని ఎం.ఎల్.సీ అంటే ఎవరు అని అడుగుతున్నారు. అంతకంటే ఏమీ లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ప్రొటోకాల్ అతిక్రమణ అనేది ఈరోజుల్లో చాలా అలవాటుగా మారిపోయింది. అధికార పార్టీ యొక్క అండ చూచుకొని ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా ప్రొటోకాల్ వయోలేషన్ చేస్తూ ఇతర పార్టీలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులను అవమానపర్చడం ఆనవాయితీగా మారింది. అయితే, ఎవరికి వయోలేషన్ జరిగినా ప్రివిలేజ్ మోషన్‌కు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అది చాలా లాంగ్ ప్రాసెస్. ప్రభుత్వం ఇస్తున్న సర్క్యులర్స్‌లో ప్రొటోకాల్‌ను అతిక్రమించినట్లయితే డిసిప్లినరీ యాక్షన్ తీసుకుంటామని అంటున్నారు కాని దానికి ప్రొవిజన్ ఎక్కడ ఇచ్చారు? ప్రొటోకాల్ వయోలేషన్ వల్ల ఏ ఒక్క అధికారి పైనా డిసిప్లినరీ యాక్షన్ తీసుకున్న సంఘటనలు ఎక్కడా లేవు. ఇక్కడికి వచ్చిన తరువాత డెప్యూటీ ఛైర్మన్ గారి సారథ్యంలో ఉన్న ప్రివిలేజ్ కమిటీలో వారు ఏదో వార్నింగ్ ఇస్తారు. అప్పుడు ఆ అధికారి క్షమాపణ తెలియచేస్తారు. దానితో కథ ముగిసిపోతుంది. ఛైర్మన్ గారి విషయంలో టీటీడీ అధికారులు సరిగా ప్రవర్తించకపోతే సరైనా ప్రొటోకాల్ ఇవ్వకపోతే అడిగితే దాని మీద వారు ఒక అపాలజీ లెటర్ వ్రాశారు. ఇక దానితో ముగిసినట్లేనా? తప్పు చేసిన వారికి పనిష్మెంట్ లేకపోవడం వల్ల మరల రిపీట్ అవుతోంది. అందుచేత, మనం ఒక అండర్‌స్టాండింగ్‌కు రావాల్సిన అవసరం ఉంది. అసెంబ్లీ సభ్యులు కాని, కౌన్సిల్ సభ్యులు కాని, పార్లమెంట్ సభ్యులు కానివ్వండి సభ్యుల తాలూకా గౌరవాన్ని కాపాడటంలో ఎవరైనా భంగకరంగా ప్రవర్తించినట్లయితే, ప్రొటోకాల్ వయోలేషన్ చేసినట్లయితే అట్టి అధికారుల పైన కాంపిటెంట్ అథారిటీస్‌కు ఎటువంటి డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవాలో ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి స్పెసిఫై చేస్తే తప్ప దీనికి పరిష్కారం ఉండదు కాబట్టి దీని గురించి ఆలోచన చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, హౌస్ షిఫ్టింగ్ గురించి అడిగినా మంత్రి గారు సమాధానం చెప్పలేదు. పాత అసెంబ్లీ ప్రెమిసెస్‌లోకి మారిస్తే తప్ప ఇక్కడ అందరికి మీకూ, మాకూ చాలా అసౌకర్యంగా ఉంది. పాత అసెంబ్లీ ప్రెమిసెస్‌లోకి మారిస్తే అందరికి సౌకర్యంగా ఉంటుందని ఇంతకుముందే తెలియచేశాను. మరొక విషయం, అసెంబ్లీలో ప్రొవైడ్ చేసినట్లు కొత్త, పాత ఎం.ఎల్.ఏ క్వార్టర్లలో వై-ఫై ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని కల్పించమని పోయినసారి మాట్లాడినప్పుడు అడిగితే దాని మీద కూడా మంత్రి గారు సమాధానం చెప్పలేదు. అలాగే, మీటింగులు పెట్టుకోవడానికి అక్కడ కాని, ఇక్కడ కాని కమిటీ హాల్ అనేది ఒకటి ఉంటే బాగుంటుందని అడిగితే దానికి కూడా సమాధానం చెప్పలేదు.

మిస్టర్ ఛైర్మన్ : దిలీప్ కుమార్ గారూ, మంత్రి గారు అన్నింటికి సమాధానాలు చెప్పారు. మంత్రి గారు చెప్పినప్పుడు మీరు సభలో లేరు. సభ్యులు ఇచ్చిన సజెషన్స్ బాగున్నాయి అన్నారు. అది చాలదా? బాగున్నాయి అంటే అర్థం ఏమిటి?

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, గౌరవ శాసన మండలి సభ్యులు, సభ్యురాండ్రు అనేక మంది ముఖ్యంగా పెద్దలు శారద గారు, పి.వి. రంగారావు గారు, జనార్ధన రెడ్డి గారు, వీరభద్రరావు గారు, దిలీప్‌కుమార్ గారు మరొకసారి మాట్లాడడం జరిగింది. డా.పి.వి. రంగారావు గారూ మాట్లాడుతూ, పార్లమెంట్ సెక్రటరీ జనరల్ గారికి ఉత్తరం వ్రాసి రాష్ట్రపతిచే నియమించబడిన రాజ్యసభ సభ్యులకు ఏ విధంగా అయితే ప్రివిలేజెస్ ఉన్నాయో అదే విధంగా కల్పించాలని చెప్పడం జరిగింది. We will definitely write and seek their opinions and suggestions. How should a Member, who has been nominated from the Governor side be accommodated in terms of Precedence? Definitely we will write a letter to the Secretary General Sir. ఆ విధంగా పార్లమెంట్ సెక్రటరీ జనరల్ సజెషన్ తీసుకొని ముందుకు వెళతామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఉ. 11.50

అధ్యక్షా, గౌరవ శాసనమండలి సభ్యులు శ్రీమతి శారదగారు, పి.వి. రంగారావుగారు, వీరభద్రరావుగారు, దిలీప్‌కుమార్‌గారు తదితరులు అనేక విషయాలపై చెప్పడం జరిగింది. Nominated by the President of India విషయంలో సెక్రటరీ జనరల్‌గారికి లెటర్ వ్రాయడం జరుగుతుంది. We will definitely write a letter and seek their opinions and suggestions. వాళ్ల సజెషన్‌ను బట్టి మేము ముందుకు వెళ్లడం జరుగుతుంది. ఇప్పుడే మేము నిర్ణయం తీసుకోలేము కదా. సోదరీమణి శారదగారు అడగడం జరిగింది. పంచాయతీరాజ్ యాక్ట్‌లో సవరణ చేయడం జరిగింది. ఏ నియోజకవర్గంలో వారు ఓటరుగా నమోదయ్యారో ఆ నియోజకవర్గానికి సంబంధించిన విషయంలో శాసనసభ్యులకు ఏ విధంగా ఉంటుందో ఇక్కడ కూడా అదే విధంగానే తీసుకోవడం జరుగుతుంది. జనార్థన్‌రెడ్డిగారు అడిగినట్లు మేము జిఏడి ద్వారా డిఫెన్స్ మినిస్ట్రీకి క్లారిఫికేషన్ ఇవ్వమని లెటర్ వ్రాయడం జరిగింది on behalf of the Government of Andhra Pradesh. We are waiting for the reply. We will reiterate this point and we will again communicate to the Defence Ministry. గౌరవ సభ్యులు దిలీప్‌కుమార్ గారు, ఇతర సభ్యులనేకమంది ఓల్డ్ ప్రెమిసెస్, న్యూ ప్రెమిసెస్ గురించి అడగడం జరిగింది. దాని గురించి ఈ రోజు ఛైర్మన్‌గారు ప్రత్యేక ప్రస్తావన చేయడం జరిగింది. స్పీకరుగారు కూడ ఒక అభిప్రాయంతో ఉన్నారు. మేమందరం కూడా ఒకసారి కూర్చుని ఈ విషయంలో ఒక నిర్ణయానికి రావడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. సెంట్రల్‌హాలును చేస్తే బాగుంటుందని కొందరు సభ్యులు సలహా ఇవ్వడం జరిగింది. కేవలం శాసనమండలి సభ్యులకు, అధికారులకు ప్రవేశం లేకుండా సెంట్రల్‌హాల్ ఏవిధంగా ఉన్నదో ఆ విధంగా తీసుకువెళ్లడానికి ఛైర్మన్‌గారు, స్పీకర్‌గారు ఒక నిర్ణయం తీసుకుంటారు.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : వేరేది ఎందుకండీ ఈ హౌస్‌ను అక్కడకు మారిస్తే అయిపోతుంది కదా.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : ఆ హాలు విషయంలో ముఖ్యమంత్రిగారు మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండే విధంగా అయితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. మంత్రులం అందరం కూడా పదిమంది కూర్చుంటే ఒక్కళ్లు లేవాలంటే చాలా ఇబ్బందవుతోందని అనుకుంటున్నాము. సభ్యులకు కూడా అదే విధంగా ఉంటుంది. ఇందులో ఏ రకమైన భేదాభిప్రాయాలు లేవు. వైఫై నెట్ కనెక్షన్లు, రెసిడెన్షియల్ ఇవ్వాలనే సూచనలను తప్పకుండా పరిశీలించి ప్రాధాన్యతా క్రమంలో తగు చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను. కమ్యూనిటీ హాలు విషయమై గౌరవసభ్యులకు రెసిడెన్షియల్ క్వార్టర్స్ విషయంలో కార్యాచరణ ప్రణాళిక ద్వారా తీసుకుంటున్నాము. ఖాళీ ప్రదేశాన్ని గుర్తించే విషయంలో సంబంధిత ఇంజనీర్లతో మాట్లాడతామని మనవిచేస్తున్నాను. మరొక్క సారి we would like to reiterate the point and we will uphold the respect and dignity and decorum of the House.

నాకు తెలిసినంతవరకూ ప్రివిలేజెస్ కమిటీ is meant for protocol. We will expedite the functioning and the processing on the directions of the Hon'ble Chairman on the Deputy Chairman. ఎక్కడైనా కంప్లైంట్ వస్తే దాని పరంగా వెంటనే నిర్ణయం తీసుకోవడానికి మరియు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో సంబంధిత శాఖకు ప్రివిలేజ్ కమిటీ సూచిస్తుంది. It is totally a privilege of the Privilege Committee. ప్రివిలేజ్ కమిటీకి ఇంకా ఏమన్నా అధికారాలు ఇస్తే ఏవిధమైన ఇబ్బంది ఉండదు. With this I would like to conclude Sir.

శ్రీ మహమ్మద్ జానీ : రెండు రోజుల క్రితం ప్రివిలేజెస్ కమిటీ రిపోర్టును హౌజ్ అడాప్ట్ చేయడం జరిగింది. ఇందులో సభ్యుల రైట్స్ గురించి పొందుపరచడమైనది. ఈ రిపోర్టును పరిశీలించి ప్రభుత్వం అమలు చేస్తే అందరూ శాటిస్‌ఫై అవుతారు. ఈ రిపోర్టులో ఇతర రాష్ట్రాలలోని సభ్యుల యొక్క హక్కులను గూర్చి కూడా వ్రాయడం జరిగింది. బీహార్, ముంబై, బెంగుళూరు రాష్ట్రాలలోని సభ్యుల యొక్క రైట్స్‌ను వ్రాయడం జరిగింది. అందులో ప్రోటోకాల్ గురించి కూడా వ్రాయడమైనది.

MR. CHAIRMAN : The Report was adopted by the House.

( సదరు రిపోర్టు యొక్క ప్రతులను సభ్యులందరికీ సర్క్యులేట్ చెయ్యవలసిందిగా గౌరవ సభ్యులు శ్రీ పి. సుధాకర్ రెడ్డి కోరారు.)

S RI D. SRIDHAR BABU: Definitely, we will examine it Sir.

<u>ప్రకటన</u>

**<u>1.9.2009 వరకు కార్యక్రమ పట్టికలో చేర్చబడని నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని మరియు స్వల్పవ్యవధి ప్రశ్నలు, సమాధానాల గురించి.</u>**

MR. CHAIRMAN: I am to announce to the House that as per the practice in vogue answers to 95 Starred Questions, 27 Un-starred Questions and 35 Short Notice Questions which were not included in the lists till 1-09-2009 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred, Un-starred and Short Notice Questions and Notices under Rule 70 and 311 admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

<u>సంతాప ప్రతిపాదన</u>

<u>ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు మాజీ సభ్యులు శ్రీ మాధాడి రంగారెడ్డిగారి మృతి గురించి</u>

మిస్టర్ ఛైర్మెన్ : "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ మాధాడి రంగారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ మాధాడి రంగారెడ్డి గారు మెదక్ జిల్లా గజ్వేల్ తాలూక కోండకండ్ల గ్రామములో జన్మించారు. వీరు మెదక్ జిల్లా స్థానిక సంస్థల నుండి శాసన పరిషత్తు సభ్యునిగా ఎన్నికైనారు. వీరు 1961 నుండి 1981 వరకు గజ్వేల్ పంచాయతీ సమితి అధ్యక్షునిగా మరియు జిల్లా సహకార బ్యాంక్ అధ్యక్షునిగా పనిచేశారు. వీరు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2009 సంవత్సరము ఆగష్టు 22 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 78 సంవత్సరములు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము.

( రెండు నిముషాలపాటు సభ మౌనం పాటించడమైనది.)

MR. CHARIMAN : Now, the House is adjourned for 15 minutes for tea break.

( The House adjourned at 11.56 A.M. for tea break)

మ. 12.10

(THE HOUSE REASSEMBLED AT 12.17 P.M. WITH HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now, Special Mention.

<u>ప్రత్యేక ప్రస్తావనలు</u>

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) :- అధ్యక్షా, ఏలూరు పట్టణంలో తమ్మిలేరు ఏటిగట్టు ప్రక్కన, రజకుల చాకిరేవు స్థలాన్ని స్థానిక ఎం.ఎల్ఏ అనుచరులు అక్రమంగా కబ్జాకు పాల్పడిన విషయంపై మరియు రజక వృత్తిదారులకు తగిన న్యాయం చేయడం కోసం తమరి ద్వారా తగు చర్య తీసుకోమని కోరుతూ దరఖాస్తు సమర్పిస్తున్నాను.

(దరఖాస్తు ఛైర్మన్‌గారికి సమర్పించడమైనది.)

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లి) :- అధ్యక్షా, ఒక ఉన్నతమైన ఆశయంతో, ఒక్క పేద విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఏకైక సంకల్పంతో గౌరవనీయులు, పెద్దలు రాజశేఖర్ రెడ్డి గారు బిసి, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్పుల ద్వారా సహాయం చేస్తున్నారు. అయితే కొంతమంది విద్యార్థులకు ఆఫీసర్ల వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వరంగల్ జిల్లాలో మొత్తం 70వేలమంది బిసి, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు ఉన్నారు. అందులో ఎక్కువ శాతం బిసి విద్యార్థులు ఉన్నారు. 19 మంది మెంబర్స్ ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఉన్న డిపార్టుమెంట్‌లో ఇద్దరు ముగ్గురు పని చేయడం లేదు. ఇందులో ఉన్నవారిలో కూడా కొంతమందికి కంప్యూటర్ విద్య గురించి ఏ విధమైన పరిజ్ఞానం, అవగాహన ఉండడం లేదు. దీనివలన ఎన్‌రోల్‌మెంట్ చేసుకునే విధానానికి విద్యార్థులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇందుకు సంబంధించి గత రెండు రోజులుగా వరంగల్ జిల్లాలో విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేయడం కూడా జరిగింది. కావున దీనిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ మీ ద్వారా పిటీషన్ సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడమైనది.)

మ.12. 20

جناب ابراہیم بن عبداللہ مسقطی: عالی جناب چیرمین صاحب! اتوار کی رات اور پیر کے دن میں جو بارش ہوئی ہے اولڈسٹی اور نیوسٹی کے اندر، اس کی وجہ سے کئی گھر برباد ہوگئے ہے۔غریب لوگوں کے گھروں کے اندر جو سامان تھا وہ پورا سامان روڈ کے اوپر آگیا ہے، کسی کو بھی گھروں میں رہنے کی جگہ نہیں ہیں۔اتنی بری حالت ہے اس وقت اولڈسٹی میں جس کی کوئی انتہاء نہیں ہے اور حکومت کی طرف سے کوئی مدد بھی نہیں کی جارہی ہے اس معاملہ میں۔ان لوگوں کے گھروں میں کھانے کا سامان بھی ختم ہوگیا اور گھر کا سامان بھی برباد ہوگیا، اس کے باوجود بھی ان لوگوں کو کسی طرف سے امداد نہیں مل رہی ہے۔ تو میں جناب سے یہی گزارش کرنا چاہتا ہوں کہ آپ حکومت کو توجہ دلائے۔ بلدیہ کا عملہ کدھر ہے سمجھ میں نہیں آرہا ہیں، الکٹرک والے کدھر ہے سمجھ میں نہیں آرہے ہیں، کوئی آدمی بھی کام کرنے کے لئے تیار نہیں ہے۔تو ہماری گزارش یہی ہے آپ سے کم سے کم ان غریبوں کا کچھ تو خیال کیا جائے۔

<u>అర్జీల సమర్పణ</u>

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లి) : అధ్యక్షా, బుడమేరు వరద ముంపు కృష్ణా జిల్లా విజయవాడ నగర జనజీవనాన్ని స్థంభింప చేస్తోంది. పంట పొలాలు, నివేశన స్థలాల ప్రాంతాలన్నీ కూడా ఇబ్బందులకు గురవుతున్నాయి. దీనిని నివారించడం కోసం బుడమేరు డైవర్షన్ స్కీమ్ అనే దాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది. అయితే ఈ డైవర్షన్ స్కీమ్‌లో వచ్చిన ఇబ్బందుల్ని ˇNational Highways Authority of India, V.T.P.S and Railways కలిసి సమన్వయంతో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల, నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా వారిలో కదలిక లేదు. దాని మీద సత్వరమే చర్యలు తీసుకుని ఆ డైవర్షన్ స్కీమ్ పనులు పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే, పశ్చిమ గోదావరి జిల్లా ఉండి గ్రామ పంచాయితీలో ఎస్టీలకు 1999వ సంవత్సరంలో ఇళ్ల స్థలాల పట్టాలిచ్చారు. కాని వాటికి సంబంధించి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. అవన్నీ కూడా లోతట్టు ప్రాంతాలు. అందులో ఇళ్లు వేసుకోవాలంటే సాధ్యం కాని ప్రాంతం. కాబట్టి దాన్ని మెరక చేయించి అక్కడ ఇళ్ల నిర్మాణం చేసి, వాటికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లాలో బి.సి. విద్యార్థుల ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో గాని, ట్యూషన్ ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో గాని, స్కాలర్‌షిప్పుల మంజూరు విషయంలో కాని అక్రమాలు జరుగుతున్నాయి, నిధుల దుర్వినియోగం జరుగుతున్నది. దాని మీద విచారణ జరిపించవలసిందిగా తమరి ద్వారా పిటీషన్ అందచేస్తున్నాను. దాన్ని పిటీషన్స్ కమిటీకి రిఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ అందచేయడమైనది)

MR. CHAIRMAN: Now we will take up item No. IV of the Agenda

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రాలు</u>

1. A copy of the Statement of Fiscal Policy as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005,

2. A copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Receipts) for the year ended 31st March, 2008, as required under Section 151 (2) of Constitution of India and

3. A copy in each of the 29th and 30th Annual Reports of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the years 2003-2004 and 2004-2005 along with reasons for delay, as required under Section 619-A of the Indian Companies Act, 1956.

<u>70 వ నియమం క్రింద ప్రభుత్వ దృష్టికి తేబడిన అంశములు</u>

<u>**i)** ప్రకాశం జిల్లా, జిల్లా విద్యాధికారి చేసిన అవకతవకలకు సంభందించి శాసనపరిషత్తు సభ్యులు సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి మరియు విటపు బాలసుబ్రహ్మణ్యం ఇచ్చిన నోటీసుకు సమాధానం.</u>

SRI D. MANIKYA VARA PRASADA RAO (MINISTER FOR SECONDERY EDUCATION): The Government in G.O.Rt. No. 847 dated 15-12-2005 suspended Sri K. Jayachandra Kumar, the then District Educational Officer, Prakasham District, on the basis of the report submitted by the D.S.C, Hyderabad regarding certain irregularities committed in Transfer Counseling 2005.

The transfer orders issued to 356 teachers in Prakasham District were cancelled by the Government and all these teachers were given deputation orders in January, 2006 to different places. Subsequently, the District Educational Officer was reinstated into service, pending enquiry and articles of charges were framed against him in G.O. Rt. No. 733 dated 13-07-2007 and the case has been entrusted to the Commissioner of Enquiries to conduct regular enquiry vide G.O. Rt. No. 26, dated 19-01-2008 and the enquiry report is awaited.

All the 356 Teachers who were on deputation were allowed to participate in the recent Transfer Counseling 2009 and are transferred to different places, as per counseling rules.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మేము కాలింగ్ అటెన్షన్ ఇచ్చిన అంశానికి, మంత్రిగారు ఇచ్చిన జవాబుకు ఏమీ సంబంధం లేదు. 356 మంది టీచర్ల బదిలీలు క్యాన్సిల్ చేసి మేము సర్దుబాటు చేశామని మంత్రిగారు రిప్లయ్ ఇచ్చారు. మేము వాళ్ల గురించి అడగలేదు. మేము అడిగింది ఆఫీసు రికార్డులో 346 మంది టీచర్ల బదిలీలని ఆఫీసు రికార్డుల్లో ఉంది. కాని ఇంటి దగ్గర కూర్చొని 115 మందికి డిఇఓ సస్పెండ్ అయిన పది రోజుల తర్వాత దొంగ ఆర్డర్లు వేస్తే, అప్పుడు ఉన్న ఎంక్వయిరీ ఆఫీసర్ వెరిఫై చేసి, వారి శాఖాధికారులతో విచారణ చేయిస్తే, 115 మంది దొంగ ఆర్డర్లు ద్వారా ఉద్యోగాల్లో చేరారని తేల్చారు. వారందరి మీద చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. వాళ్లకు రెండు ఇంక్రిమెంట్లు కట్ చేసి, ట్రాన్స్‌ఫర్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో వారందరూ ట్రిబ్యునల్‌కు వెళ్లి అకడమిక్ ఇయర్ అయ్యే దాకా అక్కడే ఉంటామని

ఆర్డర్ తెచ్చుకున్నారు. మళ్లా రీకౌన్సిలింగ్ పెడితే, 24మంది రీకౌన్సిలింగ్‌కు వెళ్లారు. మిగలిన వారందరూ అకడమిక్ ఇయర్ దాకా ఉండేందుకు వీలుగా తెచ్చుకున్న ఆర్డర్‌ను ఆధారంగా చేసుకుని ఆగిపోయారు. ఈ విషయాన్ని ఇన్‌ఛార్జ్ డిఇఓ 3-04-2006వ తేదీన డిటేల్డ్‌గా డైరక్టర్ ఆఫీసుకు రిప్లయ్ పంపించారు. ఆ కాపీలు మా దగ్గర ఉన్నాయి. మరి అవి డైరక్టర్ ఆఫీసులో ఉన్నాయో లేదో మాకైతే తెలియదు. మరలా, 2009 సంవత్సరంలో బదిలీలు జరుగుతున్నప్పుడు వీరందరూ మరల అక్కడే ఉండటానికి ప్రయత్నం చేస్తే, 44 మంది కోర్టుకు వెళ్లారు. అధ్యక్షా, ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును డైరక్టర్ ఆఫీసు వాళ్లకు చదవడానికి కూడా తీరిక లేదు. కోర్టు ఏమి చెప్పిందంటే, ఇంక్రిమెంట్లు కట్ చేయవద్దు కాని, జి.ఓ. నంబరు 15 ప్రకారం బదిలీలు చేయమని అంటే, ఆ 44 మంది కోర్టుకు వెళ్లితే, మిగిలిన 90 మంది ఇప్పటి వరకు అక్కడే కంటిన్యూ అవుతున్నారు. వారు చెప్పేదేమిటంటే, మేము దొంగ ఆర్డర్లు తెచ్చుకుని చెలామణి అవుతున్నాము, మమ్మల్ని ఎవరూ ఏమి చేయలేరని. ఇక్కడ మేము 115 మందా 120 మందా అని వ్యక్తుల గురించి చెప్పడం లేదు. అసలు ప్రభుత్వాన్నే ధిక్కరించి దొంగ ఆర్డర్లు వేస్తూ ఉంటే, మన గవర్నమెంట్ ఏమి చర్య తీసుకోకుండా ఉంటే, ఇక రేపొద్దున ఎవరైనా దొంగ ఆర్డర్లు తెచ్చుకోవచ్చు. ఈ సందర్భంగా మంత్రిగారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకుని వస్తున్నాను. అదే జిల్లాలో ఒక టీచర్ డైరక్టరు పేరుతోనే తన తొమ్మిది నెలల గ్యాప్ పీరియడ్‌ను condone చేసుకుంటూ ఒక జి.ఓ.ను విడుదలచేసినట్లుగా దొంగ ఆర్డర్ పుట్టించాడు. మేము దాన్ని పట్టుకుంటే, డైరక్టర్ కూడా ఆశ్చర్యపోయాడు. అతని మీద చర్య తీసుకోమని కోరితే, ఇంతవరకు దిక్కు లేదు. రేపొద్దున మంత్రి మాణిక్య వరప్రసాదరావు పేరుతో కూడా ఆర్డరు తెచ్చుకుని, చెలామణి అవవచ్చు అనే నమ్మకం ఇప్పుడు జనానికి వచ్చింది. కాబట్టి ఆ కోణం నుండి మేము వీళ్ల గురించి అడుగుతున్నాము తప్ప, వాళ్లను మీరు బదిలీ చేస్తే ఎంత, చేయకపోతే ఎంత? కాని డిపార్టుమెంట్ ప్రిస్టేజ్ ఇన్‌వాల్వ్ అయి ఉంది. కాబట్టి ఈ విషయంలో సీరియస్‌గా ఆలోచించమని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : బాలసుబ్రమణ్యం ....

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : సార్, స్పెషల్ మెన్షన్ కింద అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : నేను ఇందాక పిలిచినపుడు మీరు లేరు. ఇప్పుడు ఆల్‌రెడీ కాలింగ్ అటెన్షన్ తీసుకున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : ఇందాక నేను లేకపోవడం తప్పే సార్. చివరి రోజు కాబట్టి, కాలింగ్ అటెన్షన్ అయిన తర్వాత ఒక్క అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN: I cannot allow. I have taken-up calling attention now. I called your name, you were not there then...Please do not violate the procedure. You give the paper so that I can forward it to the Government....You give the paper in my Chamber.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, ఒక అన్యాయం జరిగితే, అట్టి దాన్ని సరి చేసామని మంత్రిగారు సమాధానం చెప్పడం శోచనీయం. నేనూ, రామిరెడ్డిగారు కనీసం పదిసార్లు దీని మీద రిప్రజెంట్ చేశాము. ఎన్నిసార్లు రిప్రజెంట్ చేసినా, ఎన్నిసార్లు ఎన్ని కాగితాలు ఇచ్చినా, ఒక్క దాన్ని కూడా పట్టించుకోలేదు. దురదృష్టవశాత్తు, మన డిపార్టుమెంట్ ఈ తప్పుడు ఆర్డర్లు తీసుకున్న వాళ్ల పక్షానే నిలబడింది తప్ప, న్యాయం వైపు నిలబడలేదు.

మ. 12.30

మాకు కూడా విసుగు వస్తున్నది . ఇలాంటి అంశాలు పట్టుకుని వీటిపై సుదీర్ఘంగా తీవ్రంగా పోరాడడం జరిగింది. ఈ డిపార్ట్‌మెంట్ అధికారులు దీనిని అరికట్టడానికి ప్రయత్నం చేయని తీవ్రమైన పరిస్థితిగా ఈ ఇష్యూ ఇక్కడకు రావడం జరిగింది. మంత్రిగారి దృష్టికి ఈ ఇష్యూ ఇప్పుడు తెస్తున్నాము, అంతకు పూర్వం ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇవో, ఎడిషనల్ డైరెక్టర్ వంటి ఉన్నతాధికారుల దృష్టికి ఎన్నోసార్లు తెచ్చినా కూడా దీనిపైన కించిత్తు కూడా కదలక లేదు. పరిస్థితి ఈ విధంగా ఉంటే మేము రిప్రజెంట్ చేయాల్సిన అవసరం లేదు. ఈరోజు వారు కాలరెత్తుకుని డిపార్ట్‌మెంట్ మమ్ములను ఏమీ చేయలేదు, మా ఇష్టారాజ్యంగా చేస్తాము, ఎవరేమి చేస్తారు చూస్తామనేవిధంగా అహంకారం ప్రదర్శిస్తున్నారు. కాబట్టి దయచేసి దీనిపైన వెంటనే చర్య తీసుకోండి .

శ్రీ బి. మోహన్ రెడ్డి : సార్, నాకు ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి .

MR. CHAIRMAN: You are not following the procedure properly. You have not given your name. You have to move the motion. The notice of motion was given by Rami Reddy garu and Balasubrahmanyam garu, which I allowed. మీరే ఇంత స్ట్రిక్ట్‌గా గవర్నమెంట్‌ను వయొలేట్ చేయవద్దని అంటారు. ఒక పద్ధతి ఉంది. లిస్టెడ్ నేమ్స్ 311 క్రిందకు పోతుంది. అందులో వారు ప్రకాశం జిల్లాకు సంబంధించి అడిగారు. వారు ఇద్దరు మాత్రమే అడిగారు. కనీసం ఔట్‌సోర్స్‌కు కూడా లిమిట్ ఉంటుంది. మనకు అదీ ఉండదు. Rules are there and they are applicable to all. If I am allowing anybody else, you point it out. You may come with Privilege motion for contempt of House and misleading the House, then I will forward the same to the Committee for taking necessary action. If you have got correct information, then I will refer the matter to the Committee and get the Report within one month. I will also ask the Committee to include you as Special Invitee in the said Committee.

శ్రీ బి. మోహన్ రెడ్డి : సార్, తమకు సమాచారం తెచ్చి ఇవ్వమంటారా? అలాగే .

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు రామిరెడ్డిగారు, బాల సుబ్రహ్మణ్యంగారు ఒంగోలు జిల్లాలో 2005లో టీచర్ల బదిలీలకు సంబంధించి కొంత లోపభూయిష్టమైన అంశం బయటకు తేవడం జరిగింది. దానిపట్ల డిపార్ట్‌మెంట్ ఏమిచర్యలు తీసుకుంటుందో సమాధానంలో చెప్పాము. తప్పకుండా అలాంటి పొరబాట్లు జరిగితే అధికారులను ఉదాసీనంగా వదిలివేసే పరిస్థితి లేదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. 2009 కౌన్సిలింగ్ చూశారు. 1లక్ష 75 వేల మంది టీచర్లను బదిలీ చేస్తే ఒక్క అభియోగం కూడా రాలేదు. 2005 లో ఒంగోలు జిల్లా డిఇవో చేశారని సభదృష్టికి తెచ్చినా ప్రభుత్వం సరిగా స్పందించలేదని అన్నారు. గౌరవసభ్యులు వారు చెప్పిన సంఖ్యలో కొంత తేడా ఉంది. అయినప్పటికీ మేము వాటిని రెక్టిఫై చేసినట్లుగా సమాచారం ఉంది. ఇంకా ఎవరన్నా 2009 కౌన్సిలింగ్‌లో పార్టిసిపేట్ చేయకుండా తప్పుడు ఆర్డర్స్‌తో పనిచేస్తున్నారు అనే అభియోగం ఉంటే తప్పకుండా రెక్టిఫై చేసుకుంటామని ఈ సభద్వారా తెలియజేస్తున్నాను. if they are continuing with the same old order, మీరు ఎస్టాబ్లిష్ చేస్తే, we will act according to the rules and regulations.

**ii) కల్తీకల్లు త్రాగడం వల్ల ఆరుగురు వ్యక్తులు మరణించడానికి సంబంధించి సర్వశ్రీ చేరుపల్లి సీతారాములు, పువ్వాడ నాగేశ్వర రావు మరియు దాచూరి రామిరెడ్డి ఇచ్చిన నోటీసుకు సమాధానం. (అనుబంధం)**

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, కల్తీ కల్లువలన మన రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మరణాలు సంభవిస్తున్నాయి. 7, 8 సంవత్సరాల క్రితం మీకు కూడా గుర్తుండి ఉంటుంది అల్వాల్‌లో 22 మంది చనిపోయారు. ఈ మధ్య 18, 19 తేదీల్లో కల్తీ కల్లు త్రాగడం వలన వచ్చే జబ్బుల గురించి పత్రికలలో, టివిల నుండి కూడా చూపించారు. కొన్ని మరణాలు సంభవించాయి. అవి కల్తీకల్లు మరణాలని కాలింగ్ ఎటెన్షన్ ఇచ్చాము. ఈ సభదృష్టికి తెచ్చాము. అవి కల్తీ కల్లు త్రాగడం వలన మరణాలు కావు, natural deaths, either due to ill-health or బావుల్లో ఇద్దరు దూకారు, ఒకరు ముసలితనంతో, ఒకరు ఇల్‌హెల్త్ వలన మరణించారని చెప్పారు. క్లోరల్ హైడ్రేట్ కలిపినది 2007-08లో 7297 కిలోలు, 2008 - 09లో 6595 కిలోలు, 1.4.09 నుండి 31.7.09 వరకు ఈ మూడు నెలల ఎలక్షన్ పీరియడ్‌లో 223 కేసులు వచ్చాయి.

మ. 12.40

ఈ మూడు నెలల్లో దీనికి ఎలక్షన్సు పీరియడ్, 223 కేసులు. ఇది క్లోరల్ హైడ్రేట్ కలిపింది. డైజోఫాం సీజ్‌కి 117 కేజీలు అయితే , 2008-09 లో 1120 కేసులు ఈ డైజోఫాం త్రాగడం వల్ల వచ్చినవి. ఎందుకు తీసుకు వచ్చారు? ఎందుకు సీజ్ చేశారు? కల్లులో కలపడానికి కల్తీ కల్లు తయారు చేయడానికి. హైదరాబాదు జిల్లాలో తాడి చెట్లు లేవు, రంగా రెడ్డి జిల్లాలో కూడా పరిమితంగానే వున్నాయి. టయస్ అనే కల్లు కొన్ని వేల లీటర్సు కల్లు యిక్కడ పొద్దున్నే తయారవుతోంది. I know, there is powerful lobby. మీరున్నా, యింకో గవర్నమెంటు వున్నా చెప్పాల్సిందే. చెబుతారు. ఎక్సైజ్ డిపార్టుమెంటు చాలా బాగా పని చేస్తోందని. This Department itself is totally corrupt. అందుకని మనం క్లీన్ అడ్మినిస్ట్రేషన్ యిచ్చేప్పుడు వాస్తవం ఏం జరిగిందో దాని మీద ఆధార పడి అలా యివ్వడానికి ప్రయత్నం చేస్తే న్యాయం జరుగుతుంది సార్.

ఇప్పుడు క్లోరల్ హైడ్రేట్ గాని, డైజోఫాం గాని, ఆల్ఫాజోనల్ సీజ్ గాని యివి పట్టుకొని వారి మీద కేసులు పెట్టారు. అలా ఎవరికైనా శిక్షలు వేశారా దయచేసి చెప్పాలని కోరుతున్నాను. గతంలో యిలాంటి ఘటనలు జరిగినపుడు చనిపోయిన వారికి ఏమైనా నష్టపరిహారం కింద యిచ్చారా? ఇప్పుడు వీళ్లకు కూడా ఏమైనా యిచ్చారా? అది కూడా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : విషయం ఏమో చాలా సీరియస్ విషయం. పెద్దలు నాగేశ్వర రావు గారు కొన్ని విషయాలు చెప్పారు. ఇందులో కల్లు వ్యసనం నుండి తప్పించే శిబిరాలను ప్రారంభించడం అయింది అన్నారు. అంటే ఆ వ్యసనం తప్పించడానికి ప్రత్యామ్నాయం ఏమైనా అంటే, సారానో, బీరో యింకోటేమైనా ఏర్పాటు చేస్తున్నారా? శిబిరాలంటే అర్థం కావడం లేదు అధ్యక్షా. అంటే కల్లు వ్యసనం నుండి మారడానికి యింకొక రకమైన మందు త్రాగించడం అనే అర్థం వస్తుంది. కాబట్టి దానికి సంబంధించి సమాధానం చెప్పాల్సి వుంది అధ్యక్షా.

ఇంక కల్తీని నివారించాలి ఆ కల్తీ కల్లు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలి. అక్కడ ఏ విధమైన అభ్యంతరం వుండవలసిన అవసరం లేదు. అయితే అలాంటి వారిపై చర్యలు తీసుకునేది తక్కువ, తప్పులు చేసిన వారిని వెనుకేసుకొచ్చిన సంఘటనలు ఎక్కువ. అదే సందర్భంలో కల్తీ పేరుతో 747 జీవో తీసుకు వచ్చి, హైదరాబాదు చుట్టూ 50 కి.మీ. దూరంలో వున్న, ఆ పరిధిలో వున్న ప్రతి షాపునూ బంద్ పెట్టాలని మొత్తం షాపులను బంద్ పెట్టారు. దీని మూలంగా హైదరాబాదు సరౌండింగ్‌లో వున్న కల్లు గీత కార్మికులకు పని లేకుండా పోయింది. అంటే ఈ కల్తీ

పేరుతో కల్లుగీత కార్మికులకు పనిలేకుండా పోవడమే కాకుండా, ఈ కల్లు గీత సహకార సంఘాలను రద్దు చేసే పరి స్థితి ఉత్పన్నమైంది. దీనిని మీరు విత్ డ్రా చేసుకుంటారా?

శ్రీమతి పుల్లా పద్మావతి : అధ్యక్షా, వారు ఏ రకంగా అన్నారో తెలియదు. వారు కల్లు తాగు తున్నారు కాని, ప్రత్యేకంగా...............

మిస్టర్ ఛైర్మన్ : నువ్వెందుకమ్మా మధ్యన. I am not allowing. No mike...Please take your seat. అయాం నాట్ ఎలవింగ్. నో మైక్. రూల్ చదవవు ఏమీ చదవవు. ఏముంది యిందులో వారందరికీ తెలి యదా? ఎవరైతే మోషన్ మూవ్ చేస్తారో వారే పార్టిసిపేట్ చేస్తారు. నీవు ప్రొసీజర్ చదువుకుని రామ్మా.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, కల్లు వ్యసనం నుండి తప్పించే శిబిరాలను ప్రారంభించడం అయింది అని అంటే దానికి వివరణ కావాలని అడిగామండి. వేరే కాదు. ఇంకొక విషయం ఏమన్నారంటే, ఇందులో లింక్ కల్లు గీత కార్మికులకు కూడా వుంది అధ్యక్షా. కాబట్టి దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని నేను తమరి ద్వారా ప్రయత్నం చేస్తున్నాను. సాంకేతిక శాస్త్ర విజ్ఞానం పెరిగిన ఈ రోజులలో ఈ కల్తీ సారా నివారణకు, ఈ కల్లులో కల్తీలో వున్న మత్తు లేకుండా శీతల పానీయంగా మార్చి దానిని అమ్మడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా? దాని వల్ల కల్తీ కల్లు నివారించడానికి అవకాశం వుంటుంది. కల్లు గీత కార్మికులకు ఉపాధి కల్పించినట్లు అవుతుంది. కల్లుతో బెల్లం తయారు చేయవచ్చు. చక్కెర, మందులు తయారు చేయవచ్చు అని చాలా మంది సభ్యులు చెప్పారు. ఆ విధంగా తయారు చేయడం ద్వారా ఆ వృత్తిని కాపాడటానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసు కుంటుందో తెలియజేయవలసిందిగా తమరి ద్వారా అడుగుతున్నాను. అదే విధంగా వారికి రక్షణ కల్పించాలి. తాటి చెట్టు మీద నుంచి పడి చనిపోతే ఎక్స్‌గ్రేషియా యిస్తున్నారు, కానీ దానికి చాలా పరిమితులున్నాయి. దాని వల్ల చాలా సమస్యలు వస్తున్నాయి. అవి పెండింగులో వున్నాయి. కాబట్టి వారికి తగిన విధంగా ఎక్స్‌గ్రేషియా యివ్వాలని నేను తమ ద్వారా కోరుతున్నాను. అలాగే చెట్లు ఎక్కడానికి కూడా ఏ వైనా స్పెషల్‌గా పరికరాలు అందించడానికి ఆలోచన వుందాని కూడా తమ ద్వారా అడుగుతున్నాను అధ్యక్షా. ఈ విధంగా చేస్తే అనాదిగా వస్తున్న కల్లు, ఈ కల్తీ పేరుతో ఈ వృత్తే నాశనం చేసే పరిస్థితి వస్తే లక్షల మంది కల్లు గీత కార్మికులకు పని లేకుండా పోయే ప్రమాదం వుంది. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కల్లు గీత కార్మికులకు పని, రక్షణ కల్పించాలి. ప్రభుత్వం యిచ్చినటువంటి జీవో 747 రద్దు చేసుకోవాలి అని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా,మీరు అనుమతిస్తే,

మిస్టర్ ఛైర్మన్ : అయాం నాట్ అలవింగ్ ఎనీ బడీ. (అంతరాయం ) మోహన రెడ్డి గారికి చెప్పాను అతను అర్థం చేసుకున్నాడు. కూర్చున్నాడు. No, I am not allowing anybody...Please take your seat. Do not argue with me, it is not a Court. I am only trying to give training, so that, you will learn and get habituated with the procedures of the House.

(అంతరాయం )

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా, మీరు అనుమతిస్తే, నా ఛాన్స్‌ను వారికి యిస్తారేమోనని. అవకాశం వుంటే వారికి యివ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : నీ ఛాన్స్ మినిష్టరు గారికి యిస్తాను. You have to guide the Senior Members and guide the House, but not this way. ఇదేమీ పంచుకునేది కాదు. పంచుకునేవి బయట వుంటాయి. ఇక్కడ కాదు. ఏమో నాకు తెలిసీ తెలియక చెబుతాను. లక్ష్మీ నారాయణ గారూ యిలా వుంది. ఉదయమే వచ్చి ఒకరు రెయిజ్ చేశారు. సార్, నా దగ్గర ఈ ఇన్ఫర్మేషన్ వుంది కైండ్లీ షేర్ దిస్ ఇన్ఫర్మేషన్ అని రామిరెడ్డి గారికి యివ్వచ్చు. సీతారాములు గారికి యివ్వచ్చు కదా? అది యివ్వరు, అది చదవరు. ప్రొసీజరు చూడరు. మీరు కూడా అలాగేనండీ ఇంద్రసేనా రెడ్డి గారూ. మోహన్ రెడ్డి గారూ మీరు చెప్పండి, నాగేశ్వర రావు గారూ మీరు చెప్పండి. మీరు మీ వద్ద వున్న ఇన్ఫర్మేన్‌ను వారికి ఇవ్వరు. అది చేయరు.

శ్రీ డి. ప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి ప్రశ్నలను నేను కూడా అంగీకరిస్తు న్నాను. ఈ చని పోవడం అన్నది యిది తాగడం వల్లనే అని కాదు, అది తాగడం కూడా ఒక కారణం అయి వుండ వచ్చు. కల్తీ కల్లు హార్మ్ చేయదని ప్రభుత్వం చెప్పడం లేదు. నేను కూడా అలా చెప్పదలచుకోలేదు. ఈ కల్తీ కల్లు రాష్ట్రంలో కొన్ని దశాబ్దాలుగా, శతాబ్దాలుగా వున్నటువంటి హేబిట్. దానిని తగ్గించే ప్రయత్నం జరుగుతోంది. పర్టి క్యులర్‌గా గత 5 సంవత్సరాలుగా మీరు చూసినట్లైతే, ఈ విషయంలో ప్రభుత్వం చాలా డెసిషన్సు తీసుకోవడం జరి గింది. సభ్యులందరూ యిది గమనించాలని కోరుతున్నాను.

మ. 12.50

ఒకప్పుడు టాడీ అనేది కేవలం ఆదాయ మార్గంగా ప్రభుత్వాలు ఆలోచించి, ఎంకరేజ్ చేసే కార్యక్రమాలను చేయడం జరిగింది. ఆ విధంగా ఎంకరేజ్ చేసినపుడు, ఆక్షన్స్ నిర్వహించడం కూడా జరిగింది. పెద్ద ఎత్తున కల్తీ కల్లును తయారు చేయడం, తద్వారా అనేక మంది మరణించడం కూడా జరిగింది. అయితే తమకు రూ.54 కోట్లు ఆదాయం వస్తోంది కదా అని ప్రభుత్వాలు కొన్నిసార్లు చూసీ చూడనట్లుగా ఊరుకోవడం కూడా జరిగింది. 2004 తరువాత, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ మొత్తాన్ని రూ.14 కోట్లకు రెడ్యూస్ చేసి, హైదరాబాదుకు చుట్టూ వున్న వాటిని ఎత్తివేయడం కూడా జరిగింది.

దానినే సీతారాములు గారు ప్రస్థావించారు. వాటిని తీసివేసారు కదా, వారి పొట్ట కొట్టేసారని అన్నారు. ఇంత పెద్ద క్యాపిటల్ సిటీలో మనకు తాటి చెట్లు లేకుండా వుంటే, కల్తీ కల్లు పెద్దఎత్తున వస్తూ వుంటే, ఉపాధి అనే పేరుతో కొన్ని వందల మంది త్రాగడానికి అవకాశం ఇస్తే, కొన్ని వందల మంది అది తాగి చనిపోతూ వుంటే కూడా దానిని చూస్తూ ఊరుకుంటే, ఆ ప్రభుత్వం బాధ్యత లేని ప్రభుత్వమే అవుతుంది. అందుచేత దానిని అరికట్టాలని ఈ ప్రభుత్వం కొన్ని చర్యలను ధైర్యంగా తీసుకోవడం జరిగింది. అయితే సీతారాములు గారు దాని మీదనే ఆధారపడి వున్న వారి ఉపాధి సమస్య గురించి ప్రస్తావించారు, అది సమంజసమే, దాని గురించి ఆలోచించాలి. అందువల్ల కల్తీకల్లును అరికట్టాలనే ఉద్దేశ్యంతో ఈ చర్యలను తీసుకోవడం జరిగింది.

టాడీ టాపర్స్‌కు ఇచ్చే కంపెన్సేషన్ విషయానికి వస్తే, పర్మనెంట్ డిజెబిలిటీ వస్తే, ఇంతకు ముందు రూ.25000 వుండే మొత్తాన్ని రూ.50000 లకు పెంచడం జరిగింది. చనిపోతే ఇచ్చే కంపెన్సేషన్ గతంలో రూ.1 లక్ష వుంటే, ఆ మొత్తాన్ని ఈ ప్రభుత్వం ఇప్పుడు రూ.2 లక్షలకు పెంచడం జరిగింది. ఆ విధంగా ఆ కుటుంబాల

వారిని ఆదుకోవడం జరుగుతోంది. అట్లాగే 65 సంవత్సరాల వయస్సు నిండిన వ్యవసాయ కూలీలకు, ఇతర వర్గాల వారికి ఇచ్చే పెన్షన్‌ను టాడీ టాపర్ల విషయంలో 50 సంవత్సరాలకు సడలించి, నెలకు రూ.200 పెన్షన్‌ను ఇచ్చే అవకాశాన్ని కల్పించడం జరిగింది.

సుమారు 82000 మంది టాపర్స్‌కు ఇటువంటి ఫెసిలిటీని ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. కొన్ని ఇన్సూరెన్సు కంపెనీల చేత కంపెన్సేషను రిజెక్ట్ చేయబడితే, ఎక్స్‌గ్రేషియా రూపంలో కొంత బడ్జెటరీ సపోర్టుతో ఇవ్వాలని డిసిషన్ తీసుకోవడం జరిగింది. హైదరాబాదులో కల్లు గీతను మూసివేయడం వల్ల డిస్‌ప్లేస్ అయిన కుటుంబాల వారికి రూ.3.79 కోట్లను జిఒ 26 ద్వారా రిలీజ్ చేసి, ఆ కుటుంబాల వారిని ఆదుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. అడల్టరేషన్ వున్న చోట్ల చాలా సీరియస్‌గా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు దీనిని రెవ్యూ చేసి తగు ఆదేశాలను ఇవ్వడం జరిగింది. అందువల్ల ఈ కల్తీ కల్లును స్లోగా తగ్గించామనే మాటతో గౌరవ సభ్యులు అంగీకరిస్తారని నేను అనుకుంటాను. పూర్తిగా నిర్మూలించామని నేను చెప్పను కాని తగ్గించడం జరిగింది. కల్తీ కల్లు వల్ల కొంత ఆదాయం వస్తుందని ఆశించే ప్రభుత్వం కాదిది. కల్తీ కల్లు నుంచి వచ్చే ఆదాయం కంటే, ప్రజల ఆరోగ్యమే ప్రధానం అనే దిశగా ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. అందుకనే ఇటువంటి చర్యలను ఎన్నిటినో ఈ ప్రభుత్వం తీసుకుంటోంది.

అట్లాగే ఉపాధి కోల్పోతే వారికి ఉపాధిని కల్పించేందుకు, యాక్టివిటీని క్రియేట్ చేయడానికి కొంత డబ్బును ఖర్చు పెట్టే ఆలోచనను ఈ ప్రభుత్వం చేస్తుంది. మందుకు మందే విరుగుడా అని కొంతమంది గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. డీ అడిక్షన్ సెంటర్ల గురించి కొంతమంది గౌరవ సభ్యులు అడిగారు. కొన్ని డీ అడిక్షన్ సెంటర్లను ప్రారంభించడం జరిగింది. త్రాగుడుకు బాగా బానిసలైన వారు, ముఖ్యంగా కెమికల్స్ కలిపి త్రాగే వారిలో విత్‌డ్రాయల్ సిమ్టమ్స్ చాలా ఆందోళనకరంగా వుంటాయి. అటువంటి వారికి ట్రీట్‌మెంట్ చాలా అవసరం .

అట్లా గుర్తించబడిన వారికి డీ అడిక్షన్ సెంటర్లలో మందులు ఇవ్వడం, వారిని చైతన్యపరిచే కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. ఇతర హాస్పిటల్స్‌లో కూడా డీ అడిక్షన్ చేసే కార్యక్రమం వున్నా, దానికి అదనంగా డిపార్ట్‌మెంట్ కూడా చేస్తున్నది.

అట్లాగే ఎన్ని క్రిమినల్ కేసులను బుక్ చేసారని నాగేశ్వర రావు గారు అడిగారు. మొత్తం 426 మందిని అరెస్టు చేయడం జరిగింది, ఐదుగురి లైసెన్సులను క్యాన్సిల్ చేయడం జరిగింది. 26 లైసెన్సులను సస్పెండ్ చేయడం జరిగింది. ఈ విధంగా కొన్ని చర్యలను తీసుకోవడం జరిగింది. ఇప్పుడు కూడా ఇంకా చాలా గట్టి చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఎక్కడెక్కడి నుంచో, బయట నుంచి కాంట్రాక్టర్లు సంఘాలను తీసుకుని పెద్దఎత్తున కల్తీ కల్లు వ్యాపారం చేయాలని చూస్తున్నారు. ఇటువంటి చట్టవ్యతిరేకమైన చర్యలను అదుపు చేయడానికి అటువంటి వారిపై కేసులను పెట్టాలని చెప్పడం జరిగింది.

నేను పొలిటికల్ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయంలో మీరు సపోర్టు చేయకపోతే, డెమాక్రటిక్ సిస్టమ్‌లో గవర్నమెంటుకు ఇటువంటి చర్యలు తీసుకోవడం చాలా కష్టమవుతుంది. సీతారాములు గారు ఒక వైపున దీనిని సపోర్టు చేస్తూనే మరొక ప్రక్క వారికి అనుకూలంగా మాట్లాడుతున్నట్లుగా అన్నారు. అయితే మన కళ్లెదురుగానే మన క్యాపిటల్ సిటీ పెద్దఎత్తున కల్తీకల్లు తయారు చేసే కర్మాగారంగా వుండేది. రాజశేఖర రెడ్డి గారు చాలా ధైర్యం చేసి చర్యలు తీసుకున్నారు. అందువల్ల మీ సపోర్టు దొరకకపోతే చాలా కష్టమని మనవి చేస్తున్నాను.

తరువాత మీరు రీహాబిలిటేషన్ గురించి అడిగారు, తప్పకుండా ప్రభుత్వం అటువంటి కార్యక్రమాలను చేయవలసిందే. కాని వాటిని సపోర్ట్ చేయడం కాని, అటువంటి యాజిటేషన్లకు ఊతం ఇవ్వడం కాని కరెక్ట్ కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం ఈ విషయంలో ఫర్మ్‌గా వుంది. ఇటువంటి కల్తీ కల్లు ఎక్కడా లేకుండా చేయడానికి అధికార యంత్రాంగమంతా శాయశక్తులా పనిచేస్తుందని, అందుకు తగిన విధంగా ప్రభుత్వం ఆదేశాలను ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ చెరుపల్లి సీతారాములు : సర్, కల్తీ కల్లు విషయంలో మేము వ్యతిరేకం . కల్తీ చేసిన వారి మీద మీరు చర్యలు తీసుకోండి. కల్తీ నివారణకు చర్యలు తీసుకోండి. అందుకు మేము ఎల్లవేళలా సపోర్టు చేస్తాము. కల్తీ కల్లు వుందనే నెపంతో కల్లే లేకుండా చేయడం ఎంత వరకూ కరెక్ట్ ? మంత్రి గారు మాట్లాడుతూ, 50 కిలో మీటర్ల పరిధిలో తాటి చెట్లే లేవని అంటున్నారు. హయత్‌నగర్ మండలం, చౌటుపల్లి మండలం, పోచంపల్లి మండలం మనకు 30, 20 కిలో మీటర్ల పరిధిలోనే వున్నాయి. కొన్ని వేల మంది కల్లు గీత కార్మికులు వున్నారు.

వారి వృత్తి గురించి ఆలోచించండి. ఇంత పెద్ద యంత్రాంగం వుండి, కల్తీని నివారించే ఒక డిపార్టుమెంట్ వుండి, వారు పని చేయకపోతే వారి మీద చర్యలు తీసుకోండి కాని, కల్లు తీసుకునే వారి మీద చర్యలు తీసుకుంటే అది ఎంతవరకూ న్యాయమని అడుగుతున్నాను. డిపార్టుమెంటు వారి మీద చర్యలు తీసుకోకుండా వృత్తే లేకుండా చేయడం, కల్లే లేకుండా చేయడం కరెక్ట్ కాదు. అందుకని ఆ జిఒను విత్‌డ్రా చేసుకోవాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. ప్రసాదరావు : అధ్యక్షా, ప్రభుత్వ ఉద్దేశ్యం కల్లు పూర్తిగా లేకుండా చేయడం కానే కాదు. కల్లు గీత పైన ఆధారపడి వున్న వారి ఉపాధిని తీసివేయడం ప్రభుత్వ ఉద్దేశ్యం కానే కాదు. ఇది ఒక విధంగా వారికి ప్రయోజనం కలిగిస్తున్నది. కల్తీ కల్లును తొలగించడం ద్వారా నిజమైన టాపర్‌కు న్యాయం జరుగుతుంది. 'ట్రీ ఫర్ టాపర్' అనే స్కీమ్ ఒకటుంది. ఎంత మంది వచ్చినా ఇవ్వడానికి డిపార్ట్‌మెంట్ సిద్ధంగా వుంది. అందువల్ల నిజంగా మంచి కల్లు త్రాగాలనుకునే వారికీ మంచి కల్లు దొరుకుతుంది, నిజమైన కల్లు గీత కార్మికులకూ ఉపయోగపడుతుంది. కల్తీ కల్లును నిరోధించి, కల్లును ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ విధమైన చర్యలను చేపట్టి కార్యక్రమాలను చేయడం జరుగుతోంది తప్ప ఆ కార్మికులకు ఉపాధి లేకుండా చేసే ఉద్దేశ్యంలో ఈ ప్రభుత్వం లేదని, ఆ విధంగా ఎటువంటి కార్యక్రమాలూ చేయదని గౌరవ సభకూ, సభ్యులకూ మనవి చేస్తున్నాను.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మ. 1.00

MR. CHAIRMAN: This matter was raised by three Members viz. D. Rami Reddy Garu, Ch. Seetharamulu Garu and Puvvada Nageshwara Rao Garu. And they were given full time. I will not allow others.

( అంతరాయం )

(Interruption from Sri K.S. Lakshmana Rao, Sri S. Indrasain Reddy)

Today, at 5 'o clock, Appropriation Bill is there and you can raise it during the discussion. I will see that the Hon'ble Minister for Finance gives reply to it. Why are you going out of the way?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: చాలా కాలం క్రిందట ఏ.పి. లెజిస్లేచర్‌లో అసెంబ్లీ ఆవరణలో ' నీరా ' గవర్నమెంట్ సప్లై ఉండింది. గ్లాసు ఇంతఅని తాగించారు. It was made available. బయట నుండి మన షాప్స్ ద్వారా అసెంబ్లీ కౌంటర్‌లో పెట్టి నీరాని సప్లై చేశారు.

MR. CHAIRMAN: That is before sunrise.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అటువంటి వృత్తి మీద ఆధారపడినవారిని కాపాడాలి. వారికి ప్రోత్సాహం ఇవ్వడానికి బయట కౌంటర్ పెట్టి చేయడానికి అభ్యంతరం లేదు. ఆరోగ్యకరమైన పరిస్థితిలో ఉంటే మేము కూడా సపోర్ట్ చేస్తాము. కల్తీ కల్లును కంట్రోల్ చేయవలసిన అవసరం ఉంది.

మిస్టర్ చైర్మన్ : ఆఖరికి అసెంబ్లీ ఆవరణకు వచ్చింది ఇది. చూడండి.

శ్రీ డి. ప్రసాదరావు: ఉత్తర్వును విత్‌డ్రా చేసుకోమన్నారు. అది చాలా ఆలోచించి విశాల ప్రయోజనాల కోసం చేసింది. 50 కి.మీ. చెట్లు లేని పరిధిలో ఇది మూసివేయవలసి వస్తుంది. చాలావరకూ కంట్రోల్ అయింది. దాని వల్ల డిస్‌ప్లేస్‌అయిన వారికి ఉపాధి కల్పించే ప్రొవిషన్ ఉంది. ఆ కార్యక్రమాలు సజావుగా జరుగుతున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు ఒంటి గంట అయింది. ఆరోగ్యశ్రీ ఉంది.

శ్రీ పితాని సత్యనారాయణ (ఆరోగ్యశ్రీ శాఖామంత్రి) : అధ్యక్షా, అక్కడ అప్రాప్రియేషన్ బిల్లు ఉంది. టైమ్ లిమిట్ చేసి మాట్లాడితే ఫరవాలేదు.

MR. CHAIRMAN: Actually, today morning a suggestion has come from the Government to complete our proceedings by 12.30 p.m., because the Appropriation Bill is coming up for discussion in the Lower House. Still I insisted up to 1'o clock. In spite of the suggestion from the Government, I stuck to the rules.

శ్రీ ఎం.వి. వెంకటరమణా రావు (న్యాయ శాఖామంత్రి) : అధ్యక్షా, సాయంత్రం జరిగే సెషన్‌లో కొన్ని బిల్స్ మనం చేయవలసినవి ఉన్నాయి. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌కి సంబంధించిన బిల్లు హౌజ్‌లో డిస్కషన్‌కి రాలేదు. కాబట్టి దానికి సంబంధించిన శాఖామాత్యుల ఆదేశాలమేరకు ఆ బిల్లుని లిస్ట్‌లో నుండి డిలీట్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : అక్కడ రాలేదు కాబట్టి నెం.1 బిల్లు ఇక్కడ డిలీట్ చేయమంటున్నారు

శ్రీ చేరుపల్లి సీతారాములు: బిల్లు రాలేదు. ఎప్పుడు చదవాలి.

మిస్టర్ ఛైర్మన్ : నాకు ఇప్పుడే వచ్చింది. అది వదలి మిగతావి చేద్దాము. Now, I will take up Short Discussion on Arogyasri.

## లఘుచర్చ

## అనుసూచిత ప్రదేశాలలోని గిరిజనులకు ఆరోగ్యశ్రీ, వైద్య సౌకర్యాల గురించి (కొనసాగింపు)

శ్రీ ఆర్. పద్మరాజు: అధ్యక్షా, షెడ్యూలు ప్రాంతాలలో గిరిజనులకు ఆరోగ్యశ్రీ వైద్యసౌకర్యాల విషయంలో స్వల్పవ్యవధి చర్చకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన ఒక డాక్టర్ మదిలో మెదిలిన ఆలోచన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 'మే' నెలలో ఈ రాష్ట్రంలో ఉన్న పేద బలహీన, బడుగు వర్గాలలో తీవ్రమైన అస్వస్థత వచ్చినప్పుడు వారికి ఏ విధమైన అండ లేనప్పుడు చావు ఒకటే ప్రత్యామ్నాయమైన పరిస్థితి. అటువంటి తరుణంలో రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుండి సిఎంఆర్ఎఫ్ ఉన్నంతవరకూ రూ.420 కోట్లు పేదవర్గాలవారికి సహాయం చేయడం ద్వారా అనేక మంది జీవితాలకు రక్షణగా నిలిచారు. తదుపరి సిఎంఆర్ఎఫ్ నుండి వచ్చిన డబ్బు సరిపోక కొంత మంది ఫెసిలిటి ఉపయోగించుకోని పరిస్థితిలో రాజశేఖరరెడ్డిగారు ఒక ఆలోచన చేసి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం ఒక విశిష్టమైన ఒక వినూత్నమైన విప్లవాత్మకమైన ప్రతిష్టాకరమైనదిగా, నిరుపేదల జీవితాలకు ధీమా కలిగించింది. నిరుపేదలపాలిట సంజీవనిగా ఈనాడు రాష్ట్ర ప్రజలు పేద వర్గానికి ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుంది. ఈనాడు మంత్రిగారు వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో, మొన్న బడ్జెట్‌లో పెట్టిన అలోకేషన్ చూస్తే, దానికి ఇస్తున్న ప్రాధాన్యత, ప్రాముఖ్యం అందరికి అర్థమవుతుంది. గడచిన సంవత్సరం రూ.450 కోట్లకు పరిమితమైన ఈ ఆరోగ్యశ్రీ ఈనాడు రూ.925 కోట్ల బడ్జెట్‌తో కూడినదై రాష్ట్రంలో ఉన్న సామాన్యులందరికి ఎంతో ఉపశమనాన్ని కలిగించే విధంగా తీసుకున్న చర్యలకు మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. దీనిలో ఉన్న పరిస్థితులుచూస్తే, దీనికి సంబంధించి 343 ఆసుపత్రులు ఎంపానల్‌మెంట్‌లో ఉన్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులు 245, ప్రభుత్వ ఆసుపత్రులు 98 ఇందులో ఉన్నాయి. ప్రతిరోజూ రూ.3.50 కోట్లు దీని మీద వ్యయం చేయడం ద్వారా ఈనాడు రాష్ట్రంలో ఏ రాష్ట్రంలో లేని ఈ విధమైన పథకం ప్రపంచ దృష్టిని కూడా ఆకర్షించిన ఘనత మన రాష్ట్రానికే దక్కింది. ఇది ప్రతిష్టాత్మకమైనది. ప్రతీ తెలుగువాడు గర్వించదగ్గది. ప్రభుత్వానికి మంచి పేరు, వన్నె తెచ్చిన పథకంగా అభివర్ణిస్తున్నాను. దీనికి సంబంధించి ఎంపానల్‌మెంట్‌లో ఉన్న 343 ఆసుపత్రులను ఏ విధంగా ఎంపానల్‌మెంట్‌కింద తీసుకున్నారో చూస్తే, ప్రత్యేకమైన కొన్ని నియమనిబంధనలు పెట్టి, ప్రముఖమైన లక్ష్యాలు ఉన్న ఆసుపత్రులను మాత్రమే అంటే అన్ని వనరులు, సదుపాయాలు ఉన్న వాటిని దీని కిందకు తీసుకోవడం జరిగింది. దీనిలో కూడా అపోహలు, అవకతవకలు జరుగుతున్నాయని మా దృష్టికి వచ్చినవి నేను రెండు, మూడు విషయాలు సమగ్రంగా స్టడీ చేసాను. కొన్ని ఒత్తిడులవల్ల కొంతమంది రాజకీయ నాయకుల పలుకుబడి వల్ల ఈ ఎంపాన్‌మెంట్‌లో ఆ లక్షణాలు, క్రైటీరియా లేకున్నా ఈ ఎంపానల్‌మెంట్‌లో సదరు ఆసుపత్రులను పెట్టడం అన్ని సౌకర్యాలు కలిగినా సదరు ఆసుపత్రులను ఎంపానల్‌మెంటర్‌లో లేకుండా చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఒక ఆసుపత్రి ఎంపానల్‌మెంట్‌లో రావాలంటే లక్షలాది, కోట్లాది రూపాయలు అందులో వెచ్చించి కావలసిన మౌలిక సదుపాయాలు సమకూర్చిన తరువాత చిన్న కారణంతో ఎంపానల్‌మెంట్‌ని తీసివేస్తే సదరు ఆసుపత్రి యజమాన్యం ఎంతో ఇబ్బంది పడడం జరుగుతుంది. సదరు ప్రాంతంలోని రోగులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను.

మ.1.10

ఇటువంటి పరిస్థితులలో, ఎప్పటికప్పుడు ఆరోగ్య శాఖ మంత్రి గారు ఎంపానల్‌మెంట్‌లో ఉన్న అసుపత్రులన్నింటిని సందర్శించడం ద్వారా, ఆసుపత్రి యాజమాన్యాలతో మాట్లాడడం ద్వారా మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అనుకోని పరిస్థితులలో ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆసుపత్రులను డీ-లింక్ చేసినట్లయితే వారి దగ్గర ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏ విధంగా వినియోగించు కోవాలో, బ్యాంకుల దగ్గర తీసుకున్న రుణాలను ఏ విధంగా కట్టాలో తెలియని ఆయోమయ పరిస్థితులలో ఆసుపత్రి యాజమాన్యాలు ఉంటాయి కాబట్టి దీని మీద శ్రద్ధ వహించి తద్వారా స్థానికంగా ఉన్నటువంటి రోగులందరికి ఉపశమనం కలిగించడానికి సంబంధిత అధికారులందరికీ తగిన ఆదేశాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇవ్వాలని కూడా మనవిచేస్తున్నాను.

ఆసుపత్రికి వచ్చే రోగులకు సలహా, సంప్రదింపులు ఇవ్వడానికి ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీకి సంబంధించి ఆరోగ్య మిత్ర అసుపత్రి దగ్గర ఉంటారు కాబట్టి వారికి ప్రతి ఆసుపత్రిలోను ప్రత్యేకమైన స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నాను. ఆరోగ్య మిత్ర సిబ్బందికి ఆరోగ్యశ్రీ గురించి పూర్తి అవగాహన లేకపోవడమనేది కొన్ని ఆసుపత్రులలో జరుగుతోంది. ముఖ్యంగా, గ్రామీణ ప్రాంతాలలో చదువు లేనటువంటి వారికి అక్కడ సరైన సలహా సంప్రదింపులు లేకపోవడం వల్ల అక్కడకు వచ్చే కొంతమంది రోగులకు ఈ విశిష్టమైన సేవలు అందకపోవడం అనేది చూస్తున్నాం. ఇటువంటి విషయాల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా దీనిని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి దోహదకారిగా ఉండాలని మనవిచేస్తున్నాను.

అదే విధంగా, ఎమెర్జెన్సీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఈఎమ్ఆర్ఐ) 108 సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఈ 108 వాహనం ప్రాంతాలకు, కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా ఎవరికి ఏ ఇబ్బంది కలిగినా అంటే ఒక యాక్సిడెంట్ జరిగినప్పుడు కాని, గర్భదారణ విషయంలో కాని, పసి పిల్లలకు వచ్చే అనేక రకాలైన ఇబ్బందుల విషయంలో తక్షణమే సంబంధిత అసుపత్రులకు తీసుకువెళ్లడం జరుగుతోంది. ఇటువంటి సేవలు రాష్ట్రంలోని ప్రతివారు మరువ రానివి. ఈఎమ్ఆర్ఐ చేస్తున్న సేవ ప్రభుత్వ-ప్రయివేట్ పార్టనర్ షిప్‌లో ఉన్నా కూడా అంతా సక్సెస్‌ఫుల్‌గా, విజయవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రప్రభుత్వానికి ఎంతో పేరు, ప్రతిష్టలు తీసుకువచ్చిందని తెలియచేస్తున్నాను. ముఖ్యంగా ఇక్కడ రెండు సూచనలను రాష్ట్ర ప్రభుత్వానికి చేస్తున్నాను. ఈఎంఆర్ కింద ఉన్న 752 వాహనాలన్నీ రాష్ట్రంలోని 1128 మండలాల్లో 365 రోజులూ, 24 గంటలు తిరుగుతూ తమ సేవలను అందిస్తున్నా వీటిలో 58 వాహనాలు మాత్రమే ఏజెన్సీ ప్రాంతాలకు తమ సేవలను అందిస్తున్నాయి. ఈ వాహనాల సంఖ్యను ఇంకా పెంచాల్సిన అవసరముందని ఈ సందర్భంగా కోరుతున్నాను. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నటువంటి గిరిజనులందరూ అనేక రకాల రోగాలతో అనేక ఇబ్బందులను ఎదుర్కొనడం మనం చూస్తున్నాం. ఈ గిరిజనుల సంరక్షణార్థం, ఆరోగ్య నిమిత్తం మరిన్ని వాహనాలు పెంచాలనీ, కనీసం ఒక వంద వాహనాలైనా ఏజెన్సీ ప్రాంతాలలో సేవలు అందించేటట్లు చూడాలని మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా, రోశయ్య గారు గిరిజన ప్రాంతాలలో ఆరోగ్యశ్రీ కి సంబంధించినంత వరకే సభ్యులను కన్‌ఫైన్ అవ్వమని చెప్పారు. ఇప్పుడు గౌరవ సభ్యులు మొత్తం ఆరోగ్యశ్రీకి సంబంధించిన అన్ని విషయాల గురించి మాట్లాడుతున్నారు.

MR. CHAIRMAN: This discussion relates to Short Discussion on Arogyasri and medical facilities to Girijans. ఏజెండాలో ఉన్నదే చదువుతున్నాను.

శ్రీ ఆర్. పద్మరాజు : అధ్యక్షా, హెల్త్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు సంబంధించి రాష్ట్రంలో 475 వాహనాలు వివిధ మండలాల్లో తిరుగుతూ ఉంటే కేవలం 41 వాహనాలు మాత్రమే ఏజెన్సీ ఏరియాలో తమ సేవలను అందిస్తున్నాయి కాబట్టి వీటి సంఖ్యను కూడా పెంచాల్సిన అవసరముందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కనీసం 75 వాహనాలు అయినా ఏజెన్సీ ఏరియాకి కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, తెలుగులో ఇచ్చిన ఎజెండాలో ఆరోగ్యశ్రీ అని మాత్రమే ఉంది, చూడండి.

మిస్టర్ చైర్మన్ : బాలసుబ్రహ్మణ్యం గారూ, తెలుగు ఇంగ్లీషు రెండు కలిపి చదవండి.

శ్రీ ఆర్. పద్మరాజు : అధ్యక్షా, ఆరోగ్య మిత్ర చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనప్పటికినీ కూడా ఆరోగ్యశ్రీ గురించి మరింత అవగాహన కల్పించడానికి సంబంధిత శాఖ వారు ఎప్పటికప్పుడు ఆరోగ్య మిత్రకు ట్రైనింగ్ ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని మనవి చేస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ఆరోగ్యశ్రీ సేవలను చూసినట్లయితే, 2008-09 వ సంవత్సరంలో దాదాపు 1,50,926 మందికి ఈ సేవలు అందించడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం 2009-10 వ సంవత్సరంలో జూలై వరకు 91387 మందికి ఆరోగ్యశ్రీ కింద సేవలు అందివ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనులపై ఉన్న అభిమానాన్ని, ప్రేమను తెలియచేస్తుంది. ఇవి ఏ మాత్రం చాలవు. ఇంకా మరిన్ని సేవలు గిరిజనలకు అందించాల్సిన అవసరం ఉంది. గిరిజనుల అభ్యున్నతి కోసం, ఆరోగ్యం కోసం, ప్రగతి కోసం మనం ఇంకా పాటుపడాల్సిన అవసరముంది.

అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి అనేక రకాలైన రోగాలు వస్తుంటాయి కాబట్టి ఆ రోగాల భారి నుండి వారిని కాపాడటానికి ఎంతైనా దోహదపడాలని మనవి చేస్తున్నాను. అందరికి ఆరోగ్యాన్ని కల్పిస్తూ, ముఖ్యంగా రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నటువంటి 2.03 కోట్ల మంది పేదవర్గాల వారికి ఈ సేవలు అందించడానికి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చక్కటి కార్యక్రమాలకు రూపకల్పన చేసినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి, సంబంధింత శాఖ మంత్రి గారికి నా ప్రత్యేకమైన అభినందనలు తెలియచేస్తూ రాబోయే రోజులలో దీనిలో ఉన్న చిన్న చిన్న లోపాలను సరిదిద్దడం ద్వారా మరింత మందికి ఈ సేవలు అందించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.

MR. CHAIRMAN: The House will take up Appropriation Bill today at 5.00 p.m. Now, the House is adjourned until 5.00 p.m.

(The House then adjourned at 1.17 p.m., to meet again at 5.00 p.m. in the evening)

సా. 5.00

(The House Re-assembled at 5.00 P.M with the Hon'ble Chairman in the Chair)

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ శాసనసభచే ఆమోదించబడిన ప్రభుత్వబిల్లుల గురించి శాసన సభ సభాపతి నుండి వచ్చిన సందేశం గురించి

MR.CHAIRMAN: I am to announce to the House that I have received the following message from the Hon'ble Speaker, A.P. Legislative Assembly.

"In accordance with the Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly to day, i.e., 1.9.2009".

1) " The Andhra Pradesh Appropriation (No.3) Bill, 2009 (L.A.Bill No.14 of 2009)"

2) "The Andhra Pradesh Appropriation (No.4) Bill, 2009 (L.A.Bill No.15 of 2009)"

3) "The Andhra Pradesh Appropriation (No.5) Bill, 2009 (L.A.Bill No.16 of 2009)"

4) "The Andhra Pradesh Appropriation (No.6) Bill, 2009 (L.A.Bill No.17 of 2009)"

5) "The Andhra Pradesh Appropriation (No.7) Bill, 2009 (L.A.Bill No.18 of 2009)"

6) "The Andhra Pradesh Appropriation (No.8) Bill, 2009 (L.A.Bill No.19 of 2009)"

7) "The Andhra Pradesh Appropriation (No.9) Bill, 2009 (L.A.Bill No.20 of 2009)" and

8) "The Andhra Pradesh Appropriation (No.10) Bill, 2009 (L.A.Bill No.21 of 2009)"

Now, above bills will be taken up all together. I request the Minister for Finance, Planning and Legislative Affairs to move the Appropriation Bill Nos. 3 to 10 of 2009 (L.A.Bill Nos. 14 to 21 of 2009).

ప్రభుత్వ బిల్లులు

**i) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.3 బిల్లు.**

**(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)**

**ii) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.4 బిల్లు.**

**(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)**

**iii) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.5 బిల్లు.**

**(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)**

**iv) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.6 బిల్లు.**

**(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)**

**v) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.7 బిల్లు.**

**(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)**

**vi) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.8 బిల్లు.**

**(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)**

**vii) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.9 బిల్లు.**

**(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)**

**viii) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ నెం.10 బిల్లు.**

**(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)**

SRI K.ROSAIAH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2009 (As passed by A.P.Legislative Assembly) be taken into consideration",

"That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2009 (As passed by A.P.Legislative Assembly) be taken into consideration",

"That the Andhra Pradesh Appropriation (No.5) Bill, 2009 (As passed by A.P.Legislative Assembly ) be taken into consideration",

"That the Andhra Pradesh Appropriation (No.6) Bill, 2009 (As passed by A.P.Legislative Assembly ) be taken into consideration",

"That the Andhra Pradesh Appropriation (No.7) Bill, 2009 (As passed by A.P.Legislative Assembly ) be taken into consideration",

"That the Andhra Pradesh Appropriation (No.8) Bill, 2009 (As passed by A.P.Legislative Assembly) be taken into consideration",

"That the Andhra Pradesh Appropriation (No.9) Bill, 2009 (As passed by A.P.Legislative Assembly) be taken into consideration" and

"That the Andhra Pradesh Appropriation (No.10) Bill, 2009 (As passed by A.P.Legislative Assembly) be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Minister garu, Can you explain the salient features of the Bills?

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖామంత్రి) ః అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు అనేది రాజ్యాంగపరమైన అవసరం. సబ్జెక్ట్స్ మీద ఇక్కడ మనం చాలా ప్రశాంతంగా చర్చించడం జరిగింది. అయితే ఈ చర్చల సారాంశం పెద్దలందరికీ గుర్తుండే ఉంటుంది. ఇటీవల ఏర్పడినటువంటి పరిణామాలు ఏమిటంటే – వర్షాభావంతో గడ్డుగా ఉన్న పరిస్థితులనుండి కొద్దిగా కోలుకుంటున్నాము. నిండుగా కాకపోయినా కొద్దికొద్దిగా వర్షాలు పడుతున్నాయి. ఇంకా కొన్ని ప్రాంతాలలో నీటి ఎద్దడి ఉన్నప్పటికీ, చాలా ప్రాంతాలలో పంటలు వేసుకోవడానికి సరిపోతోంది. ఏమైనప్పటికీ కూడా ఈ సంవత్సరం ఆహారధాన్యాల ఉత్పత్తి, మిగిలిన వ్యవసాయోత్పత్తులకు, మన రాష్ట్రానికి సంబంధించినంతవరకూ ఎలాంటి ఇబ్బంది ఉండదు. కాకపోతే కేంద్రానికి ఇచ్చేందుకు గతంలోకంటే తగ్గే అవకాశం ఉంటుంది. ఆహారధాన్యాలకు సంబంధించి మనకు ఖరీఫ్, రబీ రెండు పంటలు ఉంటాయి కాబట్టి సీజనల్

కండిషన్స్ బాగుంటే ఆ ఇబ్బందినుండి కూడా గట్టెక్కుతామని నేను ఆశిస్తున్నాను. ఈ విషయమై గౌరవ సభ్యులు తగు సూచనలు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ సెషన్ ప్రారంభంలో సభానాయకులు దయదలచి ఈ సభకు కూడా లైవ్ పెట్టించి ఈ చర్చలను ప్రజల దృష్టికి తీసుకువస్తారని ఆశించాము. కనీసం చివరి వారంలో అయినా చేస్తారని ఆశించాము. మనం బిఏసీలో తీర్మానం చేశాము దాన్ని అమలు పరుస్తారని ఆశించాము. ఉదయం గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు రోశయ్యగారు ఈ సభలో లేకపోవడం లోటుగా అనిపించింది. అప్పటికీ ఛైర్మన్‌గారు ప్రయత్నం చేశారు. అప్రాప్రియేషన్ బిల్ పెట్టినప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వమని ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది. కానీ వారికి సాయంత్రం వేరే పని ఉందని అన్నారు.

శ్రీ కె. రోశయ్య : ముఖ్యమంత్రిగారు శాసనసభలో ఉండి బిజినెస్ అటెండ్ అవుతుంటే కౌన్సిల్‌కు వెళ్లమని, మెంబర్లందరూ తమనుండి కొంత సమాచారం వినాలని అనుకుంటున్నారని నేను అన్నాను. అప్పుడు వారు ఇక్కడ గౌరవ సభ్యులతో కలసి నాలుగుమాటలు మాట్లాడాలని వచ్చారు.

శ్రీ దాడి వీరభద్రరావు : మరి మా సెంటిమెంట్లను కూడా గుర్తించి ఈ విషయాన్ని పర్స్యూ చేస్తారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గారితో మాట్లాడతామని అన్నారు. ఛైర్మన్‌గారు నేనైతే సుముఖంగా లేనని గతంలో చెప్పారు. కాబట్టి మా రెస్క్యూకు రావలసింది రోశయ్యగారే. బిఏసీలో కూడా తీర్మానం చేశాము. దానికి విలువ ఉండాలి. అసెంబ్లీలో కంటిన్యూ అయితే ఇక్కడ కూడా లైవ్ పెట్టిద్దామని ఛైర్మన్‌గారు అన్నారు. ఉదయం ముఖ్యమంత్రిగారున్నప్పుడు లైవ్ గురించి ఎక్కువసేపు మాట్లాడడానికి ఎక్కువ సమయం కావాలని ఆ సబ్జెక్టుని ఆఖరుకి పెట్టుకున్నాము. కానీ అదే ప్రమాదమయింది. మధ్యలో లేచి అసెంబ్లీనుండి మెసేజ్ వచ్చిందని ఆయన వెళ్లడం జరిగింది. కాబట్టి అప్పుడు ఎక్కువ ప్రెజర్ చెయ్యడానికి అవకాశం లేకపోయింది. ఇక రోశయ్యగారే ఉన్నారు కాబట్టి ఆయన మీదే మా ప్రెజర్ ఉంటుంది. పెద్దలు రోశయ్యగారే ఈ బాధ్యత స్వీకరించి తదుపరి సమావేశాలకైనా లైవ్ టెలికాస్ట్ అయ్యేలా చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

సా. 5.10

సొసైటీలRegistration కు సవరణ గురించి ఈ రోజు ఉదయం బిల్లు వస్తుందని అన్నారు. కానీ ఈ బిల్లుకు సంబంధించి అసెంబ్లీలో చర్చ జరుగుతోందని, తరువాత వస్తుందని ఆయన అన్నారు. కానీ ఈ బిల్లు చూసినట్లయితే చాలా భయంకరంగా, అందరూ ఆత్రుత పడవలసిన బిల్లులాగా కన్పిస్తోంది. మన రాష్ట్రంలో స్థానికంగా అనేక సంస్థలున్నాయి. సాంస్కృతిక సేవా సంఘాలు, సర్వీస్ ఆర్గనైజేషన్స్, ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్స్ మొదలైనవి ఉన్నాయి. హాస్పిటల్స్ పెట్టినవారు, మిగతా అనేక సంస్థలు పెట్టినటువంటి వాళ్లలో సామాన్యుల దగ్గరనుంచీ గొప్పవాళ్ళ వరకూ ఉండడం జరిగింది. లక్షలాది సంఘాలు ఈ యాక్ట్ క్రింద రిజిస్టర్ అయి ఉన్నాయి. ఈ బిల్లు వలన ఏదేని సంస్థల తాలూకు పరిస్థితులు బావుండకపోయినట్లయితే, మేనేజ్‌మెంట్‌ని సూపర్‌సీడ్ చేసి, మూడు సంవత్సరముల వరకూ కూడా పరిశీలించేటటువంటి నిబంధన చాలా కరడుకట్టినటువంటిది. ఆ యొక్క శబ్దమే చాలా భయంకరంగా విన్పిస్తున్నది. కొన్ని కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి విద్యా సంస్థలను, ఆసుపత్రులను, సేవా సంస్థలను నెలకొల్పినటువంటి వారు ఇందులో ఉన్నారు. సాంస్కృతిక సేవా సంస్థలను జీవితాంతం నడుపుతున్నటువంటి వారు ఎందరో ఉన్నారు. వీరందరికీ రాజకీయ పరమైన షేడ్స్ వచ్చేటటువంటి పరిస్థితి వస్తున్నది. స్థానిక ఎం.ఎల్.ఏలకు కనుక ఈ సంస్థల మీద ఇష్టం లేకపోతే ఈ సంస్థలను మూసివేయడానికి

ప్రయత్నం చెయ్యాలంటే వెంటనే ఒక స్పెషల్ ఆఫీసర్‌కి అప్పగించి మూయించేస్తారు. భవిష్యత్తులో ఈచట్టం క్రిందైనా, మరే చట్టం క్రిందైనా క్రొత్త సంస్థలను ఏర్పాటు చేసేటటువంటి ప్రతిపాదనలు ఎవరైనా తీసుకురావడానికి భయపడతారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్లానింగ్ కమీషన్ వారు పిపిపి మోడ్‌లో, లేదంటే ప్రయివేటు ఎంటర్ ప్రెన్యూర్స్‌ని డెవలప్ చేసే విధానానికి రాష్ట్ర మరియు కేంద్రప్రభుత్వాలు కృషి చెయ్యాలని చెప్పడం జరిగింది. ఇవన్నీ చెయ్యాలంటే వారికి సెక్యూరిటీ, సేఫ్టీ కావాలి. ఆ సేఫ్టీ ఈ చట్టంతో పోయేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది కావున ఎట్టి పరిస్థితులలో ఇది ప్రమాదకరమైన అమెండ్‌మెంట్. ఇది ఎవరి చేతులలోనూ ఉండదు. దాని ఫలితాలు చాలా ఆడ్‌వర్స్‌గా సొసైటీ మీద పడతాయి కావున ఆ బిల్లుని ముందుకు తీసుకురాకుండా మళ్ళీ సభలో ప్రవేశపెట్టేటటువంటి ప్రయత్నం చెయ్యాలి. కానీ, సభ అయిపోయింది కదా అని ఆర్డినెన్స్ ఇచ్చేటటువంటి ప్రయత్నం కానీ చేయవద్దని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలా చేయడం వలన ఎమర్జెన్సీ కాలం మళ్ళీ జ్ఞాపకం వస్తుందని తెలియజేస్తున్నాను. రాజ్యాంగపరమైన ప్రాథమిక హక్కులకి వ్యతిరేకంగా వచ్చే పరిస్థితి ఉంది. రాజ్యాంగ వ్యతిరేకమైన చర్య క్రింద ఉంటుంది కావున ప్రభుత్వం ఇటువంటి ప్రతిపాదనతో ముందుకు రాకుండా ఉండాలని కోరుతున్నాము. క్రికెట్ అసోసియేషన్స్ మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకుని ఆ రకంగా చేశారని రూమర్ వస్తోంది. అటువంటివి ఏమన్నా చెయ్యాలనుకుంటే it can be disaffiliated. ఈ సంస్థలో స్పోర్ట్స్ కౌన్సిల్‌తో ఎఫిలియేషన్స్ ఉంటాయి. ఈ సంస్థలు అనార్గనైజ్డ్‌గా ప్రవర్తించి సరిగ్గా చేయలేకపోయినట్లయితే, ఆ సంస్థలన్నింటిని ఆటోమేటిక్‌గా వారిని కాంటాక్ట్ చేసేటటువంటి అవకాశం ఉండదు. కాబట్టి మొత్తం మీద ఇది సంస్థలే లేకుండా చేసేటటువంటి ప్రయత్నం. కానీ, ప్రజాసంస్థలలో ప్రభుత్వం ఇంటర్‌ఫియరెన్స్ అనేది ఉండడం కూడా మంచిది కాదు. ఈ విషయంలో తగు జాగ్రత్తలు వహించి ఆ బిల్లు రాకుండా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

ప్రస్తుత ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తి అయింది. ప్రధానమంత్రిగారన్నారు సంవత్సరాన్ని తీసుకోవద్దు, ప్రతి వంద రోజులను తీసుకుని, కాలిక్యులేషన్ చేసుకుని, దాని పెర్ఫార్మెన్స్ తీసుకున్నట్లయితే, ఏమి సాధించామో చూడమని చెప్పడం జరిగింది. దానిని ఇక్కడ ముఖ్యమంత్రిగారు కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. వంద రోజుల పెర్‌ఫార్మెన్స్‌ని కూడా చూసి ఎవాల్యుయేట్ చేస్తామని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. కానీ దానిప్రకారం చూసినట్లయితే గవర్నమెంట్ తాలుకు పెర్ఫార్మెన్స్ గవర్నెర్స్ తాలూకు ప్రాధాన్యత ఏవిధంగా ఉందోనని చూస్తే మాకు సంతృప్తికరంగా కన్పించడం లేదు. కరవు పరిస్థితులు వచ్చినప్పుడు కరవును డిక్లేర్ చేయమని చెప్పినా ప్రయోజనం లేకపోయింది. రాష్ట్రంలో ఉన్న ఖరీఫ్ పంట అంతా పోయింది. రైతులంతా గగ్గోలు పెడుతున్నారు. వర్షాలు పడినా పంట వచ్చేటటువంటి పరిస్థితి లేదు. పోయిన పంట పోయింది, ఖరీఫ్ ఎలాగూ రాదనేటటువంటి పరిస్థితులలో చూస్తే ప్రత్యామ్నాయ పంటల కోసం చూడాలి తప్ప ఈ పంట రాదని రైతులు చెప్పడం జరిగింది. అయినప్పటికీ కేంద్రానికి నివేదిక పంపడం కానీ, కేంద్ర సహాయం పొందడానికి కానీ ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోలేనందుకు మా విచారాన్ని వ్యక్త పరుస్తున్నాము. కరవు పరిస్థితులు ఉన్న ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న నిధులను ప్రస్తుతం కరవు నివారణ చర్యల క్రింద వాడుకోవచ్చునని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వం టీమ్స్‌ని పంపిస్తే, వాటిని ఎవాల్యుయేట్ చేసి, కరవు తాలూకు తీవ్రతను బట్టి, కేంద్ర నిధులు రావడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో కరవు ఉందని ఓరల్‌గా చెబుతున్నాం గానీ, రిటన్‌గా ఎక్కడా కరవు డిక్లేర్ చేయలేనటువంటి పరిస్థితిలో ఆ బెనిఫిట్స్ అన్నీ కోల్పోతామన్న భయం అందరికీ ఉంది. బ్యాంకర్స్ లోన్లు ఇవ్వలేమన్నారు. లోన్లకు, కరవుకి సంబంధం లేదని మొన్న బ్యాంకర్స్ అసోసియేషన్ వారు, రిజర్వ్ బ్యాంకు వారు చెప్పడం జరిగింది. దీనిని తప్పకుండా రీ షెడ్యూల్ చేసి ఫ్రెష్ లోన్లు ఇస్తామని చెప్పడం జరిగింది. కరవు విషయంలో ప్రభుత్వం తాలూకు వైఖరిని ప్రజలు ఎందుకో హర్షించలేకపోతున్నారు. ప్రభుత్వం

ఎందుకు కరవు డిక్లేర్ చేయడంలో లేదో అర్థం కాని పరిస్థితి ఉంది. ఇన్ని రాష్ట్రాలు కరవు ఉందని డిక్లేర్ చేస్తే ఈ ప్రభుత్వం కరవును డిక్లేర్ చేయడానికి ఎందుకు వెనుకాడుతోందో మాకు పెద్ద సస్పెన్స్‌గా కన్పిస్తోంది. దీనికి సమాధానం ఏమి వస్తుందో తెలియదు. ప్రస్తుతం ధరలు చాలా విపరీతంగా పెరిగాయి. మేము ధరలు ఎక్కువ పెరిగాయంటే సివిల్ సప్లైస్ మంత్రి అంత పెద్దగా పెరగలేదంటున్నారు. ఏదైనా ఒప్పుకునే పరిస్థితిలో కూడా కనపడడం లేదు. బియ్యం, పప్పులు, ఉప్పులు, దినుసులన్నీ పెరిగాయని చెబుతున్నా కూడా ధరలు పెరగడం లేదనే పరిస్థితిలో ఉన్నారు. ధరలు పెరగలేదన్నప్పుడు ప్రజలను దొడ్డు బియ్యం, రాగులు, జొన్నలు మొదలైనవి తినమని చెప్పే పరిస్థితి ఎందుకొచ్చింది? బియ్యానికి స్కేర్సిటీ వచ్చి మన రాష్ట్రం నుండి ఎగుమతులు బయటకు వెళ్ళే పరిస్థితి వచ్చింది. అక్రమంగా స్టాకు నిల్వ చేయడం, అక్రమ రవాణా జరుగుతోంది. మద్రాసులోనూ, తమిళనాడుకు వెళ్ళి అక్కడ స్టాకు చేయడం జరుగుతోంది. వీటన్నింటి స్కేర్సిటీతో ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ సంవత్సరం వరి పంట ఉత్పత్తి తగ్గుతుంది కాబట్టి బియ్యం ధర కూడా పెరుగుతుంది. బియ్యం ధర కేజీ వంద రూపాయలైనా ఆశ్చర్యపోయే పరిస్థితి వస్తుంది. దానికి ప్రభుత్వం ఇప్పటినుంచే ఆలోచన చేసి ఏ రకంగా బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలి, లేక ప్రత్యామ్నాయ పంట ఉత్పత్తిని ఏ రకంగా అభివృద్ధి చేయాలనేటటువంటి విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రభుత్వం ఎంతసేపూ ఈ విషయాలను పట్టించుకోకుండా జిల్లాకు ఒక విమానాశ్రయాన్ని కట్టాలి, ప్రతి మండలానికి రెండు, లేక మూడు లక్షల రూపాయలైన ఖర్చు పెట్టయినా హెలిపాడ్‌ల నిర్మాణం ఏర్పాటు చెయ్యాలనే అభిప్రాయంతో ఉన్నట్లు కనబడుతున్నది. ఇవన్నీ కూడా ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చే విధంగా ఉంది. మేము ఏమన్నా మాట్లాడుదామంటే ప్రస్తుతం కరవు పరిస్థితులు ఉన్నాయి, ఈ ఎక్స్‌పెండిచర్ గురించి ఏమీ మాట్లాడవద్దని అంటున్నారు, మరి ఇప్పుడేమో హెలిపాడ్ల గురించి ఎక్కువ మాట్లాడడం జరుగుతోంది. ఇది సరైన విధానం కాదు, ప్రజల సమస్యలను తెలిసుకుని వారి సమస్యలు తీర్చే విధంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వంద రోజులలో ప్రభుత్వం ప్రజల సమస్యలను తీర్చడంలో విఫలమయింది. విఫలమయ్యాము, ప్రయత్నం చేస్తాం అనడంలో తప్పు లేదు. అసలు యాక్సెప్టే చేయడం లేదు. సహకార వ్యవసాయం గురించి అడిగాం, సహకార వ్యవసాయం వద్దని చెపుతున్నాం. అంటే కార్పొరేట్ వ్యవసాయం వద్దని అంటున్నాం. వీటన్నింటికి ఒకటే కారణం రైతులు భూమి మీద తమ హక్కు కోల్పోకూడదు. అది ఒక్కటి చేస్తే చాలు, మీ ఇష్టం ఏ రకమైన వ్యవసాయం చేసినా మాకు అభ్యంతరం లేదని చెప్పి అన్ని పక్షాలు చెబుతున్నాయి, రైతులు కూడా చెబుతున్నారు. భూమి మీద హక్కు కోల్పోతే ఇంక రైతు బ్రతికేది ఎలా ? అందుకని భూమి మీద హక్కును కోల్పోవడానికి రైతు ఏ మాత్రం ఇష్టపడడు. అటువంటి స్కీములు పెట్టడం వలన ప్రయోజనం లేదు.

సా. 5.20

కొంత మంది నాయకులు ఉంటారు గ్రామాల్లో. వారు దౌర్జన్య ం చేసి రైతుల చేత వ్రాయించుకునే పరిస్థితి ఉంటుంది. రామయ్యగారు వెళ్లి విచారించినపుడు, మా భర్తలకు తాగించి, వ్రాయించుకున్నారు, మా భూమిని మేము కోల్పోవడానికి సుముఖంగా లేమని చెప్పారు. కాబట్టి అటువంటి అధికార దుర్వినియోగం కూడా జరిగే ప్రమాదం కూడా ఉంది. దౌర్జన్యాలు జరుగుతున్నాయి. కాబట్టి వీటన్నింటిని ఆపవలసిన అవసరం ఉంది. తప్పనిసరిగా చేసి తీరుతామనే భావన వదులుకోవలసిందిగా కోరుతున్నాను. అసలు ఇలా ఎందుకు జరుగుతున్నదని ఆలోచిస్తే, మాకేమి అనిపిస్తోందంటే, నాకొక సందేహం కల్గుతున్నది. అసలు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిలో తప్పు లేదు, మా నాయకుడు చంద్రబాబునాయుడులోనే తప్పు ఉందేమో అనిపిస్తోంది. కారణం ఏమిటంటే, చంద్రబాబునాయుడుగారు ఏమి చెప్పినా, దానికి కాదు అనడం ముఖ్యమంత్రిగారు ధ్యేయంగా పెట్టుకున్నారు. చంద్రబాబునాయుడుగారు కరవు ఉందని, ధరలు పెరిగాయని అంటే, కరవు ఎక్కడ

ఉంది, ధరలు ఎక్కడ పెరిగాయి, ధరలన్నీ తగ్గాయి, కరవు లేదు, అంతా మంచిగా ఉందంటారు. మరి మాకేమేనిపిస్తోందంటే, చంద్రబాబునాయుడుగారికి ఒక సలహా ఇవ్వాలనుకుంటున్నాము. చండిక, వృద్ధాలుడు కథ మీకు తెలిసే ఉంటుంది. వృద్ధాలుడు ఏమి చెప్పినా భార్య అయిన చండిక అంతా నెగిటివ్‌గా చేస్తుంది. అక్కడకు వెళ్లకు అంటే అక్కడకే వెళుతుంది. ఈ పని చేయద్దని అంటే ఆ పనే చేస్తుంది. ఈ రకంగా వ్యతిరేకంగా పని చేయడం జరుగుతుంది. ఆ రకంగా చంద్రబాబునాయుడుగారు కూడా రాష్ట్రంలో కరవు ఏమీ లేదు, బ్రహ్మాండంగా ఉంది, వర్షాలు బాగా పడుతున్నాయి అని చెపితే, కరవు లేదంటావా చంద్రబాబూ, రాష్ట్రంలో కరవు బాగా ఉంది, పంటలన్నీ దెబ్బ తిన్నాయి, ధరలు పెరిగాయని రాజశేఖర్‌రెడ్డిగారు అంటారు. అందుచేత ఆ రకంగా మేము అడ్వాంటేజ్ పొందుతామో అని అనుకుంటున్నాము. ఆ రకంగా నెగిటివ్‌గా వెళితే మా పనులు జరుగుతాయేమో ! దీంట్లో కూడా ఒక ప్రమాదం ఉంది అధ్యక్షా. ఏమిటంటే, చండికతో ఎలా పని చేయించుకోవాలో వృద్ధాలుడు ఒక ఆలోచన చేస్తాడు. ఒకసారి తన తండ్రికి శార్ధం పెట్టే పని పడుతుంది. శార్ధం పెడదామంటే, చండిక అందుకు ఒప్పుకోదు. తాను పెడతానంటే, ఆమె వద్దంటుంది. కాబట్టి నెగిటివ్ అప్రోచ్‌తో వెళ్లాలనుకుని, ఆ వృద్ధాలుడు మా నాన్నగారికి తద్దినం పెట్టాలి, ఆ ......చచ్చిపోయిన వాడికి ప్రతి సంవత్సరం ఏ పెడతాము, ఈ సంవత్సరం వద్దులే అని అంటాడు. దాంతో, అదేమిటి, చనిపోయిన మామగారికి తద్దినం పెట్టకపోవడం ఏమిటి, నేను పెట్టి తీరుతాను అని అంటుంది. చేస్తే చేశావు గాని ఆ పురోహితుల్ని పిలవడం, ధాన ధర్మాలు ఏమీ చేయకు ఊరికే ఖర్చు ఎందుకు అని అంటాడు. ఆమె మాత్రం గిన్నెలు, చెంబులు వంటివి ధాన ధర్మాలు చేస్తుంది. దాంతో ఆ వృద్ధాలుడు పరమానందభరితుడై పోతాడు. ఆ ఆనందంలో తన తండ్రి పిండాన్ని గోదావరి నదిలో వేయమని చెపుతాడు. దాంతో ఆమె ఆ పిండాన్ని తీసుకుని వెళ్లి మురికి కాలువలో వేసి వస్తుంది. చివరకు చంద్రబాబునాయుడుగారు కూడా ఒక స్టేజ్‌లో ఈ స్కీమ్‌లన్నీ బాగా అమలుపరిచారు అద్భుతంగా ఉందని చంద్రబాబునాయుడుగారు చెప్పితే, వారు చెప్పిన దాంతో నేనెందుకు ఏకీభవించాలని చెప్పి చేయకపోవచ్చు. మీరు, మీ క్యాబినెట్ బాగా పనిచేస్తోందని కనుక వారు అంటే, చంద్రబాబునాయుడు మెచ్చుకున్న క్యాబినెట్‌లో నేనెందుకు ఉండాలి అని, చివరకు ఆ క్యాబినెట్‌ను కూడా రద్దు చేసేయవచ్చు......

(సభలో నవ్వులు)

శ్రీ కె. రోశయ్య : గతంలో ఎవరి మీద కోపం వచ్చి మరి 31 మంది మంత్రుల చేత రాజీనామా చేయించారు?

మిస్టర్ ఛైర్మన్ : ఆ 31 మందిలో వీరభద్రరావుగారు కూడా ఉన్నట్లున్నారు.

శ్రీ కె. రోశయ్య : వారికి ఆ అనుభవం ఉంది. వీరభద్రరావుగారు చెప్పిన దాంట్లో కూడా ఒక పాయింట్ ఉంది. వారు అన్నట్లుగానే చంద్రబాబునాయుడుగారిని చెప్పమనండి. కొన్నాళ్లు ట్రై చేయమనండి. చంద్రబాబునాయుడుగారు చెపితే, ముఖ్యమంత్రిగారు కాదు అని అంటారని మీకు దృఢంగా మనసులో నాటుకునిపోతే, నెగిటివ్ అప్రోచ్‌తోనే వెళ్లమనండి. అంతా పచ్చగా ఉంది అని అనుమనండి, ఇది పగలు కాదు రాత్రి అని అనమనండి, చూద్దాం అది కూడా.

శ్రీ దాడి వీరభద్రరావు : అలా చేయకపోతే, డాక్టర్‌గారి దగ్గర కుదరడం లేదు. సమస్యల గురించి చెపుతుంటే అసలు పట్టించుకోవడం లేదు. ఈజీ టేకింగ్. గవర్నమెంట్ మొత్తం ఈజీ టేకింగ్. గతంలో

చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏదైనా చెప్పితే సీరియస్‌గా తీసుకునే వారు. కాబట్టి మా రెక్విస్టు ఏమిటంటే, ప్రజా సమస్యలు ఏవయితే ఉన్నాయో, ఆ సమస్యల్ని మేము గాని ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు గాని చెప్పినపుడు, వాటిని కన్సిడరేషన్‌లోకి తీసుకోవడానికి ప్రయత్నం చేస్తే, మీరు ప్రజలకు మేలు చేసిన వాళ్లవుతారు.

ఋణ మాఫీ విషయానికి వస్తే, కేంద్రం నుండి దాని కింద మనకు నిధులు వచ్చాయి. నాబార్డు గైడ్‌లైన్స్ , కేంద్రం తాలూకు గైడ్‌లైన్స్ ప్రకారం, 31-3-2007 వరకు ఉన్న బకాయిలను రద్దు చేసే ప్రతిపాదన వారు చేయడం జరిగింది. వారు యాక్సెప్ట్ చేశారు. కాని ఆప్కాబ్ వారు 31-12-2006 వరకు ఉన్న బకాయిల్ని రద్దు చేయండని సర్క్యులర్ జారీ చేశారు. ఈ రకంగా నాబార్డుకు వ్యతిరేకంగా ఆప్కాబ్ సర్క్యులర్ జారీ చేయడం వల్ల మనకు నష్టం వచ్చింది. కోఆపరేటివ్ సొసైటీలు ఏవయితే ఉన్నాయో, ఆ సొసైటీల్లో సభ్యులుగా ఉన్న 70 శాతం రైతులు దీని వల్ల నష్టపోయారు. ప్రభుత్వం యాక్సెప్ట్ చేసింది 4 వేల కోట్ల రూ.లు నష్టం వచ్చిందని. గతంలో కూడా ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లాము. అప్పుడు ఫైనాన్స్ మినిస్టర్‌గారు నాకు వివరాలు పంపించండని చెప్పారు. నేను పంపిన తర్వాత, మంత్రిగారి దగ్గర నుండి ప్రాసెస్ అయింది. ప్రాసెస్ జరగబట్టే ఈ ఫిగర్ బయట పడింది. అంతవరకు కోఆపరేటివ్ డిపార్టుమెంట్‌లో ఎటువంటి కదలిక లేదు. ఈ విధంగా కేంద్రం నుండి ఋణ మాఫీ కింద రావలసిన నాలుగు వేల కోట్ల రూ.ల రీఇంబర్స్‌మెంట్ మొత్తాలు రాకుండా పోయాయి. కేవలం ఆప్కాబ్ తాలూకు సర్క్యులర్‌ను మూడు నెలలు తగ్గించి వ్రాయడం వల్ల మనకు ప్రమాదం వచ్చింది. హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. నాబార్డు మరియు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల్ని పాటించాలి, ఆ ప్రకారంగానే వీరికి రీఇంబర్స్ చేయమని హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. సుమారు 70,80 సొసైటీలు కోర్టుకు వెళ్లాయి. That is pending before the High Court. కాబట్టి ఈ విషయంలో కేంద్రం మీద ఒత్తిడి తీసుకుని వచ్చి, ఏ రకంగా ఆ డబ్బుల్ని తీసుకుని వస్తారో మీ ప్రయత్నం చేయండి. రైతులందరికీ ఉపయోగపడుతుంది. ఇప్పుడు ఆ రైతులందర్నీ పాత బకాయిలు కట్టమని అడుగుతున్నారు. కట్టడమా లేక మానడమా అనేది ఆ రైతులకు తెలియడం లేదు. ఎందుకంటే హైకోర్టు ఆర్డర్స్ ఇచ్చింది, కాబట్టి కట్టాలా వద్దా తెలియని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం క్లారిటీ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ విషయంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మనకు రావలసిన డబ్బును తీసుకుని వచ్చి, రైతులకు న్యాయం చేయమని కోరడం జరుగుతోంది.

ఇక షుగర్ ఫ్యాక్టరీల పరిస్థితి చూసినట్లయితే, అసలు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు నడుస్తాయా నడవవా అనే సందేహం కల్గుతోంది. షుగర్‌కేన్ అనుకున్నంత ఉత్పత్తి కాలేదు. దాని వల్ల అన్ని షుగర్ ఫ్యాక్టరీలను నడిపే పరిస్థితి లేదు. ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది అంటే కొన్నిటిని ఆధునీకరిస్తాము, కొన్నిటిని లీజ్‌కు ఇస్తామని ఇంతకు ముందు మంత్రిగారు చెప్పారు. ఏదేమైనా ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే ఒక నిర్ణయం తీసుకోవాలి. ఆ విషయం ముందే చెప్పినట్లయితే, చెరుకు రైతు ముందుగానే ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుంటాడు. ఈవేళ షుగర్ ఫ్యాక్టరీలను ఎత్తివేసే పరిస్థితి వస్తుందని లేదా లీజుకు ఇస్తారని ముందుగా తెలిస్తే, తాను పండించిన చెరుకును వేరే ఫ్యాక్టరీకి డైవర్ట్ చేసుకుంటాడు. లీజుకు ఇస్తారా, ఆధునీకరిస్తారా అనే విషయం కనుక ముందే రైతులకు చెప్పకపోతే, రైతు అయోమయ పరిస్థితిలో పడిపోతాడు. ముందే చెప్పినట్లయితే, ఆల్టర్‌నేటివ్‌గా తన పంటను బెల్లం తయారీకి ఉపయోగించుకునేందుకు ప్రయత్నం చేస్తాడు. రైతుకు అటువంటి వెసులుబాటు కల్పించవలసిన అవసరం ఉంది. దాని మీద వెంటనే ఒక నిర్ణయం తీసుకోండి. వీలైనంత వరకు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు ఏవయితే ఉన్నాయో వాటిని నడిపించే ప్రయత్నం చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు మొలాసిస్‌ను అమ్ముకోవడానికి వీల్లేకుండా ఆంక్షలు విధించారు. ఇతర రాష్ట్రాలకు అమ్మకుండా ఆంక్షలు విధించారు. దాని వల్ల మనకు నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడింది.

సా. 5.30

ఈ స్టేటులో మొనోపలీ చేసి కొంతమంది రేటు తగ్గించారు . ఒక్క పోయిన సంవత్సరంలోనే సహకార చక్కెర కర్మాగారాలన్నింటికీ రూ. 9 కోట్లు నష్టం ఈ ప్రభుత్వ నిర్ణయం వలన వచ్చింది. దానిని మార్చాల్సిన అవసరం ఉంది . ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్ వారికి రూ. 2500 వంతున డబ్బు కట్టాలని అన్నారు. ఆ రకంగా కడితే షుగర్ ఫ్యాక్టరీ వారికి మిగిలేది ఏమిటి ? అందువలన మిల్లర్స్‌కు మటుకు ఎక్సయిజ్ మినహాయింపు ఇవ్వాలి . దీనిని తక్షణమే చేస్తే లాభం పొందే పరిస్థితి ఉంది . మీరు షుగర్ ఫ్యాక్టరీలు ఏవయితే నడపదలచుకున్నారో వాటికి ఎలక్షన్లు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను . ఎన్నికలు పెట్టే విధానాలు మార్చాలి . ఎండీలు ఒక్కరే కాకుండా అధికారులు కూడా ప్రభుత్వం ఎంత డబ్బు ఇస్తున్నా తినేస్తున్నారు . వారి జేబుల్లోకి వెళ్లే పరిస్థితి ఉంది కాని రైతులకు ఉపయోగపడే పరిస్థితి లేదు . గతంలో 30 సంవత్సరాల ముందు సెక్రటరీల వ్యవస్థ ఉండేది . బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా ఒకరు ఛైర్మన్, ఒకరు సెక్రటరీగా ఉండేవారు . చాలా బాధ్యతగా పనిచేసినవారు కూడా ఉన్నారు . ఉదాహరణకు అనకాపల్లిలో వివి రమణ, మాజీ ఎంపి 5 సంవత్సరాలు షుగర్ ఫ్యాక్టరీ సెక్రటరీగా పనిచేసి చాలా అభివృద్ధి చేశారు . ఆయనంటే భయం కూడా ఉండేది . ఆ విధంగా పనిచేసే వారు ఇప్పుడు కూడా ఉన్నారు . అలాంటివారు ప్రజాస్వామికంగా చేయగలుగుతారు తప్ప మేనేజరు, , చీఫ్ కమీషనర్, కమీషనరును మా ఇష్టానుసారం ఇస్తామని అంటే వారికి పద్ధతి లేకుండా పోతున్నది . అధికారుల చేతులలో కాకుండా ఫ్రీ హ్యాండ్‌గా బోర్డు ఇష్టానుసారం నడిపించే అవకాశం ఉంటే ఇవి సక్రమంగా పనిచేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను .

పంటలబీమా సక్రమంగా నడవడంలేదు . ఇదివరకు పంటబీమా కడితే బ్యాంకు వారు వారికి లోన్ ఇచ్చేవారు . దాని ప్రకారం 2 . 50 శాతం వారు కలక్ట్ చేసుకుంటారు . దానివలన ఖచ్చితంగా మన గవర్నమెంట్‌కు రూ. 500 కోట్లు రావాలి. ఇపుడు రూ. 122 కోట్లు వచ్చిందంటే మిగిలిన రూ. 380. కోట్లు గల్లంతయింది . కొన్ని బ్యాంకులు కలక్ట్ చేయకపోతే అది కూడా సుమారు 5 శాతానికి దాటదు. దీనిపైన తగిన విచారణ జరపాలి. బ్యాంకర్లు రైతుల దగ్గర నుండి వసూలు చేస్తున్నారా , చేస్తున్నా కూడా ఆ డబ్బు ప్రభుత్వానికి రావడంలేదా పరిశీలించాలి. ఇదంతా మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడంవలన జరుగుతున్నది . ఇందుకు సంబంధించి గత సంవత్సరం ఎట్లా జరిగిందనేది విచారణ చేయాలి . రైతుల దగ్గర నుండి వసూలు చేసిన ఈ డబ్బుకు సంబంధించి ఎటువంటి చర్య తీసుకుంటారు ? ఇందులో 20 పంటలను నోటిఫై చేశారు . ప్రతి గ్రామంలో ఏ పంట పండించుకుంటున్నారో దానికి ఇన్‌స్యూరెన్స్‌కు అప్లయి చేయాలని కోరుతున్నారు . ఒక్కొక్క జిల్లాలో నాలుగు పంటలు డిక్లేర్ చేస్తున్నారు . ఇతర పంటలకు ఇన్‌స్యూరెన్స్ రాని పరిస్థితి ఉంది . గ్రామాన్ని యూనిట్‌గా చేశారు కాబట్టి గ్రామస్థాయిలో అమలుజరిగేవిధంగా చూచి ఇన్‌స్యూరెన్స్ అప్లయి అయ్యేవిధంగా చూడాలి . లోన్లు తీసుకునేవారు చాలామంది ఉంటారు . వారిని ఎడ్యుకేట్ చేయాలి . దానికి తగిన యంత్రాగాన్ని తయారుచేసి, లోన్స్ తీసుకోకుండా స్వంత డబ్బుతో వ్యవసాయం చేసుకునేవారు వారి పంటలకు ఇన్‌స్యూరెన్స్ కట్టేవిధంగా ప్రోత్సహించాలని కోరుతున్నాను .

ఎపి డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఫంక్ట్ అయింది . There is no Board at all. The Managing Director himself is the Chairman, Board of Directors.... దీనిపైన ప్రభుత్వం దృష్టిపెట్టాలి. ఇందులో ఎండి, ఛైర్మన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఇందులో మెంబర్స్ కావడం జరిగింది . ఇందులో జిల్లా డైరీలు కొత్తచట్టం 1995లోకి పోయాయి . ఫెడరేషన్ 1964 యాక్ట్‌లోకి ఉంది . వారికి మెంబర్‌షిప్ లేదు . మెంబర్స్ లేకుండా ఈరోజు ఫెడరేషన్ నడపడం జరుగుతున్నది . దీనికి ఏవిధంగా చేయాలో ఆలోచన చేయాలని కోరుతున్నాను . ఫెడరల్ నేచర్ దానికి రాని పరిస్థితి ఉంది కాబట్టి ఇతర జిల్లాల్లో కొన్ని సొసైటీలు ప్రారంభించడానికి ప్రయత్నం చేసినపుడు ఎండి దానికి సభ్యత్వం ఇవ్వకుండా ఆటంకపరిచే పరిస్థితి వస్తున్నది. గుజరాత్ నెం . 1, కర్ణాటక నెం . 2 , 50 శాతం గుజరాత్ చేసే పరిస్థితి ఉన్నది . గుజరాత్, కర్ణాటకలలో ఏవిధంగా ఫెడరేషన్ నడుస్తున్నదో అదేవిధంగా స్టేటస్ కల్పించి, ప్రజాస్వామ్య యుతంగా ఈ సంస్థ నడిచేట్లు చూడాలి. దీనిపైన ఆధారపడిన రైతులు ఎంతోమంది ఉన్నారు . డైరీలలో పాలుపోసే రైతులకు ప్రభుత్వం సహకార పద్ధతిలో ఆవులు, గేదెలు ఇవ్వడం జరుగుతున్నది . ఇవి ఈ సంవత్సరం ఇన్నివేల గేదెలు, ఆవులు ఇవ్వాలి, ఇచ్చామని చెప్పడానికి లెక్కలు చెప్పడానికి సరిపోతుంది తప్ప 15 సంవత్సరాల క్రిందటి ఎన్ని ఉన్నాయో, అంతకు 10 శాతం మించి కొన్న పరిస్థితి లేదు . కాకపోతే రసీదులు సృష్టిస్తున్నారు . మనీ అక్కడ ఇక్కడ జరుగుతున్నది ఆవిధంగా కాకుండా కర్ణాటక, కేరళలో ప్రతి లీటరుకు రూ.2 లు సబ్సిడీ క్రింద ఇస్తుంది . సొసైటీలో రైతులు ఎంతమంది ఉంటారో వారందరికీ లీటరుకు రూ.2 సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది . నేరుగా రైతుకు అందే పరిస్థితి ఉన్నందున వారు ఇన్వెస్ట్‌మెంట్ చేసుకుంటున్నారు కాబట్టి నిధులు దుర్వినియోగం జరగకుండా ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

జిల్లాకు ఇద్దరు జాయింట్ కలక్టర్లను వేస్తామని అంటున్నారు . దీనిని నాన్ క్యాడర్‌తో నింపడానికి ప్రయత్నం చేస్తున్నారు . జాయింట్ కలక్టర్లు, జిల్లా కలక్టర్లు ఐఏఎస్ క్యాడర్‌వారు ఉండేలా దాని తాలూకు క్రెడిబిలిటీ కాపాడడం కోసం ఆ క్యాడర్‌నుండి తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను . There are so many I.A.S. Officers, who are retiring without becoming the District Collector. అటువంటి వారు ఉన్నారు . వారికి అవకాశం ఉంటుంది . టీచర్లు, లెక్చరర్లు, డాక్టర్లు రేషనలైజేషన్ చేస్తున్నాము . Why not I.A.s. Officers? సెక్రటేరియట్‌లో ఎంతమంది ఇక్కడ ఎక్సెస్ ఉన్నారు, డిఎస్, ఎఎస్, ఎడిషనల్ సెక్రటరీ ఇంత ప్రాసెస్ అవసరమా ? కొంతమందిని జాయింట్ కలక్టర్లుగా పంపే చర్యలు తీసుకుంటే డిస్ట్రిక్ట్ ఎడ్మినిస్ట్రేషన్ బలోపేతం అవుతుంది . దానిని బాగుచేయాలని కోరుతున్నాను . జస్టిస్ ఛడ్డా గారు హయ్యర్ ఎడ్యుకేషన్ మీద లెక్చరర్లకు పే స్కేల్స్ ఇవ్వడంపై ఐదవ పే కమీషన్ రిపోర్టు ఇచ్చారు . దానిని పరిశీలించాలని మరో ముగ్గురిని వేసినపుడు వారు ఆ రిపోర్టు ప్రభుత్వానికి గడువు ప్రకారం ఇచ్చారో లేదో మాకు తెలియదు . దానిపై వెంటనే చర్యలు తీసుకుని అమలుపరచాలని కోరుతున్నాను. ఈ పే స్కేల్స్ వర్తించక రిటైర్ అయ్యే పరిస్థితి ఉంది కాబట్టి వారికి అప్లయి అయ్యేవిధంగా పే స్కేల్స్ ఇవ్వాలని కోరుతున్నాను .

ఎ ఐ సి టి ఇ లో, ఇంజనీరింగ్ కాలేజ్‌లలో వారికి స్టాఫ్ షార్టేజ్ ఉండి, క్వాలిఫైడ్ పీపుల్ లేకపోవడం వలన 70 సంత్సరాల వరకు పనిచేసే అవకాశం ఉంది . అదేవిధంగా మెడికల్ కాలేజ్‌లలో ప్రొఫెసర్స్ కూడా రీ అపాయిట్‌మెంట్ కావాలని కోరుతున్నారు . మనం జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ పెట్టాలని అనుకుంటున్నాము . వారికి ప్రొఫెసర్స్ దొరకడంలేదు . మీరు ప్రయత్నం చేసి 70 సంవత్సరాల

వరకు మెడకల్ కాలేజ్‌లలో లెక్చరర్లు, ప్రొఫెసర్లు పనిచేసే విధంగా అవకాశం కల్పించితే ఎడ్యుకేషన్ స్థాయి బాగా పెరిగే అవకాశం ఉంది కాబట్టి దానికి సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

సా. 5.40

అవసరం అయితే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో కూడా సంప్రదించి , దాని నుండి అప్రూవల్ తీసుకోవలసిన అవసరం వుంది. లేదంటే మనంతట మన స్టేట్‌లో చేయడానికి అవకాశం లేదు కాబట్టి ఐఐసిటిఇ ఏరకంగా అయితే వారికి అప్రూవల్ యిచ్చిందో, అదేవిధంగా ఎమ్‌సిఐ అప్రూవల్ యిచ్చేలాగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. దాని మూలంగా దేశం మొత్తం లో అన్ని రాష్ట్రాలలాగానే మనకూ ప్రయోజనం వుంటుంది.

ఈ ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ రూల్స్ ప్రకారం వెళ్లడం, ఎడ్యుకేషన్‌కు, హెల్త్‌కు తగిన ప్రాధాన్యం ముందుగా యివ్వడం జరిగింది. ఈ రోజు మాల్ న్యూట్రీషన్ విపరీతంగా పెరిగిపోయింది. ఇన్ఫెంట్ మొర్టాలిటీస్ బాగా పెరిగిపోయాయి. కాబట్టి నిధులన్నింటినీకూడా సక్రమంగా వినియోగించేలా చూడాలి. అలాగే, మహిళలు,పిల్లలలో మాల్ న్యూట్రీషన్ పెరుగకుండా చూడాలి. ఐసిడిఎస్ నిధులు వున్నాయి. డబ్బు ఖర్చు వెళుతున్నది గాని, ఆ నిధులు సక్రమంగా వెళ్లడం లేదు. కాబట్టి అవన్నీ సక్రమంగా ప్రజలకు పంచాల్సిన, వెళ్లవలసిన అవసరం వుంది.

అదే విధంగా ఆయుష్ డిపార్ట్‌మెంటును కూడా స్ట్రెంగ్దెన్ చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఆ డిపార్ట్‌మెంటులో కూడా ఆయుర్వేద్, యునాని, సిద్ధ, యోగ, హోమియోపతీ, నేచురోపతీ ఇతర రాష్ట్రాలలో పోల్చినట్లైతే , వీటి ప్రాబల్యం అక్కడ చాలా బాగావుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రమే చాలా తక్కువగా వుంది. మనది ఈ విషయంలో 12 వ స్థానంలో వుంది. తమిళనాడు, కర్ణాటక, కేరళ, యు.పి రాష్ట్రాలలో అన్నింటిలో హాస్పటల్స్ అయితే, మొత్తం భారత దేశంలో 3,203 హాస్పటల్సు వుంటే మన రాష్ట్రంలో కేవలం 22 మాత్రమే వున్నాయి. వీటిని ఇంప్రూవ్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. డిస్పెన్సరీలు దేశం మొత్తంలో2,351 వుంటే మన రాష్ట్రంలో 1096 మాత్రమే వున్నాయి. డెవలెప్ చేయడంలో మనం 8 వ స్థానంలో వున్నాము. అభివృద్ధి చేయడం వల్ల భారతీయ వైద్య విధానం చాలా పాపులర్ అవుతుంది. నిన్నటి వరకూ వాకింగ్‌లు చేసిన వారు ఈ రోజు ఇంట్లో కూర్చుని యోగా చేసే పరిస్థితులు వచ్చాయి. మారుతున్న కాలంలో ఈ శాస్త్రాలన్నింటికీ ప్రాధాన్యత యివ్వాలి. అంటే అందుకు గాను మనకు ఒక యూనివర్శిటీ కావాలి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఒక ఆయుష్ యూనివర్శిటీని నెలకొల్పాలి. చాలా యూనివర్శిటీలు మీరు పెట్టదలచుకున్నారు. జిల్లా లెవెల్‌కు మీరు కన్ఫర్మ్ కాకుండా ,స్టేట్ లెవెల్‌లో మనకు ఉపయోగ పడేలా ఆయుష్ యూనివర్శిటీని మీరు పెడితే బాగుంటుంది. ఈ రాష్ట్రంలో 4 కాలేజీలు వున్నాయి. ఈ 4 కాలేజీలు కూడా మెడికల్ యూనివర్శిటీతో అఫిలియేట్ అయి వున్నాయి. అవన్నీ అలోపతి. ఎన్.టి.ఆర్. యూనివర్శిటీలో ఈఆయుష్‌కు పెద్దగా ప్రాధాన్యత యివ్వకపోవచ్చు. కాబట్టి సెపరేట్‌గా ఈ ఆయుష్‌కి ఒక యూనివర్శిటీని పెట్టినట్లైతే ఈ భారతీయ వైద్య విధానానికి ప్రాధాన్యత యివ్వగలిగినట్లు అవుతుంది.

ఇక ఆర్ అండ్ బి రోడ్సు అన్నీ చాలా మటుకు బాగా పాడైపోయాయి. అన్ని డిపార్టుమెంట్సు మునిసిపల్ కార్పొరేషన్సు గాని, ఆర్ అండ్ బి గాని, పంచాయతీరాజ్ రోడ్సుకు అన్నింటికీ తగినన్ని నిధులు కేటాయించాలి. ఇప్పుడు మీరు కేటాయించిన నిధులు సరిపోవు. కాబట్టి వీటన్నింటికీ యింకా ఎక్కువ కేటాయించాలని, రోడ్స్ అన్నింటినీ పక్కాగా మరమత్తులు చేయవలసిందిగా కోరుతున్నాను.

ప్రభుత్వం యిస్తున్న పథకాలన్నింటిలోనూ అవినీతి చాలా ఎక్కువగా వుంది. అవినీతి పెరిగిపోతున్నది. ఇదివరలో మేం అవినీతి అంటే మీరు లేదు లేదు లేదు అనే వారు. ఈ రోజు మీరు కూడా దానిని యాక్సెప్ట్ చేశారు. కాబట్టి మీరు తప్పనిసరిగా ఎంక్వైరీని వేయించాలి. మీరు ఎంక్వైరీని థర్డ్ పార్టీ ద్వారా చేయిస్తున్నారు. పెన్షన్స్, హౌసింగ్, జాతీయ ఉపాధి హామీ పథకం వీటన్నింటిలో మీరు థర్డ్ పార్టీ ఎంక్వైరీని వేస్తున్నారు. థర్డ్ పార్టీలో క్రెడిబిలిటీ ఏముంది? రిలయబిలిటీ ఏముంది? ఎవరో ప్రైవేటు ఎంటర్‌ప్రెనియర్స్, కోట్లాది రూపాయలు యిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా అందులో మీరు చొప్పించాలి. ప్రభుత్వ అధికారులను రెస్పాన్సిబుల్ చేయాలి. అకౌంటబిలిటీ వాళ్ల మీద పెట్టాలి. ప్రైవేటు వారి ఎంక్వైరీ అనే సరికి కలెక్టర్లు కూడా డైల్యూట్ అయిపోతున్నారు. జిల్లా యంత్రాంగం డెల్యూట్ అయిపోతోంది. మాకెందుకు థర్డ్ పార్టీ ఎంక్వైరీ చేయిస్తున్నారు కనుక తప్పులు జరిగితే జరగనీయనే పద్ధతిలో వారు అనుకుంటున్నారు. అవినీతిని అరికట్టాలి అంటే ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా అందులో మోటివేట్ చేసి, వాళ్లను కూడా థర్డ్ పార్టీ ఎంక్వైరీలో పెట్టాలి. అప్పుడే అవినీతిని అరికట్టడంలో తీసుకుంటున్న చర్యలలో మనకు అవుతున్న డబ్బు మిగులుతుంది. వీటన్నింటినీ అరికట్టడంలో చేసే కార్యక్రమాల కోసం , వాటిని అమలు పరచడంలో బడ్జెటును కేటాయిస్తున్నారు. కాని ఆ బడ్జెట్ ఎంతవరకూ స్పెండ్ అవుతున్నదనే విషయాలను మీరు ఆలోచన చేయాలి.

ఎస్‌సి, ఎస్‌టి లకు కేటాయించిన డబ్బు చూస్తే, గత 5 ఏళ్లలో రూ. 7 వేల కోట్లు మీరు కేటాయించారు. అదంతా కూడా అన్‌స్పెంట్ గానే మిగిలి పోయింది. కాబట్టి దీనిని మీరు నోడల్ ఏజెన్సీలకు అప్పగించాలి. మొన్న మంత్రి గారు చెప్పారు నోడల్ ఏజెన్సీలకు అప్పగించలేదని. అంటే వారికి అప్పగించే పరిస్థితి కూడా ఈ రోజు లేదు. కాబట్టి, దీనిని నోడల్ ఏజెన్సీలకు అప్పగించి, ఈ డబ్బు అంతా కూడా ఎస్‌సి, ఎస్‌టి లకు ఖర్చు అయ్యేలా చేయాలి. భవిష్యత్తులో కూడా ఈ బడ్జెట్ ఏదైతే ఇయర్ మార్క్ చేశారో, అది వారికి సక్రమంగా ఖర్చు పెట్టే విధంగా చూడాల్సిందిగా ఈ ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. మీరు బడ్జెటులో వారికి పంచే డబ్బు లో అవినీతి లేకుండా మొత్తం అమౌంటు ప్రజలకు అందేలా చేయాలని మరొకసారి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసే కార్యక్రమాలన్నింటిలో అవినీతి లేకుండా చేయాలని , అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతూ, నాకు అవకాశం యిచ్చినందుకు ఛైర్మన్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చెంగళ్ రాయుడు : అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడే అవకాశం నాకు యిచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాజ్యాంగం ఆర్టికల్ 202 లో స్టేట్ ఇన్‌కం అండ్ ఎక్స్‌పెండిచర్ బాగా నిర్దేశించబడింది. ఈ బడ్జెటులో తీసుకున్నటువంటి నిర్ణయాలను, ఖర్చు పెట్టడానికి ఆర్టికల్ 204 క్లాజ్-1, ఆర్టికల్ 205 -1 లో ఖచ్చితంగా నిర్దేశించబడింది. ఈ సభ ఆమోదం తెలిపిన తర్వాతనే ఖర్చు పెట్టుకునే ఒక్క రూపాయి డ్రా చేయాలన్నా కూడా ఈ అప్రాప్రియేషన్ చాలా అవసరం కాబట్టి, పెద్దలు, పూజ్యులు రోశయ్య గారు ఈ బిల్లును సభ ముందు పెట్టడం జరిగింది. దానిని పూర్తిగా సమర్థిస్తూ, కొన్ని మాటలు మీ ముందు పెట్టే ప్రయత్నం చేస్తాను.

ఇందులో ప్రధానమంత్రి గారు గాని, ముఖ్యమంత్రి గారు గాని నూరు రోజులలో ఫలితాన్ని యివ్వాలనే దృ ఢ సంకల్పంతో కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. నూరు రోజులలో చేయాలన్న ప్రయత్నం. ప్రయత్నంలో లోపం లేదు. ఎంత ప్రయత్నం చేసినా, ఎంత వైటాలిటీ, విగరాలిటీ వున్నా, కనీసం 9 నెలలు అవసరం పిల్లలు పుట్టడానికి. నేను అనుకుంటున్నాను. డాక్టర్లు కూడా అదే అంటారు. ఈ విషయం నేను దేనికైనా వచ్చే ఫలితం ,

రిజల్టు గురించి చెబుతున్నాను. ప్రకృతి చెప్పినట్లే నేను చెబుతున్నాను. ఇప్పుడు నేను అయాం గోయింగ్ అకార్డింగ్ టు నేచర్. వ్యతిరేకంగా ఏమీ పోవడం లేదు.

తర్వాత బడ్జెట్ సెషన్‌లోనే ఎల్‌ఓపీ గారు మాట్లాడుతూ, రాష్ట్రానికి వస్తున్న ఆదాయంలో 33 శాతం ఉద్యోగస్తులకు, ప్రభుత్వానికి జీతభత్యాలకే సరిపోతున్నదని చెప్పారు. ఇక్కడ కేటాయించడం కూడా అదే మాదిరిగా జరుగుతున్నది. దీనిలో తగ్గించే ఆలోచన ఏదైనా చేస్తే బాగుంటుంది. బడ్జెటులో 25 శాతం మించకుండా జీతభత్యాలకు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే ఒక రూపాయి ఆదాయం వచ్చే దానికన్నా, ఒక రూపాయి ఖర్చు తగ్గించుకుంటే , రెండు రూపాయలు మిగిలినట్లు మనం భావించవచ్చు. దాని మీద ఏదైనా పెద్దలు ఆలోచన చేస్తే బాగుంటుంది. అవసరం అయితే ఒక కమిటీని కూడా వేస్తే బాగుంటుంది. ఆ కమిటీని వేసి, స్టడీ చేసి ఏ విధంగా ఖర్చు తగ్గించ వచ్చో చూస్తే బాగుంటుంది.

ఈ మధ్య రాష్ట్ర ఆదాయం తగ్గింది కాబట్టి, కొంచెం అందరం ఖర్చు తగ్గించుకుందామని పెద్దలు ఆదేశించారు. దానితో మేం కూడా తూచా తప్పకుండా ఒక పిడికెడు బియ్యం తగ్గిస్తే మంచిదనే ఉద్దేశ్యంతో మేము కూడా గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నాము. అదే విధంగా, సెక్రటేరియట్‌లో కింది స్థాయి నుంచి పై వరకూ కూడా ఆలాంటి ప్రయత్నం చేస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను.

ఇకపోతే లోన్ వేవర్ గురించి పెద్దలు మాట్లాడుతూ మంచి సలహా యిచ్చారు. ఇప్పుడు మనం అప్పు పడిన వారిని పూర్తిగా మనం తీసేసే దానికన్నా, సక్రమంగా అప్పుకడుతున్న వారికి పూర్తిగా వడ్డీ తీసే విధంగా కొత్త నాంది మనం పలికితే బాగుంటుందని ఈ సందర్భంగా నేను పెద్దలకు గుర్తు చేస్తున్నాను. అలా కాకుండా ఈ విధంగా మనం అప్పు వేవర్ వేవర్ వేవర్ అనుకుంటూ పోతే ఉత్తరోత్రా అప్పు తీసుకున్న వారందరూ కూడా అప్పు తీసుకోవడానికి మాత్రమే బ్యాంకులకు ఒక్కసారే పోతాడు. ఆ తర్వాత ఆ జోలికి పోని పరిస్థితి వస్తుంది.

' ఒక్కసారి అప్పు యిచ్చి చూడు గణనాథా – నీ బ్యాంకు చుట్టూ మళ్లీ తిరిగితే ఒట్టు గణనాథా ' మళ్లా ప్రయత్నం చేస్తారు.

మిస్టర్ ఛైర్మన్ : ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అనేది వుంది.

సా. 5.50

అధ్యక్షా, prompt payer should be encouraged by waiving the interest. ప్రాంప్ట్ పేయర్ కు ఇంటరెస్ట్ వెయివర్ ఇచ్చేస్తే, ఉత్తరోత్రా వారు బాగా ప్రాంప్ట్‌గా లోన్ రికవరీలు కట్టడానికి అవకాశం వుంటుంది. యానిమల్ హజ్బెండరీ సెక్టారుకు సంబంధించి ఎల్ఓపి గారి అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. రేరింగ్ అండ్ బ్రీడింగ్ యూనిట్లను పెంచుకోగలిగితే, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ దీనిపై తీసుకు రాగలిగితే, ఆంధ్రప్రదేశ్‌లో పుట్టే యానిమల్స్‌ను మన రాష్ట్రంలోనే డిస్ట్రిబ్యూట్ చేసే విధంగా ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

సర్, నేను ఎడ్యుకేషన్ మీదా, ట్రాన్స్‌పోర్టేషన్ మీదా, మైనింగ్ మీదా ఇంకా చెప్పాల్సిన విషయాలు చాలా వున్నాయి. మైనింగ్ విషయంలో ఎంత జరుగుతున్నదంటే, ఎవరైతే ఇసుక పాడుకుంటున్నారో, వారి దగ్గర నుంచి

ఒక ట్రక్ ఇసుక రూ.50 లకు తీసుకోవలసిన పరిస్థితి వుంటే, దానిని రూ.500 నుంచి రూ.1000 లకు తీసుకోవడం వల్ల రూ.1000 అక్కడే పోతోంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోతోంది. దీనిని దృష్టిలో వుంచుకుని ఇసుక ఛార్జీలను తగ్గించే విధంగా, వున్న రూల్స్‌ను సక్రమంగా ఫాలో అయ్యే విధంగా డెసిషన్ ఇవ్వాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇకపోతే సివిల్ సప్లయ్స్‌కు సంబంధించి మాట్లాడవలసి వస్తే, ఏవో 3 పెట్రోలు బంకులు తప్ప వేరే ఎక్కడా లేనే లేవు. సెక్రటేరియట్ పెట్రోల్ బంక్ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ మాత్రమే పనిచేస్తుంది. రాష్ట్రమంతటా సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ వారి ద్వారా పెట్రోలు బంకులను నిర్వహించినట్లయితే బాగుంటుంది. ఆమోస్ గారు ఇంతకు ముందు దానికి ఛైర్మన్‌గా చేసారు, వారి సూచనలను కూడా వెలిబుచ్చి వున్నారు. కాబట్టి వారి సలహాలు కూడా తీసుకుంటే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. ఎక్కువ సంఖ్యలో పెట్రోలు బంకులను సివిల్ సప్లయ్స్ శాఖ ద్వారా నిర్వహించినట్లయితే, ప్రభుత్వ వాహనాలు అక్కడే పెట్రోలు పోయించుకుంటాయి, మంచి లాభాలు కూడా వస్తాయి.

అసలు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ మాత్రమే పెట్రోల్ బంకులు పని చేయడం ఏమిటి ? మిగిలిన ప్రైవేటు బంకులు 24 గంటలూ పని చేస్తుంటే, వీరు కేవలం 12 గంటలు మాత్రమే పని చేయడం ఏమిటి ? అందువల్ల ప్రభుత్వ ఆధ్వర్యంలో పెట్రోలు బంకులను నడిపినట్లయితే ఉద్యోగాలు దొరుకుతాయి, ఉద్యోగ భద్రత వుంటుంది, ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుంది. ప్రైవేటు రంగంలో ఒక పెట్రోలు బంకును నడిపిన ఒక వ్యక్తి ఒక సంవత్సరంలో రెండో బంకును ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న పరిస్థితులలో ప్రభుత్వం పూనుకుని ఎక్కువ సంఖ్యలో పెట్రోలు బంకులను సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లయితే, ప్రజలకు ప్యూరిఫైడ్ డీజిల్, పెట్రోల్ దొరుకుతుంది, ప్రభుత్వానికి లాభాలు కూడా వస్తాయని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

మొన్న మాట్లాడిన పుడు తిరుమల తిరుపతి దేవస్థానం గురించి రెండు ముక్కలు మాట్లాడడం మరచిపోయాను. ఇది చాలా ముఖ్యమైన విషయం ఈ రోజు పేపర్‌లో చూస్తే, భక్తి ఛానెల్‌ను ప్రైవేటు వారికి హాండోవర్ చేస్తున్నారని అంటున్నారు. దానిని ప్రైవేటు వారికి ఎందుకు ఇవ్వాలి ? ఇప్పుడు వున్న ఛానెల్స్‌లో ఒక ఛానెల్ – నేను పేరు చెప్పను కాని, ఒకే ఇన్‌సిడెంట్‌లో రూ.10 కోట్లు సంపాదించుకున్నారు.

ఎయిర్‌పోర్ట్‌కు దగ్గరలో నువ్వు సైట్‌ను ఏ రకంగా అమ్ముతున్నావని ఒక టివి చానెల్ వారు రియల్ ఎస్టేట్ వ్యాపారిని అడిగారు. అతను గజం రూ.400 లకు అమ్ముతున్నానని చెప్పాడు. నేను రూ.1000 చొప్పున అమ్ముతాను, నాకు రూ.5 కోట్లు ఇవ్వాలని అడిగాడు. వారిద్దరి మధ్యా బేరం కుదిరింది. ఒరిజినల్‌గా రూ.400 వున్న సైట్‌ను రూ.1000 లకే చీప్‌గా అమ్ముతున్నారు, జనం అంతా ఎగబడి కొంటున్నారని టివి ఛానెల్‌లో తెగ చూపించేసారు. జనాలందరూ క్యూలు కట్టారు. అతనికి రూ.5 కోట్లు చేరింది. మిగిలిన రూ.5 కోట్లూ చేరడానికి అతను వెళ్లాడు. నా రూ.5 కోట్లూ నాకు ఇవ్వమని అడిగాడు. అతను నేను ఇవ్వనని చెప్పాడు.

సరే అయితే నిన్ను దెబ్బ తీస్తానని చెప్పి మరుసటి రోజున ఇంకొక ఛానెల్‌లో రూ.200 ఖరీదు కూడా చేయని ఆ భూమిని రూ.1000 పెట్టి కొనుక్కున్నందుకు జనాలందరూ ఏడుస్తున్నారని, ప్రజలు ఆ బోర్డు మీద రాళ్లు పెట్టి కొడుతున్న దృశ్యం చూపించారు. వెంటనే జనమందరూ అక్కడకు వెళ్లి మా డబ్బులు మాకు ఇమ్మని

అడిగారు. భక్తి ఛానెల్ కూడా ఈ మాదిరిగా చేస్తుందా ? భక్తులు వస్తున్నారు, తలనీలాలు ఇస్తున్నారు. కావలసిన ముక్తి దొరుకుతోంది. కళ్యాణం కావచ్చు, ఊంజల సేవలు కావచ్చు, తలనీలాలు కావచ్చు, ఈ సేవలన్నీ చేసే వారికి చేయడానికి, దూరంలో వుండే వారికి చూడడానికి అవకాశం దొరుకుతోంది. పేద వారిని దృష్టిలో వుంచుకుని భక్తి టివిని టిటిడి ఆధ్వర్యంలో నడపాలని నేను కోరుతున్నాను. అన్నమయ్య నూరు కిలో మీటర్ల దూరం కాలి నడకన పాటలు పాడుకుంటూ వచ్చి స్వామి వారికి సేవలు చేసాడు. 32000 పాటలు వ్రాసి దేవుని ప్రచారంలోకి తీసుకొచ్చారు.

ఈ విధంగా దైవభక్తిని పెంచేందుకు కృషి చేయడం జరిగింది. అందువల్ల భక్తి టివిని ప్రైవేటు పరం చేయకూడదని, టిటిడి ఆధ్వర్యంలో నడపాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే మారు మూల ప్రాంతాలలో వుండే సామాన్య, పేద ప్రజానీకం కూడా కొండపై ఏమి జరుగుతున్నదో తెలుసుకునేందుకు అవకాశం కల్పించే ఛానెల్ అది. దానికి వెల కట్టకూడదు. అట్లాగైతే దీపంలో పోసే నూనెకు వెల కడతారా ? బీదలకు పెట్టే భోజనానికి వెల కడతారా ?

ఇక చివరిగా మెడికల్ కాలేజీల విషయంగా ఒక మాట చెబుతాను. మన దగ్గర పిజి కోర్సులు కూడా చాలా తక్కువగా వున్నాయి. మెడికల్ కాలేజీలకు సంబంధించి, 10 శాతం పిజి కోర్సులు ఆంధ్రప్రదేశ్‌లో వుండాలి. వాటికి కూడా కోటి, కోటిన్నర రూపాయలు రేటు పలుకుతోంది కాబట్టి ఎక్స్‌క్లూజివ్‌గా పిజి కాలేజ్ ఫర్ మెడికల్ సైన్సెస్‌ను, స్పెషలైజ్డ్ పిజి కాలేజెస్ ఫర్ మెడికల్ సైన్సెస్‌ను ప్రారంభించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, రోశయ్య గారు ఆర్థిక ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టారు. ఏటా బడ్జెట్ సందర్భంగా ఈ విధంగా ఆర్థిక ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టడం వారికి ఆనవాయితీ. మనం హౌజ్‌లో వున్నాము కాబట్టి హితబోధలు చేసినా అల్టిమేట్‌గా దానిని యాక్సెప్ట్ చేయవలసిన పరిస్థితి వుంది. ఈ హౌజ్ ఎగ్జిస్టెన్స్‌లోకి వచ్చి 2 సంవత్సరాల 5 నెలలైంది. ఈ ప్రభుత్వానికి దూరదృష్టి లేకపోవడం వల్ల ఈ హౌజ్‌ను క్రియేట్ చేసిన తరువాత, హౌజ్‌కు ఏ అవసరాలు వుంటాయి, రెండో సభ వస్తోంది కాబట్టి ఈ సభ్యులను ఎక్కడ పెడదాము, సమావేశాలు ఎక్కడ పెడదాము, ఈ సభ్యులకు హైదరాబాదులో అకామడేషన్ ఎక్కడ ఇద్దామని ఆలోచించలేదు.

మీరు కాని, మేము కాని, ఆశక్తి వున్న రోశయ్య గారి లాంటి వారు కాని, ఈ హౌజ్ వుండాలని కోరుకునే వారు ముందు హౌజ్‌ను ఎగ్జిస్టెన్స్‌లోకి రానీ, వచ్చిన తరువాత అన్నీ చూసుకోవచ్చునని అనుకున్నాము. రాజశేఖర రెడ్డి గారి లాంటి మంచి టీమ్ లీడర్ దొరికారు. వారు ప్రజల ఆమోదంతో అధికారంలోకి వచ్చాక బైకేమెరల్ సిస్టమ్‌లో వచ్చిన ఈ హౌజ్‌కు న్యాయం జరుగుతుందని మనమంతా భావించాము.

ఈవాళ సిఎం గారు మన హౌజ్‌కు వచ్చి, మనకు కొంత ఊరట కలిగించడానికి సమాధానం చెప్పారు. టోటల్‌గా నెగిటివ్ కాదు, టోటల్‌గా పాజిటివ్ కాదు. అయినా కాని సమాధానం చెప్పారు. కొంత మీకు అధికారం ఇచ్చారు. మీరూ, స్పీకరు గారు కలిసి చేయవలసినవి కొన్ని వున్నాయని చెప్పారు. అసలు ఈ హౌజ్‌లో ఇంతకు ముందు సిఎం గారు చెప్పింది, మీ లీడర్ ఆఫ్ ది హౌజ్ ఆర్థిక మంత్రి. మీకు ఏమి కావాలో ఆయనే చూసుకుంటారని అన్నారు. మీరు అక్కడ వున్నారు, మేము ఇక్కడ వుండగా సిఎం గారు చెప్పిన మాట.

సా. 6.00

ఇప్పుడు లీడర్ ఆఫ్ ది హౌజ్ ఆర్థిక శాఖామాత్యులు ఆయన చేతికి తాళం ఇవ్వాలి. ఖర్చుపెట్టడానికి ఉంటుంది. వారి మీద నమ్మకముని చెప్పడానికి నాకు అభ్యంతరం లేదు. రోశయ్యగారి గురించి నాకు బాగా తెలుసు. అనవసరమైన దానికి ఖర్చు పెట్టరు. తెలియకుండా ఎవరయినా పెడితే ఆమోదిస్తారో లేదో అది వేరే విషయం. ఆయనకు తెలుసు. అనవసరంగా ఎక్స్‌పెండిచర్ బుక్ చేయరు. ద్రవ్య వినిమయ బిల్లు జాగ్రత్తగా ఉంటుంది. ఆమోదిద్దామనే అభిప్రాయంతో ఇక్కడికి వచ్చాము. ఈ సంవత్సరం రాబోయే సంవత్సరం ప్రారంభంలో కొద్దిగా వర్షాలు ఇబ్బంది అయినా ఈ వారం రోజులుగా వర్షాలు పడుతున్నాయి. ఆయన చెప్పినట్లు ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారు. మాకు కూడా రెండవ అభిప్రాయం లేదు. పశుగ్రాసం, త్రాగడానికి నీరు మొదలైన సమస్యలు పరిష్కారమయ్యాయి. కొద్దోగొప్పో ఎలక్ట్రిసిటి ఒత్తిడి తగ్గింది. ఎలక్ట్రిసిటి ఇంతకుముందు కొనుక్కునేవారము. రూ.7 కోట్లు, రూ.8 కోట్లు పెట్టి కొన్నాము. ఎక్స్‌చెకర్‌కి కష్టమయింది. ఒక నెల ఎలక్ట్రిసిటి రైతాంగానికి ఇవ్వడానికి ఈ ప్రయత్నం చేయడం జరిగింది. ఆ ఖర్చులు తగ్గినాయి, ఆ ఖర్చు గత వారం రోజులుగా తగ్గింది. రాబోయే కొద్ది రోజులపాటు నీరు ఉన్నంతకాలం హైడ్రో పవర్ జనరేట్ చేసినంతకాలం ఖర్చు తగ్గుతుంది. మేము కరువు గురించి రెండు,మూడు రోజులు హౌజ్‌లో చర్చించాము. వారు సమాధానం కూడా ఇచ్చారు. ఇందులో కరువు ఉందని చెబుతూ ఉంటే వారు లేదని చెబుతున్నట్లు అర్థమవుతోంది. మాకు అభ్యంతరం లేదు. ఏదనుకుంటే అనుకున్నాము. కరువు వచ్చిందని భావించి చేయవలసిన ఏర్పాట్లన్నీ చేస్తున్నామని అన్నారు. మేము కరువుఅని అనకపోయినా ఏ రకమైన నష్టం ఆంధ్రదేశానికి జరగకుండా చూసే బాధ్యత మేము తీసుకున్నామని ప్రభుత్వం తరఫున పదే పదే చెప్పారు. రేపు ఎంత డబ్బు కెలామిటీస్‌కి వస్తుందో వాటికి సంబంధించిన వివరాలు భవిష్యత్తులో అయినా తెలుస్తాయి. రైతాంగానికి అప్పులు ఇస్తారు కాబట్టి ఒకసారి కరువు అన్నప్పుడు వారు ఇవ్వడం మానివేస్తారు. 31 ఆగస్టు లాస్ట్ తేది. పొరపాటు అయితే పొరపాటని చెబుతాము.మాకు అభ్యంతరం లేదు. ఉన్నది ఉన్నట్లు చెప్పుకోవడంలో వైఫల్యం చెందితే ఎలా? అడగనిదే అమ్మ అయినా అన్నం పెట్టదనే సామెత ఉంది. కేంద్ర ప్రభుత్వం దగ్గర మన వాదన చెప్పి నష్టాన్ని సరిగ్గా చెప్పి డబ్బు తీసుకురావాలి. శరద్‌పవార్‌గారే చెబుతున్నారు. పది శాతం గ్రాస్ ప్రొడక్ట్‌లో తేడా ఉంటుందనీ, ఉత్పత్తిలోనే తేడా ఉందని చెబుతున్నారు. ఫుడ్‌గ్రైన్స్ ఉత్పత్తిలో అంటే ఈ పప్పుధాన్యాలలో తేడా ఉంటుందని వారే చెప్పారు. దాదాపు రూ.10 కోట్ల టన్నుల ఆహారధాన్యాలలో పప్పుదినుసులలో తేడా ఉందనే అభిప్రాయంతో చెప్పారు. దాని ఎఫెక్ట్ ఏమిటో రోశయ్యగారికి తెలియాలి. ఈ సంవత్సరం ఆదాయం రావాలి. సేల్స్‌టాక్స్, రిజిస్ట్రేషన్ మొదలైన వాటి నుండి వస్తాయో లేదో నాకు అనుమానంగా ఉంది. ప్రపంచ ఆర్థిక పరిస్థితి అంతా ఆగమ్యగోచరంగా బాధాకరంగా కనిపిస్తోంది. జపాన్‌లో దాదాపు 50 సంవత్సరాల తరువాత ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారింది. ప్రపంచంలో ఇటువంటి పరిణామాలు జరుగుతూ ఉంటే మన దగ్గర దాని ఎఫెక్ట్ ఉండదని భావించారు. ప్రైమ్ మినిస్టర్ రికార్డ్‌లోకి వెళుతున్నారు. దీని ఎఫెక్ట్ నుండి మనం కూడా తప్పించుకోలేమన్నారు. మన వద్ద నేషనలైజ్డ్ బ్యాంకులు ఉన్నాయి. శ్రీమతి ఇందిరాగాంధిగారి సమయంలో కూడా చూశాము. అప్పుడు లెఫ్ట్ పార్టీస్‌వల్ల జరిగిన పరిణామాలు చూశాము. ఇప్పుడు బలమైన ఆర్థిక వ్యవస్థ, పబ్లిక్ సెక్టార్ ఉందని భ్రమపడ్డాము. ఆర్థిక సంక్షోభంలో భాగంగా వసూళ్లలో, ఉత్పత్తులో అన్నింటిలో తేడా ఉండే పరిస్థితి ఉందని అందరూ చెబుతున్నారు. రూ.1,03,000 కోట్లవసూలు చేసి ఖర్చు పెట్టడానికి అవకాశం ఉంటుందా? ఆర్థిక సంక్షోభం ప్రభావం ఏ మేరకు వసూళ్లమీద, ఖర్చుల మీద ఉంటుంది? ఏదయినా అడిగితే కరువు అంటున్నారు. ఏది అడిగినా అదే చెబుతున్నారు. ఏది అడిగినా ఏసిడిపి, గురించి అడుగుదామంటే ఈ సంవత్సరం అడగవద్దని ఉదయం అంటున్నారు. ఈ సంవత్సరం ఇచ్చినప్పుడు చూద్దాము అంటారు. ఇస్తే అన్నీ చోట్ల ఇద్దామనే అభిప్రాయం ఉందని విన్నాను. వివక్షతకు గురి చేయమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. గట్టిగా అడుగుదామంటే, కరువు

ఉందని అంటారు. కరువు మనకే ఉందా, మిగతావాటికి ఉందాఅనేది ఆలోచన చేయమని కోరుతున్నాను. ఇక లైవ్ టెలికాస్ట్ గురించి అడిగాము. పదే పదే అడుగుతుంటే, అపార్థాలకు దారి తీస్తుంది. పొద్దాకా మొఖాలు చూడాలనే దోరణి కాదు. బైకెమెరల్ సిస్టంలో రెండు సభలూ సమానమని భావిస్తే, రెండూ రెండు కళ్లుగా భావిస్తే ఆ ఈక్వాలిటి పార్యాలిటివైపు ప్రయాణం చేయకూడదు. మెత్తగుంది కాబట్టి మొత్తబుద్ధేస్తుందనే సామెతలాగా మమ్ములను నిర్లక్ష్యం చేయవద్దని చెబుతున్నాను. వస్తే ఛైర్మన్‌గారికి మా మీద కోప వస్తుందేమో, అంతకన్నా ఏమీ లేదు. తరువాత ఛైర్మన్‌గారు మామూలవుతారు. తమ ద్వారా అడిగేదేమంటే, ఇక్కడ జరిగే ప్రొసీడింగ్స్ న్యాయ సమ్మతంగా ప్రజల కోసం చేస్తున్నామా లేదా, రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్నామా, లేదా, సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేస్తున్నామా, లేదా, చెప్పేది చెప్పేస్తున్నామా లేదా, అడిగేది మమ్ములను అడగనిస్తున్నారాలేదా, సభ ప్రశాంతంగా నడుస్తుందా లేదా ప్రజలకు తెలియాలి. మేము ఎంత సేపు చెప్పినా ఏమీ అనడం లేదు. మేము చెప్పేది చెబుతాము. అడ్డురారు. ఈ విషయం బయటకు తెలియాలి. బయట ప్రజలకు తెలియాలి. ఆంధ్ర దేశంలో ఈ సభ ఫంక్షనింగ్ ఎలా ఉందో తెలియాలి. అసలు ఉన్నట్లా, లేదా? మంచి, చెడు అన్నది ప్రజలు కూడా చూడాలి. ఇక్కడ ఏమైనా విలువైన అంశాలు ఉన్నాయని అంటే మేము సంతోషంగా ఉంటాము. బైకెమెరల్ సిస్టంలో ఈ సభకు ఇచ్చే ఇంపార్టెన్స్‌ని ఇవ్వడానికి మరొకసారి రోశయ్యగారు చూడాలి. ద్రవ్యవినిమయ బిల్లు తరువాత ఖర్చు పెట్టమనండి. రూ.1,03,000 కోట్లు పర్మిషన్ ఇస్తున్నాము. రేపటి నుండి ఖర్చు పెడతారు. దీనిలో సద్వినియోగం చేసి, భవిష్యత్తులో లైవ్ టెలికాస్ట్‌కి అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను. బ్రహ్మాండంగా అన్ని కెమెరాలు తెచ్చి ఖర్చు పెట్టమని చెప్పడం లేదు. టెక్నికల్ పర్సన్స్‌ని నేను కూడా కన్సల్ట్ చేశాము. నేను ఛైర్మన్‌గారికి, రోశయ్యగారికి చెప్పాను. ఒకటి, రెండు కెమెరాలు మాత్రమే చాలుఅని చెప్పాను. వన్ ప్లగ్ సిస్టంతో చాలని చెప్పాను. ఔట్‌సైడ్ అంతా ఉండి లైవ్ టెలికాస్ట్ చూపెట్టడానికి అవకాశం ఉంది. ఎంత మంది కావాలంటే అంత మందికి కాపీలు ఇవ్వవచ్చు. వద్దుఅంటే అవసరం లేదు. న్యాచురల్‌గా ఇక్కడ జరిగే ప్రభావం అక్కడ పడి లాభం జరిగినా జరగవచ్చు. మనకు కూడా కొంత లాభం జరగవచ్చు. మనం చేసేదానిలో మనకు కూడా కొంత వరకూ తృప్తి ఉంటుందనే అభిప్రాయంతో పదే పదే అడుగుతున్నాము. అంతేకానీ అడుక్కునేవారిలాగా దీనావస్థ అవసరం లేదు. జస్టిస్ చేయాలి. రెండూ రెండు కళ్లే అనుకొని వారు భావించి, వారు ఇక్కడకు వచ్చిన దానికి అర్థముంటే ఈ సభకు లీడర్ కాబట్టి వారు సదరు బాధ్యత నిర్వర్తిస్తే, ఈ ఖర్చులో అది కూడా ఒక భాగం అవుతుందని కాబట్టి దీనిని కూడా ఆలోచించి చేయాలని కోరుతున్నాను. ధరలు పెరిగాయి. చర్చ వచ్చింది. బియ్యం, పప్పు, ఇతర ధరలు పెరిగాయి. పెరిగితే పెరిగాయని చెప్పవచ్చు. పెరగకుంటే పెరగలేదని చెప్పవచ్చు. ఇటువంటి చర్యలు తీసుకున్నామని చెప్పవచ్చు.

సా. 6.10

అధ్యక్షా, ధరలను కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం చేతుల్లో అధికారం ఉంది కాబట్టి యంత్రాంగం ద్వారా కట్టడి చేయవచ్చు. ప్రభుత్వం దగ్గర ఉన్న బఫర్ స్టాక్స్‌ను రిలీజ్ చేయడం ద్వారా కూడా ధరలను కంట్రోల్ చేయవచ్చు. అదీ లేకుంటే, సప్లయి తక్కువ ఉంది కాబట్టి ఇబ్బంది వస్తోంది కాబట్టి కొద్దిగా తక్కువగా కందిపప్పును వాడుకోమని ప్రజలకు చెప్పవచ్చు. అంతేకాని, ధరలు పెరుగుతున్నాయి కాబట్టి అవే ఎందుకు తినాలి. వేరే ఆల్టర్‌నేటివ్ తినండని ముఖ్యమంత్రి గారే చెపితే ఎలా? సభలో ముఖ్యమంత్రి గారు ఉన్నప్పుడే, (ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి) సార్, మీ నోటితో కందులు పండలేదు కాబట్టి శనగపప్పు తినండి, బఠాణీలు తినమని ప్రజలకు చెప్పవద్దని అన్నాను. శనగపప్పు ఎక్కువ తింటే ఏమవుతోంది?

(నవ్వులు)

We will have gastric trouble. డాక్టర్లు కూడా శనగపప్పు ఎక్కువ తినవద్దని చెప్పారు కాబట్టి సీఎం గారి నోటితో కందిపప్పుకు బదులు శనగపప్పు బఠాణీలు తినమని చెప్పవద్దని ముఖ్యమంత్రి గారి కన్నా వయస్సులో పెద్దవాళ్లం కాబట్టి చెప్పాను. కందిపప్పు సప్లయి లేకపోతే మరీ ఎక్కువ తిన వద్దని, వాడకాన్ని తగ్గించమని చెబుదాం. అలా కాకపోతే భవిష్యత్‌లో బాధ పడతామని చెబుదాం. అంతేకాని, కందిపప్పుకు బదులు ఆ పప్పు తినండి, ఈ పప్పు తినండని చెప్పడంలో న్యాయం లేదు. ప్రత్యామ్నాయం కాదు. రోశయ్య గారు ఆర్థిక శాఖను నిర్వహిస్తున్న సందర్భంలో వచ్చే సంవత్సరానికి అయినా సరే ఆహార ధాన్యాలు, పప్పు దినుసుల ధరలను ఆర్డర్‌లో పెట్టి ధరలను కంట్రోల్ చేయాలని కోరుతున్నాను. లేకపోతే, ఈ ప్రభుత్వ పరిపాలనలో ప్రజలకు తగిన న్యాయం జరుగుతుందని అనుకోవడం లేదు.

ప్రాజెక్టుల గురించి కొంత చర్చ చేద్దామనుకున్నా తగిన సమయం దొరకనందున చర్చించలేకపోయాం. అసెంబ్లీలో కూడా ప్రాజెక్టుల మీద కొంత చర్చ జరిగింది. న్యాయం జరిగిందని నేను అనుకోవడం లేదు. ప్రాజెక్టులు కట్టేవి, కట్టబోయేవి వాటికి కూడా ఈపీసీ సిస్టమ్‌ను చంద్రబాబు నాయుడు గారి హయాంలో ప్రవేశపెట్టారు. ఈ ప్రభుత్వం దానినే కొనసాగిస్తూ వదలి పెట్టడం లేదు. ఎస్టిమేషన్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్, థర్డ్ పార్టీ మొదలైనవి అన్నీ వాళ్లే చూచుకొని వస్తే ప్రభుత్వం ఆమోదిస్తోంది. వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టుల మీద ఖర్చు పెట్టేటప్పుడు ప్రభుత్వ అజమాయిషీ సరిగా లేదనే ఆవేదనను గతంలో కూడా వెలిబుచ్చాను. ఇప్పుడు కూడా చెప్పుతున్నాను. ఎందుకంటె, బడ్జెట్‌లో జలయజ్ఞం క్రింద కేటాయింపులు దాదాపు రూ. 18.5 వేల కోట్లు ఇంకా కొంచెం ఖర్చు పెడితే రూ.20 వేల కోట్లు అవుతోంది. బడ్జెట్‌లో దాదాపు 5 వ వంతు జలయజ్ఞానికి పోతుంది. జలయజ్ఞం కేటాయింపులలో చాలా వరకు కాంట్రాక్టర్‌కు అనుకూలంగా ప్రయాణం అవుతోంది. వందల కోట్లు కంట్రాక్టర్లు సంపాదిస్తున్నారు. పెద్ద పెద్ద వాళ్లను చూస్తుంటే చాలా తేడా కనిపిస్తోంది కాబట్టి ఆర్థిక వ్యవస్థ కంట్రాక్టర్ల జేబులు నింపడానికి ఉపయోగపడకుండా కట్టడి చేసే పద్దతిలో ఉండాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. రాష్ట్రాన్ని పరిపాలించమని గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి 2వ సారి కూడా ప్రజలు అధికారాన్ని అప్పగించారు. రోశయ్య గారి లాంటి వ్యక్తి ఆర్థిక శాఖను ఏ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా... చెన్నారెడ్డి గారి ప్రభుత్వంలోను, విజయభాస్కర రెడ్డి గారి ప్రభుత్వంలోను, జనార్ధన రెడ్డి గారి ప్రభుత్వంలోను, రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం లోను సక్సెస్‌ఫుల్‌గా నిర్వహిస్తూ వస్తున్నారు. నాకు తెలిసినంత వరకు, అందరిని మెప్పించి తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చగల వ్యక్తి రోశయ్య గారు. ఏదైనా అడిగితే, నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా చేద్దామనే అభిప్రాయంతో ఉన్నానని చెపుతారు. ఆ విధంగా, ఇతర విషయాలు ఏమైనా అడిగినప్పుడు నాకు సంబంధం లేదు కాబట్టి, నాకు అప్పగించిన బాధ్యత కాదు కాబట్టి ఇంటర్‌ఫియర్ కాను అని చెప్పే అలవాటు ఉంది. హౌస్‌లో పరిపాలనకు బదులు వేరే విషయాల గురించి డిస్కస్ చేస్తున్నారు. మేము గేట్లు ఎత్తి వేస్తే, ఎవరు మిగలరు, ఏ పార్టీ మిగలదని ఈ ప్రభుత్వం అన్న విషయం మీద ఈ రోజు అసెంబ్లీలో కూడా చర్చ జరిగింది. బయట కూడా దీని గురించి వింటున్నాం. ఈ ప్రభుత్వం మీద ఉన్న విశ్వాసంతోనే మరల రెండవసారి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. మెజారిటీ వచ్చింది కాబట్టి మరింత బాగా పరిపాలన చేయాలి. మరింత మందిని ఆకర్షించి 2014 వ సంవత్సరంలో జరగబోయే ఎన్నికలలో కూడా అధికారాన్ని చేజిక్కుంచుకుందామని అనుకుంటున్నారు. There is nothing wrong in it. Every party will have long term perspective. కాని, ఇప్పుడు ప్రజలు అధికారం ఇచ్చింది మంచిగా పరిపాలించమని. ఈ 5 సంవత్సరాలు ప్రజాస్వామ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని ధర్మం నాలుగు పాదాల నడిచినట్లు బాగా పరిపాలిస్తారని ప్రజలు మీకు అధికారాన్ని ఇస్తే, దుర్వినియోగం చేయడానికి ప్రయత్నం చేశారను కోండి What will happen? People will have some sort

of understanding. ఓహో వీళ్లకు గర్వం వచ్చిందని, కళ్లు నెత్తికి వచ్చాయని ప్రజలు రకరకాలుగా అనుకుంటారు కాబట్టి ఆ వైపు ప్రయాణం చేయవద్దు. ప్రజలు ఇచ్చినటువంటి అధికారాన్ని సద్వినియోగం చేయడానికి ప్రభుత్వ పరిపాలన ఉపయోగపడాలని మనవి చేస్తున్నాను.

ఆర్థిక వినిమయంలో ప్రభుత్వ శాఖలు కూడా ఉపయోగపడాలని నేను కోరుకుంటున్నాను. ల్యాండ్ సీలింగ్‌కు సంబంధించి ఉన్న చట్టానికి సవరణ చేసేదానికి ఒక చిన్న బిల్లును ధర్మాన ప్రసాదరావు గారు నిన్న సభలో ప్రవేశపెట్టారు. రెట్రాస్పెక్టివ్‌గా, అవసరం వస్తే అమ్మడానికి కూడా పర్మిషన్ తీసుకున్నారు కాబట్టి అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటె, ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా పేదప్రజలకు, కష్ట జీవులకు ఉపయోగపడే విధంగా ఉండాలి. 10 సెంట్లో, 5 సెంట్లో ఇళ్ల స్థలం ఇవ్వడం ద్వారా తమకు ప్రభుత్వం మేలు చేస్తుందనే అభిప్రాయంతో పేద ప్రజలుంటే, గతంలో ప్రభుత్వం ఎవరి దగ్గరో తీసుకున్నటువంటి భూములను ఈరోజు మరెవరికో ఇచ్చి అమ్ముకోమని చెప్పే పరిస్థితిలో ప్రయాణం అవుతుంటే, ఇటువంటి బిల్లును తీసుకువచ్చిన తరువాత వెస్టెడ్ ఇంట్రస్ట్ వాళ్ల కోసం ఈ ప్రభుత్వం చేస్తుందా అనే అనుమానం కలుగుతోంది.

మొన్న తెల్లవారుజామున హైకోర్టు ధర్మాసనం కాలిపోయింది. ఆలాగే, తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయం, కోదండరామ స్వామి దేవాలయాలలో జరిగిన నగల దుర్వినియోగం గురించి కొంత మంది బాధతో చెప్పారు. మరికొంతమంది సరదాగా చెప్పారు. మాలాంటి వాళ్లం ఎక్కడ ఇటువంటి దుర్ఘటనలు జరిగినా బాధతో ఉంటాం. ఇటువంటి అంశాలపై అనేక మంది అనేక స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. ఎన్టీపీసీ – బీహెచ్ఇఎల్ కన్సార్షియమ్‌తో తిరుపతి దగ్గర ఏర్పాటు చేయబోయే గొప్ప ప్రాజెక్టు గురించి మంత్రి గారు చాలా హుషారుగా సభలో చెప్తే మీ ద్వారా అభినందనలు తెలియచేశాం. ఒక గొప్ప ప్రాజెక్టు మన రాష్ట్రానికి రావడానికి ప్రయత్నం చేసి సాధించినందుకు, ఈ ప్రాజెక్టు వల్ల 6 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని తెలిసిన దాని మీద రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించాము. ఆ విధంగా మంచి పనులు జరుగుతూ ఉంటే ప్రజలు ప్రభుత్వం మీద మంచి అభిప్రాయంతో ఉంటారు. హైకోర్టు ధర్మాసనం కాలిపోయిన సంఘటనకు సంబంధించి ఏదైనా విషయం ఉంటే సభలో చెప్పాలి కదా? జీరో అవర్‌లో అడ్జర్నమెంట్ మోషన్ ద్వారా రెయిజ్ చేశాం. అధ్యక్షులు వారు కూడా ఈ సంఘటన మీద అందరికి ఆవేదనగా ఉందని అనడం జరిగింది. మన హైకోర్టు భవనంలో ఈ సంఘటన జరిగినందుకు అందరికీ ఆవేదన ఉంది. కొన్ని భాగాలు, కొన్ని రికార్డులు కాలిపోయి ఉండవచ్చు. సెక్రటేరియట్‌లో కాలిపోతే ఏదో అనుకున్నాం కాని హైకోర్టులో కాలిపోవడం ఏమిటి? వెళ్లి చూచి వచ్చామని ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్ సభలో ఇస్తే ఎంత హ్యాపీగా ఉంటుంది. మాలాంటి వారం అక్కడకు వచ్చి చూసే అవకాశం దొరకక పోయినా వెళ్లి వచ్చిన వారు ఇది జరిగింది, ఇది జరగలేదు, ఓవర్ స్టేట్‌మెంట్ ఇస్తున్నారు, ఎక్కువ పబ్లిసిటీ ఇస్తున్నారు, అంత అవసరం లేదు, ఇమీడియట్‌గా మేము హాజరయ్యాం అని ఏదో ఒక స్టేట్‌మెంట్ ఇస్తే బాగుండేది. అన్సరబిలిటీ అనేది ఈ ప్రభుత్వానికి ఉన్నట్లు కనపడడం లేదు.

విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ విషయానికి వస్తే, గతంలో ఈ ప్రభుత్వ పరిపాలనలో రీ–ఇంబర్స్‌మెంట్ సకాలంలో ఇవ్వలేకపోయినా, మరల రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత కొద్దిగా ఆలస్యం అయినా సరే, అర్హులందరికి ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేసి రీ–ఇంబర్స్ చేశారు. వెరీ గుడ్.

అలాగే, ఉద్యోగులకు పీ.ఎఫ్‌ను వారి ఖాతాలలో జమచేయకుండా ఆపుచేస్తున్నారు. తరువాత ఉద్యోగి ప్రావిడెండ్ ఫండ్ ఖాతా నుండి అప్పు తీసుకోవాలనుకుంటే అతని ఖాతాలో జమే లేకపోతే అప్పు ఏమి తీసుకుంటాడు? పీ.ఎఫ్ కంటిబ్యూషన్ సకాలంలో వారి ఖాతాలలో జమ అయ్యేటట్లు చేయడంలో ప్రభుత్వానికి అజమాయిషీ ఉండాలని కోరుతున్నాను.

ప్రస్తుతం కొన్ని వేల మంది కంట్రాక్టు ఉద్యోగులు ఔట్ సోర్సు ద్వారా పని చేస్తున్నారు. వారికి కంట్రాక్టర్ ద్వారా నెలకు కేవలం రూ. 3900 మాత్రమే ఇస్తున్నారని చైర్మన్ ఛాంబర్ దగ్గరే వాళ్లు మాకు చెప్పడమే కాక ఆ మొత్తాన్ని పెంచాలని కోరుతూ రిప్రజెంటేషన్లు కూడా ఇవ్వడం జరిగింది. ఇది ఏమి అన్యాయం? కన్సాలిడేటెడ్ పే గా అయినా కనీసం రూ.5 వేలు, 6 వేలు ఇవ్వడానికి ఎందుకు ప్రయత్నం చేయకూడదు? ఎందుకంటె, ఎంప్లాయ్‌మెంట్ స్కీం క్రిందే ఒక్కొక్కరికి రోజుకు రూ.150లు ఇవ్వమని అడుగుతున్నాం కదా. రూ.150 లెక్కన 30 రోజులు పని చేస్తే రూ.4500లు అవుతుంది. డైలీ వేజ్ లేబర్‌కే నెలకు రూ.4500లు వస్తుంటే ఇక్కడ పనిచేసే వాళ్లకు కనీసం అంత కూడా ఇవ్వకపోతే ఎలా? ప్రభుత్వంలో ఈరోజు కంట్రాక్టర్ ద్వారా ఔట్‌సోర్సులో పనిచేసే వాళ్లు చాలా ఎక్కువ మంది అయ్యారు. రెగ్యులర్ ఉద్యోగుల కంటే ఔట్ సోర్సు ద్వారా నియమించబడే ఉద్యోగులు ఎక్కువ మంది అవుతున్నారు. ప్రభుత్వ వ్యవస్థను నాశనం చేసే విధంగా ఉంటే ఎలా? గ్యారంటీ లేని వాళ్లకు గ్యారంటీ కల్పించే విధంగా పరిపాలన కొనసాగించాలి. ఒకవేళ ఔట్ సోర్సు ద్వారా చేసే ఉద్యోగులను పర్మినెంట్ చేసే అవకాశం ఉంటే చేయండని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సా. 6.20

ఎక్కడైనా ఉద్యోగులను పర్మనెంట్ చెయ్యడానికి వీలుంటే తప్పకుండా చెయ్యండి. లేకపోతే ఫలానా ఉద్యోగం ఉందని అపాయింట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. వాళ్లు చేసిన కష్టం వారికే దక్కేటట్లు ఉండాలి. ఔట్‌సోర్సింగ్ వల్ల మధ్యదళారులు బలవంతులు కాకుండా, వాళ్లు డబ్బు సంపాదించకుండా అజమాయిషీ పెట్టి సద్వినియోగం చెయ్యాలి. ఏదేమైనా ఈ సంవత్సరం ఆర్థికపరంగా కష్టమైనదేకానీ ఆర్థికవ్యవస్థ సరిచేసి మంచి పరిపాలనను అందివ్వడానికి మేము చేసిన సూచనలను తీసుకోవాలని కోరుతూ ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : నాకొక ధర్మసందేహం. 1997 నుండి 2003వరకు వినియోగం బిల్లులు పాస్‌చేసుకోవడం సంతోషమే కాదనము. కానీ గౌరవ సభ్యులు గవర్నర్ ప్రసంగం మీద, బడ్జెట్‌లో, షార్ట్ డిస్‌కషన్‌లో ధరలమీద, ఎమ్ఎల్‌సీల రెస్పాన్సిబిలిటీస్ మీద మాట్లాడినవి మళ్లీ ఈ బిల్లులో మాట్లాడవచ్చునా? అవసరముందా? టిటిడి మీద గంటల తరబడి మాట్లాడారు, మళ్లీ ఇప్పుడు మాట్లాడే అవసరముందా అని నా సందేహం.

శ్రీ దాడి వీరభద్రరావు : సభ్యులు మాట్లాడిన ఉపన్యాసాలమీద మనం మళ్లీ చర్చించే విధానం మన సాంప్రదాయం కాదు. సభ్యులు మాట్లాడిన దానిని క్రిటిసైజ్ చెయ్యడం సరైన విధానం కాదు. అప్రాప్రియేషన్ బిల్లుమీద తప్పనిసరిగా రిలీఫ్ కోసం మాట్లాడతారు. ఇప్పుడు సభలో పెద్దలు రోశయ్యగారున్నారు. కొన్ని రిపీట్ అవుతాయి. మాట్లాడిన విషయం మళ్లీ మాట్లాడకూడదంటే కష్టమైన విషయం.

మిస్టర్ ఛైర్మన్ : సుబ్బారెడ్డిగారూ! ఒక సభ్యులు ఏదైనా విషయం మీద మాట్లాడితే మొదట అదే ఉంటుంది. ending కూడా అదే ఉంటుంది. మీరు చెప్పిన దాంట్లో సారాంశం నాకు అర్థమయింది. ఏదేమైనా self discipline అవసరం .

SRI V. VASANTHA KUMAR (MINISTER FOR RURAL DEVELOPMENT): Chairman Sir, I am quoting from the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly. Page 64, Item (4) – "The debate on Appropriation Bill shall be restricted to the matters of public importance or administrative policy implied in the Grants covered by the Bill which have not already been raised while the relevant demands for grants were under consideration."

(5) The Speaker may, in order to avoid a repetition of debate, require Members desiring to take part in discussion on an Appropriation Bill to give advance intimation of the specific points they intend to raise, and he may withhold permission for raising such of the points as in his opinion appear to be repetition of the matters discussed on demand for grant or as may not be of sufficient public importance." It is very clear in the Rules.

MR. CHAIRMAN: Rule 166 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council is very clear. Since we do not have discussion on Demands for Grants here, the Members have got right to debate on Appropriation Bill. The Members have right to discuss according to Rule 166.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఈ చర్చకు సంబంధించి నేను గతంలో తమద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. ఈ బిల్లును ఆదరాబాదరాగా పెడితే సమగ్రంగా చదివి చర్చలో పాల్గొనే అవకాశం లేదు. రోశయ్యగారికి గతంలో చెప్పినప్పుడు ముందుగా ఇప్పించే ఏర్పాటు చేస్తామన్నారు. ఆ బిల్లు సకాలంలో రాకుండా, మేము అధ్యయనం చెయ్యకుండా మాట్లాడడం చాలా ఇబ్బందిగా ఉంటోంది. వీటిపై చదువుకుంటే మరింత లోతుగా చర్చించడానికి అవకాశం ఉంటుంది. శాసనసభ డిమాండ్స్‌మీద అసలు చర్చే జరగలేదు.

శ్రీ కె. రోశయ్య : 1997,98,99... ఇవన్నీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ రిపోర్ట్సు అయిన తరువాత మనం పెడుతున్నాం తప్ప మరొకటి కాదు. ఈ హౌస్‌లో డిమాండ్స్ లేవు కానీ కొన్ని ప్రధానమైన సూచనలు సభ్యులు చెయ్యడానికి ఏమీ అభ్యంతరం లేదు. ఛైర్మన్‌గారు రూలింగ్ కూడా ఇచ్చారు. కాకపోతే మనం ఒక టైం పెట్టుకుందాము. లేకపోతే రొటీన్‌గా రాత్రి పదిగంటలవరకూ కాకుండా ఎవరిమటుకూ వారు టైం లిమిట్ పెట్టుకొని కుదించుకుని మాట్లాడితే బాగుంటుంది.

అసలు అప్రాప్రియేషన్‌కు ప్రత్యేకించి బిల్లు ఉండదు. ఏవైతే శాసనసభలో డిమాండ్స్ పెట్టి ఆ కాపీలను ఇక్కడ డిస్ట్రిబ్యూట్ చేశారో వాటిని సభ నిన్న ఆమోదించింది. తరువాత ఆ డబ్బును డ్రా చెయ్యడం కోసం పర్మిషన్ తీసుకుంటున్నాం. కనుక కొత్తగా బిల్లు ఉండదు. మామూలు ఆబ్జెక్టివ్స్, expenditure ఏమీ ఉండవు. Appropriation Bill అంటే the Government is seeking permission from both the Houses to permit the Government to draw the money. That's all.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, చట్టాలకు, చట్టసవరణలకు సంబంధించి ఆదరాబాదరాగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతున్నదని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది ఒక్కటే కాదు, సవరణలకు సంబంధించి కూడా ఆ ఇబ్బంది ఉన్నది. అయితే బడ్జెటుకు సంబంధించి కొన్ని అంశాలు తమ దృష్టికి తీసుకురాదల్చుకున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉదయం మాట్లాడుతూ చట్టాలు చేసేటప్పుడు ఏ చిన్న లోపం జరిగినా ప్రజలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంటుందని అన్నారు. అందుకని ఈ ఎగువ సభలో తగిన విధంగా చర్చిస్తే ఉపయోగం కలుగుతుంది. ఆ విధమైన చర్చ జరగాలని అన్నారు. చట్టాలకు సంబంధించి ప్రజలకు తగిన అవగాహన కలిగే విధంగా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటే పర్‌ఫెక్ట్ చర్చ జరుగుతుంది. ఆ చర్చజరగకపోవడానికి అదొక కారణమని

నేను భావిస్తున్నాను. ఉదాహరణకు శ్రీ పి.వి. నరసింహారావుగారు ఉన్న కాలంలో భూసంస్కరణల చట్టం వచ్చింది. ఇప్పుడు సవరణ ఇస్తే చూడడానికి ఈజీగానే ఉంది. కానీ ఎంత తీవ్రమైనటువంటి నష్టం జరుగుతుంది.

సా.6.30

భూ సంస్కరణల చట్టము తిరోగమనం వైపు పోయే ప్రమాదం ఉంది. భూమిని అమ్మవచ్చు. ఒక్క అక్షరంతోనే శ్రీ పి.వి. నరసింహారావుగారు తీసుకు వచ్చిన చట్టానికి నష్టం జరిగే ప్రమాదం ఉంది. అంతేకాదు కొన్ని వేల మందికి నష్టం జరిగే ప్రమాదం ఉంది. ఆ రకమైన నష్టం ఈ సభలో జరిగిందని తెలియజేస్తున్నాను. ఆ చట్టాన్ని మేం వ్యతిరేకించాము, ఉపసంహరించుకోమని చెప్పాము. అయినా అది ఆనవాయితీగా సభ ముందు పెట్టడం, మేం వాదించడం, ఆమోదింపచేసుకోవడం, వెళ్ళిపోవడం అంతే. చర్చ కూడా సాంప్రదాయం క్రింద మారిపోతోంది. సభలో చేసినటువంటి సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరించి ఒకటో, రెండో ఫలానా సమయంలో మీరు సూచించిన సవరణలు చేశామని, వెనకకు జరిగామని చెపితే సలహాలు చెప్పడానికి మాకు ఉత్సాహం వస్తుంది. కానీ మీ సలహాలు మీరు చెప్పారు, మా ముచ్చట మేము చెప్పాము. ప్రజలు వింటున్నారు, తిరిగి పాఠాలు చెబుతున్నారు, అందులో అనుమానమేమీ లేదు. ఎవరికి పాఠాలు చెపుతున్నారో వాళ్ళకి వాళ్లు అన్వేషించుకోవాలి, అర్థం చేసుకోవాలి అవసరమే. నేను ఇంకొక ఉదాహరణ చెపుతున్నాను, వాటర్ రెగ్యులేటరీ కమీషన్ వచ్చింది. ఈవిధంగా సాగు నీరుని, త్రాగు నీరుని ప్రయివేటు పరం చేసే బిల్లు తెచ్చారు.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఈ రెండు చట్టాలు ఇక్కడ డిస్కస్ చేసి ఆమోదించబడ్డాయి. శాసన సభలోకానీ, శాసన మండలిలో కానీ ఏ బిల్లు మీద అయితే చర్చ జరిగి ఆమోదం అయిందో అది మళ్ళా ఈ సందర్భంలో ప్రస్తావించింది దాని గురించి కాదు, అప్రాప్రియేషన్‌కి సంబంధించినంతవరకూ అడ్డుగా ఏమైనా ఉంటే, ఎవరైనా సజెస్ట్ చేయవచ్చు. ఆ బిల్లులలో లాండ్ రిఫార్మ్స్ 1973కి అమెండ్‌మెంట్ గురించి కానీ, తిరిగి ఆ అమెండ్‌మెంట్ గురించి మీరు మాట్లాడితే దానికి మేము జవాబు చెప్పడానికి ప్రయత్నం చెయ్యాలి. అందువల్ల ఒకసారి ఆమోదించబడి చర్చించినటువంటి బిల్లు గురించి కాకుండా సభా సమయం వృథా కాకుండా మిగతా బిల్లుల గురించి మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN: Ruling is very clear. Once, the issue was discussed on the Floor of the House, again that issue cannot be discussed in the same Session. That is the Ruling. But, you can make a reference.

శ్రీ చేరుపల్లి సీతారాములు :- అధ్యక్షా, ఈ సభలో కొన్ని బిల్లుల ద్వారా ప్రజలకు అన్యాయం జరిగే చర్యలు జరిగాయని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, కోపరేటివ్ వ్యవసాయం గురించి చెప్పారు. దీనికి సంబంధించి చాలా సవరణలు, సూచనలు చేశాము. దాని మీద కూడా మంత్రిగారు చెప్పింది ఏమిటంటే ఎవరు అవునన్నా కాదన్నా మేము చేసి తీరుతాము. దీనికి మేము ఏమి మాట్లాడాలి, ఏ విధంగా సవరణలు, సూచనలు చేయాలనేది నా అనుమానం. దీనిని నివృత్తి చేయవలసినవసరం ఉంది. సూచనలు చేయమంటే చేస్తున్నాం, కానీ ఆచరణలో అమలు జరగడం లేదు. దానివలన నష్టాలు చెప్పాము, ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటామన్నారు. ధరల పెరుగుదల గురించి పువ్వాడ నాగేశ్వరరావు గారు, దాడి వీరభద్ర రావు గారు, మొదలైన వారు అనేక విషయాలను చెప్పడం జరిగింది. గతం సంవత్సరం రూ.10,000కోట్లు రివైజ్డ్ బడ్జెట్‌లో తగ్గించడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 30 శాతం బడ్జెట్‌కి ఆదాయ వనరులు సరిగ్గా లేవని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. సుమారు రూ.16,000కోట్లు అప్పులు తీసుకురావడం, ఇంకా రకరకాల లోట్లు ఉన్నాయని చెప్పారు. దీనికి సంబంధించిన

రకరకాల అనుమానాలను మీ ద్వారా సభకు తెలియజేశాము. ఆ విషయాలకు సంబంధించిన సమాధానం పెద్దలు రోశయ్యగారు చెపుతారనుకుంటున్నాను. ఎస్.సి, ఎస్.టి, బి.సి. మైనారిటీలకు సంబంధించిన నిధులు కేటాయించడంలోనూ, ఖర్చు పెట్టడంలోనూ లోపం ఉంది. సంక్షేమ రంగానికి సంబంధించి కొన్ని విషయాలలో పద్దులు అటూ ఇటూ జరిగిన మాట వాస్తవమని రోశయ్య గారు చెప్పారు. వాటిని సవరించుకునే అవకాశం ఉంటే సవరించుకుంటామని ఆయన అన్నారు. నేను తమరి ద్వారా కోరేదేమిటంటే అటువంటి సంక్షేమ రంగానికి సంబంధించిన పద్దుల విషయంలో ప్రభుత్వం ఏమన్నా పునరాలోచన చేసిందా? ఇచ్చిన బడ్జెటులో సకాలంలో ఖర్చు పెట్టడానికి తగిన చర్యలు తీసుకుంటారా, తీసుకోరా? ఆ విషయాన్ని కూడా తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఈ బడ్జెట్ కేటాయింపులలో వృత్తి దారులకు సంబంధించిన విషయాలలో చాలా అన్యాయం జరిగింది. చేనేత కార్మికులకు సంబంధించిన అంశం కూడా ఉంది. పెద్దలు రోశయ్య గారికి ఆ సబ్జెక్టులో లింకు ఉంది కావున రూ.312కోట్లు అప్పుల మాఫీ అని బడ్జెట్‌లో చెప్పారు. ఇప్పటికీ విధి విధానాలు రూపొందించలేదు. గతంలో రోశయ్యగారు కమిటీ వేశారు. అది అమలు జరగలేదు. మళ్ళీ కమిటీ వేస్తామన్నారు. వృత్తిదారులకు సంబంధించిన కేటాయింపులలో, సంక్షేమ పథకాలకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులలో మార్పులు తీసుకురావడం అవసరం. అదే సందర్భంలో ఇచ్చినటువంటి నిధులను సకాలంలో ఖర్చు పెట్టే విధంగా తగు చర్యలు తీసుకోవలసినవసరం ఉందని తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఏదైనా సాంప్రదాయకమైన చర్చ క్రిందకు మారింది కావున ఉన్న నాలుగు విషయాలను తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ :- అధ్యక్షా, ఆర్థిక మాంద్యం ఉన్న సమయంలో బడ్జెట్ ఎలా ప్రవేశ పెట్టాలనే విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలలో అనుభవం ఉంది. ఈ అనుభవాలలో కొన్ని ముఖ్యమైన అంశాలు మాత్రమే చెప్పి ముగిస్తాను. ఒకటి – ఆర్థిక మాంద్యం ఉన్న సమయంలో ముఖ్యంగా ఆదాయ వ్యయాలలో ఉన్న లోపాలను సరిచేసుకోవాలి. ఈరోజు మాకు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టు ఇచ్చారు. ఎప్పుడైనా చివరి రోజే ఇస్తున్నారు. చివరి రోజున ఇచ్చే రిపోర్టు ఇది సాంప్రదాయమా, లేక రాజకీయ వ్యూహమా అని పెద్దలు రోశయ్య గారు చెప్పాలి. నాకయితే తెలియదు. అందులో చాలా స్పష్టంగా చెప్పారు, బడ్జెట్ అంచనాలకు, వాస్తవాలకు తేడా ఉంది. Public Accounts Committee ఇచ్చిన సిఫారసులను అమలు చెయ్యలేదు. పన్నుల వసూళ్ళలో లోపాలున్నాయి. జవాబుదారీతనంలో లోపం ఉంది. ప్రభుత్వ ప్రయోజనాలు కాపాడడంలో లోపం ఉందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టులో చెప్పారు. ఈ రిపోర్టును మాకు ఈ రోజు ఉదయం ఇచ్చారు. ఏ ప్రభుత్వం పైన అయినా ఆడిట్ రిపోర్టు ఈ విధంగానే ఉంటుందని పెద్దలు రోశయ్యగారు అనవచ్చు, నేను అంగీకరిస్తాను కూడా. నేను గత ప్రభుత్వాలపై వచ్చిన నివేదికలను కూడా చదివాను. ఆడిట్ యొక్క పనే అక్షింతలు వెయ్యడం. అదే సమయంలో దానిని సీరియస్‌గా తీసుకోమని అడుగుతున్నాం. ఆర్థిక మాంద్యం సమయంలో పన్నుల వసూళ్ళను పటిష్టం చేయకపోతే, ఈ కేటాయింపులు నిలబడవు ఇది నా మొదటి సూచన. రెండవది – ఒకసారి చిదంబరం గారు బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు outlays కాదు, outcomes కావాలన్నారు. అవుట్ కమ్స్ ఏమిటని చూస్తే బడ్జెట్‌కు సంబంధించి కొన్ని వేల పేజీల డాక్యుమెంట్లు ఇచ్చారు. వాటినన్నింటి అధ్యయనం చేస్తే between the line అక్కడ, ఇక్కడ దొరకవచ్చు. రోశయ్యగారికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే ప్రత్యేకంగా వచ్చే సెషన్‌లోనయినా ఒక అవుట్‌కం బడ్జెట్ శాంపులుగా అయినా మొత్తం రాష్ట్రంలో లక్షా మూడు వేల కోట్ల రూపాయలకు అవుట్‌కం బడ్జెట్ ప్రవేశపెట్టాలంటే చాలా కష్టం. కానీ కొన్ని selected excerpts అన్నా తీసుకుని అవుట్‌కం బడ్జెట్‌ని ప్రవేశపెట్టవలసిందిగా అడుగుతున్నాను. మూడవది – కేంద్ర బడ్జెట్‌లో జెండర్

బడ్జెటింగ్ అనే కాన్సెప్ట్ వచ్చింది, ఇది మీకు తెలియనిది కాదు. అంటే మనం పెట్టే ఖర్చుల్లో పిల్లలకు ఏమి ప్రయోజనం జరిగిందనే దానిమీద ఒక ఎక్సర్‌సైజ్ చేసి, ప్రత్యేకించి పిల్లల కొరకు ప్రవేశపెట్టిన బడ్జెట్. భారత దేశ జనాభాలో 18 సంవత్సరాలలోపు పిల్లలు 40 శాతం మంది ఉన్నారు. 2008-09లో కేంద్ర బడ్జెట్ లో 4.13 శాతం వాళ్ళమీద ఖర్చు పెడుతున్నది. 2009-10 బడ్జెట్‌లో ప్రతిపాదించింది 4.19 శాతం. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పిల్లలమీద, మహిళల మీద ఖర్చు పెట్టింది ఎంతో రోశయ్యగారే చెప్పాలి. అందువలన వచ్చే సెషన్‌కైనా జెండర్ బడ్జెటింగ్, చిల్డ్రన్స్ బడ్జెటింగ్ చేయగలిగితే, నిర్దిష్టంగా పబ్లిక్ ఎక్స్‌పెండిచర్ లక్ష్యాలను మనం సాధించడానికి దానిపైన ఒక మంచి చర్చ చేయడానికి అవకాశం ఉంటుంది. లోతైన చర్చకు, ఇంటెలెక్చ్యువల్ డిస్కషన్‌కు ఈ హౌస్‌లోనే అవకాశం ఉంటుందని ఈ రోజు ఉదయం ముఖ్యమంత్రిగారు చెప్పారు. బడ్జెట్‌లో నిధులను ఖర్చు పెట్టేటప్పుడు దార్శనికత ఉండాలి. అది రోశయ్యగారికి తెలియనిది కాదు.

సా. 6.40

ఉదాహరణకు చెపుతాను--ఈవేళ హైదరాబాద్‌కు గోదావరి నదీ జలాలను తీసుకుని రావాలి. కాని మీరు కేటాయించిన కేటాయింపులు చూసినట్లయితే మాత్రం 21వ శతాబ్దంలో హైదరాబాద్ నగరానికి గోదావరి నదీ జలాలు వచ్చే ప్రసక్తే లేదు. 22వ శతాబ్దపు బడ్జెట్‌లో రావాలి. మరి ఎలా సాధ్యమవుతుంది? అందువల్ల నేను అనేది ఏమిటంటే, హైదరాబాద్‌లాంటి మహా నగరానికి కృష్ణా నదీ జలాల మూడవ దశను, అదే విధంగా గోదావరి నదీ జలాల్ని తీసుకుని వచ్చేందుకు అధిక నిధుల్ని ఈ ఫైనాన్షియల్ ఇయర్ ప్రాసెస్‌లో అయినా పెట్టాలని కోరుతున్నాను. నాల్గవది, మనకు మాంద్యం ఉన్న సమయంలో డబ్బు ఖర్చు పెట్టలేకపోయినా కాని, ఆర్థిక చర్యలు, ఆర్థికేతర చర్యల ద్వారా, ద్రవ్య, ద్రవ్యేతర చర్యల ద్వారా అయినా ప్రజలకు ఉపశమనం కల్గించవచ్చు. మీకు ఒక ఉదాహరణ చెపుతాను. హైదరాబాద్ పాత నగరంలో 2005 సంవత్సరంలో 387 ఆర్టీసి బస్సులు మూసీ ఆవలకు వెళ్లేవి. మీరు కూడా హైదరాబాద్ పౌరులే. మీకు తెలియంది కాదు. కాని 2009 సంవత్సరంలో కేవలం 203 బస్సులు పోతున్నాయి. అంటే 184 బస్సులు రద్దు అయ్యాయి. ఎందుకు రద్దు అయ్యాయి అంటే బస్సుల్లో ఎక్కే జనం లేక కాదు. కారణం ఏమిటంటే, రోడ్లను వైడనింగ్ చేయకపోవడం వల్ల. అనేక కారణాల రీత్యా బస్సుల్ని నడపలేకపోతున్నారు. దాంతో ఈరోజు పౌరులు అనవసరంగా ఆటోలకు ఖర్చు పెట్టవలసి వస్తోంది. ఎందువల్ల ఖర్చు పెడుతున్నారు? మీరు ప్రజలకు ఉపశమనం కల్గించకపోవడం వల్ల. మీరు రోడ్లను వైడనింగ్ చేసి ఉంటే ఆ మేరకు భారం ప్రజలపైన పడి ఉండేది కాదు కదా ! రాజేంద్రనగర్ వద్ద అత్తాపూర్ వద్ద సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టకపోవడం వల్ల, రబ్బరు డ్యామ్‌ల వల్ల జియాగూడా, పురాన్‌పూల్ వద్ద పెద్దఎత్తున మురుగునీరు చేరిపోయి, దుర్గంధపూరితమై, జియాగూడ, ధూల్‌పేట, పురాన్‌పూల్ ప్రాంతాల్లో నివశిస్తున్న ఒక్కొక్క వ్యక్తి సగటున నెలకు రూ. 300 లు అధికంగా మస్కిటో కాయిల్స్ మీద ఖర్చు పెడుతున్నాడు. ఇదీ మీ బడ్జెట్‌కు సంబంధం లేదు. అందువల్ల మనం చేసే ఖర్చుల వల్ల ప్రజల మీద పడుతున్న భారాన్ని ఎలా తగ్గించాలా అనే విషయాన్ని మనం ఆలోచించాలి. ఈవేళ హైదరాబాద్‌లో వరదలు వచ్చి మునిగిపోతున్నాయి. వేసిన రోడ్ల మీదే రోడ్లను వేస్తున్నారు. వీటన్నింటి కన్నా, మీరు ఒక వేయి కోట్ల రూ.లు ఖర్చు పెడితే, హైదరాబాద్‌లో శాశ్వత మురుగు నీటి నివారణ పనులు చేపట్టవచ్చు.

నేను చివరగా రెండు ఉదాహరణలు చెపుతాను, నేను గతంలో కూడా బడ్జెట్ సందర్భంగా చెప్పాను. మరొకసారి emphasize చేస్తున్నాను. ఈవేళ మనం ఎడ్యుకేషన్ విషయానికి వస్తే, స్కూల్ నుండి యూనివర్సిటీ వరకు పెద్దఎత్తున టీచింగుకు లెర్నింగ్‌కు మధ్య పెద్ద గ్యాప్ ఉంది. ఈ గ్యాప్‌ను పూడ్చాలంటే లెక్చరర్లను, టీచర్లను నియమించాలి. టీచర్లకు ప్రత్యామ్నాయం లేదు. కాని ఇంతకు ముందు బడ్జెట్ స్పీచ్

సందర్భంలో చెప్పినట్లుగా e-education project తీసుకుని వచ్చి, దానికొక వంద కోట్ల రూ.లు కేటాయించండి. లక్షా మూడు వేల కోట్ల రూ.ల బడ్జెట్‌లో ఒక వంద కోట్ల రూపాయలు కేటాయించడం పెద్ద సమస్య ఏమీ కాదు. మీరు బ్రాడ్ బ్యాండ్‌ను అన్ని విద్యా సంస్థలకు ఇవ్వండి. దాని ద్వారా విద్యార్థులకు వెబ్ లెస్సనింగ్ ఇవ్వండి. మీకు ఒక ఉదాహరణ చెపుతాను. విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు డిగ్రీ కాలేజీ లెక్చరర్లకు ఒక్కొక్కరికి రూ. 25 వేల జీతం ఇస్తున్నారు. అతను సంవత్సరానికి వంద క్లాసులు చెపుతాడు. ఒక 50 మందికో, వంద మంది విద్యార్థులకో చదువు చెప్పగల్గుతాడు. అదే అబ్దుల్ కలాం చేత ఒక్క క్లాస్ చెప్పించండి. దాని రికార్డుకు ఒక వేయి రూ.లు ఖర్చు పెడితే, పది లక్షల మంది ఆ లెక్చర్‌ను వినవచ్చు. ఈ విధంగా మీరు కనుక ఒక మెషిన్ మోడ్‌లో చేస్తే, ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రంగాన్ని విప్లవాత్మకంగా చేయవచ్చు. దాని గురించి మీరు ఆలోచన చేయండి దయచేసి. దీంట్లో దార్శనికతను ఆలోచించండి. ఒక వంద కోట్ల రూ.లు ఖర్చు పెడితే, స్కూల్ నుండి యూనివర్సిటీ వరకు అద్భుతమైన ఫలితాలు రావడానికి అవకాశం ఉంటుంది.

చివరగా ఉపాధి కల్పన విషయానికి వస్తే, ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండా లక్షలాది కుటుంబాలకు ప్రభుత్వం ఉపాధి కల్పించవచ్చు. మీరు చేయవలసిందల్లా ఒక చిన్న చట్టాన్ని తీసుకుని రండి. ప్రభుత్వ రంగంలో కాని, ప్రయివేటు రంగంలో కాని తప్పనిసరిగా నిరుద్యోగ యువకులకు ఇంత మందికి శిక్షణ ఇవ్వాలని మీరు చట్టాన్ని తీసుకుని రండి. ఒక్క హైదరాబాద్ నగరంలోనే Five Star Hotels, Three Star Hotels దాదాపు 50 వరకు ఉన్నాయి. ప్రతి ఒక్కరు అందులో ఒక ఏభై మందికి హోటల్ మేనేజ్‌మెంట్‌లో ట్రైయినింగు ఇవ్వాలని మీరొక రూల్ పెట్టండి. ఒక్క పైసా ఖర్చు పెట్టకుండా శిక్షణ లభిస్తుంది. అదే విధంగా ఆర్టీసికి చెందిన ప్రతి డిపోకు పదో తరగతి పరీక్షలు పాసైన వారు, ఇంటర్ ఫేయిల్ అయిన ఒక వంద మందిని కేటాయించి శిక్షణ ఇప్పించండి. ప్రతి కార్పొరేట్ హాస్పిటల్‌కు ఒక 50 మందిని కేటాయించండి. దీని మీద అయిదు పైసలు కూడా ఖర్చు కాదు. ఫైనాన్షియల్ బర్డన్ లేదు. ఆర్థిక మాంద్యం లేదు. డబ్బు అవసరం లేదు. కొద్దిగా మీరు కృషి చేస్తే ఈవేళ పదవ తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్ష పాస్ అయినా ఫేయిల్ అయిన లక్షలాది మంది బిడ్డలకు మీరు ఉపాధి కల్పించిన వాళ్లవుతారు. ఇప్పుడు మీరు ఉద్యోగశ్రీ కింద కొంత చేసి ఉండొచ్చు. చేయలేదనడం లేదు. అయితే దీన్ని ఒక మిషన్ మోడ్‌లో చేపట్టగల్గితే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. పది లక్షల కుటుంబాలకు మీరు మేలు చేస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు మంచి ఫలితాలు వస్తాయి. మీరు రాజకీయంగా ఆలోచించవద్దు. రోశయ్యగారు అలాంటి వ్యక్తి కారు కాని, ప్రజాస్వామ్యంలో ఆ మేరకు కృషి చేయడంలో తప్పు లేదు. ఆ మేరకు మంచి జరిగినా చాలు. మేము కోరేదేమిటంటే, విద్య, ఉపాధి రంగాల్లో ప్రభుత్వం పైన ఆర్థిక భారం లేకుండా ఈ పని చేయండి. మీకు బ్రహ్మాండమైన పేరు వస్తుంది. విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి. సమయం లేకపోయినా మీరు నా మీద ఉన్న గౌరవంతో బెల్ కొట్టలేదు. కాబట్టి బెల్ కొట్టకముందే నేను ముగిస్తూ కూర్చొంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, రోశయ్యగారు ప్రవేశపెట్టిన ద్రవ్య వినిమయ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం అన్ని వర్గాల్ని ఆదుకోవడమే కాకుండా, విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇచ్చి వాళ్లను చదివించడానికి అవకాశం కల్పిస్తున్నారు. అదే విధంగా రెండు రూ.లకు కిలో బియ్యం ఇచ్చి పేద వాళ్లను ఆదుకుంటున్నారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే చాలా రకాలుగా ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రజలకు సేవ చేస్తున్నారు. కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అందులో ఎటువంటి అనుమానం లేదు. ప్రజలకు ముఖ్యమంత్రిగారిపైన విశ్వాసం ఉంది. రాజశేఖర్‌రెడ్డిగారు కూడా ప్రజలకు సహాయం చేయాలని, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చెప్పి పట్టుదలతో పనిచేస్తున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. మరి ఈ ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే ఉద్యోగ,

ఉపాధ్యాయులు కష్టపడి పని చేయవలసిన అవసరం ఉంటుంది. వారికి అయిదు సంవత్సరాలకు ఒకసారి వేసే పి.ఆర్.సి. ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. పెద్ద మనసుతో రాజశేఖర్‌రెడ్డిగారు, రోశయ్యగారు పిఆర్‌సి వేసిన వెంటనే 22 శాతాం తాత్కాలిక భృతి ఇచ్చారు. తాత్కాలిక భృతే ఇంత ఇచ్చారు కాబట్టి ఇక పే స్కేల్స్ ఇంక ఎంత పెద్దగా ఉంటాయో అని ప్రతి ఉద్యోగి ఈనాడు ఆశతో ఎదురు చూస్తున్నాడు. ఆ విధంగా సమంజసంగా ఆలోచన చేస్తాడు. కాబట్టి ఆ విషయంపై కూడా exercise చేయవలసిన అవసరం ఉందని మీ ద్వారా రోశయ్యగారికి చెపుతున్నాను. ఉద్యోగులు పిఆర్‌సి పట్ల చాలా ఆశలు పెట్టుకున్నారన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. అదే విధంగా ధైర్యంతో ముఖ్యమంత్రిగారు 52 వేల ఉపాధ్యాయల పోస్టుల భర్తీ కొరకు నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే నేను గతంలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చాను. ధర్నాలు కూడా చేశాను. తప్పుడు అధికారి ఉన్నాడు, అతను చేసే పని వల్ల చెడ్డ పేరు వస్తుందని అంటే, అప్పుడు నన్ను కొంత అపార్థం కూడా చేసుకున్నారు. దాని వల్ల ఈ 52 వేల పోస్టుల్లో 12 వేల పోస్టుల్ని భర్తీ చేయని పరిస్థితి ఏర్పడింది. కేవలం 40 వేల మంది మాత్రమే లభ్యంగా ఉన్నారు. ఇది నగ్న సత్యం. మరి రోశయ్యగారు ఎక్కడి నుండి డబ్బు తీసుకుని వచ్చి, ఆ 12 వేల పోస్టుల్ని భర్తీ చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే నోటిఫికేషన్‌లో చూపించిన తర్వాత భర్తీ చేయవలసిన అవసరం ఉంటుంది. మేము ఆ రోజే చెప్పాము ఈ అధికారి చాలా అన్యాయం చేస్తున్నాడు, అవకతవకలు జరుగుతున్నాయి, దాని వల్ల రాజశేఖర్‌రెడ్డిగారికి చెడ్డ పేరు వస్తుందని. ఇప్పుడు 12 వేల పోస్టులకు బొక్క పడింది. దాన్ని ఎలా సరిచేస్తారో మనం ఆలోచించాలి. సూపర్ న్యూమరీ పోస్టుల్ని క్రియేట్ చేస్తారా, మరొకటి చేస్తారా అనే విషయాన్ని చెప్పవలసిన అవసరం ఉంది.

అదే విధంగా అధ్యక్షా, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసులు. ఎన్నో లక్షల మంది ఉపాధ్యాయులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రమోషన్లు ఆగిపోయాయి. ఎంఇఓ, డిఇఓ, డిప్యూటీ డిఇఓ పోస్టులు భర్తీ కాకపోవడం వల్ల మొత్తం ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ అడ్మినిస్ట్రేషన్ అంతా స్థంభించిపోయింది రాష్ట్రంలో. రాజశేఖర్‌రెడ్డిగారు విద్యా రంగానికి చాలా ప్రాముఖ్యత ఇస్తున్నారు. కాని కింది స్థాయిలో పర్యవేక్షక అధికారులు లేరు. ఒక్కొక్క ఆయనకు రెండు, మూడు పోస్టుల అదనపు ఛార్జ్‌లు ఇస్తున్నారు. హెడ్ మాస్టర్ ఆయనే, డిప్యూటీ డిఇఓ ఆయనే, ఆఖరకు డిఇఓ కూడా ఆయనే. అటువంటప్పుడు ఎట్లా న్యాయం జరుగుతుంది? రెండు, మూడు నెలలు అయితే పరవాలేదు. కాని నెలలు, సంవత్సరాలపాటు అదనపు ఛార్జీలు కట్టబెడుతున్నారు. రోశయ్యగారూ, మీరు ముఖ్యమంత్రిగారికి చెపుతారో లేక ఏమి చేస్తారో ఆలోచించండి. ఇది చాల సీరియస్ ఇష్యూ. ఇక్కడా, కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయి. గతంలో మేము 20 రోజుల్లోనే రాష్ట్రపతి ఉత్తర్వులు తీసుకుని వచ్చాము. కాని ఇప్పుడు సంవత్సరాల కొద్దీ ఏకీకృత సర్వీసు నిబంధనలు బయటకు రావడం లేదు. ఈనాడు రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి మేము కూడా కృషి చేశాము. కాబట్టి ఈ విషయంలో మీరు ఆలోచన చేయండి. ఏకీకృత సర్వీసు నిబంధనలు తీసుకుని వచ్చి నాలుగు లక్షల ఉపాధ్యాయుల లోకకళ్యాణం చేయండని నేను వేడుకుంటున్నాను.

సా .6 . 50

ఆరోగ్యశ్రీ గురించి నిన్న చర్చ జరిగింది. చాలా బాగుందని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా దీనిని అడిగి తెలుసుకుంటున్నారు. నాకు అర్థం కాని విషయం 95 శాతం మనం పెట్టి 5 శాతం వేరేవాళ్లు పెడితే వాళ్ల పేరుపెట్టి సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అవుతున్నది. ఇది చాలా బ్రహ్మాండంగా ఉంది . రెండు కవలపిల్లల మాదిరిగా వస్తుంది కాబట్టి ఒకసారి ఆలోచన చేయండి . 50 శాతం మనం 50 శాతం వారు పెడుతున్నారంటే దానికి వారి పేరుపెట్టినా అర్థం ఉంది . 95 శాతం మనం, 5

శాతం వారు పెట్టి వారి కొలాబరేషన్ అని ప్రచారం చేస్తే ఎట్లా ? 50 శాతం వారినుండి తీసుకుంటే మనకుకూడా మేలు జరుగుతుంది . ఇది ఏమాత్రం బాగాలేదు అనే విషయాన్ని మీద్వారా తెలియజేస్తున్నాను . సక్సెస్ స్కూల్స్ పేరుకు మాత్రమే ఉన్నాయి . ఆరవ తరగతి నుండి స్టార్ట్ చేస్తున్నాము .

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, నాకు కొన్ని గుర్తు ఉంటాయి, కొన్ని మిస్ అవుతాను, పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్‌లో 108 సర్వీసెస్ మీరు పెట్టడం అంత ఉపయోగం లేదు . సొమ్ము మనది, పేరు ఇంకొకరికి వస్తుందనే మాట అన్నారు . ఇంతకుపూర్వం మనం హెల్త్ డిపార్ట్‌మెంట్ అంబులెన్స్ పెట్టి చాలాకాలం సర్వీసు ఇచ్చారు . వాటి ఫంక్షనింగ్ గమనించితే, నేను హెల్త్ డిపార్ట్‌మెంట్‌ను నాలుగు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో చూచే అవకాశం వచ్చింది . కానీ దాంట్లో ప్రతి జిల్లాకు ఇంజనీరింగ్ వింగ్ ఉంటుంది, అందులో ఇంజనీర్ ఉంటారనే విషయం నాకు తెలియలేదు . మనం అంబులెన్స్ కొన్న ఆరుమాసాల తరువాత రోడ్డు మీద కనిపించదు . చెట్టు క్రింద రెస్ట్ తీసుకుంటుంది . మీకు బాగా తెలిసిన కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్‌కు ఒక టివి ఛానల్ కొంతకాలం క్రిందట కర్నూలు హాస్పిటల్లో 54 వెహికల్స్ సంవత్సరాల తరబడి రాళ్ల మీద ఉన్నాయి . గవర్నమెంట్‌లో ఉండి ఫ్రాంక్‌గా చెబుతున్నాను తప్ప మనలను చులకన చేసే పరిస్థితి కాదు . మన అంబులెన్స్ కోసం ఎక్కడయినా ఫోన్ చేస్తే డ్రైవర్ కాఫీ కి వెళ్లారు అంటారు,అతను వచ్చిన తరువాత ఆయిల్ లేదని అంటారు . పెట్రోలు బంక్‌కు వెళ్లి ఒక 15, 20 నిముషాలలో వస్తారు అనుకుంటే చివరకు టైర్సు బాగాలేవని అంటారు . ఈ అనుభవాలు చూచి ప్రజలకు ఉపయోగపడడంలేదు, డబ్బు ఖర్చు అవుతుందనే ఆవేదన ఉన్నపుడు వారు ఇఎంఆర్ ఐ అనే ఫస్ట్ టెక్నాలజీ కనిపెట్టారు . నేను పర్సనల్‌గా వెళ్లి చూచాను, ఎవరన్నా ఆసక్తి ఉంటే చూడాలని కోరుతున్నాను . ఒక పెద్ద హాలులో దానికి కావలసిన టెక్నాలజీ అంతా అరేంజ్ చేసుకుని కాల్స్ రిసీవ్ చేసుకుంటూ ఉంటారు . కాల్ రిసీవ్ చేసుకున్న మూడు నిముషాలలో ఎక్కడనుండి వచ్చింది, దాని దగ్గర ఏ గవర్నమెంట్ హాస్పిటల్ ఉంది, లేక ప్రైవేటు హాస్పిటల్ ఉంది చూసుకుని, మూడు నిముషాలలో సమాచారం ఇచ్చే టెక్నాలజీ మనం కనుక్కోలేకపోయాము . ఆ సంస్థ కనిపెట్టింది . వారి టెక్నాలజీ మనం వాడుకుంటున్నాము . వారు ఎంతో డిసిప్లిన్‌గా 108 సర్వీసెస్ ప్రతి వాహనం కాల్ వచ్చిన సుమారు 16 1/2 నిముషాలలో పేషెంట్ వద్దకు చేయకుంటున్నారు . కొన్నిచోట్ల అరగంట , కొన్నిచోట్ల 10 నిముషాలు కావచ్చు, భారతదేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదని హెచ్ బి మోడి లాంటివారు గుజరాత్ నుండి వచ్చిచూచి, దీనిని మేము కూడా అమలుచేస్తామని అన్నారు . మహారాష్ట్రనుండి వారు కూడా చూచి ఈ సిస్టం బాగుందని అన్నారు . మన రిక్రూట్‌మెంట్స్ చూస్తే మీకు తెలుసు, సంఘాలు, రూల్స్ అన్నీ వస్తాయి . పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్‌లో డ్రైవర్ సరిగా పనిచేయకపోతే 24 గంటలలో పంపుతున్నారు . అంతే తప్ప గవర్నమెంట్ అంటే ప్రజల తాలూకు సొమ్ము, వైఎస్ఆర్‌గారి స్వంతం కాదు, నాది రూపాయి కూడా కాదు . ప్రజల డబ్బు ఖర్చుపెట్టి, ప్రభుత్వానికి మంచిపేరు రావాలనేవారితో ఏకీభవిస్తాను .

శ్రీ బి . మోహన్ రెడ్డి : సార్, మరీ వారిది 5 శాతం కాకుండా దానిని పెంచిదే బాగుంటుందనేది నా ఉద్దేశ్యం . మేము ప్రతి శని, ఆదివారాలు రాష్ట్రవ్యాప్తంగా సభలు నిర్వహిస్తూ ఉంటాము . వైఎస్ ఆర్‌గారి గురించి, మీ ప్రభుత్వం గురించి ఎన్నో విషయాలు చెబుతున్నాము . మీడియా కూడా మాకు పెద్దగా ఉంది . రోశయ్యగారు చెప్పింది నగ్నసత్యాలు కావచ్చు . కాదని అనను . 5 శాతం తక్కువ అనిపిస్తుంది . సిస్టం పర్‌ఫెక్ట్‌గా ఉందని అంగీకరిస్తున్నాను . సక్సెస్ స్కూల్స్‌లో 6వ తరగతిలో చేరినవారు

ఈ సంవత్సరం 7వ తరగతిలోకి వస్తున్నారు . సక్సెస్ స్కూల్స్ ప్రారంభించామని చెప్పారు . ఎందుకు వేస్తున్నారు, టీచర్లకు ట్రైనింగ్ లేదు, సబ్జక్టు టీచర్స్ లేరు, మౌలిక సదుపాయాలు లేవు . ఉదయం ముఖ్యమంత్రిగారు వచ్చారు, చాలా విషయాలు చెప్పారు, సంతోషం . నాకు అర్థంగాని విషయం రోశయ్యగారి ద్వారా తెలుసుకోదలచుకున్నాను . ఇక్కడ మేధావులు ఉంటారు, చర్చలు డిఫరెంట్‌గా జరుగుతాయని అన్నారు . అంతా బాగుందని అన్నారు, లైవ్ కావాలని అడిగితే ఆలోచన చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రిగారు ఈ విషయంపైన సరిగా స్పందించలేదు . రోశయ్యగారు కౌన్సిల్ నుండి ఎన్నికై, మంత్రి అయినప్పుడు వారు కూడా అంత ఆనందపడ్డారో లేదోగానీ, నేను చాలా ఆనందపడ్డాను . కౌన్సిల్‌నుండి వారు మంత్రి అయినందుకు మంచిరోజులు వచ్చాయని అనుకున్నాను . హక్కుల కోసం పోరాడడం ఒకటి . ఒకదాంట్లో లైవ్ ఉంటుంది మరొకదాంట్లో ఉండదు అంటే పొరబాటు . మేము ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు . శాసనమండలికి రావలసిన గుర్తింపు రావడంలేదు . శాసనమండలి అంటే పెద్దల సభ . మాకు రాళ్లమీద పేరు అవసరం లేదు . ఎంఎల్‌ఏల క్రింద ఉంటాము . ఎంఎల్‌ఏల మీద పేరు మాకు అవసరం లేదు . దానిపైన పట్టుపట్టడంలేదు . మేము ఎన్నికైన కానిస్టిట్యుయెన్సీకి వెళ్లేప్పుడు టిఏ డిఏ తీసుకోవడంలేదు . ఇవన్నీ ఆలోచన చేయాలి . వైఎస్ఆర్‌గారు అందరి కోరికలు తీరుస్తున్నారు . రోశయ్యగారు సభా నాయకుడు అయ్యారు . కొందరు మంత్రులు అనుకుంటూ వుండవచ్చు, తప్పకుండా కొంతమంది మంత్రులు ఎంఎల్‌సిలుగా వస్తారు . ఎల్లకాలం మంత్రులు, ఎంఎల్‌ఏలుగా ఉంటామని అనుకుంటున్నారు గానీ తప్పకుండా ఎంఎల్‌సిలుగా కొంతమంది వచ్చే అవకాశం ఉంది . ఏమైనా రోశయ్యగారు ఈ సభ డిగ్నిటీని కాపాడాలని రెండుచేతులు జోడిస్తూ ముగిస్తున్నాను .

రా. 7.00

MR. CHAIRMAN: Now, reply by the Finance Minister.. I cannot proceed taking any name, including the Ruling Party. You go on record...Only one from ruling Party also.. Now reply by the Finance Minister.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, అన్నీ తెలిసిన వారు, ఇది మనీ బిల్లు యిక్కడ పెద్దగా డిస్కషన్ చేయడానికి అవకాశంవుండదు. అందుకనే మనం అందరం కూర్చుని మీ అందరి సలహా మేరకు అనేకమైనటువంటి సబ్జెక్టు మీద డిస్కస్ చేశాము. ఉదాహరణకు ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలు, మనం ప్రత్యేకంగా ఎడ్యుకేషన్ మీద చర్చ పెట్టుకున్నాము. రామి రెడ్డిగారు, మీ అందరూ కూడా వున్నారు. నేను అభ్యంతర పెట్టడం కాదు. ఛైర్మన్ గారి ఆదేశ ప్రకారంగా నేను నుంచున్నాను తప్ప నేను ఫోర్సు చేయడం లేదు. ఒకటి మనం కొంచెం రెగ్యులేట్ చేసుకోవాలి. ఎందుకంటే కొంత మంది ఏమన్నారంటే, మేం ట్రెయినుకు వెళ్లాలండీ , టైం అవుతోందండీ అని. అందుచేత దయచేసి అందరూ కోపరేట్ చేస్తే, ఐ విల్ ఆల్సో ఫినిష్ విదిన్ 20 ఆర్ 25 మినిట్స్.

మిస్టర్ ఛైర్మన్ : సుబ్బారెడ్డి గారూ ప్లీజ్ టేక్ యువర్ సీట్.

శ్రీ పోచిం రెడ్డి సుబ్బా రెడ్డి : ఎవరూ మాట్లాడనిది నేను చెబుతాను.

మిస్టర్ ఛైర్మన్ : మీరు చెప్పేది నాకు తెలుసు. ఇంతకు ముందే మీరు నాకు చెప్పారు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : హార్టీకల్చర్ యూనివర్శిటీ కావాలని నేను అడుగుతున్నాను. తాడేపల్లి గూడెంలో హార్టీకల్చర్ యూనివర్శిటీ కావాలి.

శ్రీ కె. రోశయ్య : హార్టీకల్చర్ యూనివర్శిటీ తాడేపల్లి గూడెంలో హార్టీకల్చర్ యూనివర్శిటీ ఎస్టాబ్లిష్ అయింది.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించబడిన నేపథ్యంలో తెలుగు భాష ప్రాధాన్యతను గుర్తించే విధంగా బడ్జెటులో రిలీజ్ చేయాలని , కాటన్ దొరను గుర్తుకు తెచ్చుకుని దానిని చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు పెద్దలు వీరభద్ర రావు గారు, చెంగళ రాయుడు గారు, నాగేశ్వర రావు గారు, సీతారాములు గారు, ప్రొఫెసర్ నాగేశ్వర్ గారు, మోహన్ రెడ్డి గారు, చివరికి మీరు కాదంటున్నా సుబ్బారెడ్డి గారు కూడా మాట్లాడారు. ఇంకా మాట్లాడాలని చాలా మందికి వుంది. అందరి పేర్లు చెప్పడానికి నాకు అభ్యంతరం లేదు. అందరికీ నమస్కారం. ఇక్కడ చాలా మంచి చర్చ జరుగుతుందని నా ఆశ, భావన. అలాగే జరిగిందని నా భావన. కొంచెం 4 – 5 నిమిషాలు ఎక్కువ అయింది. కొన్ని రిపిటీషన్సు వచ్చినా, ఓవరాల్‌గా ఒక మంచి చర్చ జరిగింది. చాలా విషయాలు నేను కూడా విన్నాను. అయితే, ప్రతి సభ్యుడూ రెయిజ్ చేసిన విషయాలలో ఉదాహరణకు వీరభద్ర రావు గారూ అవన్నీ రిపీట్ చేయాలంటే, క్యాలెండర్ మారాలి. ఒక్కో దానికి చాలా వివరణ యివ్వాలి. కాబట్టి, అంత మేరకు ప్రయత్నం చేయకుండా, కొంతమేరకు మాత్రమే నేను ప్రయత్నం చేస్తాను.

ఒకటి లైవ్ టెలికాస్ట్ గురించి గౌరవ సభ్యులు చెప్పారు. ఒకటి రెండు సార్లు తమ ఛాంబర్‌లో మీరూ నేనూ ఉండగా మాట్లాడారు. మనం వున్నప్పుడు కూడా మాట్లాడుకున్నాము. ఇక్కడ కూడా మాట్లాడాము. మార్నింగ్ సిఎమ్ గారు ఏమి చెప్పారో తెలియదు గానీ, ఇది రూల్ అవుట్ చేసేది కాదు. దీనిని మీరు కూడా గుర్తు పెట్టుకోండి. 1985 లో ఈ కౌన్సిల్ రద్దు అయింది. మరల దీనిని పునరుజ్జీవింప చేయడానికి ఎంతకాలం పట్టిందండీ? నేనేమంటున్నానంటే, లెటజ్ ఆల్ ఫీల్ హ్యాపీ. అప్పర్ హౌస్ కూడా క్రియేట్ అయింది. దీనికి కావలసినటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి. దానికి దీనికి ట్రీట్‌మెంటులో తేడా అక్కర్లేదు. ఒక మాట మనవి చేస్తున్నాను. నాగేశ్వరరావు గారు, సిక్కిం గవర్నరుగా చేసిన వి. రామారావు గారు, యజ్ఞనారాయణ గారు మేము కౌన్సిల్‌కు వచ్చేంతవరకూ కూడా అంటే 1968 వరకూ కౌన్సిల్ అంటే ఇది టీచర్సు సభ అని, అంతే తప్ప వేరే సమస్యల గురించి చర్చ వచ్చేది కాదు. అప్పుడు ఈ ఛైర్మన్ గారు కూడా వున్నారు. ఇలా కొంత రాజకీయాల నుంచి వచ్చిన వారు కూడా వున్నారు. దీనికి ప్రచారంలో గాని, చర్చల్లో గాని ఒక రికగ్నిషన్ వచ్చింది. దానంత దానికి ప్రచారం వచ్చిందా అంటే, that is a different matter. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తూ వుంటే రెండు మూడు ఆలోచనలు ఉన్నాయి. అది ఒక కార్యరూపం ధరించనిదే ఎందుకు చెప్పాలని చెప్పడం లేదు కానీ, లేకపోతే మీకు చెప్పడానికి అభ్యంతరం లేదు. ఒకటి, కంబైన్డ్‌గా ఒక ప్లాను చేసి, గత సంవత్సరం మా వద్దకు తీసుకురావడం జరిగింది. అంటే, శాసన సభకు కొత్త భవనాలు ఉన్నాయి. వాటి కంటిన్యుయేషనులో ఒక సెంట్రల్ హాల్, లెజిస్లేషన్ కౌన్సిల్ హాల్ ఒకటి అన్నీ కలిపి ఒకటే కాంప్లెక్సుగా చేయడానికి ఒక డిజైన్ వచ్చింది. రూ.23 కోట్ల ఖర్చుతో కూడుకున్నదది. అయితే, చీఫ్ మినిస్టర్ గారు ఇంకా కొన్ని మోడిఫికేషన్సు చేయాలన్నారు. చేస్తే కూడా ఇంకా కొంత పెరిగితే పెరగవచ్చును. అది వేరే విషయం. ఈ పరిస్థితులలో దానిని డ్రాప్ చేసి, ఆ ప్రపోజల్సు నెగిటివ్

చేయలేదు. ముందుకు పోదామన్న పరిస్థితీ లేదు. ఆర్థికంగా ఈ పరిస్థితిలో డోలాయమానంగా వుంది. అదొక రూపం ధరిస్తే అన్నీ ఒకటే రకమైన సౌకర్యాలు రెండు హౌసులకూ వస్తాయి. Even otherwise, ఆ నిర్ణయం చేయకపోయినా, నాగేశ్వర రావు గారు పదే పదే చెబుతున్నారు, ఒకటో రెండో కెమేరాలు పెట్టమని. మొన్న కూడా నేను ముఖ్యమంత్రి గారితో మాట్లాడేను. ఈ సెషన్ అయిపోయింది. వచ్చే సెషన్‌కు దానికున్నటువంటి అవకాశం చూద్దాం. ఏమైనా ఒకటి గుర్తు పెట్టుకోవాలి మీరూ నేనూ కూడా. అప్పర్ హౌస్‌ను ఢిల్లీలో చూశాము. సౌకర్యాలలో తేడా లేదు కదా! అప్పర్ హౌస్‌కు వచ్చే పబ్లిసిటీ ఒక రకంగా వుంటుంది. లోయర్ హౌస్‌కు వచ్చే పబ్లిసిటీ ఒక రకంగా వుంటుంది. కొంచెం ఉత్సాహవంతులు ఎక్కువగా వుంటారు కాబట్టి, అక్కడ పబ్లిసిటీ ఇంకో రకంగా వుంటుంది. అలాగే స్టేటస్లో కూడా వుంటాయి. డిఫరెన్సు ఉంటుంది, అర్థం చేసుకోండి. నేను కోరేది, దేనికి ఉన్న ప్రతిష్ఠ దానికి ఉంటుంది. దీనికి ఉన్న ప్రత్యేక గుర్తింపును నిలుపుకుందాము. పెంచుకోవడానికి ప్రయత్నం చేద్దాము. అంతేకాని, మనం ఏదో మాట్లాడాలి, అక్కడేదో గట్టిగా మాట్లాడేరని, చొక్కా పట్టుకున్నారని, వెల్‌లోకి వచ్చారనో, ఇవన్నీ మన దగ్గర కాదనుకోండి. మనం కూడా అంతదాకా వెళ్లాలని కాదు. అలాంటిది అక్కర్లేదని మీకు మనవిచేస్తున్నాను.

శ్రీ వీరభద్రరావు గారు సొసైటీల బిల్లు సవరణ గురించి కూడా మాట్లాడారు. దాని లోతుకు వెళ్లడం లేదుగానీ, ఒక మాట మనవి చేస్తున్నాను. 2001వ సంవత్సరంలో చట్టం చేసారు. డీటైల్స్‌లోకి వెళ్లడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి పరిమితమయ్యే నేను మాట్లాడుతున్నాను. నిన్న, మొన్న వినపడుతున్నది రాష్ట్ర ప్రభుత్వానికి బిల్లు సవరణ చేసే అధికారమే లేదని. రాజ్యాంగరీత్యా నేను అర్థం చేసుకున్నంతవరకు చట్టం చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వున్నప్పుడు, చట్టాన్ని సవరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఎలా లేకుండా పోతుందో తెలియదు. తమిళనాడు రాష్ట్రంలో ఇదే జరిగింది. చట్టం చేశారు. దానిన క్వశ్చన్ చేశారు. హై కోర్టుకు వెళ్లారు. గవర్నమెంటు చేసిన చట్టం చెల్లుతుందని చెప్పి తీర్పు కూడా రావడం జరిగింది. నేను మిమ్మల్ని ఎవరిని అనడం లేదు. ఒక చర్చ రెండు, మూడు రోజులుగా జరుగుతున్నది. అసలు గవర్నమెంటుకు అధికారం లేదని ఈరోజు ఉదయం కూడా ఎవరో వచ్చారు. ప్రత్యేకంగా నా వద్దకు వచ్చి చెప్పారు. ఒక విషయం చెబుతాను. ఉదాహరణకు మనం వేరే ఒక వ్యక్తి ఇచ్చిన అప్పును తిరిగి రాబట్టుకోవడం కోసం ప్రయత్నం చేసి చివరకు ఒక అడ్వకేట్‌ను సంప్రదిస్తే, అతను కేసు పూర్వాపరాలను విన్నతరువాత, కేసు బలమైనది అని అంటాడు. తరువాత ఈ అప్పు తీసుకున్న వ్యక్తి మరో అడ్వకేట్ దగ్గరకు వెళ్లితే అతను కూడా ఇతను చెప్పిన అంశాలను విని అతను చెప్పేది కూడా కేసు బలమైనదనే చెబుతాడు. చివరకు డబ్బు వచ్చేట్టు చూడండని చెబితే కూడా అతను అలాగే అంటాడు. ఇవ్వలేను అనేవాడి గురించి కూడా అలాగే అంటాడు. అడ్వకేట్ చివరకు "you have got very strong case" అని అంటాడు.

భారత రాజ్యాంగానికి కూడా ఎంత ఫూల్‌ప్రూఫ్‌గా ఎంత మహా పండితులున్నా సవరణలు వస్తున్నాయి, జరుగుతున్నాయి. అమెండ్‌మెంట్ చెల్లుతుందని అంటారు, చెల్లదని అంటారు. కానీ ఇవన్నీ జరుగుతూనే వుంటాయి. కానీ ఏమైనా కూడా వాటికి సంబంధించినంతవరకు రాష్ట్రానికి సవరణ చేసే అధికారం వుంది. ఇందులో నేను అంతకు మించి లోతుకు వెళ్లదలచుకోలేదు.

గౌరవ సభ్యులకు ఒక మాట చెబుతున్నాను ఏమిటంటే, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులైన సందర్భంగా, ఈ వంద రోజుల పరిపాలనలో ప్రభుత్వం యొక్క పర్‌ఫార్మెన్స్ ఏమి కనపడడంలేదని

రా. 7.10

మిగిలినవన్నీ చెప్పను కాని, ఎన్‌టిపిసి, బిహెచ్ఇఎల్, ఈ రెండూ కలిపి మన్నవరం అనే చోట రూ.6000 కోట్ల పెట్టుబడితో డైరక్ట్‌గా 6000 మందికి ఉపాధి కలిగేటట్లు, 25000 మందికి ఇన్‌డైరక్ట్‌గా ఉపాధి కలిగేటట్లుగా ఒక బ్రహ్మాండమైన ప్రాజక్టును సాధించుకోగలిగాము. ఇది రాష్ట్రం గర్వించదగిన ప్రాజక్టు. మీరే చెప్పండి, ఇక్కడ బిహెచ్ఇఎల్, ఐడిపిఎల్ లాంటి ప్రాజక్టులు పాత రోజులలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దయవల్ల వచ్చాయి తప్ప, ఈ మధ్య కాలంలో వచ్చిన స్టీల్ ప్లాంట్‌ను మినహాయిస్తే, ఇటీవలి కాలంలో చెప్పుకోదగిన పరిశ్రమ ఒకటైనా వచ్చిందా ? ఈ పరిశ్రమ రావడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి, మన పార్లమెంటు సభ్యులు తీసుకొచ్చిన వత్తిడి, అన్నిటినీ మించి మన ప్రైమ్ మినిస్టరు గారు కాని, మన యుపిఎ ఛైర్ పర్సన్ కాని ఒక రకమైన ఆలోచనను చేయడం జరిగింది.

లొకేషన్ విషయానికి వస్తే మనకు చాలా పోటీ వుంది. మహారాష్ట్ర నుంచి పోటీ వుంది, గుజరాత్ నుంచి పోటీ వుంది. ఇట్లా అన్ని రాష్ట్రాల నుంచి గట్టి పోటీ వుంది. వారందరూ మాకు కావాలంటే, మాకు కావాలని పోటీ పడుతూ, ఆఖరి నిమిషంలో ప్రకటన చేసే సమయంలో కూడా ఆ ప్రకటను ఆపాలనే వారు కూడా వున్నారు. అందుచేత, మామూలుగా అయితే 100 రోజులలో కాదు, 3, 4 ఏళ్లకు కూడా ఇది జరిగేది కాదు. ఇది కేవలం రాజశేఖర రెడ్డి గారి కృషి వల్ల మాత్రమే వచ్చింది. అందువల్ల 100 రోజులలో మీరు ఏమి చేసారనే భావనను దయచేసి సర్దుబాటు చేసుకోండి. This is a greatest achievement.

అట్లాగే కరువు డిక్లరేషన్ అనే దాని గురించి చాలా సార్లు చెప్పారు, మేము కూడా దాని గురించి చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం అగ్రికల్చర్ కమ్యూనిటీకి లోన్‌గా ఇచ్చేది రూ.14100 కోట్లు. That is our plan. ఆగస్టు 1 నాడు చూస్తే, 16 శాతం మాత్రమే లోన్స్‌ను ఇవ్వడం జరిగింది. పెద్దలందరూ సజెస్ట్ చేసినట్లుగా, వారి సజెషన్ తప్పని అనడం లేదు కాని, డ్రౌట్‌ను 15 రోజుల నాడు, లేక 20 రోజుల నాడు డిక్లేర్ చేసి వుంటే, డ్రౌట్ డిక్లేర్ చేసిన తరువాత వచ్చే బెనిఫిట్స్ ఏ మేరకు వస్తాయో తెలియదు కాని, మనకు టార్గెట్ రూ.14100 కోట్లు అయితే, మనం 28 ఆగస్టుకు రూ.10540 కోట్లు లోన్ తీసుకోవడం జరిగింది. మనం ముందుగానే కరువు ప్రకటించి వున్నట్లయితే మనకు ఈ లోన్ వచ్చే అవకాశం వుండేది కాదు.

ఏ బ్యాంకును కాని, లేక మరెవరిని కాని అడిగినా, లేక ఇన్‌సూరెన్స్ కంపెనీని అడిగినా, బ్యాంకు నుంచి డబ్బు తెచ్చుకుని, ఆ డబ్బుతో వ్యవసాయం చేసి ఫెయిల్ అయితే మనం అడగవచ్చు. కాని మనం విత్తనమే వెయ్యలేదు. మరి మనకు క్లెయిమ్ ఎక్కడుంది ? అంతే తప్ప ఈ ప్రభుత్వానికి భేషజం కాని, పెద్దలు చెప్పిన సలహా వినకూడదనుకునే మూర్ఖత్వం కానిలేదు. రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా రైతుల శ్రేయస్సు గురించి అందరూ సలహాలు చెబుతూ వుంటే వినకూడదనుకునే మూర్ఖులమూ కాదు, అంధులమూ కాదు. చాలా స్పష్టంగా చెబుతున్నాను. రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి, అన్ని వర్గాల వారికీ మేలు జరగాలని మేము కోరుకుంటున్నాము. ఈ కరువు కాటకాల నుంచి మనం రక్షించబడాలి, రాష్ట్ర ప్రభుత్వం తనకు చేతనైనంత కృషి చేయాలనే ఆలోచనలోనే వున్నాము. కేంద్ర ప్రభుత్వం దగ్గర కూడా మనం ఏ రకమైన వత్తిడి తీసుకు రావాలో ఆ రకమైన వత్తిడి తీసుకురావాలనే ప్రయత్నం మేము సదా చేస్తూనే వున్నాము.

నాకు డేట్లు గుర్తు లేవు కాని, ఈ దేశంలో వున్న చీఫ్ సెక్రటరీలు అందరినీ ఢిల్లీ పిలిపించారు. ఆ నేపధ్యంలో మన రాష్ట్రం నుంచి మన చీఫ్ సెక్రటరీ గారు కూడా వెళ్లారు, మన రాష్ట్రంలో ఆనాడు నెలకొని వున్న

పరిస్థితులను గురించి పూస గుచ్చినట్లుగా, ఓరల్‌గా కాదు, రిటెన్‌గా ప్రైమ్ మినిస్టర్ గారికి ఇచ్చి వచ్చారు. తరువాత ప్రైమ్ మినిస్టర్ గారిని కలిసినపుడు చెప్పారు. మన అదృష్టవశాత్తు, మన ప్రైమ్ మినిస్టర్ మన్మోహన్ సింగ్ గారు గొప్ప ఎకానమిస్ట్. వారితో మాట్లాడినపుడు కాని, ప్లానింగ్ కమిషన్‌తో మాట్లాడినపుడు కాని, కరువు డిక్లేర్ చేయడంలో మనం ఎందుకు వెనకాడుతున్నాము ? డిక్లేర్ చేయడం చాలా సులభం . అది అంత కష్టమైన పనేమీ కాదు. వారడుగుతున్నారు కాబట్టి డిక్లేర్ చేస్తామని చెప్పి చేసెయ్యచ్చు. ఫినిష్, అంతటితో మన పని అయిపోతుంది.

ఆ మరుసటి రోజు నుంచి ఎవరూ లోన్ ఇవ్వకపోతే ఎవరు జవాబు చెబుతారు ? మీరే తొందర పడ్డారని అంటారు. పైగా మీరు ఆగి వుండాల్సిందని కూడా అంటారు. లేట్ రెయిన్స్ వచ్చాయి. మనం ముందరే డిక్లేర్ చేసి వుంటే, ఈ లేట్ రెయిన్స్ వచ్చిన తరువాత వ్యవసాయం చేసుకునే వారికి లోనింగ్ ఎక్కడ నుంచి వచ్చేది ? మొన్ననే గుంటూరు, కృష్ణా జిల్లాలు వెళ్లి వచ్చాను. 90 శాతం ప్లాంటేషన్ అయింది. 5 నుంచి 10 శాతం దుక్కి దున్ని, నీళ్లతో తడిపి, నారు లేక కాని లేక మరొక అసౌకర్యంతో కాని ఆగి వుంది. మరి మనం ఆగస్టు ప్రారంభంలోనే కరువు డిక్లేర్ చేసి వుంటే పరిస్థితి వేరేగా వుండేది.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, మంత్రి గారు లోనింగ్‌కు, కరువుకు సంబంధం వుందని అంటున్నారు. ఇన్సూరెన్స్‌కు సంబంధించి, వుయ్ అగ్రీ. సీడ్స్ వెయ్యకపోతే ఇన్సూరెన్స్ వచ్చే పరిస్థితి వుండదు కాబట్టి అది కరెక్టే. అయితే బ్యాంకు లోన్స్ గురించి చెప్పారు. మొన్న జరిగిన బ్యాంకర్ల మీటింగ్‌లో కూడా కరువు డిక్లేర్ చేయడానికి, చేయకపోవడానికి, బ్యాంకు లోన్స్ ఇవ్వడానికి సంబంధం లేదని బ్యాంకర్లు చెప్పడం జరిగింది. గతంలో ఈ రాష్ట్రంలో కరువు వచ్చినపుడు బ్యాంకు లోన్స్ రీషెడ్యూల్ చేసారు. షార్ట్ టెర్మ్ లోన్స్ అన్నిటినీ లాంగ్ టెర్మ్ లోన్స్ క్రింద రీషెడ్యూల్ చేయడం జరిగింది. లాంగ్ టెరమ్ లోన్స్‌ను వేరేగా రీషెడ్యూల్ చేయడం జరిగింది. వారికి ఫ్రెష్‌గా లోన్స్ ఇవ్వడం జరిగింది. కరువు వచ్చినపుడు వారికి సహాయం చేయడం కోసం రీషెడ్యూల్ చేయడానికి ప్రయత్నం చేయడం జరిగింది. There are instances. కాబట్టి కరువుకూ, రుణాలకూ సంబంధం లేదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : సర్, నేను మరీ మరీ చెబుతున్నాను. మాది మొండి వైఖరి కాదు. పెద్దలు ఏమైనా మంచి సలహాలు చెబితే వినని మూర్ఖ తత్వం కాదు. సరే మేము డిక్లేర్ చేయలేదు. డిక్లేర్ కానందువల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమైనా లాభం వుందా ? నేను అవగాహన కోసం అడుగుతున్నాను.

( అంతరాయం )

సీతారాములు గారూ, ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క సీజను వస్తుంది. మన రాష్ట్రంలోనే నెల్లూరు జిల్లాలో ఎప్పుడు నాట్లు వేస్తారో చెప్పండి. చాలా లేటవుతుంది. ఒక రాష్ట్రంలోనే జిల్లాల మధ్య తేడా వున్నపుడు రాష్ట్రాల మధ్య తేడా లేకుండా ఎందుకుంటుంది ? గవర్నమెంటుకు అడ్వైజర్లు వున్నారు. We are in constant touch with the advisors. మేము చాలా విజిలెంట్‌గా వున్నాము. ఏ మాత్రమూ కూడా లవలేశమంతైనా నిర్లక్ష్యం కాని, శ్రద్ధ లేకపోవడం కాని లేదని మీ అందరికీ సవినయంగా మనవి చేస్తున్నాను.

ధరల పెరుగుదల గురించి చెప్పారు. నిజమే, ధరలు పెరిగాయి. కాదని అనడం లేదు. దురదృష్టవశాత్తు ఎవరైనా ఒక మాటంటే దానికి పబ్లిసిటీ రకరకాలైన యాంగిల్స్‌లో వస్తోంది. ముఖ్యమంత్రి గారు ఏమన్నారు ? నేను నాలుగు నిమిషాలు సమయం ఎక్కువ తీసుకున్నా నన్ను క్షమించాలి. ఎఫ్‌సిఐ వారు రెండు వెరైటీస్ పెట్టారు. కామన్ వెరైటీ, ఫైన్ వెరైటీ అని రెండు రకాలైన వెరైటీలు పెట్టారు. కామన్ వెరేటిలో అనేకమైన వెరైటీలు వున్నాయి, ఫైన్ వెరైటీ క్రింద కూడా అట్లాగే చాలా వెరైటీలు వున్నాయి.

ఇప్పుడు మార్కెట్‌లో అందరూ కావాలని కోరుకుంటున్నది బిపిటి, సోనామసూరి – ఇట్లా రెండు మూడు ప్రిఫర్డ్ వెరైటీలు వున్నాయి. వాటికి మార్కెట్‌లో హెచ్చుధర వుంది. ఎఫ్‌సిఐ ధర క్వింటాలుకు రూ.930. పెంచిన ధర ప్రకారమైతే రూ.980. ఓపెన్ మార్కెట్లలో మనకు ఎక్కువ రేట్లకు దొరికేవి, అందరూ కోరుకుంటున్నవీ అయిన బిపిటి, సోనా మసూరి బియ్యం పండేవి కేవలం 4 జిల్లాలలో మాత్రమే. ఆ పంట పండించే రైతు ఎక్కువ పండించడం లేదంటే, ఏ విత్తనం వేసి, ఏ వంగడం ద్వారా పంట పండిస్తే 4 బస్తాలు ఎక్కువ దిగుబడి వస్తుందో, చీడ పట్టకుండా వుంటుందో చూసుకుని, అల్టిమేట్‌గా ఏది లాభదాయకమో అదే పంటను ఆ రైతు పండిస్తాడు.

తాను ఏ పంటను పండించాలో తానే ఎంచుకునే రైతుకు వుండే స్వేచ్ఛను కాదని, అందరికీ బిపిటి పండించాలని వత్తిడి చేయడం సాధ్యమయ్యే పని కాదు. ఇక్కడ వ్యవసాయమంటే తెలిసిన పెద్దలు చాలా మంది వున్నారు. బిపిటికి వున్న గుణం, అది చాలా సన్నగా వుంటుంది. హై ఈల్డింగ్ వెరైటీలతో పోల్చి చూసుకుంటే 10 బస్తాలు ఎకరానికి తక్కువ పండుతుంది.

రా. 7.20

రెండవది, లాంగ్ డ్యూరేషన్‌లో మిగిలిన అన్నీ 120 రోజులు అయితే ఇది 180 రోజుల వరకూ కావాలి. పంట పండించేందుకు డ్యూరేషన్ ఎక్కువ. మూడవది, దానిలోనూ తీపిదనంవల్ల పురుగులు అటాక్ అవుతాయి. పెస్ట్ కంట్రోల్‌వారికి చాలా ఎక్స్‌పెన్సివ్ వ్యవహారం. అందువల్ల రైతాంగానికి బజార్లో సన్న రకానికి ఎక్కువ ఉంటుందని తెలిసినా ఫుడ్ కార్పోరేషన్‌వారు అన్నీ ఫైన్ రైస్ క్రిందకు తీసుకోవడం జరుగుతుందని చెప్పినా కూడా వేయలేకపోయారు. ఇప్పుడు ఆ ఒక్క రకమో, రెండు రకాలో, సోకాల్డ్ ప్రిఫర్డ్ వెరైటీస్ ఉన్నాయా, వాటి ధరలు కొంత కాలంగా పెరుగుతున్నాయి. ప్రభుత్వం అచేతనంగా కూర్చోలేదు. పరిస్థితిని అదుపు చేయడానికి ధరల నియంత్రణ కోసం, ధరల సమీక్షల కోసం క్యాబినెట్ ఉపసంఘం వేశారు. అది వారానికి ఒకసారి సమావేశమయ్యేది. ధరలు చూచి మార్కెట్‌లో ఇంటర్‌వెన్షన్ ఎలా చేయాలి, ఈ సోకాల్డ్ ప్రిఫర్డ్ వెరైటీస్ ధరలు ఆకాశమంత పెరుగుతున్నాయనీ, కాబట్టి దానిని ఎలా కంట్రోల్ చేయాలని, ప్రతీ జిల్లాలో జాయింట్ కలెక్టర్‌లు కూర్చోని అక్కడ రైస్ మిల్లర్స్‌తో మాట్లాడి వారు మార్కెట్‌లో ఏ ధరకు అమ్ముకున్నా అది వేరు. కానీ ప్రభుత్వం, 980 షాప్స్‌ని, కొన్ని పాయింట్స్‌లో అంటే రైతుబజార్లు, మార్కెట్ యార్డ్, సెంట్రలీ లోకేటెడ్ చోట ఇటువంటి సెంటర్స్ పెట్టడం జరిగింది. మన సెక్రటేరియట్‌లో కూడా ఒక కౌంటర్ పెట్టి అమ్ముతున్నాము. దానికి కొంత కాలం వరకూ సోకాల్డ్ ప్రిఫర్డ్ వెరైటీకి రూ.20 ఇచ్చేవారము. మిగతా వాటికి రూ.16, రూ.14లకు పెట్టినా, ఆ స్టాక్స్ ఎవరూ కొనేవారు కాదు. రూ.20 ఉన్నా అందరూ సూపర్‌ఫైన్ రైస్ కావాలని అనేవారు. ఫైన్ కింద క్యాటగిరైజ్ అయినా సూపర్‌ఫైన్‌అనేదే కావాలని అడుగుతున్నారు. బజారులోకి వెళ్లినప్పుడు ఒక వాదన ఉంది. మా ఇంట్లో ఆడవారు అమ్మాయో, కోడలో వెళితే బజారులో ఆ ధరకు అంటే రూ.20కి దొరకడం లేదన్నారు. ఇది సర్వత్రాగా ఉన్న మాట. ఈ రోజు రెండు రూపాయలకి కిలో బియ్యం అమలుచేస్తున్నాము. స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు పెట్టారు. తరువాత మార్చారు. అమలుచేస్తున్నాము. ఏమి అయినప్పటికి వైట్‌కార్డ్ ఇచ్చి ఆ కార్డ్

ఏ ఎక్స్, వై, షాప్‌కో అటాచ్ చేస్తేతప్ప బజార్లో వేరేచోట్ల దొరకడం లేదు. నా దగ్గర వైట్‌కార్డ్ ఉంది. బయట రెండూ రూపాయలకి కిలో బియ్యం ఇస్తారా అంటే లేదు. ఏ షాప్‌కి అటాచ్ అయిందో అక్కడికి వెళితే వారు ఇస్తారు. ప్రభుత్వం అలా నిబంధన పెట్టింది. ఎక్కడయితే అటాచ్ అయిందో అక్కడ అయితే రూ.2లకి ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం అలాంటి నిబంధన పెట్టింది. అతనికే బియ్యం సరఫరా చేస్తుంది. ప్రిఫర్డ్ వెరైటీస్ కూడా ఎక్కడయితే పాయింట్స్ పెట్టారో అక్కడే అమలుచేస్తున్నారు. మన వారు అన్ని చోట్లా బజార్లో ఆ రేటు ఉండాలని అంటున్నారు. నేను కాదనడం లేదు. ఉంటే మంచిదే. ప్రత్యేక పరిస్థితిలో కొన్ని వెరైటీస్‌కి వచ్చింది. కామన్ అనీ, ఫైన్ వెరైటీస్‌అని ఈ రోజు వచ్చింది. ఈ రోజు పరిస్థితి బిల్స్‌లో ఉన్న స్టాక్ బిల్స్‌లో ఉండిపోయింది. ఔట్‌సైడ్‌ది స్టేట్, ఔట్‌సైడ్‌ది కంట్రీకి ఇవ్వడానికి అనుమతి లేదు. లోకల్‌గా రిక్వైర్‌మెంట్ ఉంటుందో వాటిని వచ్చే నెల లోపల లిక్విడేట్ చేయకపోతే రాబోయే రోజులలో ధాన్యం పెద్దఎత్తున మార్కెట్‌లో వచ్చినప్పుడు కొనేవారు ఉండకపోవడం దాని వల్ల తీవ్రమైన ఇబ్బంది పడతాము. మరొకవైపు ఎఫ్‌సిఐ.,తో మాట్లాడితే మాకు మీ రాష్ట్రం నుండి తీసుకొన్న టార్గెట్ ఎప్పుడో అయ్యిందని అంటే, ముఖ్యమంత్రి శరద్‌పవార్‌గారితో మాట్లాడితే అదనంగా 5 లక్షల టన్నుల బియ్యం సేకరించడానికి వారు అంగీకరించారు కాబట్టి, అదనంగా 5 లక్షల టన్నులు తీసుకున్నామని చెబుతున్నారు. అంతేకాకుండా, ఫుడ్ కార్పొరేషన్ వారికి స్థల సమస్య ఉంది. కొత్త ధాన్యం వచ్చేసరికి వారి వద్ద ఉన్న స్టాక్ లిక్విడేట్ కావాలి ఇవన్నీ కూడా ఇంటర్నల్‌గా లేనిపోని సమస్యలున్నాయి. ఒకటి మాత్రం అష్యూర్ చేస్తున్నాను. ప్రభుత్వం కళ్లు మూసుకుని పెరిగితే పెరిగింది మనకేమి అవసరంఅని అనుకోవడం లేదు. చాలా జాగ్రత్తగా ధరలు అదుపు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. కూరగాయల ధరలు, ఉల్లిపాయల ధరలు పెరిగాయి. కర్నూలు జిల్లా వాస్తవ్యులు తమరు కాబట్టి చెబుతున్నాను. ఒక రోజు కర్నూలులో కిలో రూపాయిన్నరకు మాత్రమే ఉల్లి పండించే రైతుకు వచ్చింది. ఆ రైతు నిస్పృహతో పంట వేయకూడదనే స్థితికి వచ్చాడు. అప్పుడు కేజీ ఇక్కడ బజారులో రూ.8, రూ.10 వరకూ అమ్ముతున్నారు. ప్రభుత్వం మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌తో ఇంటర్‌వీన్ అయి కర్నూలులో రూ.4 కేజీ ఇచ్చి ఖరీదు చేయించింది. రూ.2 ట్రాన్స్‌పోర్టేషన్ పెట్టుకొని ఇక్కడ రూ.6, రూ.7కి మించకుండా అమ్మండని కంటిన్యూస్‌గా కర్నూలులోని ఉల్లికి ఇక్కడ రూ.10 ఉండేదానిని రూ.7కి ఇప్పించాము.అక్కడ రూపాయిన్నర కిలోకి ఇచ్చేదానిని రూ.4 కేజీకి వచ్చేలా ఇప్పించాము. ప్రభుత్వ ఇంటర్‌వెన్షన్ ద్వారా చేయాలి. ధర పెరిగిందని ప్రభుత్వం బిజినెస్ చేస్తుందని అంటే అది సాధ్యం కాదు. పంట పండలేదు కాబట్టి ప్రభుత్వం వ్యవసాయం చేస్తుందని అనడం కాదు. ప్రభుత్వ రోల్ మార్కెటింగ్ పరిస్థితులు చూసి ఇంటర్‌వీన్ అయి కంట్రోల్ చేసేటట్లుగా ఉండాలి. ఇప్పుడు కూరగాయల ధరలు చాలా వరకూ కంట్రోల్‌లో ఉన్నాయి. కందిపప్పు ధర పెరిగింది. మొదటి నుండి స్టేట్ రిక్వైర్‌మెంట్ కావలసిన స్టాక్ పండించాలి, క్రాపింగ్ ప్యాటర్న్ మారాలని చాలా కాలం నుండి చాలా మంది చెబుతున్నప్పటికీ అగ్రికల్చర్ ప్రొఫెసర్‌లు రావులాంటివారు చెబుతున్నా పెద్దగా అంత ఎఫెక్టివ్‌గా రావడం లేదు. అల్టిమేట్‌గా రైతు తనకు ఏ పంట వేస్తే అతనికి కలిసి వస్తుందనేది చూస్తాడేకానీ బజార్లో ఏ పంటలు రిక్వైర్‌మెంట్ ఉంది, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ మేధావులు ఏ పంట వేయమంటున్నారని రైతు చూచే తత్త్వం లేదు.

( గౌరవ సభ్యులు శ్రీ పాలడుగు వెంకట్రావు మాట్లాడసాగారు )

ఈ సంవత్సరం డిపిటి వల్ల ఇన్ని కష్టాలున్నాయని తెలిసినా 75 కేజీల బస్తా రూ.1,500 అమ్మారట. అది చూసి రైతులంతా ఆశపడి ఎక్కువ విస్తీర్ణంలో వేశారని వింటున్నాము. అది మార్కెట్‌లో వచ్చిన తరువాత ఏమి మేలు జరుగుతుందో చూడాలి. ఇక సహకార వ్యవసాయం, ఇదొక మిస్ కాన్సెప్ట్. ఈ రాష్ట్రంలో సహకార వ్యవసాయం చట్టబద్ధంగా చేయాలని కాని రాష్ట్రం అంతా ప్రయోగించాలని కాని ప్రభుత్వానికి లేదు. ఎక్స్‌పరిమెంటల్ బేసిస్‌లో

జిల్లా మొత్తానికి ఒకటి, రెండు గ్రామాలలో ఐచ్ఛికంగా ఎవరయినా ముందుకు వస్తారంటే సరే. రారు, వారిని ఒత్తిడి చేయడం లేదు. టేకప్ చేద్దాము, ఎలా ఉంటుందో చూద్దామని చిన్న చిన్న కమతాలు ఉండడంవల్ల వ్యవసాయం అర్థవంతమయిన పరికరాలతో యాంత్రీకరణతో చేయలేకపోతున్నాము. నష్టం వస్తుందనే భ్రమ, ఆలోచన ఉంది. అయినా, చాలా మంది వ్యక్తులలో ఈ ఎక్స్‌పరిమెంటల్ బేసిస్‌లో చేద్దామనేది ఉంది. అప్పుడు కుప్పం నియోజకవర్గంలో ఇజ్రాయిల్ టెక్నాలజీతో వ్యవసాయం చేయడానికి ప్రయత్నించారు. వీరభద్రరావుగారికి తెలుసు. దాని రిజల్ట్ వారికి తెలుసు. తరువాత ప్రయోజనం లేదని వదిలాము. అలాగే సహకార వ్యవసాయం కూడా ఆక్సెప్ట్ చేద్దామని, ఏదయినా పనికి వస్తుందంటే మిగతా జిల్లాలకు ఎక్స్‌టెండ్ చేద్దాము. లేదంటే, ఎవరినీ ఒత్తిడి చేసేది లేదు. చూద్దామనే ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ చుక్కా రామయ్య : ప్రభుత్వం వెలిబుచ్చిన స్కీమ్ ఐచ్ఛికం అంటారుకానీ దానివెనక ఒత్తిడి ఉంటుందనేది అది వారు కూడా గుర్తించాలని మా ప్రార్థన. ప్రభుత్వాన్ని అపహాస్యం చేయడానికి కాదు. వెనుకటికి మా దొర ఒక కుక్కను పెంచాడు. కుక్కను ముద్దు పెడదామని అంటే కరుస్తుంది. ముద్దివ్వకపోతే దొరగారికి కోపం వస్తుంది. ఐచ్ఛికంఅనేది అలా ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: పెద్దలు రామయ్యగారితో వాదించే సత్తా లేదు. వారంటే అన్ని విధాలా గౌరవం ఉంది. ఇస్రాయిల్ టైప్ ఆఫ్ అగ్రికల్చర్ రాష్ట్రంలో పెట్టాలనే ప్రయత్నం రాష్ట్రంలో జరిగిందా, లేదా? వివరాలకు వెళ్లడం లేదు. ఒక ప్రయోగం జరిగింది. మానుకోవడం జరిగింది. రామయ్యగారి మాటలు కాదనడం లేదు. దొరవారి కుక్కలాగా ప్రభుత్వం వెనకఉండి ఐచ్ఛికం అంటే ఒత్తిడి చేస్తారని వారు అన్నారు. పాత రోజులలో దొరవారి సామ్రాజ్యం ఉందేమో. మేము అంతా ఆ జిల్లాల నుండి రాలేదు. మాకు దొరవారి గురించి తెలియదు. మాకు తెలిసింది ఒకటే.

శ్రీ చుక్కా రామయ్య: వరంగల్‌లో ఇబ్రహీంపురంలో ఏమి జరిగిందో చూచాను.

శ్రీ కె. రోశయ్య: వారు చెప్పింది వేదం క్రింద తీసుకుంటున్నాము. తప్పు అనడం లేదు. దొరలు అనేది మేము చూడలేదు. మాకు ఆ అనుభవం లేదు. ప్రజలను ఒత్తిడి చేసె పరిస్థితి ఈ రోజు లేదు.

రా.7.30

ఐచ్ఛికం అంటే ఐచ్ఛికమే తప్ప వెనుక నుండో ముందు నుండో ఒత్తిడి చేసే పరిస్థితి ఈరోజు లేనే లేదు. రామయ్య గారు మంచి సామెతే చెప్పారు కాని ఆ సామెతల ప్రకారం ఇప్పటి పరిస్థితులు లేవు. అధ్యక్షా, పరిపాలన ప్రజల అభీష్టం మేరకే చేయాలని వీరభద్రరావు గారు అన్న దానికి, ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వం ప్రజాభీష్టం మేరకు పని చేస్తే ఆ ప్రభుత్వం పది కాలాలపాటు నిలుస్తోంది. లేకపోతే, అర్థంతరంగా పోతుంది. ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న రోజుల్లో, లేని రోజులలో కూడా ప్రజలతో నిత్య సంబంధాలు పెట్టుకొని ప్రజల మధ్య పెరిగినటువంటి పార్టీ. ప్రజల అభిమతంతో కొనసాగుతున్న పార్టీ. 124 సంవత్సరాలుగా ప్రజలు ఎన్నో త్యాగాలు చేసి ఈ పార్టీని బ్రతికిస్తున్నారు కనుక ప్రజల అభీష్టం మేరకే నడుచుకుంటామని తెలియచేస్తున్నాను. సహకార చక్కెర కర్మాగారాల గురించి వీరభద్రరావు గారు చెప్పిన విషయానికి వస్తే, సహకార రంగంలో షుగర్ ఫ్యాక్టరీలు పనికిరావు, అమ్మి వేయాలని చంద్రబాబునాయుడు గారు తీసుకున్న నిర్ణయం గురించి వీరభద్రరావు గారికి తెలుసు.

సహకార రంగంలో 11 స్పిన్నింగ్ మిల్లులు ఉంటే కనీసం ఒక్కటి కూడా మిగల్చలేదు 11 స్పిన్నింగ్ మిల్లులను అమ్మేసారు.

(ప్రతిపక్ష సభ్యుల అంతరాయం)

గౌరవ ప్రతి పక్ష నాయకులు వీరభద్రరావు గారు మాట్లాడేప్పుడు నేను చాలా ప్రశాంతంగా విన్నాను కాబట్టి ప్రతిపక్ష సభ్యులు కూడా నాకు కొంచెం టైం ఇవ్వండి. ఎందుకు అంటున్నానంటే, సహకార రంగం మహారాష్ట్రలో ఎలా ఉందో, మన రాష్ట్రంలో ఎలా ఉందో చెప్పండి.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : (మైక్ లేకుండా) అధ్యక్షా, మహారాష్ట్రలో వేరే ప్రభుత్వాలున్నప్పుడు కూడా అక్కడ సహకార రంగం బాగానే ఉంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు వారిని ఫింగర్ చేసి చెపుతున్నానని సందేహపడుతున్నారు. కానే కాదు. మహారాష్ట్రలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సహకార రంగం ఎట్లా వర్ధిల్లుతోందో, ఎంత ఎక్స్‌టెన్సివ్ సర్వీస్ చేస్తుందో అందరికి తెలుసు. మన రాష్ట్రంలో సహకార రంగం సంతృప్తికరంగా నడిచింది మా ప్రభుత్వ హయాంలోనే అని, తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత చెడిపోయిందని చెప్పేటటువంటి వాడిని కాదు. సహకార రంగానికి మన రాష్ట్రంలో అంత ఆదరణ లేదు. సహకార సంఘానికి సంబంధించి పుస్తకాలు ఎవరి చంకలో ఉంటే వారికి, వారి కుటుంబాలకు తప్ప మిగతా వాళ్లకు ఈ సహకార సంఘం వల్ల ఏమీ ఉపయోగం ఉండదు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మా ప్రభుత్వం దిగి 5 సంవత్సరాలు దాటి పోయింది కాబట్టి ఈ 5 సంవత్సరాలలో మీరు ఎంతైనా సాధించవచ్చు. ఈ ప్రభుత్వం సహకార రంగాన్ని ఏదో ఉద్దరించినట్లు చెపుతున్నారు. ప్రాధమిక సహకార సంఘాలను మూసి వేసే పరిస్థితి ఎందుకు వచ్చింది?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (భారీ పరిశ్రమల శాఖామంత్రి) : అధ్యక్షా, ఎంత వరకు ఉద్దరించారని వీరభద్రరావు గారూ అడిగిన దానికి, 9 జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు సెక్షన్ 11 క్రింద నాబార్డ్ రీ-ఫైనాన్స్ లేకుండా పోతే ఆ 9 కేంద్ర సహకార బ్యాంకులకు క్యాబినెట్ సబ్-కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా వాటిని లిక్విడేట్ చేయాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుగారు నిర్ణయం తీసుకొన్నారు. ఆ 9 జిల్లా సహకార కేంద్ర బ్యాంకులను ఉరివేయడానికి నిర్ణయం తీసుకున్నారు. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం రాగానే రైతుల తరపున నాబార్డ్ రీ-ఫైనాన్స్‌కు కావలసిన మూలధన వాటా కింద రూ.130 కోట్లు పెట్టి మరల జిల్లా సహకార బ్యాంకులకు రీ-ఫైనాన్స్ సౌకర్యం కల్పించారు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

సహకార సంఘాలలో లోను తీసుకునే ప్రతివారిని ప్రోత్సహించాలనే గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. ఇంతకుముందు తరతరాలుగా సహకార సంఘాలలో బుక్ అడ్జస్ట్‌మెంట్ ఉండేది. ఆ విధంగా బుక్ అడ్జస్ట్‌మెంట్ లేకుండా, క్యాష్ ట్రాన్సాక్షన్ జరగాలనే ఉద్దేశంతో గడువు లోపు సంఘాల నుండి తీసుకున్న అప్పును

చెల్లించిన వారందరికి 6 శాతం వడ్డీ రాయితీ ఇచ్చామని తెలియచేస్తున్నాను. సహకార రంగానికి ఏమి ఇచ్చారు అనే దాని మీద చెప్పవలసి వస్తే ఇంకా చాలా చెప్పాలి.

(ప్రతిపక్ష సభ్యుల అంతరాయం)

సహకార రంగ సంఘాల అభివృద్ధి గురించి ప్రతిపక్ష సభ్యులు ఏమి మాట్లాడలేరు కాబట్టి కూర్చొండి. మాట్లాడటానికి కాదు కదా, దాని పేరు కూడా ప్రస్తావన తీసుకురావడానికి వారికి అర్హత లేదు.

(ప్రతిపక్ష సభ్యుల అంతరాయం)

తొమ్మిదిన్నర సంవత్సరాలు సహకార రంగ సంస్థలకు ఎన్నికలు లేకుండా సహకార రంగాన్ని బజారు పాలు చేసిన తెలుగుదేశం ప్రభుత్వం ఏమి తెలుసునని మాట్లాడతారు ఊరికే గొడవ చేయడం తప్పు? కూర్చొండి. నన్ను మాట్లాడనివ్వండి. తొమ్మిదిన్నర సంవత్సరాలు సహకార రంగ సంస్థలకు ఎన్నికలు లేకుండా సహకార రంగాన్ని బజారు పాలు చేసిన సందర్భంలో భారతదేశంలో మొట్టమొదటి సారిగా నాబార్డ్ నుండి డబ్బు తీసుకువచ్చి రిఫార్మ్స్ తీసుకువచ్చినటు ప్రభుత్వం మనదని గర్వంగా చెపుతున్నాను.

(అధికార పక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యుల అంతరాయం)

MR. CHAIRMAN: Minister will reply. Please sit down...Finance Minister will reply....Rajeshwar Rao garu, please sit down....

(ప్రతిపక్ష సభ్యులు మంత్రి గారూ, వాస్తవాలు చెప్పండని అంతరాయం కల్గించసాగారు. )

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మా విధానాలు తప్పు అనుకొన్నప్పుడు చాలా విధానాలను ప్రభుత్వం రివర్స్ చేసి నిర్ణయాలు తీసుకుంటున్న విధంగానే, సహకార రంగంలో మేము తీసుకున్న విధానాలు తప్పు అనుకున్నప్పుడు వాటిని కూడా రివర్స్ చేసి మా ప్రభుత్వం అమ్మేసిన ఫ్యాక్టరీలను ఈ ప్రభుత్వం మరల వెనుకకు ఎందుకు తీసుకోలేదు? తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీని సభలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సోదరులే తిరిగి తీసుకోమని ఎంత డిమాండ్ చేసినా ప్రభుత్వం ఎందుకు వెనుకకు తీసుకోలేకపోయింది? What is your vested interest?

(ప్రతిపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

జిల్లా సహకార బ్యాంకులను లిక్విడేట్ చేయడానికి ప్రయత్నించారని లక్ష్మీనారాయణ గారు చెప్పారు. లిక్విడేట్ చేయడానికి ప్రయత్నం చేయలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, దానికి సంబంధించిన విషయం ఫైల్స్‌లో ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఫైల్స్‌లో ఉంటే చూపించమనండి. ఏబీసీ కేటగిరీల కింద పెర్‌ఫార్మన్స్ లేనటు వంటి వాటికి పెర్‌ఫార్మన్స్ డెవలప్ చేయడానికి మాత్రమే ప్రయత్నం జరిగిందని తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా కొన్ని ప్రాధమిక సహకార సంఘాలను మూసివేశారు. మరి కొన్నింటిని మెర్జ్ చేశారు. ఇప్పుడు ప్రజలకు కావలసింది కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు నడుస్తాయా? లేదా అనేది. చంద్రబాబు నాయుడు గారు 5 సంవత్సరాల క్రిందట ఏమి చేశారంటే మంచి పద్ధతి కాదు.

(అంతరాయం)

MR. CHAIRMAN: Finance Minister will continue his reply.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమిటంటే, మా గురించే పర్సనల్‌గా మాట్లాడుతున్నారనే భ్రమ లేకుండా జనరల్‌గా మాట్లాడుకుందాం.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ (అసెంబ్లి) : (మైక్ లేకుండా) అధ్యక్షా, కన్నా లక్ష్మీనారాయణ గారు సహకార శాఖ మంత్రిగా చేశారు. మంత్రిగా చేసినప్పుడు అవాస్తవాలు చెప్పడం మంచిది కాదు.

(అంతరాయం)

MR. CHAIRMAN: No mike to anybody. Please sit down....Narsi Reddy garu, please sit down....Padmaraju garu, please sit down...

రా.7.40

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఫైనాన్స్ మినిస్టరు గారూ మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య : మనకు ఒక ప్రత్యేకత ఉంది, గుర్తింపు ఉందని చెప్పుకుంటున్నాము....

(అంతరాయం)

నేనేమి చెప్పినా దాడి వీరభద్రరావుగారు గత ప్రభుత్వం గురించి దండకం చదవక్కర్లేదు అని అంటారు. కానీ, రామాయణం అంటూ వస్తే రాముడు వస్తాడు, రావణాసురుడు వస్తాడు. అందుకని మనం ఏదో సందర్భం వచ్చినప్పుడు మాట్లాడినదాన్ని పట్టుకొని వేళ్లాడి, సమాధానం చెప్పాలని అనడం భావ్యం కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇప్పుడు రావణాసురుడి పరిపాలన మీదే అయింది.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : దయచేసి ఒక్క మాట ప్రశాంతంగా వినమని సభ్యులను కోరుతున్నాను. కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను, స్పిన్నింగ్ మిల్స్‌ను గతంలోఅమ్మేశారు. అమ్మినవి మేమెందుకు తీసుకోకూడదు అనేది రీజనబుల్ ప్రశ్న. నేను కాదని అనను. కానీ అమ్మేటప్పుడు సేల్ డీడ్ రాసి వేరే వాళ్లకు అప్పజెప్పి, వాళ్లు పెట్టుబడి పెట్టి చేసుకుంటుంటే మళ్లీ మేము తీసుకుంటామంటే సాధ్యమవుతుందా?

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, జంపని షుగర్ ఫ్యాక్టరీ విషయంలో ఏమి చేశారో చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య : యస్, మీరు మళ్లా నాచేత చెప్పించడానికి జంపని గురించి మాట్లాడారు. గత ప్రభుత్వ కాలంలో జంపని షుగర్‌ఫ్యాక్టరీ కూడా అమ్మేస్తే దాన్ని అక్కడ ఉన్నటువంటి వర్కర్లు అపోజ్ చేసి కోర్టుకు వెడితే, కోర్టువారు అప్పుడు అమ్మినటువంటి డీడ్ చెల్లదన్నారు. ఇప్పటికి దానికి వడ్డీసే ఇంకా రెండు కోట్లు ఇవ్వాలంటున్నారు. ప్రస్తుతం ఆ ఫ్యాక్టరీ పనిచేయడంలేదు. వ్యవహారం కోర్టుల్లో పడితే గెలిచినవాడు బయటకు వచ్చి ఏడుస్తాడు, ఓడినవాడు లోపల ఏడుస్తాడు.

కోపరేటివ్ రంగం మన రాష్ట్రంలో సవ్యంగా లేదు. దానికి మేము కారణం, మీరు కారణమని నిందించుకోవక్కర్లేదు. నిజాలను ఒప్పుకుందాం. నేనొకటి మనవి చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు ఒకమాట చెప్పారు. చంద్రబాబు ఏదంటే రాజశేఖరరెడ్డి గారు రివర్సులో పని చేస్తున్నారని అన్నారు. ఒకవేళ వారు అలా అనుకుంటే ప్రయత్నం చెయ్యమనండి. తప్పేముంది? ఏదైతే కావాలో అది వద్దని చంద్రబాబు చేత అనిపించమనండి.

శ్రీ దాడి వీరభద్రరావు : సరే, మళ్లీ మీ విధానం మారిపోకూడదు.

(సభలో నవ్వులు)

శ్రీ కె. రోశయ్య : సరే, అలాగే వంద మాటలు వద్దు. రెండురూపాయలకు కిలోబియ్యం ఇవ్వద్దు అనమనండి. మేము ఇస్తామంటున్నాము. పోనీ, మీరు ఇవ్వమని అంటే ముఖ్యమంత్రిగారు ఆపేస్తారేమో చూద్దాం. చంద్రబాబు మేధావి ఎవరు కాదంటారు.

(సభలో నవ్వులు)

ఇక్కడ మనం ఒక మాట చెప్పుకోవలసిన అవసరం ఉన్నది. అయిదేళ్లలో పవర్ టారిఫ్‌ను పెంచామా? ఇండస్ట్రియల్ సెక్టారుకి పవర్‌ను దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకంటే మనరాష్ట్రంలో తక్కువకే ఇస్తున్నాం. ఎందుకంటే ఇన్వెస్ట్‌మెంట్ రావాలి, ఎంప్లాయిమెంట్ అవకాశాలు పెరగాలి. వ్యవసాయానికి 7 గంటలు ఫ్రీ పవర్ ఇస్తున్నాం. అది ఎంత కాస్ట్‌లీ అనే సంగతి అందరికీ తెలుసు. దాన్ని 9 గంటలు చేస్తామని మాట ఇచ్చాము. ఆ దిశలో ఆలోచన చేస్తున్నాం.

(అంతరాయం)

ఆర్‌టిసి ఛార్జెస్ గురించి చెప్పాలంటే గతంలో ఆయిల్ ఛార్జెస్ పెరిగినప్పుడల్లా టారిఫ్ పెంచడం జరిగింది. కానీ, ఈ అయిదేళ్లలో ఆయిల్‌ఛార్జెస్ ఎంత పెరిగినప్పటికీ మేము ఆర్‌టిసి ఛార్జెస్‌ను పెంచలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : పెంచారు. హాలిడేస్‌లలో, ఫెస్టివల్స్ పేరుతో ఆల్‌మోస్ట్ టికెట్లపై యాభై, వంద పెంచుతున్నారు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: జనరల్ ఆర్‌టిసి ఛార్జెస్‌ను మేము పెంచలేదు. ఉద్యోగులపట్ల ఈ ప్రభుత్వం ఎలా ఉన్నదో అందరికీ తెలుసు. మమ్మల్ని గెలిపించడంలో ఉద్యోగ సంఘాల పాత్ర ఉన్నది. దానిని ఎకనాలెడ్జ్ చేస్తున్నాము. పిఆర్‌సి రిపోర్టు జులై 31కి ఇవ్వాలి. దానికి వారు కొంత టైం ఎక్స్‌టెన్షన్ అడిగారు. అందుకు వారు చెప్పిన రీజన్‌ను తప్పుగా అనుకోవద్దు. అసోసియేషన్లు ఇచ్చిన రిప్రజెంటేషన్లకు సపోర్టింగ్‌గా మెటీరియల్ అడిగితే కొన్ని సంఘాలు ఇచ్చాయి, మరికొన్ని ఇవ్వలేదు. దీనివల్ల కొంత డిలే అవుతోంది. ఇంతలో వారేదో ఫారిన్ ట్రిప్ పెట్టుకున్నారు. దానివల్ల గడువు అడిగితే ఇవ్వడం జరిగింది. పిఆర్‌సీని అపాయింట్‌చేసి టెన్యూర్ కాకుండా ఇమ్మీడియట్‌గా 22 శాతం ఐఆర్ ఇవ్వడం గతంలో ఎన్నడూ లేదు.

(సభ్యుల హర్షధ్వానాలు)

కేంద్రప్రభుత్వంలో అసలు ఐఆర్ ప్రశ్నే లేదు. దీనిని మోహన్‌రెడ్డి మొదలగు వారు అభినందించారు. అందుకు ధన్యవాదాలు.ఈ రాష్ట్రప్రభుత్వం, ఉద్యోగుల ఎడల కుటుంబసభ్యులనే భావనతో ఉంది. వాళ్లు వేరు మేము వేరే అనే భావన లేదు. వంట గ్యాస్ ధర పెరిగింది. కేంద్రప్రభుత్వం అంతకుముందు పది, ఇరవై పెంచినా లేటెస్ట్‌గా యాభైరూపాయలను పెంచడం జరిగింది. ఈ దేశంలో ఏ రాష్ట్రమైనా పెంచిన అమౌంట్‌ను మేం భరిస్తామని చెప్పడం జరిగిందా?

(ట్రెజరీ బెంచెస్‌నుండి హర్షధ్వానాలు)

ఒకసారి ఒక పెద్ద పారిశ్రామికవేత్త అందరికీ అన్నీ చేస్తున్నారు మాకేమి చేస్తున్నారంటే నేను మీ ఇంటికి వెళ్లి మీ మిసెస్‌ను గ్యాస్ సిలిండరుకు యాభైరూపాయలు ఎవరు ఇస్తున్నారో అడగండి అన్నాను. అప్పుడాయన కరక్టే మాకు కూడా ఇస్తున్నారని అన్నారు. అందువల్ల అన్ని వర్గాల వారికీ ఇంతో అంతో చేస్తున్నాము. ఒకమాట అంటే ఎవరికీ కోపం వద్దు. గతంలో నీటిని నిల్వ చేయడానికి ఇంకుడుగుంతలు బాగుంటుందని అనుకున్నారు. మేము దానివల్ల ప్రయోజనం లేదు. ఈ రాష్ట్రంలో గోదావరి, కృష్ణానదులలో దాదాపు మూడువేల టిఎంసిల నీళ్లు వృధాగా సముద్రంలో కలిసిపోతున్నాయి. అలాంటిదాన్ని ఎంత కష్టమైనా ఆనకట్టలు కట్టి ఆపుచెయ్యడానికి భగీరథ ప్రయత్నం చేస్తున్నాము. ఇది చాలా ఖర్చుతో కూడుకున్నది.

రా.7.50

ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ మీరు అయిదేళ్ళల్లో చేస్తామన్నారు ఇంకా చెయ్యలేదు అని ఈరోజు శాసన సభలోనో లేదా ఇక్కడనో ఎవరో అన్నారు. ఎన్ని కోర్టుకేసులు, ఎన్ని పబ్లిక్ హియరింగ్‌లు, ఎన్ని విమర్శలు వచ్చాయి? ఎక్కడైనా ఎవరైనా ఆరోపణలు చేస్తే, ఆరోపణలు చేసిన పక్షం వాళ్ళని రమ్మనమని, 42 ప్రాజెక్టుల వద్ద

పబ్లిక్ డిబేట్ పెట్టి ఋజువు చెయ్యమని చెప్పిన సందర్భం ఎక్కడైనా ఉంటుందా? మేము అంత ట్రాన్స్‌పరెంట్‌గా ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎస్టిమేట్స్ తదితర విషయాల్లోకి వెళ్ళడం లేదు. మిత్రులు యాదగిరికి బాగా తెలుసు. స్వర్గీయ ఎన్.టి.రామారావుగారిని మళ్లా గుర్తు చేస్తున్నారు. ఆయన మంత్రివర్గంలో రామచంద్రారావు అనే ఆయన ఉంటే, ఆయన పబ్లిక్‌గా డబ్బులు తీసుకుంటే పట్టుకున్నది ఎవరి కాలంలోనండి? కొన్ని కోట్ల రూపాయలు బయట పడ్డ సంగతి మీకు బాగా తెలుసు. మాటకి మాట కాదు. మీరు కూర్చొండి.

శ్రీ పి. యాదగిరి :- రూ.350కోట్లు ఒక్క ఎల్లంపల్లి ప్రాజెక్టులోనే తీసుకున్న విషయం...

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య :- కోట్ల రూపాయల సంగతి బాగా తెలుసు, మాటకి మాట కాదు కావలిసింది, మీరు కూర్చోండి. ఈ మాటలు రికార్డులలోకి రావడానికి అనుమతించవద్దు. ఎందుకు కోరుతున్నానంటే మీరు ఏదైనా ఛార్జ్ పెట్టదలచుకుంటే నోటీసు ఇచ్చి, దయచేసి ఛార్జ్ పెట్టండి. ప్రభుత్వం కూడా రిప్లై చెయ్యడానికి అవకాశం ఉంటుంది. అంత abrupt గా లేచి మాట్లాడడం అంత బాగుండదు. అవినీతిని గురించి ఎంత తక్కువగా మాట్లాడితే ప్రజలు అంత హర్షిస్తారు. తీరా మొదలు పెట్టి మేము సత్యవంతులము, మీరు అసత్యవాదులు, మేము ధర్మాత్ములము, మీరు అధర్మపరులు అంటే ప్రజలు నవ్విపోతారు. అవినీతిని గురించి మాట్లాడే సందర్భమా ఇది? ఎవరి కాలంలో అవినీతి ఉంది? ఎంత ఉంది? ఆ మాటంటే మీకు కోపం వస్తుంది. ఇవన్నీ వద్దు. ప్రభుత్వం అవినీతిని అరికట్టడానికి ఎప్పుడూ ప్రయత్నం చేస్తూనే ఉంటుంది. ఏసిబీ ఎంత యాక్టివ్‌గా పని చేస్తోందో మీకు తెలుసు.

పెట్రోలు, డీజిల్‌ను సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ ద్వారా అందచేస్తే బాగుంటుందని చెంగల్‌రాయుడు ఒక మాట చెప్పారు. మన డిపార్ట్‌మెంట్‌లో సప్లైస్ మొదలైనవి ఇంకా పర్‌ఫెక్ట్‌గా రాలేదు. మళ్ళీ కొత్తగా సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కి ఉన్నటువంటి యాక్టివిటీస్‌కి తోడుగా ఈ ఫ్యూయల్ సప్లైస్‌ని కూడా వాళ్ళకి అప్పగిస్తే, ఇప్పటికే కొన్ని బంకులు అంటే ఐఓసీనో వారికి అప్పగించడం జరిగింది.

(అంతరాయం)

టిటిడి భక్తి ఛానల్ గురించి కొందరు సభ్యులు చెప్పారు. అందులో రెండు వాదనలున్నాయి. దాంట్లో అవినీతి లేకుండా ఉండాలనేది ఒకటి, రెండవది ప్రజలు భక్తితో అర్పించిన కానుకలను ఎవరో అక్రమంగా వాడుకోవడానికి ఆస్కారం లేకుండా ఉండాలనేది నూటికి నూరుమంది భావన. భక్తి ఛానల్‌లో ఏమైనా లోపాలుంటే సరిదిద్దుకుందాము. ఇంట్లో ఎక్కడైనా ఎలుక పడితే ఎలుక ఉందని ఇంటిని తగులబెట్టే పని చెయ్యకుండా తగు చర్యలు తీసుకుంటాము. అలాగే ధార్మిక సంబంధాలు చేపట్టే టిటిడి ఈ ఛానెల్‌ను మొదలు పెట్టింది.

నాగేశ్వరరావుగారు అప్పర్ హౌజ్ గురించి, డైరెక్ట్ లైవ్ గురించి చెప్పారు. మనందరికీ ఈ అప్పర్ హౌజ్ ప్రాధాన్యత తెలియనిది కాదు. 1985లో ఈ హౌజ్‌ని రద్దు చేసినప్పుడు బాధపడినవాళ్ళల్లో నేనొకడిని. మెంబర్‌షిప్ పోతుందని కాదు, అసలు అప్పర్ హౌజ్ అనే కాన్సెప్ట్‌ని ఈ రాష్ట్రంలో ఎందుకు ఇలా మారుస్తున్నారని, మళ్లా తీసుకురావడానికి అందరం కలిసి కృషి చేశాము. ఛైర్మన్‌గారు ఢిల్లీలో దీనిపై చేసిన కృషి అనిర్వచనీయమైనది.

ఇంతమంది కృషి ఫలితంగా అల్టిమేట్‌గా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అంగీకరించింది. కౌన్సిల్ అంటే మొదట్లో ఉపాధ్యాయుల కొలువుగా ఇంప్రెషన్ ఉండేదని వెంకట్రావుగారు అన్నారు. అందరూ పాలిటిక్స్ మాట్లాడడం మొదలు పెట్టిన తరువాత దీనికి డిఫరెంట్ షేప్ వచ్చిందన్నాను కానీ, వెంకట్రావుగారు చెప్పిన మాట ఏమిటంటే నా వల్లే కౌన్సిల్ పోయిందన్నారు. I have to own the responsibility. నేనేమీ కాదనను, కౌన్సిల్‌లో నేను ఒక్కడినే కాదు, అధ్యక్షా తమకు బాగా తెలుసు ఆరోజుల్లో రోడ్డు ప్రక్కన ప్రెస్ అని అసెంబ్లీ గేటు దగ్గర ఎదురుగా ఉండేది. రైట్ సైడ్‌కి వచ్చేటప్పుడు కౌన్సిల్‌లో ఎదురుగా ఉండేది. ఆ రోజుల్లో ప్రెస్‌లో అంతా ఇంపార్టెంటు వాళ్లు, పెద్ద పెద్ద వాళ్లు ఉండేవారు. శ్రీనివాస రెడ్డి గారు, రాజేంద్ర ప్రసాద్ హిందూ పత్రికలో స్పెషల్ కరస్పాండెంట్‌గా ఉండి మరణించారు. ఐ. వెంకట్రావుగారు, సుందరం గారు, వేణుగోపాల్ మొదలైనవారు హేమా హేమీలందరూ ఉండేవారు. వీరందరూ ప్రతినిత్యం వచ్చి కూర్చునేవారు. మీరంతా ఆ రోజుల్లో లేరు కాబట్టి, మీకు ఒక్క మాట గుర్తు చేస్తున్నాను, కౌన్సిల్‌లో ఎవరు ఏ పార్టీలో ఉన్నా మోటూరి హనుమంతరావుగారు మన మధ్య లేరు, ఆయన కమ్యూనిస్టు. పక్కా కమ్యూనిస్టు. అణువణువునా కమ్యూనిజం జీర్ణించుకున్నవారు. నేను, యజ్ఞనారాయణ రావు గారు, నాగేశ్వరరావు గారు, రామారావుగారు నలుగురం కూర్చుని మాట్లాడుకుంటుంటే ఒక పర్టిక్యులర్ విషయంలో ఏకీభావం రాకపోతే ఆయన మెల్లగా వచ్చి నా చెవిలో చెప్పేవారు – రోశయ్య గారు నేను అంగీకరించలేను, బయటకు వెడతానండి అని. అంటే అంత కార్డియల్‌గా ఉండేది. యునైటెడ్ అపోజిషన్ ఉండేది. రామారావుగారి పట్ల గౌరవం ఉన్నా, కౌన్సిల్‌ని రద్దు చేసేంతవరకూ ఆయన వెడతారని అనుకోలేదు. తరువాత ఒకసారి ఆయన అసెంబ్లీలో కూర్చుని ఉండగా ఆయనతో అన్నాను – సార్, మీరు నా మీద కోపంతో హౌస్‌ని రద్దు చేశారని ప్రజలు అంటున్నారు. కానీ మీరు అలా చేస్తారని అనుకోవడం లేదు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థనే రద్దు చేస్తారని నేను అనుకోవడం లేదు అంటే వారు అటూ ఇటూ కాకుండా సమాధానం ఆయన సహజమైన ధోరణిలో పకపకా నవ్వి వదిలిపెట్టేశారు. ఏదేమైనా నా వల్ల పోతే ఆ చెడ్డ పేరు పోగొట్టుకోవడానికి మళ్ళా నాకు చేతనయినా కృషి కూడా చేశాను. నేను ఇక్కడ నుంచి మంత్రినయ్యానని ఇందాక ఎవరో అన్నారు ఇది కరెక్ట్ కాదు. I want to straighten the records. మంత్రిగా ఉండి ఇక్కడకు మెంబర్‌గా వచ్చాను. నేను శాసనసభలో ఉండగా మంత్రినయ్యాను. శాసన సభ్యత్వానికి రాజీనామా చేసిన తరువాత ఆరు మాసాల వరకు ఏ హౌస్‌లోనూ మెంబర్ కాకుండా ఉండే ప్రొవిజన్ రాజ్యాంగంలో ఉంది కాబట్టి అలా ఉన్నాను. కౌన్సిల్‌లో మీరుండడని మా పార్టీ నాయకుడు, పార్టీ పెద్దలందరూ కూడా ఆదేశించారు. ఆ రకంగా ఇక్కడకు వచ్చాను. ఇక్కడకు రావడం సంతోషంగానే ఉంది, నేనేమీ విచారపడడం లేదు. అయ్యో అక్కడైతే ఇంకా యాక్టివ్‌గా ఉండేవాడినే అన్న ప్రశ్నే లేదు. I feel extremely happy. నేను మనవి చేసేదేమిటంటే ఈ అప్పర్ హౌస్‌కి ఉండవలసినటువంటి ఫెసిలిటీస్ విషయంలో మనం పెద్దగా మాట్లాడకుండా, మాట్లాడవలసిన సందర్భంలో మాట్లాడుకుందాం. ఈ మధ్య ఎంఎల్ఏలను కాంగ్రెస్ పార్టీ ఆకర్షించుకుంటోందని నాగేశ్వరరావుగారో ఎవరో అన్నారు, ఆకర్షణ అనకపోయినా ఏమిటండీ ఇది అందరూ వచ్చేసెయ్యండి, మేము లాకులు ఎత్తేశామన్నట్లుగా అన్నారు. ఈ మాటలు రాజకీయాలలో మంచివి కావనే మాట అన్నారు. కరెక్టే అది. రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆదరణ పొంది, వారి విశ్వాసాన్ని చూరగొని అధికారంలోకి వచ్చింది. ఎవరైనా అధికారంలోకి వస్తామంటే నేను కూడా ఒకటి రెండు సందర్భాలలో చెప్పాను, మా నాయకుడు, పార్టీ ఆలోచనలకు అనుగుణంగానే మా బస్సు ఫుల్‌గా ఉంది. కూర్చోవడానికి ఎవరికీ సీట్లు లేవు. ఎవరైనా ఎక్కడైనా నుంచున్నటువంటి వాళ్ళని చూసి మేము కూడా నుంచుంటామని అంటాము గానీ, మరీ మానవత్వం లేనట్లుగా అబ్బే.. నువ్వు రావడానికి వీల్లేదు అనడం కష్టం. అంతే తప్ప మేము ఎవరికీ వల వేయడం లేదు, ఎవరినీ ఆకర్షించడం లేదు. ఎవరినీ వికర్షించడం లేదు. అధ్యక్షా, ఎన్ని మార్పులు వస్తున్నాయో చెప్పండి. ఇదివరకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంతమంది బయటకు వెళ్ళారు? ఒకప్పుడు అందరూ కాంగ్రెస్ వారే కదా, అందులో

ఎంతమంది బయటకు వెళ్లారు? అప్పుడు ఎవరినన్నా నిందించామా? లేదు. తెలుగుదేశం పార్టీలో ఉన్నటువంటివారు ఎన్నికలకు ముందు, ఎన్నికల సందర్భంలో ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లారు. అక్కడకు వెడితే చిరంజీవిగారు పార్టీ పెట్టారు తప్ప వీళ్ళకి వల వేశారా? కాదే. మార్పులు వస్తూ ఉంటాయి. మళ్ళీ ఆ పార్టీ నుంచి మళ్ళా స్వగృహానికి వచ్చారు. అంతేనా ఇవన్నీ ఆకర్షణ, స్వగృహం, పరగృహం మొదలైనవి మీడియాలో వస్తున్నటువంటి మాటలే. కాంగ్రెస్ పార్టీకి నేరుగా ప్రజల ఆదరణ కావాలి.

రా. 8.00

మాకు శాసనసభ్యుల సంఖ్య తక్కువగా ఉంటే, ఏదో కక్కుర్తి పడుతున్నారని వీరభద్రరావుగాని, నాగేశ్వరరావుగాని ఎవరయినా అన్నా మేము తలకాయ దించుకోవాలి. మాకు ఆ అవసరం లేదు. లేదూ, కాంగ్రెస్ పార్టీలోకి వస్తామని చెప్పి సిద్ధాంత రీత్యా, విశ్వాసం ఉన్న వాళ్లు వస్తే కాదని ప్రజాస్వామ్యంలో తిరస్కరించలేము. అంతే తప్ప మరొకటి కాదు.

నిన్న హైకోర్టులో జరిగిన అగ్నిప్రమాదం గురించి మనవి చేశారు. స్టేట్‌మెంట్ చేయమన్నారు. అయితే నిన్న అధికారులంతా బిజీగా ఉన్నారు. అక్కడకు వెళ్లి వచ్చిన వారు వ్రాతపూర్వకంగా ఇంకా రిపోర్టు ఇవ్వలేదు. అది వచ్చిన వెంటనే చేయడంలో అభ్యంతరం లేదు. దాని గురించి చర్చ పెట్టవలసిన అవసరం లేదు. సీతారాములుగారు మాట్లాడుతూ కోఆపరేటివ్ వ్యవసాయం గురించి స్పష్టంగా చెప్పమన్నారు. నేను మొదటే చెప్పాను. కోఆపరేటివ్ వ్యవసాయాన్ని ఎవరి మీద బలవంతంగా రుద్దడానికి కాదు. ఇదొక ఎక్సిపరిమెంట్. సార్, ప్రపంచ దేశాల చరిత్ర తెలుసు. బాగా కమ్యూనిస్టు దేశమైన పోలెండ్ దేశంలో ఒకసారి కోఆపరేటివ్ ఫార్మింగ్ పెట్టారు. ప్రజలు అంగీకరించలేదు. మరలా ఏం చేశారంటే, ఇండివిడ్యుయల్ ఫార్మింగ్‌కు వెళ్లారు. ఆ విధంగా వివిధ దేశాల్లో పెద్ద పెద్ద ప్రయోగాలు జరుగుతున్నాయి. ఇక్కడా అట్లా ఒకసారి చట్టం తీసుకుని వచ్చి ఏదో చేద్దాం, తొందరపాటుగా కాకుండా, అక్కడి వాళ్లందరూ ముందుకు వస్తే, ప్రయోగాత్మకంగా చేద్దామనుకుంటున్నాము.

తర్వాత ప్రొ. నాగేశ్వర్‌గారు చాలా చక్కటి సలహా చెప్పారు. వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు చెపుతున్నాను. బడ్జెట్‌లో ఎంత ప్రొవిజన్ పెట్టాం, ఎంత ఖర్చు చేశామని కాదు, దాని వల్ల ప్రయోజనం ఎంత వచ్చింది, అవుట్ కమ్ బడ్జెట్ మీద ఒక రిపోర్టు ఇస్తే మంచిదని ఒక సూచన చేశారు. నాకు తెలిసినంత వరకు అటువంటి సిస్టమ్ లేదు. నేను ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడుతాను. అదే విధంగా మా ప్రిన్సిపల్ సెక్రటరీలతో కూడా మాట్లాడుతాను. అటువంటి పాజిబిలిటీ ఉంటే it is a good suggestion. రూపాయి ఖర్చు పెడితే దాని వల్ల ఎంత ప్రయోజనం కల్గింది, అలాగే కోట్లు కోట్లు ఖర్చు పెడుతున్నప్పుడు దాని వల్ల ఎంత ప్రయోజనం కల్గిందని ఒక అసెస్‌మెంట్ చేయడానికి, గవర్నమెంటే ఖర్చు పెట్టి, గవర్నమెంటే సర్టిఫై చేస్తే బాగుండదు. కాబట్టి థర్డ్ పార్టీ చేత అసెస్‌మెంట్ చేయించి రిపోర్టు ఇవ్వడమా, ఇవి కొంచెం జాగ్రత్తగా ఆలోచించుకోవాలి. మాకు మేమే ఇస్తే, ఎవరైనా అంటారు మీకు మీరు సర్టిఫికేట్ ఇచ్చుకున్నారని.

తర్వాత నాగేశ్వర్‌గారు ఇంకొక మాట అన్నారు. రోడ్డు వైడనింగ్ గురించి చెప్పారు. అది చాలా ముఖ్యమైన అంశం. కాని హైదరాబాద్‌లో రోడ్ వైడనింగ్ గురించి ఎన్నో ఏళ్లు ప్రయత్నం చేశాము. అదే విధంగా ఫ్లై ఓవర్ల నిర్మాణం చేస్తున్నాము. షంషాబాద్‌కు నేరుగా పి.వి.నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హై వే నిర్మిస్తున్నాము. ఎంత చేసినా ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతున్నది. ఒకటే కారణం. సార్, వాహనాల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నది.

వెనకటి రోజుల్లో ఒక కుటుంబానికి ఒక కారు ఉంటే అది ఎంతో పెద్ద లగ్జరీ. ఈవేళ పోటీపడి ఒక్కొక్కరి ఇంటి ముందు నాలుగైదు కార్లు ఉంటున్నాయి. అనేక నగరాల్లో ఈ సమస్య ఉంది. బెంగళూరు చూడండి. మామూలుగా ట్రాఫిక్ జామ్స్ వల్ల, ట్రాఫిక్ హెవీగా పెరిగిపోయినందు వల్ల బెంగళూరు గ్రోత్ ఆగిపోయింది. ఈవేళ పారిశ్రామిక వేత్తలు బెంగళూరు వెళ్లడానికి సుముఖత వ్యక్తం చేయడం లేదు. బెంగళూరుతో కంపేర్ చేసి, హైదరాబాద్‌కు రావడానికి ఇష్టపడుతున్నారు. అయితే దీన్ని కాపాడుకోవడానికి ప్రజల్లో, పారిశ్రామిక వేత్తల్లో ఉన్న ఈ భావనను రక్షించుకోవడానికి జాగ్రత్తగా ఉండాలి. ట్రాఫిక్ చాలా సీరియస్ ప్రాబ్లమ్‌గా ఉంది. దాని గురించి దీర్ఘమైన ఆలోచన చేయాలి. నాగేశ్వర్‌గారూ, నేను మొన్నటి వరకు చీరాల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించాను. JNNURM కింద రూ. 30 కోట్ల 50 లక్షలను జైపాల్‌రెడ్డిగారితో మాట్లాడి శాంక్షన్ చేయించుకుని వచ్చాను. నా అయిదేళ్ల కాలంలో రోడ్ల వైడనింగ్ చేద్దామనుకున్నాను, కాని నా ఆయుష్షు అయిపోతున్నది కాని నా వల్ల కావడం లేదు. ఇప్పటికీ కూడా కొన్ని చేయలేకపోతున్నాను. మామూలుగా ప్రజల నుండి సహకారం వస్తే తప్ప చేయలేము. కేవలం ఒక చట్టాన్ని తీసుకుని వచ్చి బుల్‌డోజర్లతో బిల్డింగులు పడగొట్టే పని మనం చేయలేము. ప్రజల్ని ఒప్పించి, necessity గురించి వారికి ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. చీరాలకు ఓడరేవు అనే ఒక పెద్ద ప్రాజక్టు రాబోతున్నది. అది కనుక వస్తే, ఇప్పుడు ఉన్న లేన్స్, బైలేన్స్ ఎందుకూ పనికి రావు. వైడనింగ్ అయి తీరాలి. లేకపోతే, ఇళ్ల మీద నుండే వాహనాలు వెళతాయి. నేను ఒప్పించలేకపోయాను. I have failed there. రాష్ట్రం మొత్తం మీద రోడ్ వైడనింగ్ కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలాగా జరిపిస్తున్నాము. ఆ పని అనేక పట్టణాల్లో జరుగుతోంది. అక్కడక్కడ resistance వస్తున్నా, లెక్క చేయకుండా ముందుకు వెళ్లి రోడ్ వైడనింగ్ కార్యక్రమాన్ని ఇంకా బాగా చేయాలనుకుంటున్నాము.

శ్రీ చుక్కా రామయ్య : మీరు కార్ల గురించి రోడ్ వైడనింగ్ విషయం ఆలోచిస్తున్నారు. కాని ఫుట్ పాత్‌ల గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఫుట్ పాత్‌ల గురించి మీరు ఆలోచించడం లేదు. నేను చూశాను ఇతర దేశాల్లో ఫుట్ పాత్‌ల గురించే ఆలోచిస్తారు. కాని ఇక్కడ కేవల కార్ల గురించి రోడ్ వైడనింగ్ విషయం ఆలోచిస్తున్నారోమో అనే అనుమానం వస్తోంది.

శ్రీ కె. రోశయ్య : సార్, రోడ్ వైడనింగ్ అంటే నడిచే వారి గురించి, కార్లు ఉన్న వారి గురించి, మోటారు సైకిలిస్టుల గురించి అన్నీ కలిపే ఉంటాయి. అయితే మీరు అన్నట్లుగా ఇంకొక ఆరు అడుగుల్ని కొంచెం ఎలివేటెడ్‌గా ఫుట్‌పాత్ పెట్టుకుంటే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. రోడ్డు మీద వెళ్లే వారికి యాక్సిడెంట్స్ జరగకుండా ఉంటాయి. మంచిదే. రోడ్ వైడనింగ్ చేయలేని పరిస్థితుల్లో కూడా వైడనింగ్ చేస్తున్నాము.

మోహన్‌రెడ్డిగారు మాట్లాడుతూ పిఆర్‌సి గురించి అడిగారు. దానికి నేను ఇంతకు ముందే సమాధానం చెప్పాను. తర్వాత టీచర్ల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత 12 వేల పోస్టులు లేవని తేలింది అనే మాట చెప్పారు. దాన్ని మా వాళ్లకు చెప్పి, ఆ డిపార్టుమెంట్‌తో ఎగ్జామిన్ చేయించి, ఏమి చేయాలో నిర్ణయం తీసుకుంటాము. చాలా మంది చాల మంచి సలహాలిచ్చారు. అయితే ప్రతి దానికి నా దగ్గర రెడీగా సమాధానం లేదు. కాని వీలైనంతవరకు స్థూలంగా చెప్పడానికి ప్రయత్నం చేశాను. ఇంకా ఏమైన మిగిలి ఉంటే, మీరు ఎప్పుడైనా కలిసినపుడు గాని, మరొక సందర్భంలో కాని మాట్లాడుకుందాం....

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : సార్, తెలుగు భాషకు ప్రాచీన హోదా వచ్చిన విషయం గురించి చెప్పలేదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తెలుగు భాషను మాట్లాడటం పట్ల నాకు మక్కువే. చాలా మంది అనుకుంటారు ఇంగ్లీష్ వచ్చినా మాట్లాడటం లేదని. కాని నాకు ఇంగ్లీష్ రాదు కాబట్టి నేను తెలుగులోనే మాట్లాడుతాను. తెలుగు భాష అంటే నాకు చాలా ఇష్టం. తెలుగుదనం అట్లాగే ఉండాలనేది నా కోరిక. పోయిన సెషన్‌లోనే తెలుగుభాషకు ప్రాచీన హోదా వచ్చిన సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతూ ఒక తీర్మానం కూడా మనం పాస్ చేసుకున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : తెలుగు భాషకు ప్రాచీన హోదా వచ్చిన సందర్భంగా నిన్న తెలుగు విశ్వ విద్యాలయంలో 25 మంది పండితులకు సన్మానం చేయడం జరిగింది. దానికి నేను కూడా హాజరయ్యాను. అక్కడ వారు చెప్పింది ఏమిటంటే, 35 సంవత్సరాల కిందట అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరిగాయి. ఈరోజు అటువంటి సభల అవసరం ఎంతైనా ఉంది, కాబట్టి జరిపితే బాగుంటుందని నా దృష్టికి తీసుకుని వచ్చారు.

శ్రీ కె. రోశయ్య : చూద్దాం. నాకు కూడా ఇష్టమైందే. ఆ రోజున స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు, జలగం వెంగళరావులు ఇద్దరూ కలిసి చేసిన కార్యక్రమం అది. బ్రహ్మాండంగా జరిగింది. మళ్లీ ఏదైనా కలిసి వస్తే చేద్దాం. అప్రాప్రియేషన్ బిల్లులు పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

రా. 8.10

**2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ (నెం.3) బిల్లు**

**(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)**

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula and Long Title :**

CHAIRMAN: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ (నెం.4) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula and Long Title :**

MR. CHAIRMAN: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ (నెం.5) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.5) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula and Long Title :**

MR.CHAIRMAN: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ (నెం.6) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.6) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula and Long Title :**

MR. CHAIRMAN: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ (నెం.7) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.7) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula and Long Title :**

MR.CHAIRMAN: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ (నెం.8) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.8) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula and Long Title :**

MR.CHAIRMAN: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ (నెం.9) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.9) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula and Long Title :**

MR.CHAIRMAN: The question is:

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ (నెం.10) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.10) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be taken into consideration. "

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title :**

MR.CHAIRMAN: The question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.CHAIRMAN: Now, I request the Minister for Finance, Planning and Legislative Affairs to move the motion for passing the Appropriation Bills.

Sri K.ROSAIAH : Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.5) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.6) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.7) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.8) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.9) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed" and

"That the Andhra Pradesh Appropriation (No.10) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.5) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.6) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.7) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.8) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed",

"That the Andhra Pradesh Appropriation (No.9) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed"and

"That the Andhra Pradesh Appropriation (No.10) Bill, 2009 (as passed by A.P. Legislative Assembly) be passed".

(PAUSE)

The motion was adopted and the Appropriation (Nos. 3 to 10) Bill, 2009 (as passed by A.P.Legislative Assembly) were passed.

MR. CHAIRMAN: Now, statistics for the ninth session.

<u>తొమ్మిద సమావేశపు గణాంకవివరముల పట్టిక</u>

**<u>24-07-2009 నుంచి 01-09-2009</u>**

| | |
|---|---|
| 1. No. of days for which the Council sat | 21 days |
| 2. No. of Hours for which the Council worked | 72 Hrs.05 Mts. |
| 3. No. of Stared Questions answered orally | 186 |
| 4. No. of answers to Un-Starred Questions included in the lists and circulated to the Members (Printed List) | 25 |
| 5. No. of Short Notice Questions Answered | 32 |

| | |
|---|---|
| 6. No. of answers to Starred Questions placed on the Table of the House on 1-9-2009 | 95 |
| 7. No of answers to Un-starred Questions placed on the Table of the House on 1-9-2009 | 27 |
| 8. No. of Notices Under Rule 311 and Statement made by the Ministers. | -NIL- |
| 9. No. of Supplementaries | 627 |
| 10.No. of answers to Short Notice Questions placed on the Table of the House on 1-9-2009 | 35 |
| 11. No. of Notices under Rule 70 admitted and Statements made by the Ministers | 5 |
| 12. No. of Speeches made by the Members | 161 |
| 13. No. of Statements made by the Minister | 33 |
| 14. No. of Bills Passed | 14 |
| 15. No. of Short Discussions taken. | 6 |

**PARTY POSITION IN THE COUNCIL AS ON 01-09-2009**.

| | |
|---|---|
| 1. Indian National Congress | 35 |
| 2. Telugu Desam Party | 16 |
| 3. Telangana Rashtra Samithi | 02 |
| 4. Communist Party of India (Marxists) | 01 |
| 5. Communist Party of India | 02 |
| 6. All India Majlis Ittehad-Ul-Muslimeen | 01 |
| 7. Progressive Democratic Front | 07 |
| 8. Democratic Peoples Front | 03 |
| 9. Independents | 06 |
| 10.Nominated | 12 |
| 11.Vacant | 05 |
| TOTAL: | 90 |

MR. CHAIRMAN: I thank all the Members for their cooperation, so particularly to the Leader of the House.

Now, with the consent of the House, I adjourn the House sine die.

(The House adjourned sine die at 8.16 P.M.)